# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, నవంబరు 13, 2002

11వ శా. స. IX స. వాల్యూం -- VIII నంబరు -- 3

శక సంవత్సరము - 1924, కార్తీకం - 22

**WEDNESDAY, THE 13th NOVEMBER , 2002**

**11 L.A. IX S. VOL-- VIII No. - 3**

22 - KARTIK , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శి | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( తొమ్మిదవ సమావేశము : మూడవరోజు )

బుధవారము, నవంబరు **13, 2002**

సభ ఉ. గం. **8.30** ని. లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
4. హోమ్ మంత్రి స్టేట్‌మెంట్
   ముస్సిఫ్ వార్తాపత్రిక కార్యాలయముపై 12వ తేదీన దాడి జరిగినట్లు అందిన పిర్యాదు గురించి
5. వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి స్టేట్‌మెంట్
   మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ నియామకం గురించి
6. లఘుచర్చ
   రాష్ట్రంలో నెలకొని వున్న అనావృష్టి పరిస్థితి మరియు ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యల గురించి
7. ప్రభుత్వ తీర్మానము
   రాష్ట్రంలోని కరవు పీడిత ప్రాంతాలకు సకాలంలో ఉదారంగా సహాయాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ.

-------

## సభా కార్యక్రమము

(Sri Nomula Narasimhaiah, Sri Asaduddin Owaisi and Sri N. Raghuveera Reddy on their legs in support of their adjournment motions )

SRI N. RAGHUVEERA REDDY(Madakasira): They are diluting. ప్యారా మెడికల్ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. డ్రౌట్ మీద డిస్కషన్ నిన్న పూర్తి కావాలి. వారికి సీరియెస్‌నెస్ లేదు. వర్కింగ్ లంచ్ పెట్టి కూడా నాలుగు గంటలకే ముగించారు. రాత్రి 8 గంటల వరకో, 10 గంటల వరకో ఉంటుందనుకున్నాము.

MADAM SPEAKER: You were not there at that time. I have talked to Suresh Reddy. కూర్చోండి. ఎందుకు అనవసరంగా మాట్లాడతారు?

The notice of adjournment motion given by Dr. Y.S. Rajasekhar Reddy and others regarding non-filling up of 16,000 para-medical posts on the plea of fake certificates and causing great hardship to genuine candidates has been disallowed. The second notice of adjournment motion given by Sri Nomula Narasimhaiah and others regarding delay in the appointment of para-medical staff in the state on the plea of fake certificates though the examiniations were conducted long back has been disallowed.

The third notice of adjournment motion was given by Sri Asaduddin Owaisi and others regarding attack on office of the Urdu daily “Munisif” on 12-11-2002 at 09.00 p.m. wherein the staff and reporters were manhandled and assaulted by the Chenchalguda MBT Corporator. Sri Afzal, senior staff member of the daily “Munisif” was stabbed by unsocial elements at 4.00 a.m. at Salarjung Museum has also been disallowed.

SRI ASADUDDIN OWAISI(Charminar): It is an attack on the press. Senior reporters and other staff of the Press were manhandled, they have destroyed furniture and computers in the office of the Press. My humble request to you is that let the Home Minister tell the House as to what action they have taken against the miscreants. I want to bring it to your notice that senior reporters were attacked and they have suffered injuries and their equipment was also destroyed. One reporter was stabbed in the morning whose condition is very serious and he is now admitted in Osmania General Hospital. The office of the Press is very near to the control room. The D.C.P. has come to the spot very late. It is a clearCase of rowdyism. I request the Home Minister to make a statement after the completion of the question hour and we will not ask any clarifications. But we want to know what action has been taken against the miscreants.

MADAM SPEAKER: Today, let us continue discussion on the drought.

SRI ASADUDDIN OWAISI: If you permit me then I will raise the issue during zero hour.

{At this juncture, Sri Syed Sajjad, Hon’ble Member entered the well of the House}

MADAM SPEAKER: What is this? Go to your seat.

جناب سید سجاد ویل کے اندر آکر احتجاج کرتے ہوئے کہا کہ " رپورٹر پر بعض لوگوں نے حملہ کیا ان کے خلاف قانونی کیا کاروائی کی گئی "۔

SRI ASADUDDIN OWAISI: The condition of one reporter is very serious. He is lying in Osmania Hospital.

MADAM SPEAKER: (Addressing Sri Asaduddin Owaisi) Ask your member to resume his seat.

{Sri Syed Sajjad, Hon’ble Member resumed his seat}

SRI T. DEVENDER GOUD: Madam Speaker, I am having the information with me. Whatever day you want me to reply, I will reply .

جناب اسدالدین اویسی - پیپر والوں پر حملہ کیا گیا اور ایک اخباری نمائیندہ پر چاقو سے حملہ کیا گیا-یہ لوگ غنڈہ گردی کر رہے ہیں ان کے خلاف فوری قانونی کارروائی کی جائے-

SRI T. DEVENDER GOUD: There is no answer for this kind of questions. What is Telugu paper and what is Urdu paper. After all, Press is Press.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః పారా మెడికల్ స్టాఫ్‌కి సంబంధించిన సమస్య.

మేడమ్ స్పీకర్ః మరొక ఫార్మ్‌లో రండి.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః 16 వేల మందికి సంబంధించిన సమస్య.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి(మలక్‌పేట)ః డ్రౌట్ అక్కరలేదని సభ్యులు అనుకుంటే, దానిని పక్కకు పెడదాము.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మేము క్లారిఫికేషన్ అడగము. ఏదో ఒకటి చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది అన్యాయం. గవర్నమెంట్ ఏదో ఒకటి చెప్పాలి కదా?

మేడమ్ స్పీకర్ః కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్యః కూర్చోవడం కాదు.

మేడమ్ స్పీకర్ః డ్రౌట్ అవసరం లేదా? క్వశ్చన్ అవర్ అవసరం లేదా? ఎట్లాగండీ?

శ్రీ నోముల నర్సింహయ్యః క్వశ్చన్ అవర్ తరువాత చెప్పమనండి ఏదో ఒకటి. రాష్ట్ర వ్యాప్తంగా వారు ఇబ్బందుల పాలవుతున్నారు. చెప్పమనండి. ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేస్తోంది. నిరుద్యోగులకు సంబంధించిన సమస్య.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. క్వశ్చన్ అవర్ తీసుకుందాము.

( ఇంటరప్షన్స్ )

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రభుత్వం కావాలని మొండిగా వ్యవహరిస్తోంది. మిగతా వారు ఏం మాట్లాడరాదు. వారు ఏం చేసినా వినుకుంటూ కూర్చోవాలి. ఇది అన్యాయం. క్వశ్చన్ అవర్ తరువాత చెప్పమని చెప్పండి.

మేడమ్ స్పీకర్ః రేపు తీసుకుందాము. ఏమవుతుంది? అన్నీ మీరే చెబితే ఎట్లా?

శ్రీ నోముల నర్సింహయ్యః చాలా ఇష్యూస్ ఉన్నాయి. ఏం జరుగుతోందో అన్నా తెలియాలి కదా? ఏదో ఒకటి చెప్పమనండి. ఏం చేస్తారో చెప్పమనండి.

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్)ః మేడమ్, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైన ఇష్యూ. మొన్ననే రు. 60 కోట్ల స్కాలర్‌షిప్ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.

(ఇంటరప్షన్స్)

( ఈ దశలో సి.పి.ఐ (ఎం) పార్టీకి చెందిన గౌ. సభ్యుడు శ్రీ సున్నం రాజయ్య వెల్ లోకి వచ్చారు.)

ఉ. 8.40

మేడమ్ స్పీకర్ః రేపు ఎలవ్ చేస్తాను. ప్లీజ్ కూర్చోండి. వేరే ఫార్మ్‌లోరండి. ఇది సరైన విధానం కాదు.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MADAM SPEAKER :**Question No. 21 (5381) is postponed at the request of the Member.**

**(Interruptions)**

I will allow you to discuss it if you come in another form.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః చాలా ముఖ్యమైన ఇష్యూస్ ఉన్నాయి. ఇంక 5 రోజులే వ్యవధి ఉంది. టైం ఎక్కడుంది?

MADAM SPEAKER: What is this? You come in another form I will allow you to discuss.

శ్రీ నోముల నర్సింహయ్యః ఒక్క సెంటెన్స్‌లో చెప్పమనండి.

MADAM SPEAKER: Please resume your seat. It is not proper.

శ్రీ వై. రామకృష్ణుడుః ప్రాపర్ ఫార్మ్‌లో ఇష్యూస్ రైజ్ చేస్తే, గవర్నమెంట్ సిద్ధంగా ఉంది చెప్పడానికి. ప్రతిపక్ష నాయకులను, ఫ్లోర్ లీడర్స్‌ను రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రధానమైన డిస్కషన్ జరుగుతుంటే,అంత కంటే ప్రధానమైన విషయం వస్తే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వాలి. ఇప్పుడు డ్రౌట్ ఆపేసి, ఈ ఇష్యూని తీసుకోవాలనా? అది కరెక్ట్ కాదు. రేపు 304 లేదా 74 వ నిబంధనల క్రింద వస్తే, తప్పకుండా ఆన్సర్ చేస్తాము. జీరో అవర్‌లో అడిగితే బ్రీఫ్‌గా సమాచారం ఇస్తాము. ఇప్పుడు క్వశ్చన్ అవర్ ఆపేసి సమాధానం చెప్పాలనడం సబబు కాదు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చేటప్పుడు గౌరవ సభ్యులు దాని వెనకాల ఉండే ఇంపార్టెన్స్‌ను అర్థం చేసుకోవాలి. ప్రతి దానికీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, ప్రధానమైన డిస్కషన్ ఆపాలని అనడం మంచి పద్ధతి కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః 16 వేల మందికి సంబంధించిన సమస్య ఇది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల)ః మేడమ్ స్పీకర్, కరవు సమస్య తీవ్రత పట్ల ఏ విధంగా వారు నీరుకారుస్తున్నారో, సంబంధం లేకుండా ఏ అంశాలను వారు తీసుకువస్తున్నారో ప్రపంచానికంతా తెలుసు. క్రొత్తగా నేను చెప్పేది కాదు. ఏదో విధంగా సమావేశాల గడువును పెంచాలని అడిగాము. దానికి ఎట్టి పరిస్థితిలోను ప్రభుత్వం ఒప్పుకోదు. ఉన్న 10 రోజులలో ఇది మూడవ రోజు. చాలా సమస్యలున్నాయి.

( అధికార పక్షం నుండి అంతరాయం )

మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన ఉద్దేశం కరవు మీద చర్చను పక్కకు పెట్టి, దీనిని చర్చించాలని కాదు. వేరే మార్గం లేక, అవకాశం లేక, ఉన్న కాస్త సమయంలో, ఉన్నంతలో సమస్యలను ఏదో విధంగా ప్రభుత్వ దృష్టికి తేవాలని చేసిన ప్రయత్నం తప్ప మరొకటి కాదు. మరొక ఫార్మ్‌లో రండి, 304 కిందనో 74 కిందనో రండి, రేపు ఇస్తామంటున్నారు. మీ పద్ధతి ప్రకారమే మీరు మాట్లాడుతున్నారు. కాదనడం లేదు. మిగతా సమస్యలున్నాయి కాబట్టి ఈ సమస్య వరకూ ప్రభుత్వాన్ని పెద్దగా ఇబ్బంది పెట్టే సమస్య లేదు. జీరో అవర్‌లో ఇస్తే సరే. రిప్లయ్ ఇచ్చే అవకాశం ఇవ్వండి. సూమోటోగా జీరో అవర్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. క్లారిఫికేషన్ కూడా అడగము అంటున్నాను. ఏదో విధంగా బయటకు రమ్మనండి.

(Sri S. Rajaiah, resumed his seat)

శ్రీ వై. రామకృష్ణుడుః సమాచారం కావాలంటే ఇస్తాము. దానిసే పట్టుకుని లాగుతూ గంట సమయం గడిపితే మిగతా బిజినెస్ పోతుంది. వివరంగా చర్చ కావాలంటే వేరే ఫార్మ్‌లో వస్తే, చేద్దాము. జీరో అవర్‌లో చెప్పమంటే చెబుతాము. డీటెయిల్డ్‌గా డిస్కషన్ కావాలంటే మరొక ఫార్మ్‌లో వస్తే చేసుకోవచ్చు. Then the same may be posted as per the rules. ఏదో ఒకటి వారిని చూజ్ చేసుకోమనండి. మరొక విషయం. మేము డ్రౌట్‌ను డైల్యూట్ చేస్తున్నామనడం కరెక్ట్ కాదు. మా సభ్యులు కూడా మాట్లాడాలి. పొలిటికల్ పార్టీస్ మిగతా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇస్తారు. క్లారిఫికేషన్స్ అడగమనండి. మిగతా బిజినెస్‌కు పోదాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్, మా అభిప్రాయం వినరా? డ్రౌట్ మీద డిస్కస్ చేస్తున్నాము. ఈ సీరియెస్ ఇష్యూ మీద డిస్కస్ చెయ్యాలని బి.ఎ.సిలో అనుకున్నాము.ఇక్కడ కూడా అనుకుని, క్వశ్చన్ అవర్ తరువాత డిస్కస్ చెయ్యాలనేది ఒక భాగం. అపోజిషన్ లీడర్, ప్రభుత్వం డిసైడ్ చేసుకుంటే చాలా? మిగతా సభ్యులు కూడా ఉన్నారు.

మేడమ్ స్పీకర్ః అందుకే నేను మీకు అవకాశం ఇచ్చాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః సభ ఆ ఇద్దరిదే కాదు. మిగతా సభ్యులందరిదీ కూడా. డ్రౌట్ మీద క్షుణ్ణంగా చర్చించాలి. ప్రజలు మంచి నీరు లేక, పశువులకు గడ్డి లేక, విత్తనాలు లేక బాధ పడుతున్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్)ః ఇది డిస్కషనా? He is diverting the issue, madam.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఏం మాట్లాడతారండీ శ్రీనివాస్ గారు? కరవు మీద డిస్కషన్ జరిగి తీరాలి. It came in the paper, it attracted the public and the government. డ్రౌట్ గురించి డిస్కషన్ పెట్టండి. సమయం తక్కువగా ఉంది కనుక ఏదో ఒక ఫార్మ్‌లో తీసుకురావాలన్నారు. ఇంతకు ముందు కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. తమరు డిస్‌ఎలవ్ చేశారు. అం త వరకూ వదిలేశాము.డ్రౌట్‌ను పక్కకు పెట్టి, రూలింగ్ పార్టీ, అపోజిషన్ లీడర్ డిసైడ్ చేస్తామంటే మేము అంగీకరించడానికి సిద్ధంగా లేము. కరవు మీద చర్చ జరగాల్సిందేనని మా ఉద్దేశం. ఎట్టి పరిస్థితిలోను వేరేది ఒప్పుకోము. We are not going to accept it. We want that the drought situation has to be discussed . We want concrete solutions to the problems that are arising in the villages.

శ్రీ డి. శ్రీనివాస్ః డ్రౌట్ మీద చర్చ వద్దని ఎవరన్నారండీ?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేము కూడా డిస్కషన్ దాని మీద అడగలేదు. స్టేట్‌మెంట్ ఇవ్వండి, క్లారిఫికేషన్ కూడా అడగము అని చెప్పాము. ఆయన డిస్కషన్ అడిగామంటున్నారు. అది కరెక్ట్ కాదు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వాన్ని ముందుకు రమ్మనండి. క్లారిఫికేషన్ అడగము.

ఉ. 8-50

శ్రీ నోముల నర్శింహయ్య:- అధ్యక్షా, మేము సభా సమయాన్ని వృధా చేయము. కరవుకు సంబంధించి తీవ్రంగా ఆలోచిస్తున్నాము. నిన్న రాత్రి తమరు వర్కింగ్ లంచ్ ఇచ్చిన తరువాత 8 గంటల వరకు సమావేశం జరుగుతుందని అనుకున్నాము. చేస్తాము, చెయ్యము అని ఏదో ఒకటి వన్ వర్డ్ స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. దాని మీద మేము క్లారిఫికేషన్స్ అడగము. ఉన్న కొంత సమయంలో ఎక్కువ సమస్యల గురించి మాట్లాడాలనేదే మా ఉద్దేశ్యం. కానీ ప్రభుత్వం దాట వేస్తున్నది. మమ్ములను వెళ్లగొట్టే పరిస్థితిని కల్పిస్తున్నది. అలా గాకుండా చూడమని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- మేము కరవు మీద చర్చను దాట వేయడం లేదు. చర్చనంతా ప్రభుత్వం ఫాలో అవుతున్నది. పాయింట్స్ నోట్ చెసుకుంటూ వస్తున్నాము. ఇంతవరకు ఎయిడ్స్ మీద కానీ, ఫ్యామిలీ ప్లానింగ్ మీద కానీ చర్చ జరగలేదు. మిగతావన్నీ చర్చకు వచ్చాయి.

మేడమ్ స్పీకర్:- శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రిగారు క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, పారా మెడికల్ స్టాఫ్‌కు సంబంధించి ఏమి జరుగుతోందనేది తప్పకుండా హౌస్‌కి ఇన్‌ఫాం చేస్తాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

## రంగారెడ్డి జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్లలో అవకతవకలు

ప్రశ్న నెం.22 (5571)

శ్రీ కె. లక్ష్మణ్ - గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని పాఠశాలల్లోను, హాస్టళ్లలోను ఆకస్మిక తనిఖీలను నిర్వహించినపుడు, అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చాయన్న మాట వాస్తవమేనా?

(ఆ) అయితే, అందుకు సంబంధించి బాధ్యులయిన అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజు):-**

(అ) అవునండీ. ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించినపుడు కొన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చాయి.

(ఆ) తనిఖీ సమయంలో అవకతవకలను కనుగొన్నందుకుగాను మరికల్, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని హాస్టల్ సంక్షేమ అధికారులను సస్పెన్షన్‌లో వుంచడం జరిగింది. అంతేగాకుండా లోపాలను కనుగొన్నందుకుగాను

వికారాబాద్-1, హయత్‌నగర్, ఆలూరు, ఎ.సి. పల్లి సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని హాస్టల్ సంక్షేమ అధికారులకు ఛార్జిమెమోలను జారీ చేయడం అయింది.

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యతతో కూడుకున్న ప్రశ్న. మంత్రిగారు కూడా దీనిని తీవ్రంగా పరిగణించాలని తెలియజేస్తున్నాను. సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు మరియు గిరిజన సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన వ్యవహారాలలో కాలేజీ లేకున్నా కాలేజీల పేరు మీద, విద్యార్థులు లేకున్నా విద్యార్థుల పేరు మీద ఈ విధంగా అనేక అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి. చాలా తనిఖీల విషయం మంత్రిగారు ప్రస్తావించారు. నలుగురిని సస్పెండ్ చేశామని, దాని మీద దర్యాప్తు చేస్తున్నామని చెబుతున్నారు. గతంలో కూడా ఇదే శాసన సభ సమావేశాల సమయంలో చర్చ జరిగింది. గతంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విషయంలో కానీ, స్కాలర్‌షిప్స్ విషయంలో కానీ, బి.సి., ఎస్.సి., ఎస్.టి., వెల్ఫేర్ హాస్టళ్ల విషయంలో కానీ ఈ అవకతవకలు రోజుకు రోజు క్రొత్తగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటి వరకు దాదాపు రూ. 60 కోట్లకు పైగా కుంభకోణం జరిగినట్లు వార్తలు తెలియజేస్తున్నాయి. స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన దానిలో రూ. 35 లక్షల స్కామ్ జరిగిందని ఈ రోజు పేపర్లో ప్రధాన శీర్షికలో వచ్చింది. ఈ విధమైన కుంభకోణాలు జరుగుతూ వుంటే ఆ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులు కుమ్మక్కై చేస్తూ వుంటే కేసులు పెట్టామని, అరెస్ట్ చేయించామని, ఆస్తులన్నీ జప్తు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. ఇప్పటి వరకు ఎంత మంది నేరస్థుల యొక్క ఆస్తులు జప్తు చేశారు? అక్రమంగా పేద విద్యార్థుల యొక్క స్కాలర్‌షిప్స్ పేరు మీద సొమ్ము చేసుకుని సంపాదించుకున్న ఆస్తులను ఎంతవరకు రికవర్ చేశారు? మొన్న హోం మంత్రిగారు రంగారెడ్డి జిల్లా హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీ జరిపి వెలుగులోకి వచ్చిన అవకతవకల విషయం స్పష్టం చేశారు. బాధ్యులైన అధికారుల ఆస్తులను వెంటనే రికవర్ చేస్తామని, ఆ విధంగా లక్షలు సంపాదించిన వారిని వదిలిపెట్టమని పత్రికలలో ప్రకటించారు. హామీ ఇచ్చారు. మొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్ స్వయంగా రంగారెడ్డి జిల్లాలోని వివిధ హాస్టళ్లను తనిఖీ చేశారు. అదే విధంగా 5 సంవత్సరాల, 6 సంవత్సరాలు వున్న వారిని బాల కార్మికుల నిర్మూలన పేరు మీద హాస్టళ్లలో చూపించి కొన్ని సంస్థలు లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా నిధులు రాబట్టుకుంటున్నాయి. అక్కడ విద్యార్థులు లేరు. హాస్టల్స్ లేవు. బాల కార్మికులు లేరు.

నేషనల్ ఛైల్డ్ లేబర్ ప్రాజెక్టు పేరు మీద రంగారెడ్డి జిల్లాలో దాదాపు రూ. 40 లక్షలకు పైంగా అవకతవకలు జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. వీటన్నిటి మీద తప్పకుండా చర్య తీసుకుంటాము, రికవరీ చేస్తామని చెబుతున్నారు. అన్ని జిల్లాలలో కూడా ఈ సంఘటనలు జరుగుతూ వున్నాయి. స్కామ్స్ బైటకు వస్తున్నాయి. దానికి సంబంధించిన అధికారులు ప్రేక్షకుల మాదిరి వ్యవహరిస్తున్నారు. ఎడ్యుకేషన్ గ్యారెంటీ స్కీమ్ పేరు మీద రంగారెడ్డి జిల్లాలో ఏ, ఏ సంస్థలకు ఎన్నెన్ని నిధులు ఇచ్చారు? ఆ సంస్థలెన్ని? ఆ సంస్థలు ఎన్ని కేంద్రాలు నెలకొల్పి ఎంత మంది బాలలకు చదువు చెప్పించారు? అదే విధంగా బడికి వెళ్లని పిల్లల సంఖ్య ఈ జిల్లాలో ఎంత వున్నది? ఎంత మందికి ఈ రోజు చదువు చెప్పించారు? రూ. 40 లక్షలు మొన్న ఎన్.సి.ఎల్.పి.కి కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులు జిల్లా కలెక్టర్ ద్వారా వారికి అందజేయడం జరిగింది. ఆ సంస్థపప మీద ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ జె.ఆర్. పుష్పరాజు:- అధ్యక్షా, ప్రశ్న రంగారెడ్డి జిల్లాలోని హాస్టల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినది. గౌరవ సభ్యులు చాలా వైడ్‌గా సబ్జెక్ట్‌లోకి వెళ్లారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్, అదే విధంగా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, ఛైల్డ్ లేబర్ అన్నీ కూడా ప్రస్తావన చేయడం జరిగింది. గత మూడు నెలలుగా విస్తృతంగా మేము తనిఖీలు నిర్వహించడం జరుగుతూ వున్నది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తనిఖీలో భాగంగా 113 హాస్టల్స్‌ను తనిఖీ చేశాము. అందులో 16 మందికి ఛార్జ్ మెమోలు ఇచ్చి ఆరు హాస్టల్స్ వెల్ఫేర్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడం జరిగింది. అదే మాదిరిగా ఇద్దరు ఎ.ఎస్.డబ్ల్యు.ల మీద ఛార్జ్‌షీట్ ఫైల్ చేయడం, నల్గొండ డిప్యూటీ డైరెక్టర్ మీద ఛార్జ్‌షీట్ ఫైల్ చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి స్పెసిఫిక్‌గా ముగ్గురిని సస్పెండ్ చేయడం, నలుగురికి ఛార్జ్ మెమోపలు ఇవ్వడం జరిగింది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌లో జరిగిన అవకతవకల గురించి సభ్యులు

ప్రస్తావన చేశారు. వారి మీద గవర్నమెంట్ చాలా స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోవడం జరిగింది. ప్రభుత్వపరంగా, డిపార్ట్‌మెంట్ వైజ్‌గా, పోలీసుపరంగా వాళ్ల ఆస్తులను జప్తు చేయడమే గాకుండా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ శాంక్షన్, తరువాత ట్రావెల్ డిస్‌బర్స్‌మెంట్‌కు సంబంధించిన ప్రొసీజర్‌నంతటిని స్ట్రీమ్‌లైన్ చేసి సమగ్రమైన జి.ఓ.లను ఇష్యూ చేసి సమర్థవంతంగా అమలు చేస్తున్నాము. ఇలాంటి లూప్‌హోల్స్ భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉ.9-00

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి(ప్రొద్దుటూరు):- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్‌లో ఇదే జరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ వార్డెన్లు కోటీశ్వరులైపోతున్నారు. ఇది ప్రభుత్వ దృష్టికి వస్తున్నదో, లేదో కానీ ఒక వార్డెన్ ఆయన కూతురి పెళ్లికి రూ. 15 లక్షలో లేక రూ. 20 లక్షలో కట్నం ఇచ్చి చేస్తున్నారు. అందుచేత విచారణ చేయించి దోషులైన వారి మీద చర్య తీసుకోవాలి. మేము హౌస్‌లో అడుగుతాము కాబట్టి సస్పెండ్ చేస్తున్నామని మంత్రిగారు అంటున్నారు. మరల ఎప్పుడు రీటేక్ చేస్తారో మాకు తెలియనే తెలియదు. సస్పెండ్ అని ఊరిక చెబుతున్నారు. సివియర్ యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి(నగరం):- అధ్యక్షా, ఈ హాస్టల్స్ విషయంలో ఒక్క రంగారెడ్డి జిల్లాకే పరిమితం కాదు. రెండు, మూడు గ్రామాలలోని హాస్టల్స్‌కు ఒక వార్డెన్‌ను ఇన్‌ఛార్జ్‌గా వేయడం వలన ఈ సమస్యలు వస్తున్నాయి. విద్యార్థుల భోజన వసతుల విషయంలో కానీ, అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాల విషయంలో కానీ అవకతవకలు జరుగుతున్నాయి. నా నియోజక వర్గం పుల్లేటికుర్రులో ఈ మధ్య కాలంలో అధికారులు పర్యవేక్షించినప్పుడు హాస్టల్ వార్డెన్ లేరు. రికార్డులలో సరిపడా విద్యార్థుల హాజరు లేదు. ఇలాంటి సమస్యల మీద ఏ విధమైన విచారణ లేదు. అదే విధంగా హాస్టల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి ఈ మధ్య కాలంలో ప్రైవేట్ పరం చేస్తారనే వదంతి వున్నది. దాని మీద వాస్తవ విషయాలు తెలియజేయాలని కోరుతున్నాను. అదే విధంగా కాంట్రాక్ట్ బేసిస్ మీద వార్డెన్లను తీసుకుంటున్నారు. ఇది ఫైనాన్షియల్ మ్యాటర్‌కు సంబంధించినది. ఈ విషయాలన్నిటి మీద దర్యాప్తు చేయించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా?

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ):- అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో స్కాలర్‌షిప్స్ ఇచ్చే విధానంలో రేషన్ కార్డులు వుంటేనే స్కాలర్‌షిప్‌లకు ఎలిజిబులిటీ అని అంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం రేషన్ కార్డులు అందరికి ఇవ్వలేని పరిస్థితిలో వున్నది కాబట్టి ఆ విధంగా గాకుండా ఎం.ఆర్.ఓ. సర్టిఫికేట్ మీద స్కాలర్‌షిప్స్ ఇచ్చే దానికి అనుమతి ఇస్తే బాగుంటుంది. స్కాలర్‌షిప్స్ ఇచ్చే విషయంలో ఆ కాలేజీలకు డబ్బులు పంపించేటప్పుడు యూనివర్సల్‌గా అందరికీ ఒకేసారి చేరే విధంగా గాకుండా ఎవ్వరైతే ఆఫీసులలో మేనేజ్ చేసుకుంటున్నారో ఆ కాలేజీలకు తొందరగా వెడతాయి. నిజాయితీగా వున్న కాలేజీలకు స్కాలర్‌షిప్ డబ్బులుపంపించే విధానంలో చాలా ఆలస్యం అవుతూ వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఆ విధంగా గాకుండా పారదర్శకతను పాటించి అందరికి ఒకేసారి స్కాలర్‌షిప్ డబ్బులు చేర్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి(చేవెళ్ల):- అధ్యక్షా, హాస్టల్ వార్డెన్లు పని చేస్తున్న చోటనే నివాసం వుండాలనే నిబంధన ప్రభుత్వం వద్ద వున్నదని చెబుతున్నారు. కానీ అది జరగడం లేదు. వార్డెన్ ఎక్కడో వుండి అటెండ్ కావడం వలన పిల్లలకు నష్టం జరుగుతున్నది. అలాంటి అధికారుల మీద ప్రభుత్వం చర్య తీసుకుంటున్నదా? ఆకస్మిక తనిఖీలు చేసినప్పుడు ఇది వెలుగులోకి వచ్చిందా, లేదా? ప్రభుత్వం చేవెళ్లలో జరిగిన ఇన్సిడెంట్ గమనించవలసిందిగా కోరుతున్నాను. గతంలో ఒక నెల క్రిందట ఆకస్మిక తనిఖీ జరిగిన తరువాత వార్డెన్ తప్ప త్రాగి వచ్చి పిల్లలను కొట్టిన తరువాత ఇప్పుడు ఈ రోజు అతనికి సస్పెండ్ ఆర్డర్ వచ్చినట్లు పేపర్లో వచ్చింది. ఆ విధంగా గాకుండా ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకుంటే న్యాయం చేసినట్లు అవుతుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, సంఘటనలకు ప్రధానమైన కారణం వార్డెన్ల, మేట్రన్ల రిక్రూట్‌మెంట్ లేక 2, 3 హాస్టల్స్‌ను కలిపి ఇన్‌ఛార్జీలుగా వేయడం వల్ల జరుగుతున్నాయి. వాటిని నివారించ లేరా? ఇప్పుడున్న పరిస్థితులలో వార్డెన్స్‌కు కానీ మేట్రన్స్‌కు కానీ వాళ్లకు కావలసిన పద్దతులలో ఎంత మంది బోర్డర్స్‌కు భోజనం పెడుతున్నారు? ఎంత మంది బోర్డర్స్ వున్నారు? ప్రత్యేకమైన విషయం ఏమిటంటే శనివారం కంటే ముందు హైస్కూల్స్ నుంచి పిల్లలు సెలవుల మీద వెళ్లిపోతారు. మరల సోమవారం వస్తారు. ఈ ఒకటి, రెండు రోజులు వాళ్ల రేషన్ మిగిలించుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి దళిత గిరిజన పిల్లలకు సంబంధించి. మంత్రిగారు దీని మీద సీరియస్‌గా రియాక్ట్ అయి మొత్తం ఇన్‌ఛార్జిమయాన్ని తొలగించాలని కోరుతున్నాను.

డా. ఎం. తిప్పేస్వామి(పలమనేరు):- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.సి, ఎస్.టి, బి.సి., హాస్టల్స్‌లో వార్డెన్ పోస్టులు చాలా వేకెంట్‌గా వున్నాయి. ఒక్కొక వార్డెన్ రెండు, మూడు హాస్టల్స్‌కు ఇన్‌ఛార్జిగా వుండి ఏ ఒక్క హాస్టల్‌ను సరిగ్గా చూసుకోకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుచేత ఈ వార్డెన్ పోస్టులు ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు? చేస్తారా, లేదా? చాలా హాస్టల్స్‌లో వున్న విద్యార్థులను అక్షర సంక్రాంతి అనో, చదువుల పండుగ అనో.జులుస్ అనో బయటకు తీసుకుపోతూ వుంటారు. తిరిగి బాధ్యతగా హాస్టల్స్ దగ్గర వదిలి పెట్టడం లేదు. వారికి హాస్టళ్లలో వసతి ఎక్కడో తెలియక బాధపడుతున్నారు. అటువంటి విద్యార్థులు ఎక్కడున్నారో వెదకి తిరిగి వసతి కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజు:- అధ్యక్షా, రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2,211 హాస్టల్స్ నిర్వహించడం జరుగుతూ వున్నది. అందులో 2,46,000 మంది బోర్డర్స్ వున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు దాదాపు 244 ఖాళీగా వున్నాయి. వాటిని భర్తీ చేయడానికి ముఖ్యమంత్రిగారు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. త్వరలోనే వాటిని భర్తీ చేయడం జరుగుతుంది. అదే మాదిరిగా స్కాలర్‌షిప్స్ విషయంలో రేషన్ కార్డులు ఇన్‌సిస్ట్ చేస్తున్నారని ఇంతకు ముందు గౌరవ సభ్యురాలు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇంతకు ముందున్న విధానంలో సమూలమైన సంస్కరణలు తీసుకువచ్చి ఒక కాంప్రహెన్సీవ్ జి.ఒ. నెం.19 తీసుకువచ్చిఅన్ని సంక్షేమ శాఖలకు అమలు అయ్యే విధంగా చూస్తున్నాము. స్కాలర్‌షిప్స్ ప్రొసీజర్‌లో ఒక విధానం నుంచి మరొక విదానానికి మారినప్పుడు కొద్దిపాటి ఇబ్బంది వుంటుంది. దానిని అధిగమించవలసిన అవసరం వున్నది. దీనికి అందరు సహకరించవలసిన అవసరం వున్నది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి పైసా పేద పిల్లవాడికి చేరే దానికి అవకాశం వుంటుంది కాబట్టి అందరు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన హాస్టల్ అడ్మినిస్ట్రేషన్ లోని లోపాలను ఎత్తి చూపుతూ వేసిన ప్రశ్నకు దానికి సంబంధించిన అనుబంధ ప్రశ్నలకు సమధానం చెప్పాను. రోజు ఒక కుంభకోణం అని పేపర్లలో వస్తూ వుంటే ఏమి చేస్తున్నారని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ గురించి సవివరంగా చర్చ చేసి సభా సంఘాన్ని ఆల్‌రడీ పెద్దిరెడ్డిగారి నాయకత్వాన నియమించుకోవడం జరిగింది. స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన కేసులన్నిటిని పరిశీలించేందుకు ఒక స్పెషల్ కోర్టును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. త్వరలోనే పని ప్రారంభించడం జరుగుతుంది కాబట్టి అన్ని అంశాలను కూడా దానికి రెఫర్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## జెడ్.పి. పాఠశాలలలో పదవతరగతి పరీక్షా ఫలితాలు బాగా తక్కువగా వుండుట

ప్రశ్న నెం .23 (5616)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ)- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) జిల్లా పరిషత్ నడిపే ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలలో సాధిస్తున్న ఫలితాలు సంతృప్తికరంగా లేవనే విషయం వాస్తవమేనా?

(ఆ) కొన్ని పాఠశాలల్లో తక్కువ శాతం, సున్న శాతం ఫలితాలను సాధించడాకి గల కారణాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నాలు చేసిందా?

(ఇ) జిల్లా పరిషత్ పాఠశాలల్లో 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వరరావు):**

(అ) లేదండీ

(ఆ) అవునండీ

(ఇ) ప్రభుత్వం జిల్లా పరిషత్ పాఠశాలల నుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రాతిపదికపై ప్రత్యేకమైన మంచి ఫలితాలను ఇచ్చేందుకు వీలుగా తరగతులను నిర్వహించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికార్లకు ఆదేశాలను జారీ చేయడమయింది.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు:- అధ్యక్షా, విద్యారంగం మీద దగ్గర, దగ్గర మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ వుంటే 10వ తరగతి పరీక్షలకు హాజరైన ఆరు లక్షల మంది విద్యార్థులలో రెండు లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూల్స్‌లో చదువుతున్నారు. వంద శాతం ఫలితాలు ప్రైవేట్ స్కూల్స్‌లో వస్తున్నాయి. మరి అదే ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు రావడం లేదు? ఇన్ని వేల కోట్లు ఖర్చు పెడుతూ వుంటే సక్రమమైన ఫలితాలు రావడం లేదు. సర్పంచ్ స్థాయి నుంచి, ఎం.ఎల్.ఏ. వరకు ఇచ్చే ఫండ్స్ ఖర్చు పెట్టేవి, చదువులకు కానీ బిల్డింగులకు కానీ ఆ లెక్కలన్నీ అందరికి అర్థం అయ్యే విధంగా మీరు ఇస్తున్నారా? జీరో శాతం ఫలితాలు సాధించని స్కూల్స్‌లో మార్పు రావడానికి అక్కడున్న ఉపాధ్యాయులలో కానీ, హెడ్‌మాస్టర్‌లలో కానీ జవాబుదారీతనం పెంచడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? హైస్కూల్స్‌లో ఉపాధ్యాయుల సంఖ్య ఎంత? పని చేసే చోటనే ఉపాధ్యాయులు నివాసము వుండాలని ఈ మధ్య కాలంలో చెప్పారు. వాటి మీద కూడా ధర్నాలు జరుగుతున్నాయి. ఆ ఉపాధ్యాయులలో మార్పు తీసుకురావడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? ఇక్కడున్న శాసన సభ్యులలో 90 శాతం మందిమి జిల్లాపరిషత్తుల నుంచి వచ్చిన వాళ్లమే. గ్రామాలలో చూసినట్లయితే ప్రతి ముగ్గురు పిల్లలలో ఒక పిల్లవాడు ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నారు. ప్రభుత్వం పాఠశాలల చదువు తీరు మెరుగుపడే విధంగా మార్పు తీసుకువస్తారా?
ఉ.9.10

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు దాదాపు 6,17,381 మంది హాజరు కాగా , అందులో 2,33,941 మంది ప్రయివేట్ పాఠశాలల ద్వారా గాని, ప్రయివేట్‌గా గాని హాజరయ్యారు. మిగతా వారంతా ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ , రెసిడెన్షియల్ పారఠశాలల ద్వారా పరీక్షలు వ్రాయడం జరిగింది. ఈ సంవత్సరం టెన్త్ క్లాస్‌లో 68.08 శాతం ఉత్తీర్ణతా శాతం వచ్చింది. గతంలో 47.74 ఉత్తీర్ణతా శాతం ఉండగా, విద్యా రంగంలో తీసుకున్న పకడ్బందీ చర్యలు, కార్యక్రమాలు వల్ల ప్రతి సంవత్సరం ఉత్తీర్ణతా శాతం పెరుగుతూ వచ్చి, ఈ సంవత్సరం అది 68.08 శాతానికి పెరిగింది. అయితే గౌ.సభ్యులు చెప్పినట్లుగా జీరో పర్సేంటేజ్ ఉత్తీర్ణతా శాతం సంపాదించిన పాఠశాలలు కూడ ఉన్నాయి. అదే విధంగా 100 శాతం సంపాదించిన పాఠశాలలూ ఉన్నాయి. 1994 నుండి చూసుకొంటే, జీరో పర్సేంటేజ్ ఉత్తీర్ణతా శాతం సంపాదించిన పాఠశాలల సంఖ్య 157 ఉంటే, ఆ సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూ వచ్చి, ఈ సంవత్సరం 12 కు చేరుకుంది. దీని కంతటికీ కారణం విద్యా ప్రమాణాలను పెంచడమే. 100 శాతం ఉత్తీర్ణతా శాతం

సంపాదించిన ప్రభుత్వ పాఠశాలలు 8 ఉంటే ఈ సంవత్సరం అవి 16 అయ్యాయి. 23 జిల్లా పరిషత్ పాఠశాలలుంటే, అవి 50 కు చేరుకున్నాయి. అట్లాగే నూటికి నూరు శాతం ఫస్ట్ క్లాస్‌లు సంపాదించిన ప్రభుత్వ పాఠశాలలు కూడ ఉన్నాయి. అయితే గౌ.సభ్యులు మట్లాడుతూ,ఇంత మంది టీచర్లను రిక్రూట్ చేసుకున్నప్పటికీ, ఇంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసినప్పటికీ ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో కొంత ప్యాసివ్ ఉన్నట్లుగా చెప్పారు. అందుకే కొన్ని సంస్కరణలు చేపట్టడమైంది. టీచర్స్‌ను ఫ్రీక్వెంట్‌గా ట్రాన్స్‌ఫర్ చేయకుండా, మినిమమ్ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారినే ట్రాన్స్‌ఫర్ చేయమని ఆదేశాలివ్వడం జరిగింది. అదే విధంగా పాఠశాలల్లో మంచి వాతావరణాన్ని తీసుకొని రావడానికి గాను టీచర్లను తమ తమ హెడ్ క్వార్టర్స్‌ల్లోనే నివసించాలని చెప్పడం జరిగింది. ఈ విషయంలో టీచర్స్‌కు, యూనియన్లకు మధ్య కొంత భేదాభిప్రాయం వచ్చినప్పటికీ, వారిని కన్విన్స్ చేసి, వారిని మోటివేట్ చేయడం జరుగుతున్నది. అదే విధంగా ఈనాడు సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ వంటి ఇంపార్టెంట్ సబ్జెక్ట్సుల్లో స్పెషల్ టీచర్లను నియమించడం జరుగుతున్నది. ఆ విధంగా కొత్తగా 16 వేల పోస్టులను ఇవ్వడం జరిగింది. విద్యా రంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా టీచర్లను తీర్చిదిద్దేందుకు గాను దాదాపు 1 లక్షా, 64 వేల మంది టీచర్లకు ఓరియంటేషనల్ ట్రైనింగ్ ఇస్తున్నాం . అట్లాగే జీరో పర్సేంటేజ్ ఉత్తీర్ణత వచ్చిన పాఠశాలలను గుర్తించి, ఆ పాఠశాలల టీచర్లకు "డైట్ " ద్వారా మూడు నెలలపాటు ట్రైనింగ్ ఇస్తున్నాం . అదే విధంగా తక్కువ పర్సేంటేజ్ వచ్చిన పాఠశాలల్లో ఉదయం గాని, సాయంత్రం వేళల్లో గాని అదనపు క్లాసులు నిర్వహించవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): మేడమ్ స్పీకర్, కొన్ని పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ అయితే చేశారు కాని, ఉన్నత పాఠశాలల స్థాయిలో ఉండవలసిన టీచర్ల పోస్టులను శాంక్షన్ చేయకపోవడం వల్ల కొన్ని సబ్జెక్టుల్లో మనం అనుకొన్న ఉత్తీర్ణతా శాతాన్ని సాధించలేకపోతున్నాం . కాబట్టి ఈ విధంగా అప్‌గ్రేడ్ చేయబడిన ఉన్నత పాఠశాలల్లోని టీచర్ల పోస్టుల భర్తీని త్వరితగతిన చేపట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ఈ మధ్య రేషనలైజేషన్ విధానం వల్ల కొన్ని పాఠశాలలకు పోస్టులు రాలేదు. అదే విధంగా టీచర్లను ట్రాన్స్‌ఫర్ చేయడం వల్ల కూడ అనేక పాఠశాలల్లో టీచర్ల వేకన్సీలు ఏర్పడ్డాయి. ఇటువంటి వాటిలో విద్యా వాలంటీర్లను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు): నమస్కారం అమ్మా ! మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రతి సంవత్సరం జీరో పర్సేంటేజ్ ఉత్తీర్ణతా శాతం సాధిస్తున్న పాఠశాలల సంఖ్య తగ్గుతూ వస్తున్నదని మంత్రిగారు చెపుతున్నారు. కాని ఎడ్యుకేషన్ బడ్జెట్ ప్రతి సంవత్సరం పెరుగుతున్నప్పటికీ, జీరో పర్సేంటేజ్ మాత్రం తగ్గడం లేదు . ఏదో లోపం ఉంది. ఈ లోపానికి ప్రధాన కారణం పాఠశాలలకు మినిమమ్ వర్కింగ్ డేస్ అనేది లేకపోవడమే. సాధారణంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు 220 వర్కింగ్ డేస్ ఉంటాయి. అయితే సరైన టైమ్‌లో డి.ఎస్.సి. జరపకపోవడం, స్కూల్స్ తెరిచే జూన్ నెలలోనే దానిని కండక్టు చేస్తుండటం వల్ల దాదాపు 30 రోజులు వృధాగా పోతున్నాయి. అట్లాగే కౌన్సిలింగ్ కొరకు 15 రోజులు, ట్రాన్స్‌ఫర్ అయిన టీచర్ తిరిగి జాయిన్ కావడానికి 15 రోజులు, సంవత్సరంలో రెండు సార్లు జరిగే జన్మభూమి కొరకు 20 రోజులు, క్లీన్ అండ్ గ్రీన్ కొరకు సంవత్సరంలో 12 రోజులు, సైన్స్ ఫేయిర్ కొరకు 8 రోజులు, ఇక మైక్రో ప్లానింగ్, ఓటర్స్ లిస్ట్ తయారీ కొరకు కూడ టీచర్లను నియమిస్తుండటం వల్ల మొత్తానికి విద్యా సంవత్సరంలో దాదాపు 100 అంటే సగం రోజులు వృధాగా పోతున్నాయి. దీనికి కారణం సరైన అకడమిక్ మరియు అడ్మినిస్ట్రేషన్ ప్లానింగ్ లేకపోవడమే. కాబట్టి అకడమిక్ మరియు అడ్మినిస్ట్రేషన్ క్యాలండర్స్ ఏమైన మనం రూపొందించుకోగల్గితేనే మనం ముందుకు పోగల్గుతాము. అటువంటి ఆలోచన ప్రభుత్వం దగ్గర ఏదైన ఉందా?

అదే విధంగా ఈనాడు ఏయిడెడ్ పాఠశాలల్లో ఎన్నో వేకన్సీలున్నాయి. వీటన్నింటిని భర్తీ చేయకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉత్తీర్ణతా శాతాన్ని సాధించలేము అన్నది వాస్తవం . కాబట్టి ఈ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఒక గర్ల్స్ హైస్కూల్ ఉంది. అందులో 12 మంది టీచర్లు ఉండేవారు. అయితే ఈ మధ్య జరిపిన కౌన్సిలింగ్ వల్ల 12 మందిలో 8 మంటి టీచర్లను బదిలీ చేశారు. వీరిలో చాల మంది సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ వంటి ఇంపార్టెంట్ సబ్జెక్టులు చెప్పే వారే. ఈ టీచర్లు లేకపోవడం వల్ల చాల మంది స్టూడెంట్స్ చదువుకోలేకపోతున్నారు. అదే విధంగా హెడ్ మాస్టర్ పోస్టు కూడ ఖాళీగా ఉంది. ఈ మధ్య ఆ స్కూల్‌లో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవానికి వేము వెళ్లితే స్టూడెంట్స్, టీచర్స్ అంతా నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరశన తెలియచేశారు. కాబట్టి కనీసం అక్కడ ఖాళీ అయిన టీచర్ల పోస్టుల్లో కంట్రాక్టు టీచర్లతో అయిన భర్తీ చేస్తారా?

శ్రీమతి సిహెచ్. జగదీశ్వరి(అల్లవరం) : అధ్యక్షా, జిల్లా పరిషత్ పాఠశాలలకు అనువైన భవనాలు ఉన్నప్పటికీ, ఉపాధ్యాయుల సంఖ్య చాల తక్కువుగా ఉంటున్నది. అందువల్ల నూటికి నూరు శాతం ఫలితాలను సాధించలేకపోతున్నాం .

నా అల్లవరం నియోజకవర్గంలోని ఉప్పలగుప్తం మండలంలోని బాలికోన్నత పాఠశాలలో ఆరుగురు టీచర్లకు గాను ఇప్పుడు ముగ్గురు టీచర్లు మాత్రమే ఉన్నారు. ఇటీవల జరిపిన రిక్రూట్‌మెంట్‌లో ఈ పాఠశాలకు టీచర్లను ఇవ్వలేదు. తరువాత, బాలికల ఉన్నత పాఠశాల అంటే మహిళా ఉపాధ్యాయులనే నియమించే పద్ధతి ఒకటి మనకు ఉంది.

ఉ. 9.20

అట్లా కాకుండా కనీసం 40 సంవత్సరాలు దాటిన మగవారిని కూడా ఉపాధ్యాయులుగా వెయ్యాలి. రెండు, మూడు నెలలలో పరీక్షలు వస్తున్నాయి కనుక వెంటనే ఉపాధ్యాయుల పోస్టులను ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి(నర్సపూర్)ః మేడమ్ స్పీకర్, ఈ నాడు జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్‌లో చదువు చెప్పించుకోవలసిన పరిస్థితిని జిల్లా పరిషత్‌లు తెప్పిస్తున్నాయి. కారణం ఏమంటే జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో ముఖ్యమైన సబ్జెక్ట్స్ లెక్కలు, సైన్స్, సోషల్‌లకు టీచర్స్ లేకపోవడం, ఆ పోస్టులను బ్యాక్‌లాగ్ చెయ్యడం వల్ల, మరి కొందరికి ప్రమోషన్స్ రావడం వల, ఇటువంటి పరిస్థితి వస్తోంది. ఇంతకు ముందు అసెంబ్లీలో కూడా నేను చెప్పాను. అప్‌గ్రేడ్ చేసిన స్కూల్స్‌లో టీచర్ పోస్టులు క్రియేట్ చేస్తే బాగుంటుంది. కొన్ని స్కూల్స్‌లో స్టూడెంట్స్ ఎక్కువయి బైఫర్కేట్ చెయ్యక పోవడం వల్ల ఇటువంటి పరిస్థితి వస్తోంది. వెంటనే దీనిని పరిష్కారం చెయ్యాలి.

శ్రీ సున్నం రాజయ్యః రాష్ట్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయి. ముఖ్యంగా 10 వ తరగతిలో ఉత్తీర్ణతా శాతం తగ్గుతోంది. జిల్లాపరిషత్ హైస్కూల్స్‌లో లెక్కలు, ఇంగ్లీష్, సైన్స్ టీచర్స్ లేకపోవడం వల్ల రిజల్ట్స్ సరిగ్గా రావడం లేదు. మా భద్రాచలం నియోజక వర్గంలో వాజేడు, వెంకటాపురం, వి.ఆర్. పురం మండల హెడ్‌క్వార్టర్స్‌లోని హైస్కూల్స్‌లో లెక్కల టీచర్స్ లేరు. హెడ్‌మాస్టర్స్ ఉంటే, వారు ఎం.ఇ.వోల బాధ్యతలు కూడా చూడవలసి రావడం వల్ల ఇబ్బందిగా ఉంది. మండలాలలో ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌ను నియామకం చెయ్యాలి. సరైన సూపర్‌విజన్ లేకుండా ఉంది. సబ్జెక్ట్ టీచర్స్ లేరు. ఎస్.సి, ఎస్.టి లకు టెక్ట్స్ బుక్స్ లేక కూడా పాస్ పర్సంటేజ్ తగ్గుతోంది.10వ క్లాస్ ఎక్కువగా సైన్స్, లెక్కలు, ఇంగ్లీష్‌లలోనే ఫెయిల్ అవుతున్నారు. దానిని అధిగమించడానికి ఆ పోస్టులు ఫిలప్ చేసే ఆలోచన ఉందా?

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహ రాజు(భీమునిపట్నం)ః హైస్కూల్స్‌లో ప్రిన్సిపాల్స్ జనవరి, ఫిబ్రవరి నెలలలో రిటైర్ అయితే అప్పుడు కౌన్సిలింగ్ ఉండదు కనుక ఆ పోస్టులు ఖాళీగా ఉంటాయి. తరువాత రెండు, మూడు మాసాలలో పరీక్షలు ఉంటాయి కనుక వారినే పొడిగించే అవకాశాలున్నాయా? ఎకడమిక్ ఇయర్ చివరిలో చెప్పే వారు లేక పిల్లలకు ఇబ్బంది అయి, ఫెయిల్ అయ్యే అవకాశాలుంటున్నాయి. కౌన్సిలింగ్ టైంలో మారు మూల ప్రాంతాలకు నియమించబడిన వారు విధులలో జాయిన్ కాకపోవడం, ఆ ఖాళీలు ఉండడం వల్ల ఎవరినయినా నియామకం చేస్తారా? ఈ రకంగా ఏజెన్సీ ప్రాంతాలలో చాలా పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, really I do appreciate the Hon'ble Minister for School Education for having accepted the fact that there are a number of vacancies in various schools throughout the state. But, what I would like to know from the Government is that how many vacancies are there throughout the state including Z.P Schools, Municipal Schools and Government schools? Is the Government going to fill them in the present D.SC.? At the same time, how many teacher posts are vacant in urdu medium schools? Whether the Government is going to fill all the vacant posts or not? I request the Hon'ble Minister to kindly respond to me.

శ్రీ ఎం. వెంకటేశ్వర రావుః అప్‌గ్రేడ్ చేసిన స్కూల్స్‌లో టీచర్స్ పోస్టుల గురించి చెప్పారు. అందరికీ తెలుసు. అప్‌గ్రేడ్ చేసేదానిలో అక్కడి గ్రామ ప్రజలు కానీ పెద్దలు కానీ స్కూల్ అప్‌గ్రేడ్ చేస్తే గవర్నమెంట్ టీచర్స్‌ను ఇచ్చే వరకూ తామే టీచర్స్‌ను పెట్టుకుంటామని, చెయ్యమని లెటర్స్ ఇచ్చిన దానిపై చెయ్యడం జరిగింది. కనుకనే వాటిని ఫిలప్ చెయ్యడంలో కొంత ఇబ్బంది అవుతోంది. గత సంవత్సరం కూడా ప్రభుత్వమే 4 వేలకు పై ప్రైమరీ స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేసింది, 11 వందల హైస్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేసింది. అప్‌గ్రేడ్ చేసిన అన్ని స్కూల్స్‌కు టీచర్స్‌ను ఇచ్చాము. అప్‌గ్రెడేషన్‌కు గల పేట్రన్ ప్రకారం ప్రతి హైస్కూల్‌కు 9 మంది టీచర్స్‌ను ఇచ్చే విధంగా చేశాము. పాత రోజులలో అప్‌గ్రేడ్ అయిన స్కూల్స్‌లో ఇబ్బందె ఉన్నప్పటికీ, విద్యా వాలంటీర్స్‌ను కానీ ఎస్.జి.బి.టి టీచర్స్‌ను కానీ తీసుకుని, వాటిలో టీచర్స్ ఉండే విధంగా చర్యలు తీసుకున్నాము. మొన్న ఇచ్చిన ప్రమోషన్స్‌లో కానీ ట్రాన్స్‌ఫర్స్‌లో కానీ రూరల్‌లో అన్నీ నింపిన తరువాతే అర్బన్‌కు పర్మిషన్ ఇచ్చాము. ఎక్కడయినా కొన్ని స్కూల్స్‌లో ఇబ్బంది ఉంటే వాటిని గుర్తించి , టీచర్స్‌ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము. ఏదయినా ఉంటే లోకల్‌గా ఉండే డి.ఇ.వొలకు కానీ మాకు కానీ చెబితే తప్పకుండా స్కూల్స్‌లో టీచర్స్ లేని ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాము. కౌన్సిలింగ్ విషయం చెప్పారు. సాధ్యమైనంత వరకూ పకడ్బందీగా జరుగుతోంది. ఎక్కడయినా ఫెయిల్ అయితే, మా దృష్టికి తీసుకువచ్చిన దాని మీద చర్యలు తీసుకున్నాము కనుక ఆ రకంగా మా దృష్టికి తేవాలని కోరుతున్నాను. రిటైర్ అయితే ఖాళీలు ఉంటున్నాయన్నారు. పరీక్షలకు ముందు రిటైర్ అయితే ఆ సబ్జెక్ట్ చెప్పే వారు లేక ఇబ్బంది అవుతోందనేది గుర్తించి ఆ గ్యాప్‌ను ఫిలప్ చెయ్యాలనే ఆలోచన ఉంది. త్వరలో నిర్ణయం తీసుకుంటాము. సబ్జెక్ట్ టీచర్స్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాము. లేడీ టీచర్స్ గురించి అడిగారు. గర్ల్స్ స్కూల్స్‌లో లేడీ టీచర్స్‌నే వెయ్యాలని ఉంది. ఒక వేళ దొరకక పోతే 50 సంవత్సరాలు పైబడిన మగ వారిని వెయ్యాలని ఉంది. ఏదయినా ఉంటే మాకు తెలియచెయ్యండి. రాజయ్యగారు చెప్పారు. టెక్ట్స్ బుక్స్ ఈ సంవత్సరం అన్ని హైస్కూల్స్‌లో ఎస్.సి, ఎస్.టిలకు, బి.సి లకు 100 శాతం ఇచ్చాము. ఎక్కడా కూడా మెయిన్ సబ్జెక్ట్స్‌కు బుక్స్ రాలేదనే మాట లేదు. అటువంటివి ఉంటే రిపోర్ట్ చెయ్యాలని కోరుతున్నాను. చర్య తీసుకుంటాము. ఒవైసీగారు చెప్పారు. వేకెన్సీలంటే ఇప్పటికిప్పుడు నా వద్ద లేవు.ప్రతి రోజూ కూడా స్కూల్స్ అప్‌గ్రేడ్ చేసే విధానం జరుగుతోంది. వీటి నెంబర్ చెప్పలేము. మొన్న ఇచ్చిన 33 వేల పోస్టులకు గాను 22 వేలకు రిక్రూట్‌మెంట్ అయింది. మిగతాది బ్యాక్‌లాగ్ అయింది. అడ్జస్ట్‌మెంట్‌కు చర్యలు తీసుకుంటాము. ఉర్దూకి సంబంధించి రోస్టర్స్ విషయం కూడా రిల్యాక్స్ చేసి ఆర్డర్స్ ఇస్తున్నాము. ఉర్దూ మీడియంలో కూడా టీచర్స్‌ను ఫిలప్ చెయ్యడం జరుగుతుంది.

## విజయవాడ సమీపాన ఇసుక అక్రమ తవ్వకం

క్వ. నెం. 24 (5660)

సర్వశ్రీ ఎం. బుద్ధప్రసాద్(అవనిగడ్డ), కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వంతెనలు, బ్యారేజల దగ్గర ఇసుక త్రవ్వకాన్ని నిషేధించారా?
ఆ) ఆ నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ విజయవాడలోని కనక దుర్గమ్మ వారధి, ప్రకాశం బ్యారేజీల దగ్గ రఇసుకను అక్రమంగా తవ్వుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఇ) అయితే, అందుకు బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (డా. ఎన్. జనార్ధన రెడ్డి):-**

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) ఆ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే కౌలుదారుకి ఒక షోకాజ్ నోటీస్‌ను జారీ చేయడమయింది.అక్రమంగా త్రవ్వకాలు చెయ్యలేదని, నిర్ధిష్టపరచిన హద్దులలోనే త్రవ్వకాలు జరుగుతున్నాయని కౌలుదారు తెలియచేశారు. ఆరోపించిన విధంగా త్రవ్వకాలు జరగలేది డి.పి.ఒ, ఇ.ఇ (సాగునీటి శాఖ) లు తెలియచేశారు.

శ్రీ ఎం. బుద్ధప్రసాద్ః అధ్యక్షా, విజయవాడ వద్ద ప్రకాశం బ్యారేజి కింద కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో13 లక్షల ఎకరాలో సాగునీరు అందుతోంది. ప్రకాశం బ్యారేజ్ ద్వారా వి.టి.పి.ఎస్‌కు గాను 12 అడుగుల నీరు ఏడాది పొడుగునా నిలువ చెయడంతో, దానికి మరమ్మత్తులు లేక ప్రమాద పరిస్థితులలో ఉందని డెల్టా రైతాంగం ఆందోళన చెందుతున్నారు. గోరుచుట్టు మీద రోకటి పోటులా ప్రకాశం బ్యారేజి సమీపంలో అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చెయ్యడం డెల్టా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ బ్యారేజ్ దెబ్బతింటే కృష్ణా డెల్టాకు ప్రమాదం ఉంది. దానిని కాపాడకపోతే డెల్టా బీడుగా మారుతుంది. కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. బ్యారేజ్ సమీపంలో ఇసుక త్రవ్వకాలన్నీ బ్యాన్ చేసేందుకు ఆదేశాలు ఉన్నాయన్నారు. రీచ్ నెం. 1లో నిషేధాజ్ఞలు ఉన్నా కూడా, వాటిని ఉల్లంఘించి, విజయవాడ కనక దుర్గమ్మ వారధి వద్ద, ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇసుక త్రవ్వకాలు జరిపిన మాట వాస్తవం. లోడ్ చేసుకున్నట్లు ఫొటోలతో సహా పత్రికలలో వార్తలు ప్రచురితమయితే, ప్రభుత్వం సరైన విధంగా చర్యలు తీసుకోలేదని చెప్పడానికి విచారిస్తున్నాను.
ఉ.9.30

అంతేకాక, విజయవాడవద్దే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా వంతెనలు, అక్విడెక్ట్స్ విషయంలో ఇసుక త్రవ్వకాలు జరపడం వల్ల ఆ కట్టడాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం వుంది. వంతెనలు, బ్యారేజెస్ సమీపంలో ఎన్ని వందల మీటర్ల దూరం లోపల ఇసుక త్రవ్వకాలు జరుపరాదని నిషేధాజ్ఞలు విధించారో మంత్రిగారు తెలపాలని కోరుతున్నాను. వంతెనలను, అక్విడెక్ట్స్‌ను ప్రొటెక్ట్ చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలను తీసుకొంటుందో తెలపాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడే వారిపై ఎటువంటి కఠిన చర్యలను ప్రభుత్వం తీసుకొంటుందో చెప్పాల్సిందిగా కూడా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా ఉప నదులలో ఇసుక త్రవ్వరాదని హైకోర్టు ఆదేశాలు వున్నాయి. కాని మా కృష్ణా జిల్లాలో వాటని ఎవరూ పాటించడం లేదు. కృష్ణా జిల్లా, వత్సవాయి మండలం, కన్నెవీడు గ్రామ పరిధిలో మున్నేరు ఉపనదిలో జరుగుతున్న ఇసుక క్వారీయింగ్ వల్ల భూగర్భ జలాలు అడుగంటి, అక్కడి సాగునీటి, త్రాగునీటి స్కీమ్స్ పని చేయడం లేదని, బోర్లు ఇంకిపోతున్నాయని రైతాంగం చాలా ఆందోళన చెందుతున్నారు. ఇది ఒక రాజకీయ నాయకుడికి సంబంధించిన వ్యవహారం కనుక దీనికి అనుమతి ఇవ్వడం జరిగింది. దీనివల్ల చాలా ఇబ్బందుల పాలవుతున్నట్లు ఆ ప్రాంత ప్రజలందరూ మా దృష్టికి తీసుకురావడం జరిగింది.

అక్కడ తారక రామ ఎత్తిపోతల పథకం వుంది. రైతుల సహకారంతో నడుస్తున్న ఈ స్కీమ్ క్రింద సుమారు 700 ఎకరాల మాగాణి సాగు అవుతోంది. దీని సమీపంలో ఇసుక క్వారీయింగ్ జరుగుతున్నందున ఈ స్కీమ్ సరిగా నడవడం లేదని అక్కడ వున్న రైతాంగం భావిస్తున్నారు కనుక కన్నెవీడు గ్రామంలో ఇసుక క్వారీయింగ్‌ను నిలుపుదల చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మేడమ్, మంత్రిగారు ఇచ్చిన సమాధానమే ఎంత బాధ్యతారాహిత్యంగా వుందో ఒకసారి చూడండి. A show cause notice has been issued to the leaseholder immediately soonafter it was brought to the notice. In reply, the lessee denied the illegal quarrying and informed that he is doing quarrying within the prescribed limits. The D.P.O. and E.E. (Irrigation) reported that no illegal quarrying is noticed as alleged. అసలు ఇల్లీగల్ క్వారీయింగ్ జరుగుతోందని ప్రభుత్వం దృష్టికి ఎట్లా వచ్చింది? వాస్తవంగా మీరు ఎవరి ద్వారా ఎంక్వైరీ చేయించారు ? క్లియర్‌గా ఫొటోలతోసహా పత్రికలలో వేసారు. ఆ విధంగా పత్రికలలో ఫొటోలతో సహా క్లియర్‌గా వచ్చినపుడు డి.పి.ఒ. అండ్ ఇ.ఇ., ఇద్దరి స్టేట్‌మెంట్స్ ఆధారంగా చేసుకుని సమాధానం ఇచ్చారు. ఎందుకంటే, ఇది మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ప్రశ్న.

రాష్ట్రంలో వున్న బ్రిడ్జెస్ అన్నిటి దగ్గర ఇల్లీగల్ క్వారీయింగ్ జరుగుతున్న మాట వాస్తవం. ఈ విధంగా ఇసుక క్వారీయింగ్ చేసేవారు ఒక సిండికేట్‌గా ఏర్పడ్డారు, వారికి ఈ ఇసుక క్వారీయింగ్ ఒక బంగారు గుడ్లు పెట్టే బాతులాగ తయారైంది. అధికార పార్టీలో వున్న కొంత మంది నాయకులకు కాని, మంత్రులకు కాని, శాసన సభ్యులకు కాని ఇసుక క్వారీయింగ్ ఒక బంగారు గుడ్లు పెట్టే బాతులాగ తయారైంది. మా జిల్లాలో తీసుకుంటే, దిడుగు, వైకుంఠాపురం, అమరావతి – ఈ మూడు రీచెస్‌ను ఒక్క అమరావతి పేరు మీదనే చూపించి నడుపుకుంటూ, దిడుగు, వైకుంఠాపురం లలో ఇల్లీగల్ క్వారీయింగ్ జరుపుతున్నారు. కావాలంటే, మంత్రిగారు అక్కడకు వస్తే, నేను తీసుకువెళ్లి చూపిస్తాను. రీచ్ నెం.4, 6, 7 లలో పాట పెట్టి, పాట డబ్బులు కట్టకుండా చిన్న పాయింట్ మీద కోర్టుకు వెళ్లి, కోర్టు ఆర్డర్ పెట్టుకుని, ఒక్క రీచ్ నెం. 8 కు డబ్బులు కట్టి, 4, 6, 7 రీచ్‌లలో ఇల్లీగల్‌గా ఇసుక క్వారీయింగ్ జరుపుతున్నారు.

కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. అందుకనే, మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా ఇసుక వీకర్ సెక్షన్స్ హౌజింగ్ ప్రోగ్రామ్స్‌కు కాని, గవర్నమెంట్ కన్‌స్ట్రక్షన్స్‌కు కాని, బ్రిడ్జెస్‌కు కాని ఉపయోగపడుతుంది, ఒక లారీకి రు.300 సెస్ వసూలు చేస్తున్నారు, కాని ఒక లారీకి రు.1200 ఖర్చు పడుతోంది, వీకర్ సెక్షన్స్ వారు ఎఫెక్ట్ అవుతున్నారనే ఉద్దేశ్యంతో ఇసుక ఆక్షన్స్‌ను రద్దు చేసాము. అట్లానే మీరు కూడా ఇటువంటి అక్రమాలు జరగకుండా రద్దు చేస్తారా ?

ఇల్లీగల్ క్వారీయింగ్ చేసే వారి మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు, బాధ్యతా రహితంగా సమాధానమిచ్చిన డి.పి.ఒ., ఇ.ఇ. ల మీద ప్రభుత్వ పరంగా ఎంక్వైరీ చేసి యాక్షన్ తీసుకుంటారా అనేది మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

క్వారీయింగ్ విషయంలో అక్కడ జరుగుతున్న అక్రమాల మీద మీరు ఎంక్వైరీ వేస్తే, మేము ప్రూవ్ చేస్తాము. ఇసుక క్వారీయింగ్‌వల్ల మంచి నీటికి ఇబ్బంది జరుగుతుందని జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు మన ప్రభుత్వానికి ఒక రిపోర్ట్ ఏమైనా ఇచ్చారా ? ఇప్పుడు వున్న కరువు పరిస్థితులలో త్రాగునీటికి ఇబ్బంది ఏర్పడుతోంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకునైనా సరే, ఇసుక క్వారీయింగ్‌ను ఆపుతారా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఎక్కడంటే అక్కడ ఇసుక త్రవ్వడంవల్ల భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని మనం దానిని కంట్రోల్ చేసాము, దానిపైన బ్యాన్ పెట్టాము. హైదరాబాదు సిటీలో ఇసుక షార్టేజ్ చాలా ఎక్కువ అయింది. రు.5000, 6000 పెడితే కాని 9 టన్నుల ఇసుక దొరకడం లేదు. కృష్ణా బ్యారేజ్ క్రింద ఏరియాలో బ్యాన్ వుంది. ఆ బ్యాన్‌ను టోటల్‌గా అమలు పరుస్తూ, దాని క్రింద ఉన్న కొంత ఏరియాను క్వారీయింగ్‌కు ఇయర్‌మార్క్ చేసినట్లయితే బాగుంటుంది. అదే రకంగా తక్కువ ఖర్చులో సిటీకి ఇసుక తీసుకు రావడం కోసం రైల్వే ట్రాక్స్ ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఉపయోగకరంగా వుంటుంది. కృష్ణా నది సముద్రంలో కలిసే చోట ఇసుక తీసుకున్నా సమస్య వుండదు. హైదరాబాదు సిటీలో వున్న వారికి కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్‌కి కూడా ఇబ్బంది లేకుండా వుండే విధంగా క్రింది ప్రాంతాన్ని ప్రత్యేకంగా దీని కోసం కేటాయించి రైల్వే ట్రాక్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ? అటువంటి వారు ఎవరైనా ప్రైవేటు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చినట్లయితే వారికి సహకరిస్తారా అనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి హైమావతీ దేవి శోభ(శృంగవరపుకోట): అధ్యక్షా, విజయనగరం జిల్లాలో, నెల్లిమర్ల సమీపాన చంపావతి నదిలో సుమారు రోజుకు 200 లారీల ఇసుకను స్టీల్ ప్లాంట్‌కు తీసుకువెళుతున్న మాట వాస్తవమా ? దీని మీద కోర్టు ఒక ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది. రోజుకు 200 లారీల ఇసుకను తీసుకువెళుతుంటే, భూగర్భ జలాలు ఇంకిపోయే పరిస్థితి వుంది. కాబట్టి దీని మీద తీసుకున్న చర్య ఏమిటి అనేది మంత్రిగారు తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఉదయభాను (జగ్గంపేట): అధ్యక్షా, మీ ద్వారా పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారిని రెండు విషయాలు ఇసుక క్వారీయింగ్ గురించి అడగదలచుకున్నాను. కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో సుమారుగా రోజుకు వెయ్యి లారీలలో ఇసుక రవాణా హైదరాబాదుకు జరుగుతోంది. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్రాక్టర్‌కు ఎంత వసూలు చేయాలి, 10 టన్నుల లారీకి ఎంత వసూలు చేయాలి, అనేది మంత్రిగారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఒక ట్రాక్టర్‌కు రు.50, చిన్న లారీకి రు.150, 10 టన్నుల లారీకి రు.200 వసూలు చేయాలి. అలా కాకుండా ఒక్కొక్క లారీ వద్ద రు.800 నుంచి రు.1000 వరకు కాంట్రాక్టర్లు వసూలు చేస్తున్నారు. బలహీన వర్గాల వారి ఇళ్లకు ఉచితంగా ఇవ్వమని అన్నప్పటికీ, దానిని కూడా అమలు చేయడం లేదు.

లారీల నుంచి, ట్రాక్టర్ల నుంచి ఎంత వసూలు చేయాలనేది నిర్దిష్టంగా జిల్లా ఆఫీసర్లకు ఆదేశాలు ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. రెండో విషయం ఏమిటంటే, క్వారీయింగ్ చేసుకునే కాంట్రాక్టర్‌కు గ్రామానికి చుట్టూ సరిహద్దులు ఇస్తూ, ఒక మ్యాప్‌ను కూడా ఇస్తున్నారు. అయితే వారు ఆ సరిహద్దులను దాటి ప్రక్కనే వున్న 2, 3 గ్రామాలలోకి వెళ్లి క్వారీయింగ్ జరిపినప్పటికీ, జిల్లా అధికారులకు, సర్వేయర్లకు, ఫొటోలతో సహా అనేక సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోగా వారు కాంట్రాక్టర్‌నే సపోర్ట్ చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి పడుతోంది.

కొంత మంది కాంట్రాక్టర్లు ఆ ప్రాంతంలో ఇసుక క్వారీలు అన్నిటికీ కూడా స్టే లు తీసుకొచ్చి, ఆ స్టే వెకేట్ కాకుండా ఒకే క్వారీలో చేస్తున్నట్లుగా చూపిస్తూ, ఆ క్వారీల ద్వారా కొన్ని కోట్ల రూపాయల అక్రమార్జన చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీని మీద ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎన్.జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, బుద్ధ ప్రసాద్ గారు మాట్లాడుతూ నిర్దేశించిన ప్రాంతాలలో కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా క్వారీయింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇది మా దృష్టికి వచ్చిన వెంటనే డి.పి.ఒ., ఇ.ఇ., గారు అక్కడకు వెళ్లి ఇన్‌స్పెక్ట్ చేయడం జరిగింది.

ఉ.9.40

అప్పుడు ఎటువంటి క్వారీ జరగడం లేదు, కాబట్టి, ఆ కాంట్రాక్టర్ ఇచ్చిన సమాధానం ఆధారంగా చేసుకొని ఫరథర్‌గా చర్యలు తీసుకోవడం జరగలేదని తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- కాంట్రాక్టర్ సమధానముతో సంతృప్తి చెందినట్లు చెపితే ఎట్లా?

డా.ఎన్ జనార్ధనరెడ్డి:- మీరు మరో సప్లిమెంటరీ అడగండి. మీరు చెప్పింది నేను ఓపికగా విన్నాను. నా దగ్గర ఉన్న సమాచారాన్ని తెలియజేయడం నా బాధ్యత. డి.పి.ఓ. గారు, ఇ.ఇ. గారు యింక్వరీ చేసి, సంతృప్తి చెందిన పిమ్మట ఫరథర్‌గా యాక్షన్ తీసుకోలేదని తెలియజేస్తున్నాను. కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ, కాంట్రాక్టర్లు సిండికేట్ గా ఫామైనట్లు అన్నారు. వాటిపై వారి దగ్గర సమాచారం ఉంటే పంపించమనండి. రాష్ట్రములో ఎక్కడా క్వారీయింగ్ అలౌ చేయడం లేదు. కృష్ణా, గోదావరి నదుల బెడ్స్‌లో తప్పించి ఇతర ప్రాంతాల్లో క్వారీయింగ్ అనుమతి ఇవ్వడం లేదు. గతంలో అనుమతి ఇచ్చి ఉంటే, వారి అనుమతి సమయం పూర్తైన పిమ్మట ఫరథర్‌గా ఈ క్వారీయింగ్‌కి అనుమతి ఇవ్వమని తెలియజేస్తున్నాను. దిడుగు వైకుంటపురం లో అమరావతి అనే పేరుతో క్వారీయింగ్ చేస్తున్నట్లు చెప్పారు. దీనిపై విచారణ చేయిస్తాను. విచారణలు ఇల్లీగల్‌గా స్యాండ్ క్వారీయింగ్ జరుగుతుంటే యాక్షన్ తీసుకొంటాము. రీచ్ నెం. 467 గురించి చెప్పారు. వాటిపైన కూడా విచారణ చేయిస్తాను. ఇల్లీగల్ క్వారీయింగ్ ఆపించడానికి వెంటనే అధికార్లను పంపించి చర్యలు తీసుకొంటాము.

జియోలాజికల్ సర్వే గురించి చెప్పారు. విజయవాడ 2 లో ఎటువంటి జియోలాజికల్ సర్వే రిపోర్టు అందలేదని తెలియజేస్తున్నాను.

ట్రెయిన్ ద్వారా ఇసుక తీసుకురావాలంటే అది కాస్ట్ ఎఫెక్టివ్ కాదు అనుకొంటాను. ఒకవేళ ఎవరైనా ముందుకు వస్తే, పరిశీలిస్తామని ఇంద్రసేనారెడ్డి గార్కి తెలియజేస్తాను.

శోభ హైమవతి గారు చెంపావతి రివర్ వద్ద క్వారీయింగ్ గురించి చెప్పారు. ఎక్కడైనా క్వారియింగ్ చేయాలంటే రెండు మీటర్ల పైబడిన ఇసుకని మాత్రమే క్వారీయింగ్ చేయాలని ఆదేశాలు ఉన్నాయి పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగా ఒకవేళ క్వారియింగ్ చేస్తే వెంటనే చర్యలు చేపట్టమని అధికారులను ఆదేశిస్తాను. రేట్ల విషయం గురించి కూడా సభ్యులు చెప్పారు. లారీకి రూ.180లు, ట్రాక్టర్‌కి రూ.90లు, కార్ట్‌లోడ్‌కి రూ.18లుగా రేట్లు ఉన్నాయి. అధికం గా వసూలు చేయడానికి వీలు లేదని తెలియజేస్తున్నాను.

పరిశ్రమల శాఖ జి.ఓ.ఎమ్.ఎస్. నెం.356, తేదీ 22.11.1999 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారంగా మూడు వందల మీటర్స్ ఎగ్జిస్టింగ్ బ్రిడ్జ్, డ్యామ్‌కి దూరంగా క్వారీయింగ్ చేయాలన్న నిబంధన ఉంది. పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ శాఖ 15.06.02న జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 224 జారీ చేసింది. దీని ప్రకారం ఎ.పి. వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ చట్టం ప్రకారం 500 మీటర్ల తరువాతనే క్వారీయింగ్ చేయాలని, దాని లోపు చేయవద్దని నిర్ధేశించడం జరిగింది. మేజర్ డ్యామ్స్‌కి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఒక కిలో మీటరు వరకు క్వారీయింగ్ చేయకూడదని నిబంధనలు ఉన్నాయని కూడా తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER : Now onwards single supplementaries.

కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, కృష్ణా బ్యారేజీ దగ్గర ఇల్లీగల్ క్వారీయింగ్ జరుగుతోంది. కాంట్రాక్టర్ స్టేట్‌మెంట్ పై ఏమీ జరగలేదని, డి.పి.ఓ. ఇ.ఇ. గారు చెప్పిన దానితో స్యాటిఫై అయితే ఎట్లా? కృష్ణా బ్యారేజీ క్రింద ఉన్న లక్షలాది ఎకరాలకు సంబంధించిన సమస్య. కాబట్టి, డెరెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి యింక్వయిరీకి ఆదేశించండి. మేము ప్రూవ్ చేస్తాము.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- ఇరిగేషన్ ఎస్.సి. గార్ని పంపించి మళ్లీ విచారణ జరిపించి, ఒకవేళ అటువంటివి జరుగుతుంటే వెంటనే ఆపు చేస్తాను. We are also interested in that dam.

## రంగారెడ్డి జిల్లాలోని పర్యాటక ప్రదేశాల అభివృద్ధి

ప్రశ్న నెం. 25(5591)

సర్వశ్రీ కె.రేవతీపతి(టెక్కలి), డి. శివరాం(కందుకూరు) - గౌరవ నీయులైన పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రంగారెడ్డి జిల్లాలో పర్యాటక రంగాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేయాలని ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

ఆ) పర్యాటక ప్రాంతాలైన కీసరగుట్ట, అనంతగిరి గుట్టలను ముఖ్యమైన పర్యాటక ఆక ర్షణీయ ప్రదేశాలుగా అభివృద్ధి చేయనున్న విషయం వాస్తవమేనా ?

ఇ) అయితే, ప్రస్తుతం ఆ విషయం ఏ దశలో వుంది ?

**పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి తరఫున మద్యనిషేధం, అబ్కారి శాఖ మంత్రి (శ్రీ టి. సీతారాం):-**

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) కీసరగుట్టలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ 6 గదుల అతిధిగృహాన్ని నిర్మించింది. పర్యాటకుల సౌకర్యార్థం ఆ గృహాన్ని ఉపయోగించడమవుతున్నది. అనంతగిరిగుట్ట విషయంలో సమగ్ర బృహత్ ప్రణాళికను రూపొందించడం జరుగుతున్నది.

శ్రీ కె .రేవతీపతి :- మంత్రి గారి సమాధానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. హైదరాబాదు, సికింద్రాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో కొన్ని ప్రాంతాలను గుర్తించి డిస్నీ ల్యాండ్, బొటానికల్ గార్డెన్, నైట్ సఫారీ వంటి మేగా ప్రాజక్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొన్న మాట వాస్తవమా? అయితే, అది కార్యరూపం దాల్చిందా, ఏ దశలో ఉన్నాయి ?

గౌరవ ముఖ్యమంత్రి గారు ఆంధ్ర రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో ప్రత్యేకత సంతరించుకొన్న రాష్ట్రంగా గుర్తింపు తేవాలని అనుకొంటున్నారు. కాబట్టి ఇన్వెస్టర్స్‌ని ఆకర్షించడానికి ఎటువంటి చర్యలు గైకొన్నారు? వీరికి ఏమైనా రాయితీలు ఇచ్చే అంశం ప్రభుత్వ ప్రతిపాదనల్లో ఉందా?

హైదరాబాద్‌లో ఫుడ్ కోర్టులు, రాక్ గార్డెన్‌లను ఏర్పాటు చేయాలని తలంచి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించడం జరిగింది. అది ఎంత వరకు వచ్చింది.

హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర వ్యూయింగ్ టవర్ కం రెస్టారెంట్‌ని ఏర్పాటు చేయాలని అనుకొన్నారు. ఆ నిర్ణయం ఎంతవరకు కార్యరూపం దాల్చింది. నిర్మాణము చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

శ్రీకాకుళం జిల్లాలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకొన్న దత్తవరపు కోట బౌద్ధ కేంద్రంగా మార్పులు చేయాలని గత సమావేశములో చర్చించడం జరిగింది. అప్పుడు గౌ.మంత్రి గారు హామీ కూడా ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం :- అధ్యక్షా, వారు హైదరాబాద్‌కి సంబంధించిన మెగా ప్రాజక్టు గురించి చెప్పారు. చాలా వరకు చర్యలు ప్రారంభించడం జరిగింది. రాక్ గార్డెన్‌కి సంబంధించి ప్రభుత్వ నిధులు మంజూరు కాలేదు. అది ప్రయివేటు ఇన్వెస్టర్స్ కోసం ఆహ్వానించడం జరుగుతోంది. ఫుడ్ కోర్టు విషయంలో కూడా ప్రయివేటు ఇన్వెస్టర్స్‌కే ఇవ్వడం జరుగుతోంది. ఈ ప్రాజక్టు నక్లెస్ రోడ్డు ప్రక్కన వస్తుంది. రాక్ గార్డెన్‌కి రూ.27 కోట్లతో హైదరాబాద్ ఎంటర్‌టేన్‌మెంట్ అమ్యూజ్‌మెంట్ డెవలపర్ కంపెనీ అభివృద్ధి చేస్తున్నారు. మొదటి దశ ఏప్రిల్ మసానికి పూర్తౌతుంది. ఫుడ్ కోర్టుకి 4 కోట్ల 60 లక్షల రూపాయలతో వైస్‌రాయ్ హోటల్ అభివృద్ధి చేయడానికి కేటాయించడం జరిగింది.
ఉ.9.50

పనులు త్వరలో పూర్తి అవుతాయి. అలాగే బొటానికల్ గార్డెన్స్‌కు సంబంధించిన మొదటి దశలో రూ. ఒక కోటి ఖర్చుతో పూర్తి చేసి , గత సంవత్సరం ప్రారంభంలో రెండవ దశ రూ. 27 కోట్ల తో డిలారా ఎస్టేట్స్ వారు అభివృద్ధి చేయడానికి కేటాయించడం జరిగింది. పనులు పూర్తి కావలసి ఉంది. ఈ ప్రాజెక్ట్ కొత్తగూడెం వద్ద వస్తున్నది అలాగే నైట్ సఫారీ కూడా బొటానికల్ గార్డెన్ ప్రక్కన ఉంది. దానిని అభివృద్ధి చేయడం జరుగుతున్నది. ట్రాక్ ఇండియా వారు రూ. 60 కోట్లతో అభివృద్ధి చేయడానికి ఎమ్.ఓ.యు కూడా పూర్తి చేయడం జరిగింది. వారితో అగ్రిమెంటుకు వెళ్లాము. అలాగే డిస్నీ ల్యాండ్ ఈ కంపెనీ వారు హైదరాబాద్‌లో ఈ ప్రాజెక్ట్ పైన పనిని రెండు సంవత్సరాల తర్వాత పరిశీలిస్తామన్నారు. దాని మీద ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అమ్యూజ్‌మెంట్ పార్కుకు సంబంధించి ఇంతవరకు ఇ సిటీ ఎంటర్‌టెయిన్‌మెంట్ వారు చేపట్టడానికి ముందుకు వచ్చారు. తర్వాత విత్ డ్రా చేసుకున్నారు. ఆ ప్రాంతంలో పర్యాటక వినోద ప్రాజెక్టులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నాము. మొదటి దశలో రూ. 18 కోట్లతో 50 ఎకరాలలో గ్రీన్ పార్క్‌ను ప్రమోట్ చేస్తున్నాము. అలాగే వ్యూ టవర్స్‌కు సంబంధించి ఇందిరా పార్క్‌వద్ద ఒక కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రైవేటు సంస్థల వారు ముందుకు రాలేదు. ఐతే జూబ్లీ హిల్స్‌లో చేపట్టడానికి ప్రభుత్వం మరొక ప్రతిపాదన చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే రాయితీలకు సంబంధించి రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన పెట్టుబడి దారులకు ఈ క్రింది విధమైన రాయితీలు ఇవ్వడం జరుగుతోంది. సేల్స్ టాక్స్‌కు , లగ్జరీ టాక్స్‌కు 5 సంవత్సరాలు రాయితీ ఇస్తున్నాము. స్టాంప్ డ్యూటీకి సంబంధించి 70 శాతం రాయితీ ఇస్తున్నాము. అలాగే ప్రాజెక్టు రూ. 10 కోట్లకు పైగా ఉన్నట్లైతే ప్రభుత్వం ప్రత్యేకమైన రాయితీలను ఇచ్చేందుకు పరిశీలన జరుపుతుంది. అలాగే శ్రీకాకుళం జిల్లా దంతవరపు కోటకు సంబంధించి రాష్ట్ర పురావస్తు శాఖ త్రవ్వకాలను చేపట్టడం జరిగింది. ఒక కోటి రూపాయలను టూరిజం డిపార్ట్‌మెంట్ నుంచి కేటాయించవలసిందిగా కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపడం జరిగింది. ఈ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

## నల్గొండ జిల్లాలో సిమెంటు కర్మాగారాలకు క్వారీ భూముల లీజు

ప్రశ్న నెం .26(5258)

సర్వశ్రీ నోముల నరసింహయ్య , సున్నం రాజయ్య – గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) నల్గొండ జిల్లాలోని సిమెంటు కర్మాగారాలకు క్వారీ భూములను ప్రభుత్వం లీజుకు ఇచ్చిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే , ఒక్కొక్క కర్మాగారం ఎన్ని ఎకరాల విస్తీర్ణం గల భూమిని క్వారీ చేసింది?
ఆ వివరాలేమిటి?

ఇ) క్వారీ చేసిన భూములను మట్టితో నింపి మొక్కలను పెంచవలసిన బాధ్యత ఆ కర్మాగారాలపై ఉన్న విషయం వాస్తవమేనా?

ఈ) ఐతే, ఆ కర్మాగారాలు ఎన్ని ఎకరాల విస్తీర్ణం గల భూమిలో మొక్కలను పెంచారు? వారు ఏ ఏ రకాల మొక్కలను పెంచారు? ఆ వివరాలు ఏమిటి?

**గనులు , భూగర్భ శాఖ మంత్రి ( శ్రీమతి ఎ.ఉమా మాధవ రెడ్డి ):-**

అ) అవునండీ.
ఆ) వివరణ సభా సమక్షంలో ఉంచడమైనది.(అనుబంధము –1)
ఇ) అవునండీ.
ఈ ) వివరణను సభా సమక్షంలో ఉంచడమైనది.(అనుబంధము –2)

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా నేను మీ ద్వారా మంత్రి గారిని స్పెసిఫిక్‌గా కోరేదేమంటే, నల్గొండ జిల్లాకు సంబంధించి కృష్ణ ప్రక్కన ఉన్న గ్రామాలలో ఈ సిమెంటు కాలుష్యంతో ప్రజలకు ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులు రావడం జరుగుతోంది. అక్కడి జనాలు ఆ రోగాలతో మంచానపడుతున్నారు. అక్కడ నివసించే వారికి దానిని నయం చేసుకునే పరిస్థితులు లేవు. కనుక ఇందుకు కారణమైన కాలుష్యాన్ని నివారించడానికి కనీసం చెట్లను అయినా పెంచవలసిన అవసరం ఉంది. తమకు తెలియజేసేదేమంటే కరువు పచ్చదనం అని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అయితే ఇక్కడ శబ్ద కాలుష్యం కూడా ఏర్పడుతున్నది. నేను అడిగేది దయచేసి వాళ్లు కోట్లాది రూపాయల లాభాలను మైనింగ్ వారు క్వారీలతో ఆర్జిస్తున్నారు. మరి వారు చెట్లను పెంచేందుకుగాను ఈ ప్రభుత్వం ఏమైనా నిర్దేశకాలను పంపడానికి సిద్ధంగా ఉందా లేదా? ఎందుకంటే కాలుష్యాన్ని వెదజల్లే పని వాళ్లు చేయడం మూలంగా అక్కడ ఉంటున్న ప్రజలు కాలుష్యం బారినపడి

రోగాలపాలవుతున్నారు. కనుక ఈ విషయమై ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఈ మధ్యకాలంలో ప్రతి పరిశ్రమా కూడా కాలుష్యాన్ని వెదజల్లుతోంది కనుక ఆ పరిశ్రమలు చెట్ల కోసం కొంత స్థలం కేటాయించవలసిందిగా ప్రభుత్వం అన్నట్లుగా పత్రికలలో వార్తను నేను చూడడం జరిగింది. మరి అది ఈ సిమెంట్ కంపెనీలకు వర్తిస్తుందా? లేదా? నిజానికి ఈ పరిశ్రమల వారు మన ముఖాన దుమ్ము కొడుతున్నారు. ఈ విషయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా లేదా అన్న విషయాన్ని తెలియజేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి :- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో ఇప్పటి వరకు మైనింగ్ చేయబడిన 334 హెక్టార్స్‌లో 24 హెక్టార్స్‌లో చెట్లు నాటడం జరిగింది మిగిలిన భూమిలో ఇంకా మైనింగ్ కొనసాగుతున్నది. అది పూర్తి అయ్యే కొలదీ దశల వారీగా ప్లాంటేషన్ చేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. పర్యావరణ కాలుష్యం పరిస్థితి గమనించి, మైనింగ్ మొదలు పెట్టడానికి ముందు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైనింగ్ ద్వారా మైనింగ్ ప్లాన్ ఆమోదించాలి. దానిలో రెక్లమేషన్ ప్రొవిజను ఉంది. అంచెల వారీగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అవినీతిపరులైన అధికారులపై ఎ.సి.బి. వెబ్‌సైట్

ప్రశ్న నెం .27( 5208-A )

SRI S. UDAYA BHANU: Will the Chief Minister be pleased to state:

(a) Whether it is a fact that the Government has opened a Web site through ACB to facilitate the public at large to inform about the corrupt officials,
(b) If so, whether there is any increase in the number of traps and raids by the ACB in Hyderabad due to the same,
(c) Whether it is a fact that an official elected to Sri Venkateswara Housing Society, Jubilee Hills, Hyderabad is subjected to continual raids for the last 20 years at the behest of his opponents in the said society; and
(d) If so, the details thereof?

MINISTER FOR REVENUE (SRI ASHOK GAJAPATHI RAJU) (DEPUTISING THE CHIEF MINISTER)

(a) Yes, Madam
(b) No, Madam
(c) No, Mada m
(d) Does not arise.

శ్రీ ఎస్. ఉదయభాను :- అధ్యక్షా, ఈ అసెంబ్లీలో పి. నారాయణ రావు అనే ఒక చిన్న ఉద్యోగి మీద ఎ.సి.బి. వారు 1992 వ సంవత్సరంలో ఒకసారి, 2001వ సంవత్సరంలో ఒకసారి మొత్తం రెండుసార్లు దాడి చేసిన మాట వాస్తవమా కాదా అని నేను అడుగుతున్నాను. ఎసిబి వారు దఖలు చేసినట్లు చెబుతున్న ఎఫ్ఐఆర్‌లో సంపాదనకు మించిన ఆస్తి ఉందని పేర్కొన్న కాలం నారాయణ రావు మొత్తం సర్వీసుకు చెందిందా? లేక తిరిగి ఉద్యోగంలో 1999 సంవత్సరంలో జాయిన్ అయిన తర్వాత 2001 వ సంవత్సరంలో రైడ్ చేసిన దానికి సంబంధించిన ఎఫ్ఐఆరా అన్నది తెలుపవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. నారాయణ రావు మీద రెండు సార్లు ఎసిబి ఆడి జరిపింది. తర్వాత 1999లో ఒక ఎఫ్ఐఆర్ నమోదు

చేశారు. తర్వాత తిరిగి 2001 సంవత్సరంలో మళ్లీ దాడి జరిపి మళ్లీ ఒక ఎఫ్ఐఆర్ పెట్టారు. దానిలో ఏ ఎఫ్ఐఆర్‌లో రాసినవి అక్రమ ఆస్తులు అన్నవి కరెక్ట్ అన్నది మంత్రి గారిని తెలుపవలసిందిగా మీద్వారా అడుగుతున్నాను. తర్వాత ఇక్కడ ఎసిబి వారు చేసిన దాడులు చిన్నచిన్న ఉద్యోగస్తులపై చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో అనేక మంది ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధకారుల మీద విచారణకు ఆదేశాలు ఇవ్వమని గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ అనుమతిని కోరడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకూ , ఈ రోజు వరకూ ప్రభుత్వం వారి నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదు. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్. అధికారులపై ఎ.సి.బి. ఎటువంటి దాడులు జరపడం లేదు. తర్వాత ఏ ఏ ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ ఆఫీసర్ల మీద విచారణ కోసం పేర్లను అడిగారో కూడా ఆ పేర్లను మీరు మాకు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I was a little surprised with this supplementary because the question is related basically to Web site. The question put is viz., "Whether it is a fact that the Government has opened Web site through ACB to facilitate the public at large to inform about the corrupt officials." I said: "Yes, Madam." There is Web site and it is with me. I was thinking that the Hon'ble Member would be more interested to ask as how to facilitate the people to inform dishonesty and to arrest corrupt practices. Here, he has brought an employee's name, one Mr. Narayana Rao who was supposed to have been in the Assembly Secretariat. Yes. He knows that there are two cases against him. If he has any details of his dishonesty let him pass on information to me. We have no objection. Anybody who is dishonest we are not going to spare అని తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను. But, I do not think that this is a forum to discuss such things for one against another. The question asked in (b) is: "If so, whether there is any increase in the number of traps and raids by the ACB in Hyderabad due to the same". I said no because the trap cases are more or less similar to the past three years. Yes. They are going on. స్టేట్ వైడ్ కూడా డీటేల్స్ అన్నీ ఉన్నాయి. That is also available. Whether this employee is good or bad, I do not think that this is the forum to discuss it. If he is honest then courts are there. If he is dishonest he has to be hung. There are no two opinions about it.

ఉ.10.00

(అంతరాయం)

శ్రీ ఎస్.ఉదయభాను: అధ్యక్షా, నారాయణరావు ఉనే ఉద్యోగి మీద రెండు సార్లు రెయిడ్ చేశారు.1992 ఎఫ్ఐఆర్‌లో ఆయన అక్రమార్జన రు. 4,98,425 అని చెప్పారు. తరువాత తిరిగి 2001 సంవత్సరంలో 9 సంవత్సరాల తరువాత అవే ఆస్థులు చూపిస్తూ రు.1,68,86,500 గా చూపించారు. నేను మీద్వారా అడిగేది నారాయణరావు మొత్తం సర్వీస్‌కు చెందిందా? 1999-2000 సంవత్సరంలో ఆయన ఉద్యోగంలో ఉన్నప్పుడు తిరిగి రెండవసారి రెయిడ్ చేసిన ఎఫ్ఐఆర్ ఆస్థులు కరెక్టా అని మీ ద్వారాఅడుగుతున్నాను. రెండవది ఎసిబి వారు ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్సు మీద విచారణ నిమిత్తం అనుమతి అడిగారు, దానికి రెండు సంవత్సరాలకు పైగా అయినది . వార్తా పేపర్లో వాళ్ల పేర్లతో సహా వచ్చింది. అయితే దాని మీద ప్రభుత్వం ఇప్పటి వరకు ఏమి చర్య తీసుకున్నారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The Hon'ble Member is asking about this particular individual. Narayana Rao.There are two crimes registered against him. Cr. No.5 ACB C.R in 1992 and Cr. No.16 ACB C.R in 2001. The law wil take its own course.

The next question he asked was with regard to All India Service Officers. I understand that. The cases are under investiation. Government orders are awaited in respect of some cases. Some cases are pending with COE and Courts. There are some cases against All India Service Officers and I will get details and I will let you know.

మేడమ్ స్పీకర్: క్వొశ్చన్ నెం .5436

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి): అధ్యక్షా, వారు లిస్టు ఎప్పుడు పెడతారు?

శ్రీ పి.అశోకగజపతిరాజు:అధ్యక్షా, They asked some cases. వెబ్‌సైట్‌లో ఆ డిటైల్సు అన్నీ కూడా ఉన్నాయి. I have taken a print out. Employees who are dismissed from service on the charges of dishonesty are there. . వెబ్‌సైట్‌లో ఏమేమి ఉన్నాయి They are open.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఏమి చెబుతారో వినండి, వినకపోతే ఎట్లా? వినండి, వినండి.

(అంతరాయం)

SRI P. ASHOK GAJAPATHI RAJU: I will let them know about details in respect of certain cases.

SRI J.C. DIWAKARA REDDY: We want specific directions from the Chair.

MADAM SPEAKER: I will not allow.

(అంతరాయం)

శ్రీ ఎస్. ఉదయభాను: అధ్యక్షా, ఆ వివరాలు ఏప్పుడు ఇస్తారు? ఆ పేర్లు మాకు సర్క్యులేట్ చేయండి, ఎప్పుడు ఇస్తారో డేట్ చెప్పండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I have already mentioned that I would let them know.

SRI J.C. DIWAKARA REDDY: The Minister has agred to place before us. But, when?

శ్రీ ఎస్. ఉదయభాను: అధ్యక్షా, ఎసిబి వారు ఐఎఎస్ , ఐపిఎస్. ఆఫీసర్సును విచారణ కోసం ప్రభుత్వాన్ని అడిగారు. ఆ పేర్లు సభకు ఎప్పుడు ఇస్తారో తెలియచేయండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What is it that I have said? I said that I would give extract. They wanted some cases and some more details. They want some cases to be removed in respect of some fellows. I am not going into it. No person who is dishonest will be protected by this Government.

(అంతరాయం)

(సర్వశ్రీ వేణుగోపాలరెడ్డి, జె.సి. దివాకరరెడ్డి, ఉదయభాను, తిప్పేస్వామి,  వరదరాజుల రెడ్డి, కె.ఆర్.సురేష్‌రెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

ఉ.10.10

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:  ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఎఫ్.ఎస్. అధికారుల పేర్లు ఎప్పుడు సభలో పెడతారో చెప్పమనండి. మేడమ్, మీరు మా రెస్క్యూకు రావాలి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి(బాలకొండ):  స్పెసిఫిక్ డేట్ చెప్పమనండి.

శ్రీ ఎస్. ఉదయభాను:  మాకు సరైన సమాధానం రాలేదు మేడమ్.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(నరసన్నపేట):  ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఎఫ్.ఎస్. అధికారుల పేర్లు ఎప్పుడు సభలో పెడతారో చెబితే చాలు.

మేడమ్ స్పీకర్:  మీకు మిగిలిన ప్రశ్నలన్నీ అవసరం లేదు.  ఆల్‌రెడీ 9.30-. దాటిపోయింది ఇంకా షార్ట్ నోటీసు  క్వశ్చన్స్ , జీరో అవర్ ఉన్నాయి.

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:  సభలో ఆ లిస్ట్ పెట్టటానికి మంత్రిగారు ఒప్పుకున్నారు.  పెద్దపెద్దవారిని వదిలిపెట్టి చిన్నచిన్నవారిని పట్టుకుంటే ఎట్లా?  మీరు డైరెక్ట్ చేయండి మేడమ్.

SRI K.R. SURESH REDDY:  You kindly direct them.

మేడమ్ స్పీకర్:  వెళ్లి కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:  మీరు అట్లా అంటే ఎట్లా మేడమ్, మీరు కూడా అదే నిర్ణయానికి వస్తే మేము ఏమి చేయగలం మేడమ్.  వారిని మేమేదైనా అన్యాయంగా అడిగామా?  సభలో ఆ లిస్ట్ ఎప్పుడు పెడతారో చెప్పమని అడిగాము.

శ్రీ నోముల నరసింహయ్య:  వార్త పేపర్లో వివరాలు వచ్చాయి.  అవునో, కాదో చెబితే ఏమౌతుంది.

మేడమ్ స్పీకర్:  మీరు వెళ్లి కూర్చోండి.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ గౌరవసభ్యులు తమకు కేటాయించిన స్థానాల్లో ఆసీనులయ్యారు)

SRI P. ASHOK GAJAPATHI RAJU: What is that I can tell, Madam?  I need clarity on this because the question is on the web site.  I have answered it.  Some people have lobbied for some dishonest person called Narayana Rao.  There are two cases against him.  O.K.  Law will take its own

course. Then they asked about All India Services. There is action going on. But dishonesty is exposed only at a particular stage. What is that they want? If they are clear about what they want, then we can respond.

శ్రీ ఎస్. ఉదయభాను: మీ ద్వారా మంత్రిగారిని నేను స్పష్టంగా అడిగింది రెండు పాయింట్స్ మాత్రమే. అందులో ఒకటి ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ పేర్లతో సహా రెండు సంవత్సరాల క్రితం వార్త పేపర్లో వచ్చింది. ఫలానా ఫలానా ఆఫీసర్స్‌పై ఎ.సి.బి. అధికారులు విచారణ నిమిత్తం ప్రభుత్వ అనుమతి కోరినట్లు వార్త పేపర్లో మొట్టమొదటి పేజీలో వచ్చింది. విచారణకు సిద్ధంగా ఉన్న ఆ పేర్లు సభలో ఎప్పుడు పెడతారు? విచారణకు పర్మిషన్ ఎప్పుడు ఇస్తారు? ఎవరెవరి పేర్లు అందులో ఉన్నాయి? రెండవ విషయం ఏమంటే అసెంబ్లీలో పనిచేస్తున్న నారాయణరావుపైన ఎ.సి.బి. అధికారులు రెండుసార్లు రైడ్‌చేసి కేసులు పెట్టారు. అయితే ఆ కేసుల్లో కన్‌ఫ్యూజన్ ఉన్నది. 1992లో ఒక ఎఫ్.ఐ.ఆర్., 2001లో మరొక ఎఫ్.ఆర్.ఆర్. నమోదు చేశారు. 1992లో నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్.లో సుమారు రూ.4,95,000 విలువైన ఆస్తులు కలిగి ఉన్నట్లు చూపించారు. 2001లో అవే ఆస్తులను ఉదహరిస్తూ వాటి విలువనే రూ.1,68,86,000గా చూపించారు. ఆస్తులు ఏమీ పెరగలేదు, అవే ఆస్తులను చూపించారు. అవే ఆస్తులను మొదటిసారి చూపించినప్పుడు ఒక రేటుకు, రెండవసారి చూపించినప్పుడు మరొక రేటుకు చూపించారు. వాటిల్లో ఏది కరెక్ట్? దీనిని క్లారిఫై చేయాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈనాడు ఎ.సి.బి. వారు చిన్నచిన్న ఉద్యోగస్తులైన క్లర్క్స్ , సూపర్‌వైజర్స్ మీద మాత్రమే రైడ్స్ చేస్తున్నారు. ప్రభుత్వంలో గెజిటెడ్ ఆఫీసర్స్ లెవెల్లో ఎక్కువ అవినీతి జరుగుతుందనేది వాస్తవం. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఎఫ్.ఎస్.లలో అవినీతి అధికారులను విచారించాలని ఎ.సి.బి. తీసుకున్న నిర్ణయం సముచితమైన నిర్ణయం. దానికి ప్రభుత్వం ఎప్పుడు అనుమతి ఇస్తుంది? ప్రస్తుతానికి ఎంతమందిని అనుమతించారు? వారివారి పేర్లు ఏమిటి? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే ఈరోజో, రేపో లేక ఈ సమావేశాలు ముగిసే లోపలో వారి పేర్లు సభలో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు: గౌరవసభ్యులు వార్త పేపర్లో రెండు సంవత్సరాల క్రితం ఏదో వచ్చిందన్నారు. రెండు సంవత్సరాల క్రితం వార్త పేపర్లో ఏమి వచ్చిందో నాకు తెలియదు. ఆ వార్త పేపర్ కాపీ ఉంటే దయచేసి పంపించండి. We can have a look at it and respond to it at that time. That is as far as that point is concerned. రెండవ విషయం ఏమంటే ఎవరో నారాయణరావట, మన అసెంబ్లీలో పనిచేస్తాడట, ఆయనపైన, I don't like dishonesty. So against that type of person whether case No.1 is correct or case No.2 is correct or all these things are there. There are Courts to finalise that type of things. What is correct and what is not correct-- there are Courts to finalise. It does not get finalised on the Floor of the Assembly. About the information, there are two cases and I gave you the crime numbers also of both the cases. So, whatever it is, it is for the Courts to decide. We don't interfere with it at all. Next thing is that they are asking about the names of those persons whose cases are under investigation and whether they are gazetted officers or All India Officers and all that. The question is that information under investigation will not be disclosed. Once the thing is finalised and it is charge-sheeted, it will be made public.
ఉ.10.20

అధ్యక్షా, ఇంతకుముందు నేను లేని సమయంలో ఐ ఎ ఎస్ ఐ పి ఎస్ లాంటి ఆలిండియా ఆఫీసర్ల ను అవినీతి ఆరోపణలపై ఎవరెవరిని ప్రాసిక్యూట్ చేయవలసివుందో తెలుపుతూఏ సీ బీ ఒక రిపోర్టును తయారు చేసి ప్రభుత్వ అనుమతి కోసం పంపించిందని ఆయా ఆఫీసర్ల పేర్లను సభ ముందుంచుతామని 10/15 నిమిషాల క్రితం మంత్రి గారు చెప్పారు. ఆయనగారు చెప్పిన మాట మేరకు ఆ పేర్లను ఎప్పుడు సభ ముందుంచుతారు?

SRI P.ASHOK GAJAPATHI RAJU: You read the question. I do not draft the questions. I am not their P.S. to draft their questions. I do not draft them. What is it that they have asked? "(a)

Whether it is a fact that the Government has opened a web site through ACB to facilitate the public at large to inform about the corrupt officials, (b) if so, whether there is any increase in the number of traps and raids by the ACB in Hyderabad due to the same, and (c) whether it is a fact that an official elected to Sri Venkateswara Housing Society, Jubilee Hills, Hyderabad is subjeted to continual raids for the last 20 years at the behest of his opponents in the said society, and (d) if so, the details thereof." For (a) my answer is "Yes, Sir" and for (b) and (c) I have answered "No, Sir" and for (d) I answered "Does not arise." This is my answer. If you have made it the main question, probably main answer would have come. Out of this you have asked that. I said that I will give you the extract. It is not with me because I did not anticipate that you are going to come this way. That is all and it is not relevant. Therefore, on these two angles I did not anticipate. I did not anticipate a member lobbying for a dishonest person. That also I have seen today. Whatever it is, this Government will not encourage any dishonesty.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ అన్నారు ఆయనగారు చూశారట ఒక సభ్యుడు ఒక డిజానెస్ట్ పర్సన్ కోసం లాబీయింగ్ చేస్తున్న విషయం ఆయనగారు చూశారట. అదే ఒక చిన్న ఉద్యోగి డిజానెస్ట్ పర్సన్ అయితే సభ్యుడు స్పెసిఫిక్‌గా అడిగిన క్వశ్చన్‌కు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలి కదా. సభ్యుడు అగిన స్పెసిఫిక్ క్వశ్చన్ ఏమిటంటే పది సంవత్సరాల క్రితం అదే చిరుద్యోగిపై రెయిడ్ చేసినప్పుడు పట్టుబడిన ఆస్తులను లిస్టవుట్ చేసి వాటిని ఆనాడు నాలుగు లక్షల రూపాయలుగా విలువ కట్టారు. పది సంవత్సరాల తరువాత అదే ఉద్యోగిపై ఈమధ్య రెయిడ్ చేసినప్పుడు దొరికిన అవే ఆస్తుల విలువను కోటి రూపాయలుగా లెక్క కట్టారు. అడిగిన స్పెసిఫిక్ క్వశ్చన్ ప్రకారం నాలుగు లక్షలున్న అప్పటి అవే ఆస్తులు విలువ ఇన్‌ఫ్లేటెడ్ వాల్యూ ప్రకారం ఇప్పుడు కోటి రూపాయలయిందా? లేక ఇంకా అదనపు ఆస్తులు కూడా అందులో వున్నాయా అని అడిగితే మంత్రి గారు నిర్దయగా, అన్యాయంగా, దుర్మార్గంగా ఒక సభ్యుడు డిజానెస్ట్ పర్సన్‌ను వెనకేసుకొస్తున్నారనే మాట మాట్లాడడం చాలా అన్యాయం. మంత్రి గారికి నిజంగా నైతిక విలువలుంటే తోటి సభ్యునిపై చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకోవాలి. సభ్యునికి క్షమాపణ చెప్పాలి. డిజానెస్ట్ పర్సన్ వెనకేసుకొస్తున్నారన్న ఆరోపణ చేసిన మంత్రి గారు సంస్కారవంతులైతే ఏ సీ బీ అవినీతి ఆరోపణలపై ఎవరెవరిని ప్రాసిక్యూట్ చేయడానికి గడచిన రెండు మూడు సంవత్సరాలుగా పర్మిషన్ కోరుతున్నదో ఆ ఫైలును వులుకూ పలుకూ లేకుండా ఈ ప్రభుత్వం కింద పెట్టుకుని ఎందుకు కూర్చుందో, ఆ పెద్ద పెద్ద అధికారులను ఎందుకు షీల్డ్ చేస్తున్నదో చెప్పాలి. ఆ ఫైలును తమ దగ్గర పెట్టుకుని ఆ తిమింగలాలను బ్లాక్ మెయిల్ చేసి వాళ్లతో తమకు కావలసిన పనులు చేయించుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. అందుకే ఇన్ని సంవత్సరాలుగాఈ సమస్యను నానుస్తున్నారు. ఆ పేర్లను సభ ముందుంచుతామని ఇదే సభలో మరి ఇప్పుడు వారి పేర్లు చెప్పకుండా ఎందుకు ప్రొటెక్ట్ చేస్తున్నారు? ఇంతకుముందే వారి పేర్లు సభలో చెబుతామన్నారు.కాబట్టి వారి పేర్లను బయట పెట్టండి. ఇప్పుడైనా పెడతారా? ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? పెడితే ఎప్పుడు బయట పెడతారు? రేపా? ఎల్లుండా? మరుసటి రోజా? ఎప్పుడు? ఆ డేట్ చెప్పాలని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: There are two angles to what the Leader of Opposition has said. One is regarding dishonest person, Mr.Narayana Rao. He has said that I have called them for lobbying for a dishonest person. Yes, to my mind it is lobbying. I have no two things about it. There are two crimes here. The second crime of which I just gave its number also, is still under investigation. If they are trying to find out whether all these items are listed in the crime number, then it is a fairly big thing, and are fairly big with mercedez benz cars. Whether fanciful list people are to be protected in this House or not, I do not know. Whether it is a fact or not, there are Courts to decide. I think it is unnecessary whether the people who have mercedez benz cars and swimming pools in their houses very honestly work here, I do not know. This is taking things a little beyond the scope of our intentions here. The second angle has arisen in the discussion. What is it? I also read out the question. I have not drafted the question. If they wanted to talk about All India Services Officers, they could have suitably drafted it. I did not stop them. I said that I will put the extract. I will get the extract. I did not say so and so names will be put under investigation. I can give the extract. But I am not giving a date.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిఃఅధ్యక్షా, మంత్రి గారు ఇంత ఇర్రెస్పాన్సిబుల్‌గా మాట్లాడకూడదు. మా సభ్యుడు అడిగింది he just wanted to elicit some information.ఆ ఉద్యోగి తరఫున సభ్యుడు లాబీయింగ్ చేసే ప్రయత్నం చేశారు అతను

లాబీయిస్ట్ సభ్యుడు అన్న అర్థం వచ్చేటట్లు మాట్లాడడం చాలా తప్పు. దుందుడుకు తనం . ఇప్పటికైనా ఆయన గారు చెప్పిన మేరకు ప్రాసిక్యూషన్ కోసం ఏ సీ బీ వారు ప్రభుత్వం యొక్క శాంక్షన్ కోరుతూ ఇచ్చిన రిపోర్టులో ఎవరెవరి పేర్లున్నాయో అధికారుల ఆ పేర్లు సభకు తెలియజేస్తానని కొన్ని నిమిషాల క్రితం చెప్పారు. అది ఎప్పుడు తెలియజేస్తారో దాని గురించి చెప్పమనండి.

**ఉ 10.30**

మీది పారదర్శకత గల ప్రభుత్వం కదా, ట్రాన్స్‌పరెంట్ అండ్ స్మార్ట్ గవర్నమెంటు కదా మీది. అన్నీ కూడా మీకు ఫింగర్‌టిప్స్ మీద వుంటాయి . అవినీతి అంతాన్ని చూడడానికే వున్నారు కదా మీరు. సంవత్సరాల తరబడి ఫైలును క్రింద పెట్టి కూర్చున్నారు. మీరు ఆ ఫైలు మీద కూర్చున్నారు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డిగారికి కూడా మా లాంగ్వేజీ వచ్చింది, so words like accountability, responsibility and transparency were used. Madam Speaker, now we are in Question Hour and you are kind enough to admit that question. Who stopped them from asking another question with clearly what they have in mind. Madam Speaker, I have been asked to apologize. But I want to tell that I will never apologize on this issue.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, మా సభ్యుడు ఇన్ఫర్మేషన్ ఎలిసిట్ చేయడానికి ప్రయత్నం చేస్తే, మంత్రిగారు మాట్లాడుతూ మా సభ్యుడు అవినీతి గల చిరుద్యోగులతో లాబీ చేస్తున్నాడనే పద్ధతిలో మాట్లాడారు. దాన్ని విత్‌డ్రా చేసుకోండనంటే ఆయనగారేమో ...I will not express regrets and I will not apologie.. అన్నారు చాలా కేటగారికల్‌గా . ఆయన సంస్కారాన్ని, సంస్కృతి, ఆలోచనా విధానాన్ని ఈ దేశానికి, ప్రపంచానికే వదలేద్దాం . దాని గురించి పట్టించుకోవడం లేదు. ఓ.కె., మీ బ్యాక్‌గ్రౌండును, మీ ఆలోచనా విధానాలను మీరే వుంచుకోండి, ఎలా కావాలంటే అలా వుంచుకోండి. ఒక గౌరవ సభ్యుడి గురించి మంత్రిగారు ఆవిధంగా మాట్లాడారు. దాని మంచిచెడ్డలు ఆయనకే వదలేద్దాం . మేమల్లా ఒక్కటే అడుగుతున్నాం . పెద్ద పెద్ద ఉద్యోగుల సంగతేమిటి? మీరు ఇప్పుడే ఒప్పుకున్నారు. మెయిన్ క్వశ్చన్‌లో అది లేదు, ఆవిషయం మాకు తెలుసు . సప్లిమెంటరీ క్వశ్చన్‌లో వచ్చింది, పెద్దపెద్ద అవినీతి అధికారుల లిస్టును ఇస్తామని ఇంతకుముందు అన్నారు. ఆ లిస్టును ఇస్తామని పొరపాటున అన్నారో, తెలిసి అన్నారో తెలియక అన్నారో మాకు తెలియదు కాని మొత్తం మీద ఇస్తామన్నారు. ఇప్పుడు మళ్లీ ఇవ్వమంటున్నారు. అవినీతి అధికారులను మీరెందుకు షీల్డ్ చేస్తున్నారు? వారితో లాబీ ఎందుకు చేస్తున్నారు? వారిని ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఏమొచ్చింది? మీకు, మీ ముఖ్యమంత్రిగారికి ఏమి సంబంధాలున్నాయి వాళ్లతో? లాభాలేమైనా వున్నాయా? వాటాలు పంచుకుంటున్నారా? అవినీతి అధికారులను ఎందుకు వెనకేసుకొస్తున్నారో చెప్పండి. మా సభ్యుడి గురించి ఎంతో అన్యాయంగా మాట్లాడారు. రిగ్రెట్స్ కూడా చెప్పమన్నారు. ఫైన్, చెప్పవద్దు. కాని మీరు ఇంత పెద్దపెద్ద అధికారులను, ఉద్యోగస్తులను, తిమింగిలాలను ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇదే హౌస్‌లో చాలా సార్లు అడిగాము, ఎందుకు ఆపేర్లు బయటపెట్టడం లేదు?

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు: అధ్యక్షా, నేను చెప్పిందేమంటే... I said that I will place the abstract before the House and I will place it.

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, I would request the Leader of the Opposition to look at the time. ఇప్పటికే క్వశ్చన్ అవర్‌కు రెండున్నర గంటలు పట్టింది. కనీసం ఇప్పటికైనా క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేసుకోవలసి వుంది. Government have categorically answered everything. Whether the opposition liked

it or not, the Government have fulfilled its duty. Soon after the Question Hour is over, we have to take up the discussion on drought. మా పార్టీ తరపున, అదే విధంగా ఇతర పార్టీల తరపున డ్రౌట్ మీద ఇంకా లిస్టవుట్ చేసిన ముప్పై మంది మాట్లాడవలసి వుంది. క్వశ్చన్ అవర్‌కే రెండున్నర గంటలు పడితే మిగతా బిజినెస్ సంగతేమిటి? ఈరోజు ఒంటిగంటకు కరవు కు సంబంధించి రిప్లై ఇవ్వాలి, అంత లోపల మనం డిబేట్ పూర్తి చేసుకోవాలి. దయచేసి హౌస్ టైమును సేవ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు సమస్యల్లా అవినీతి గల ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను ప్రాసిక్యూట్ చేస్తామని ఎసిబి వాళ్ళు కొందమంది పేర్లను ప్రభుత్వానికి ఇచ్చారు. వారి పేర్లను హౌస్‌లో ఎపుడు పెడతారో డేట్ చెప్పండి. ఈరోజు 13 వ తారీఖు, పెడతాం, పెడతాం అంటే ఎలా? అవినీతి గల ఐఏఎస్, ఐపిఎస్ అధికార్లను ప్రాసిక్యూట్ చేస్తాం, మాకు పర్మిషన్ ఇవ్వండని ఎసిబి వాళ్ళు మిమ్ములను అడిగారు. ఆ అవినీతి అధికార్ల లిస్టును కూడా మీకు ఇచ్చారు ఎసిబి వాళ్ళు . ఎపుడు పెడతారో స్పెసిఫిక్‌గా ఒక డేట్ చెప్పండి, సమస్యే వుండదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU : Madam Speaker, I had stated that I will put it before the House and I will do it.

**(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు లేచి నిలబడి నో, నో అని నినాదాలు చేశారు.)**

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః అధ్యక్షా, మీరు ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వండి. ఆ పేర్లను హౌస్‌లో పెడతామని స్వయంగా మంత్రిగారే ఒప్పుకున్నారు, ఎప్పుడు పెడతారో చెప్పమనండి.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్)ః మేడమ్, వాళ్ళు ఒక డేట్ చెప్పవచ్చు కదా? అందులో ఇబ్బందేముంది?

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అమ్మా, మీరు చెప్పండమ్మా. ఒక డేట్ చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ః ఇంకా కొన్ని క్వశ్చన్స్ వున్నాయి. వాటిని పూర్తి చేద్దాం . దయచేసి కూర్చోండి. మంత్రిగారిని క్వశ్చన్ అడగడానికి ఇంతకుముందే మీకు అవకాశం ఇచ్చాను. దయచేసి కూర్చోండి.

**ఉ. 10.40**

**(ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు)**

డా. వై.ఎస్. రాజశేడర్‌రెడ్డి ః అధ్యక్షా, ఈ హౌజ్ గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మీపై ఉంది. ఈరోజు గడచిన అరగంట, నలభై నిమిషాలుగా జరిగిన చర్చ మీరు చూసారు. మెయిన్ క్వశ్చన్ కాకుండా సప్లిమెంటరీగా మరొక ఉప ప్రశ్న వచ్చింది. ఆ ప్రశ్న మేరకు ఆఫీసర్స్ లిస్ట్‌ను హౌజ్‌లో ఉంచుతామని కమిట్‌మెంట్ ఇచ్చారు మంత్రిగారు. ఆ కమిట్‌మెంట్ మేరకు లిస్ట్‌ను ఎప్పుడు ఇస్తారో చెప్పమంటే నేను డేట్ చెప్పను, నా ఇష్టం వచ్చినప్పుడు పెడతా అంటే ఇది ప్రజాస్వామ్యంలో మంత్రిగారు జవాబు చెప్పే పద్ధతిగా ఉందా లేక ఏదైనా రాచరికపు వ్యవస్థలో రాజులు, రారాజులు జవాబు చెప్పే పద్ధతిలో ఉందా? చెప్పాలమ్మా ఇది, మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? ప్రజాస్వామ్యంలో ఈ హౌజ్ లెవల్ చాలడంలేదా ఆయనకు? ఈ హౌజ్ మెంబర్స్ ఎవరూ ఆయన లెవల్‌కు రావడంలేదా? ఆయనేమో మహారాజు అనుకొంటున్నారా? మేమందరం సామాన్య ప్రజలలాగా కనపడుతున్నామా ఆయనకు? ఆయన పరిపాలనలో మేమేమైనా సబ్జక్ట్స్‌మా? ఈ హౌజ్‌లో ఎట్లాకనపడుతున్నాం

ఆయనకు?   Madam Speaker, is it not your responsibility to protect the rights of the Members of this House ? You please come to our rescue.

మేడమ్ స్పీకర్ :   దయచేసి వినండి, ఇది సింగిల్ సప్లిమెంటరీ క్వశ్చన్. తొమ్మిదిన్నర తరువాత సింగిల్ సప్లిమెంటరీ తీసుకొంటున్నాం. అయినా నేను లీడర్ ఆఫ్ ది అపొజిషన్‌కు అవకాశం ఇవ్వడం జరిగింది. రిప్లయి ఇవ్వడానికి మినిస్టరుగారికి కూడా అవకాశం ఇవ్వడం జరిగింది. ఇట్లా అయితే ఎట్లా? వాట్ టు డు?

SRI P. ASHOK GAJAPATHI RAJU : Madam Speaker, we have to read both C and D parts of the question together. The C part says " whether it is a fact that an official elected to Sri Venkateswara Housing Society, Jubilee Hills, Hyderabad , is subjected to continuous raids for the last 20 yeas at the behest of his opponents in the said society". Madam, I do not know as to who the said opponents are. But in this august House itself there are lobbies acting for and against it. It is there. This House heard about these things on many occasions.

The D part says " If so, the details thereof " There are two crime numbers and two cases have been booked against the concerned person and law will take its own course. That is one angle.

The other angle is, they want some details about All India Officers. I said that I will place it in abstract and I am willing to place it in abstract. It is under investigation and we will not reveal it, because there are ways of handling investigations. We do not scuttle the investigations. That angle I have made it very clear. Madam, he talks about basing this thing on some information in a news item published in Vaartha. Actually, I do not know what it is all about. When I know what it is, then I will certainly respond.

మేడమ్ స్పీకర్ (డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారిని ఉద్దేశించి) :   నేను ఆల్‌రెడీ అవకాశం ఇచ్చాను, మినిస్టర్‌గారు రిప్లయ్ ఇచ్చారు. If you do not like it, you can record your protest for that. అంతకంటే ఇంకా ఏం కావాలండీ?

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి :   ఆయనగారి రిప్లయితో మీరు సాటిస్‌ఫై అయ్యారా అధ్యక్షా? ....సమస్యల్లా ఎక్కడ వుందంటే ఇంకో విషయం కూడా చెపుతాను. దాదాపు 18 మాసాల క్రితం విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్‌లో బోలెడన్ని ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి, ఆ ఇర్రెగ్యులారిటీస్‌కు సంబంధించి ముగ్గురు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లను ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషన్ ఇవ్వమని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగితే 18 మాసాలుగా పర్మిషన్ ఇచ్చే ఆ ఫైల్‌ను క్రింద పెట్టుకొన్ని కూర్చున్నారు. 18 మాసాలైనా పర్మిషన్ ఇవ్వకుండా అసలు ఆ ఫైలు ఎప్పుడు వెలుగు చూస్తుందో అర్థం కాని పరిస్థితి ఉంది. అదేవిధంగా ఎ.సి.బి. ఫైల్ కూడా సంవత్సరాలు దాటిపోయింది, మీరు పర్మిషన్ ఇవ్వడం లేదు. సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్‌కు సంబంధించిన ఫైల్స్‌ను మీ దగ్గర పెట్టుకొని వాళ్లతో అన్ని రకాలైన అన్యాయమైన పనులు చేయించడానికి , వారిని బ్లాక్‌మెయిల్ చేయడానికి వాడుకొన్నారు తప్ప మరొకటి కాదు. పారదర్శకత అంటే అర్థం లేని పరిస్థితి వస్తోంది. మాటిమాటికి క్వశ్చన్ చూడమంటారు ఆయన. క్వశ్చన్ చూసామండీ, అందరం చూసాం, హౌజ్‌లో మెంటర్స్‌ము చూసాం, ప్రపంచం చూసింది. అయితే సప్లిమెంటరీని కూడా చూడమని మేము అడుగుతున్నాం . ప్రాసిక్యూట్ చేయడానికి ఎ.సి.బి. పర్మిషన్ కోరిన ఆఫీసర్ల పేర్లను బయట పెట్టమంటే హౌజ్‌లో పెడతామన్నారు. అయితే ఎప్పుడు పెడతారని అడిగితే రారాజులాగా వ్యవహరిస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? రాచరికంలో లేమండీ , ఇది రాజుల పాలన కాదండీ, మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. మీరు రాజుగా మాట్లాడకండి, మంత్రిగా మాట్లాడండి. ప్రజాస్వామ్యంలో మంత్రి అనే విషయం గుర్తుపెట్టుకోండి.....

(కాంగ్రెస్ సభ్యులనుంచి 'షేమ్' 'షేమ్')

ఇట్లా అయితే ఎట్లా? మేము డేట్ అడుగుతున్నాం . ఏ.సి.బి. పర్మిషన్ అడిగిన వారి పేర్లను ఈ సభలో తెలియజేస్తామని వారుప్రామిస్ చేసిన మేరకు వారి పేర్లు ఎప్పటిలోగా తెలియజేస్తారో డేట్ చెప్పమనండి. ఆ డేట్ చెప్పకుండా సభా సమయాన్ని పూర్తిగా వృధా చేస్తున్నారు ఈ మంత్రిగారు, ఈ ప్రభుత్వం . సభా సమయాన్ని వృధా చేస్తున్నది మేము కాదు. ప్రభుత్వ పక్షమే వృధా చేస్తున్నది. ప్రభుత్వ పక్షం ఈవిధంగా వ్యవహారం చేయకూడదు. దయచేసి డేట్ చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నేను ఉప ప్రశ్నకు సంబంధించిన సమాధానంలోకి వెళ్లడం లేదు. నా బాధంతా ఏమిటంటే అశోక్ గజపతిరాజుగారు ఈ సభలో అందరికీ తెలిసిన వారు. ఆయన ఎవర, ఆయన బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి, ఆయన వ్యక్తిత్వం ఏమిటి, ఆయన నిజాయితీ ఏమిటి, ఆయన ఇంటిగ్రిటీ ఏమిటి అనేది మనందరికీ తెలుసు. 1978లో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు, అదేవిధంగా అశోక్ గజపతిరాజుగారు ఒకేసారి ఈ సభకు వచ్చారు అప్పటినుంచి ఇప్పటివరకు ఒక పార్లమెంటరీ ఫంక్షనరీగా , ఒక ఎం .ఎల్.ఎ. గా ఈ సభల సత్‌సాంప్రదాయలను నెలకొల్పడానికి ,బిజినెస్‌ను రెగ్యులేట్ చేయడానికి ఆయన ఏరకంగా సహకరిస్తున్నారో మనం గమనిస్తున్నాం .

ఉ.10.50

1978 నుంచి ఇప్పటివరకు అశోకగజపతిరాజుగారు రాజకీయాల్లోకి వచ్చిన తరువాత పూర్వీకుల ఆస్థిపాస్తులుగాని, 1978 నుంచి ఇప్పటివరకు ఆయన ఆస్థిపాస్తులుగాని పెంచుకున్నారో, లేకుంటె, వారి ఆస్థిపాస్తులు తగ్గుతున్నాయా? 1978లో రాజశేఖరరెడ్డిగారి ఆస్థిపాస్తులు ఏమిటి? 1978లో అశోకగజపతిరాజుగారి ఆస్థిపాస్తులు ఏమిటి? 2002లో రాజశేఖర రెడ్డి గారి ఆస్థిపాస్తులు ఏమిటి? 2002లో అశోకగజపతిరాజుగారి ఆస్థిపాస్తులు ఏమిటి? ఒకసారి ఆలోచన చేస్తే బాగుంటుంది . హండ్రెడ్ పర్సెంటు ఇంటిగ్రిటి వున్న వ్యక్తిని పట్టుకుని, క్యారెక్టరు వున్న మనిషిని పట్టుకుని-- ఈరోజు మారుతున్న పరిణామాలను, సాంఘికపరిణామాలకు స్పంధించే వారి ఫ్యామిలిని, అన్నిరకాలుగా త్యాగాలకు సిద్ధమైన వ్యక్తిపై నిందాపూరితమైన ప్రసంగాన్ని, వ్యక్తిగతంగా మాట్లాడడం బాగా లేదు . ఒక ఫ్యూడలిస్టుగా, భూస్వామిగా, రాజుగా ప్రయత్నం చేయడం – మాట్లాడడం ఇది నిజంగా ఘోరమైన అన్యాయం . ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు . అశోకగజపతిరాజుగారు ఏమి అన్నారు . శ్రీ రాజశేఖరరెడ్డిగారు సమాధానం రాబట్టడానికి ప్రయత్నం చేయడంలో అభ్యంతరం లేదు . కాని అశోకగజపతిరాజుపై వ్యక్తిగతమైన నిందలు వేయడం సబబుకాదు . ఇది మీ యొక్క స్టేచరుకు సరైంది కాదు . ఆత్మసాక్షిగా చెప్పండి? వాట్ ఈజ్ అశోకగజపతిరాజు? ... సభలో ఉన్నవారు ఏ ఒక్కరు కూడా ధైర్యం వుంటె, అశోకగజపతిరాజుగారి క్యారెక్టరు మీద, ఇంటిగ్రిటి మీద ఛాలెంజ్ చేయండి? కాని వ్యక్తిగతంగా నిందలు వేయకూడదు . సభాసంప్రదాయాన్ని కాపాడండి? ఇది సరైంది కాదని మనవి చేస్తున్నాను . వ్యక్తిగత ధూషణలకు పోవద్దు . మమ్మల్ని కట్టడి చేయండి? సభను కట్టడి చేయండి?

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – అధ్యక్షా, శ్రీ కడియం శ్రీహరిగారు చాలా ఆవేశపూరితమైన ప్రసంగాన్ని చేశారు .....

శ్రీ కడియం శ్రీహరి – ఆవేశం కాదండి .....

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – ఆలోచనాపూరితమైన, లేదా, ఆవేధనా పూరితమైన ప్రసంగాన్ని ....

(అంతరాయం )

మీకు ఏది కావాలంటె అది చెప్పుతాను . ఆవేశం, ఆలోచనా , ఆవేధనా అన్ని మిళితమైన ప్రసంగాన్ని విన్నాం అధ్యక్షా .....

శ్రీ కడియం శ్రీహరి – మీ ఆత్మ సాక్షిగా చెప్పండి? .....

డా .వై .ఎస్ . రాజశేఖరరెడ్డి – అశోకగజపతిరాజుగారి ఆస్థులు 1978వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా ఆయన మేము అందరం ఎంఎల్ఏలము అయనప్పటికి ఇంతవరకు ఆయనా నేనూ, ఇక్కడో అక్కడో ఏదో సభలో మెంబర్సుగా వున్నాము – లోకసభలోనో ఇక్కడో వున్నాను . గవర్నమెంటు వారిది – 1978 వ సంవత్సరంలో ఆయన ఆస్థులు ఏమిటి, 2002లో ఆయన ఆస్థులు ఏమిటి? 1978 లో నా ఆస్థులు ఏమిటి? 2002లో నా ఆస్థులు ఏమిటి? ఇవన్ని ఎంక్వయిరి చేయించడానికి ఒక సిట్టింగా హైకోర్టు జడ్జితో లేదా అంతకు తక్కువకాని అధికారులు ఏ ఒక్కరితోనైనా ఎంక్వయిరి వేయించండి. ప్రభుత్వం మీది , అధికారం మీది. ఆ కార్యక్రమం – వెంటనే వేయించాలని గట్టిగా కోరుతున్నాను, డిమాండు చేస్తున్నాను . దాంతోపాటు అదే 1978 సంవత్సరంలో శాసనసభకు ఎన్నికైన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి ఆస్థులను కూడా ఎంక్వయిరి వేయించుకొండని , మరొక్కసారి సవినయంగా కోరుతున్నాను . నారాచంద్రబాబు గారి ఆస్థులు ఎంక్వయిరి విషయంలో దానికి సంబంధించిన నిర్ణయాన్ని మీకే వదిలిపెడుతున్నాను . కావాలంటె వేసుకోండి లేకుంటె మానుకోండి. అదికూడా చెప్పుతున్నాను . టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు – పోతే, నేను ఇంతకు ముందుకూడా, ఆయన అవినీతిపరుడుఅనో, ఆయనలో నిజాయితి లేదు అనో, లంచగొండి అనో అనలేదు . ఇప్పుడు కూడా అనలేదు . చెక్‌చేసుకోండి. ఇప్పుడుకూడా అనడం లేదు . ఆయన ఈ హౌసులో చెప్పిన మాటను నిలబెట్టుకోనే పద్ధతిలో మాట్లాడడం లేదు . ప్రజాస్వామ్య వ్యవస్థలో –– ఈ హౌసు లెవెల్ చాలడం లేదు ఏమో, సభ్యులు ఆనడం లేదు ఏమో, ప్రజాస్వామ్యంలో పద్ధతిగా మాట్లాడాలి . ఒక రాజుగా మాట్లాడకూడదు – రారాజుగా మాట్లాడకూడదు, మంత్రిగా మాట్లాడాలనె విషయం చెప్పాను . ఐ స్టాండు బై ఇట్ .నా సమస్య ఇది . Is the Government answerable to the House or not? If the Government is answerable to the House -- మీరు చెప్పిన లిస్టు – మీరు ఒప్పుకున్న లిస్టు, ఎసిబి నుంచి ప్రాసిక్యూషన్ కోసం అడిగిన లిస్టు, మీరు చెప్పిన మేరకు – పెడతామన్న మేరకు డేట్ చెప్పాలని ఒకే ఒకటి అడిగాము . ఎప్పుడు పెడితారు, రేపా, ఎళ్లుండా, సోమవారమా చెప్పండి డేట్? హైటెక్ గవర్నమెంటు, స్మార్టు గవర్నమెంటుగా చెప్పుకుంటున్నారు . ఎప్పటికప్పుడు ఇన్‌ఫర్‌మేషన్ ఫింగర్ టిప్స్ మీద వుంటుంది కదా? ఎందుకు చెప్పరు మీరు? ఇటువంటి అవినీతి ఆఫీసర్లను అందరిని కొమ్ము కాసే కార్యక్రమాన్ని మీ ప్రభుత్వం చేస్తున్నది . ఇటువంటి పనిని – ప్రయత్నాన్ని అశోకగజపతిరాజుగారిచేత చేయుస్తున్నది . వారు కాదు సమస్య . ఇప్పటికైనా కూడా డేట్ చెప్పాలని కోరుతున్నాను . నేను ఒకరిని అపనిందల పాలు చేయడం లేదు . అశోకగజపతిరాజుగారు అవినీతిపరుడు అని అనలేదు .

DR. M.V. MYSOORA REDDY(Kamalapuram): Point of Order, Madam. I would like to quote from the second paragraph of page 479 of Kaul and Shakdhar. “Minister can ask for a notice if he is not in a position to answer a supplementary question at once. “

మేడమ్ స్పీకర్ – తరువాత చదువండి? ....

డా . ఎం.వి. మైసూరారెడ్డి – తరువాత చదువుతాను మేడమ్ – ఈ ప్రశ్నను నేను చూశను మేడమ్ . నేను ఆయనను అడగడం లేదు . నేను ఫర్‌దర్‌గా అడుగుతే చదువుతాను . ఫర్‌దర్‌గా రావడం లేదు . నేను చెపేపది వినండి? తరువాత మీరు రూలింగు ఇవ్వండి? నేను అభ్యంతరం పెట్టడం లేదు . సప్లిమెంటరిస్ వచ్చినప్పుడు సభలో, ఆఫీసర్స్ గురించి – ఐఎఎస్ అధికారుల లిస్టు గురించి అడిగారు . లిస్టు పెడతామన్నారు . పెడతాను అన్నప్పుడు –– నేను ఒక సలహా ఇస్తాను మేడమ్ – మీకు ఇష్టం వుంటె, రూలింగు ఇవ్వండి లేకుంటె లేది . ఐఎఎస్ , ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల లిస్టుతోపాటు నోటీసు పంపిస్తాను – మీరు దానికి యస్ ఆర్ నొ చెప్పమనండి?

SRI P. ASHOK GAJAPATHI RAJU: I could not understand the point of order. There are few things here, which are very clear. The first one is that are we in free India? Yes. Is the Government responsible to the people through the House? Yes. Does the House run by the rules and procedures? Yes. Do parliamentary practices and the Constitution of India govern those rules and procedures? Yes. If these are the answers then what is happening?

I am fortunate to have been born in free India. I am very proud of my background. I am proud because that my family has never been feudal in attitude. I am proud because my grandfather lost his estate since he had supported the freedom movement. I am proud for the achievement of my father. And I feel that I should rise up to the occasion so that my children will be proud of my honesty. I cherish the values. Of course, there are people who are against me in elections or other wise. I was always accused that I am feudal and I have come from feudal background.

ఉ.11.00

అశోక్ రా అంటే రాచరికాలట. రా అంటే రాజు అట. We are all citizens of free country. There are procedures and there are rules. We have seen enquiries on the Floor of the House. When we are in opposition, the other party to which Mr. Rajasekhar Reddy belongs was in rule. They put an enquiry on the properties of former Chief Minister (i.e., the then Leader of the Opposition Mr. N.T. Rama Rao). It is not a new issue. We all know as to what has happened. They put an enquiry by constituting a House Committee. Our present Legislative Affairs Minister and myself worked in that committee. We all know what has happened.

{Interruptions from Congress benches}

ఎంతవరకు వెళ్లిపోయింది అంటే సిటింగ్ కోర్టు జడ్జితో -- Y.S. Rajasekhar Reddy Garu, the Leader of the Opposition has very generously offered that his assets and my assets should be enquired. He has equated both of us. I think that in character we both are very, very different.

{Laughter}

I do not accuse him of being feudal and of being dishonest. But every body knows my character and his character. Let us keep character out of parliamentary practices. Let us leave character out of parliamentary practices. Let us come to the issue on hand. Let us come to the question on hand. What is the question and what is that they are seeking? Is it a bona fide supplementary?

DR. Y.S. RAJASEKHAR REDDY: It is a bonafide supplementary.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What is that they are demanding? If I do not concede to your demand, does it mean that all parliamentary practices, procedures of business of the House has to come to a grinding halt? Does it mean that it is a form of dictatorship? Let us be reasonable in our attitudes. Let us work to strengthen democracy, let us work to strengthen accountability and let us work in the interest of the people.

మేడమ్ స్పీకర్:- డ్రౌట్ మీద డిస్కషన్ వద్దా? ఈ ఒక్కప్రశ్ననే కంటిన్యూ చేద్దామా? మిగతా బిజినెస్ వదిలేద్దామా?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ నేను ఆఫర్ చేస్తున్నాను, నా ఆస్థులు కాని, వారి ఆస్థులు కాని విచారణ గురించి అన్నారు. ఎందుకు చేయవలసి వచ్చింది? కడియం శ్రీహరి గారు అడిగితే నేను ఒప్పుకున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- ఎస్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఎస్. గవర్నమెంట్‌లో మీరు ఉన్నారు. మీరు అడిగితే నేను ఒప్పుకున్నాను. వేయండి. అది ఏదో నేను తప్పు చేసినట్లు మాట్లాడతారు ఏమిటి? ప్రొవొకేషన్ ఎవరి దగ్గర నుంచి వచ్చిందో అందరూ గమనిస్తున్నారు.

శ్రీ కడియం శ్రీహరి:- రాజు, రారాజు అని చెప్పింది మీరు కాదా? అది తప్పు కాదా?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- కరక్ట్. కరక్ట్ అయ్యా. I am standing by it. ఆస్థుల గురించి, ఆస్థులకు సంబంధించిన వాటి గురించి అడిగింది తెలుగు దేశం పార్టీలో ఉన్న మంత్రులు కాని మేము కాదు. అధ్యక్షా, ఆయన గారు అంటారూ బోనాఫైడ్ సప్లమెంటరీ ఎసిబి అడిగిన ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్ల లిస్టులు దీనికి సంబంధించి ఉప ప్రశ్న బోనాఫైడ్ సప్లమెంటరీ ఔనా, కాదా అన్నది ఆయనను డిసైడ్ చేయమనండి. అది బోనాఫైడ్ సప్లమెంటరీ ఔనా, కాదా అన్నది ఆయన జవాబు చెప్పకముందే ఆలోచన చేయవలసి ఉండె. జవాబు కూడా చెప్పారు. జవాబు చెప్పిన తరువాత అది బోనాఫైడ్ సప్లమెంటరీ కాకుండా ఎట్లా పోతుంది? రాజా వారూ చెప్పండి సర్. మీరైతే మేమంతా అడిగితే ఈ హౌస్‌కి ప్రభుత్వానికి సంబంధించి బాధ్యత ఉంటుంది. The Government is responsible to the House. వారంతట వారు లిస్టు ఇస్తామని చెప్పిన తరువాత మేమంతా అడుగుతున్నాము. ఎప్పుడు ఇస్తున్నారు? అది కూడా ఎట్లా? ఇస్తామని చెప్పిన తరువాత ఎప్పుడు ఇస్తారు అంటే మేము చాలా పెద్ద ఘోరమైన అపరాధం చేస్తున్నట్లు, మేము అడగకూడని ప్రశ్న అడుగుతున్నట్లు ఈ విధంగా వ్యవహారం చేస్తూ మాట్లాడితే ఏమి అర్థం. సమస్య చాలా సింపుల్. గంట సేపటి నుంచి---

మేడమ్ స్పీకర్:- మోర్‌దేన్ వనవర్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఇది చాలా చిన్న సమస్య. గడచిన 3, 4 సంవత్సరాల నుంచి మీ ప్రభుత్వం ఈ విధంగా షీల్డ్ చేస్తున్నారు. నేను ఇంకొకటి కూడా చెబుతున్నాను. ఏసిబి ఇచ్చింది లిస్ట్. సిబిఐ కూడా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌కి సంబంధించి ముగ్గురు ఐఎఎస్ ఆఫీసర్లను ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషన్ ఇవ్వమంటే 18 మాసాల నుంచి పర్మిషన్ ఇవ్వడం లేదు. మీరు ఎందుకు ఈ విధంగా చేస్తున్నారు? మీరు ఎందుకు షీల్డ్ చేస్తున్నారు? వారికి, వీరికి ఏమి సంబంధాలు? వారితో ఎన్నెన్ని పాపాలు చేయించుకునే కార్యక్రమంలో మీరు ఉన్నారు. బెదిరిస్తున్నారా? బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా? ఏమిటి సమస్య? ఈ సమస్యను అర్థం చేసుకోవలసిన అవసరం మాకు ఉంది. ఈ రాష్ట్ర ప్రజలకు ఉంది. ఈ ప్రభుత్వం హౌస్‌కి మాత్రమే జవాబుదారి కాకుండా, మాకే కాకుండా ఈ రాష్ట్ర ప్రజలకు పూర్తిగా జవాబుదారి. సంవత్సరాల నుంచి ఈ విధంగా ఆఫీసర్లను ఎందుకు షీల్డ్ చేస్తున్నారు? ఎందుకు భయపడుతున్నారు? కారణాలు అడిగితే చెప్పలేదు. ఒకే ఒక లిస్ట్ మేము అడిగిన లిస్ట్ అనుబంధ ప్రశ్న ద్వారా వచ్చిన దానికి ఆయన చెప్పిన జవాబు ప్రకారం ఎప్పుడు ఏ డేట్ లోపల జవాబు చెప్పమనండి. రేపా, ఎల్లుండా? సోమవారమా?

శ్రీ పి.అశోకగజపతి రాజు:- మీరు లెగిస్తే లేవండి. మీరు కూర్చుంటే కూర్చోండి అని --I think that this is a wrong attitude. This has no relation to any parliamentary practices. This thing exhibits a feudal attitude. I am not calling him feudal but it exhibits feudal attitude. I will stick by whatever I have said. I will place the abstract. There is no problem. I have always been parliamentarian of some standing. We are accountable to the people, irrespective of the fact that Rajasekhar Reddy does it or not. We do not go by him at all because if we go by him, there are lot of other problems that will come up. We have no intention of opening that type of Pandora box. We will stick by what we said. We are accountable.

(Interruptions)

మేడమ్ స్పీకర్:- మీరు అంతా అడిగారు. I have given you ample time. No. No.

ఉ.11.10

MADAM SPEAKER: The remaining questions are deemed to have been answered.

## బాలికా శిశు రక్షణ పథకం కోసం ఉద్దేశించని నిధుల వినియోగం

ప్రశ్న నెం.28(5436)

Sarvasri Gadde Babu Rao(Cheepurupalli), D.Sivaram and Kondabala Koteswara Rao (Madhira) - Will the Minister for Women and Child Welfare be pleased to state:

a) whether it is a fact that Government have issued a G.O.Ms.No.47 dt. 12-07-99 providing an amount of Rs.10.00 lakhs for the women subjected to atrocities;
b) whether it is also a fact that the said fund has to be utilized to meet legal expenses and take care of education and other benefits given to the victimes under the Girl Child Proctetion scheme;
c) whether it is fact that the said scheme has not been published and the procedure laid down in the GO need to be simplified; and
d) if so, the steps taken by the Government in this regard?

MINISTER FOR WOMEN DEVELOPMENT, CHILD WELFARE & DISABLED WELFARE (SMT. S. SARSWATHI):

a) Yes, Sir.
The fund is meant for providing immediate financial relief to the victims of atrocities and enable them to seek justice in a court of law.
b) No, Sir.
c) & d) No. Sir.

The scheme has been given wide publicity. Simplification of the procedure is being considered.

## గిరిజనాభివృద్ధి కొరకు బృహత్పథకాలు

ప్రశ్న నెం . 29( 5205 H)

G. Jaipal Yadav(Kalvakurthi), Y.Yella Reddy(Makthal), M.Chandrasekhar(Jadcherla) and K. Dayakar Reddy (Amarachintha) Will the Minister for Tribal Welfare be pleased to state:

a) whether there is any proposal to take up a mega scheme for the allround development of girijans;
b) if so, whether any survey has been conducted in this regard and the steps taken to provide the necessary facilities; and
c) whether there is any proposal to take up a special scheme especially for the alround development of the 250 girijan thandas in Kalwakurthy constituency?

MINISTER FOR TRIBAL WELFARE (SMT. M. MANI KUMARI):

a) No, Sir.
b) Does not arise.
c) No, Sir.

However, the on-going Tribal Welfare schemes are being implemented through Project Officer, ITDA, Srisailam, Project Officer, MADA, Mannanur and District Tribal Welfare Officer, Mahaboobnagar for the development of Scheduled Tribes in Kalwakurthy Constituency also.

## వేరుశనగ పరిశ్రమకు ప్రోత్సాహం

ప్రశ్న నెం . **30( 5336)**

G.Chinna Reddy(Wanaparthi), Anam Vivekananda Reddy, S.Uday Banu, Anam Ramanarayana Reddy(Rapur), K. Venkata Reddy(Nalgonda) and K.Prabhakar Reddy(Thamballapalli) Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that the groundnut industry is facing recession in the State; and
(b) if so, the Government has any proposals to encourage the people living on the groundnut industries?

MINISTER FOR MAJOR INDUSTRIES & COMMERCE (SRI K. VIDYADHAR RAO):

(a) No, Sir. The prices of edible oils, including groundnut oil are not depressed.
(b) Does not arise.

MADAM SPEAKER: Short Notice questions are postponed.

Now, the House is adjourned for Tea Break.

(The House then adjourned at 11.12 AM for Tea Break)

(The House re-assembled at 11.33 AM with the Hon'ble Speaker in the Chair)

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 26th Annual Report of A.P.Forest Devlopment Corporation Limited for the year 2000-01in compliance with Section 619-A of the Companies Act, 1956.

2. A copy of the 23rd Annual Report of A.P. State Irrigation Development Corporation Limited for the year 1996-97, in compliance with Section 619-A of the Companies Act,1956.

## హోమ్ మంత్రి స్టేట్‌మెంట్

## మున్సిఫ్ వార్తాపత్రిక కార్యాలయముపై 12వ తేదీన దాడి జరిగినట్లు అందిన పిర్యాదు గురించి

SRI T. DEVENDER GOUD: On the complaint of one Naseem Arifi, Executive Editor of Munsif Urdu Daily that on 12th November, 2002 at 21.15 Hrs. Amjadulla Khan s/o late Amanulla Khan went to the Munsif office (Opp.L.B.Stadium) along with 40 associates, absued and beat up the staff members, threatened them with dire consequences and ransacked the furniture before leaving the place. A case in Cr.No.346/2002 u/ss 147, 323, 427, 447, 506 & 149 IPC was registered at Abides Police Station. The police promptly reached the scene to control the situation.Two special parties were immediately formed to locate the offenders and case is under investigation.

In another complaint that at about 4.30 Hrs. on 13th November, 2002, one Mohd. Fazal Ahmed, Phote-plate Maker in Munsif was injured by 3 unknown miscreants near Salarjung Musesum. A case in Cr.No.141/2002 u/s 307 IPC was registered at Mir Chowk Police Station. Case is under investigation.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, so far no arreast has been made. I would like to know when will these people be arrested. I am thankful to the Hon-ble Minister for giving the statement.

SRI T. DEVENDER GOUD: It happened yesterday only. We have formed special teams. They are on the job.

## వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి స్టేట్‌మెంట్

## మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ నియామకం గురించి

....

డా. కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, పారా మెడికల్ వర్కర్స్ వేకెన్సీస్ రాష్ట్రంలో సుమారు 2300 వున్నాయి. ఆగస్టులో వ్రాతపరీక్షలు నిర్వహించడం జరిగింది.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, స్టేట్‌మెంట్ సర్క్యులేట్ చేయలేదు.

డా. కోడెల శివప్రసాదరావు: ఆగస్టులో పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్షలు నిర్వహింపబడిన కొద్ది రోజులకే బోగస్ యిన్‌స్టిట్యూషన్స్ ద్వారా , బోగస్ సర్టిఫికేట్స్ తెచ్చుకొని పరీక్షలకు అప్పియర్ అయినట్లు వెలుగులోకి వచ్చింది. సెక్రటరీ, హెల్త్ డిపార్ట్‌మెంట్ శ్రీమతి నీలం సహానీ కమిషన్ వేయడం జరిగింది. కమిషన్ రిపోర్ట్ కూడా వచ్చింది. వచ్చిన రిపోర్టును బట్టి నిర్దిష్టంగా ఏమి చర్య తీసుకోవాలనే దాని మీద 'లా ' ఒపీనియన్‌కు పంపించాము. వారం రోజుల్లో రిపోర్టు తీసుకోవడం, చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## లఘుచర్చ

## రాష్ట్రంలో నెలకొని వున్న అనావృష్టి పరిస్థితి మరియు ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యల గురించి

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్ధిపేట): అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: మాట్లాడవలసిన సభ్యులు చాలామంది వున్నారు. కొంతమంది అయినా మాట్లాడడానికి అవకాశం కల్పించవలసి వుంటుంది. ప్రతి సభ్యునికి ఐదు నిముషాలు అవకాశం యివ్వబడుతుంది. ఈ రోజు రిప్లయ్ కూడా వుంటుంది. లిస్టులో చివర వున్న వారికి క్లారిఫికేషన్ కొరకు అనుమతి యివ్వడం జరుగుతుంది.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, కొందరికి గంటలు, గంటలు, రోజుల తరబడి అవకాశం యిచ్చి, కొందరికి ఐదు నిముషాలే యివ్వడం మంచిది కాదు. లిమిట్ పెట్టండి. నేను త్వరగానే ముగిస్తాను.

రాష్ట్ర ప్రభుత్వం అనేక సందర్భాలలో, భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా అద్భుతమైన పరిపాలన అందిస్తామని చెప్పుకున్నారు అధ్యక్షా. '' మేము అద్భుతమైన పరిపాలన అందిస్తాము. మా పరిపాలన చూసి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు మూర్ఛపోతున్నారు'' అనే స్థాయికి ప్రచార ఆర్భాటం పోయింది అధ్యక్షా. కానీ వాస్తవంగా ఫలితాలు ఎలా వున్నాయంటే, పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మూర్ఛ వచ్చిందో లేదో కాని, ఆంధ్ర రాష్ట్రంలో ఎనిమిదిన్నర కోట్ల మంది ప్రజలు మాత్రం మూర్ఛావస్థలో వున్నారు. ఇది ఎవరూ కాదనలేని సత్యం . రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరువు కరాళ నృత్యం చిందిస్తోంది. కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం అత్యంత దారుణంగా విఫలమైందని మేము ఆరోపణ చేస్తున్నాము.
ఉ.11.40

కేంద్రం నుండి నిధులు తీసుకురావడంలో, ఇతరత్రా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వం యిచ్చిన స్టేట్‌మెంట్‌లోనే డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి, యితరత్రా విడుదల చేసిన నిధులు, ఖర్చు చేసిన నిధుల పైనాన్ని పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. రిలీజ్ అయిన నిధుల కంటే ఖర్చు చేసింది తక్కువగా వున్నందున, ప్రభుత్వ వైఫల్యం కొట్టవచ్చినట్లు కనబడుతోంది. ప్రభుత్వ స్టాటిస్టిక్స్ ద్వారానే యివన్నీ బహిర్గతం అవుతున్నాయి. ఈనాడు రాష్ట్రంలో జరుగుతున్న పసి పిల్లల అమ్మకాలు, రైతుల ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, ఆకలిచావులు, ఇదా అద్భుత పరిపాలన? లక్షలాదిమంది ప్రజలు వలసలతో ఈ రాష్ట్రం నుండి తరలిపోతున్న మాట ఈ ప్రభుత్వం కాదనగలదా అని అడుగుతున్నాను. దిక్కులేని పరిస్థితుల్లో, అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ప్రజలు బిచ్చమెత్తుకొని బ్రతుకుదామని అనుకున్నా బ్రతకలేని పరిస్థితులు వున్నాయి. బిచ్చం వేసే వారికి హైదరాబాదులో ఫైన్ విధిస్తామని ప్రభుత్వం బెదిరిస్తోంది. బిచ్చం వేస్తే రు. 10 ఫైన్ వేస్తారట. ప్రజలు ఏ పరిస్థితుల్లో బిచ్చమెత్తుతారు? ప్రజలు బిచ్చమెత్తుకోవాలని మేము కోరడం లేదు. ప్రభుత్వం రాష్ట్రంలో సమర్థవంతంగా పని చేసి, ప్రజలు బిచ్చం ఎత్తుకోనవసరం లేని పరిస్థితులను కల్పించాలి. బిల్‌క్లింటన్ గారు హైదరాబాదు పర్యటనకు వచ్చినప్పుడు, హైదరాబాదులోని బిచ్చగాళ్లందరిని తరిమివేయడం జరిగింది. ఇప్పుడు బిల్‌గేట్స్ వస్తున్నందున , ఈ రకంగా ఫైన్ వేస్తున్నట్లుగా కనబడుతోంది. బిచ్చగాళ్లను తరిమివేయడం, బిచ్చం వేసే వారికి ఫైన్ వేయడం కాదు. హైదరాబాదు చుట్టుపక్కల చాలామంది కంప్యూటర్ కంపెనీల వారికి, బిజినెస్ స్కూల్స్ వారికి ప్రభుత్వ స్థలాలను ధారాదత్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, మానవతా విలువలు వుంటే, హైదరాబాదు చుట్టుపక్కల మూడు, నాలుగు వందల ఎకరాల స్థలాన్ని సేకరించి బిచ్చగాళ్ల కొరకు బ్రహ్మాండమైన సెంటర్‌ను పెట్టి, బిచ్చగాళ్లను సమీకరించి , వారికి పని చూపించే ప్రయత్నం, ఉపాధి కల్పించే ప్రయత్నం చేయాలి. ఈ దిశలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. అంతే తప్ప బిల్ క్లింటన్ వచ్చినప్పుడు బిచ్చగాళ్లను దాచిపెట్టడమో, బిల్‌గేట్స్ వస్తాడని దాచడమో కాదు. కరువు నివారణ చర్యలను చేపట్టడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని చెప్పడానికి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యక్ష నిదర్శనం అధ్యక్షా. మహబూబ్‌నగర్ జిల్లా గౌరవ ముఖ్యమంత్రిగారి దత్తతలో గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా వుంది. దాని ఫలితం ఆ జిల్లాలో ఆకలి చావులు. ''ఆంధ్రజ్యోతి''

పత్రికలో భయంకరమైన వార్త ఈరోజు వచ్చింది. ''పాలమూరు ఒక చావు డేరా''. పరిస్థితి యింత భయంకరంగా వుంది. స్వయంగా మంత్రివర్యులు యన్. జనార్దనరెడ్డి నియోజకవర్గంలో తొమ్మిది ఆకలి చావులు సంభవించినట్లుగా పత్రికల్లో వచ్చింది. ప్రతిరోజు వార్తాపత్రికల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో ఆకలి చావులను గురించి పుంఖానుపుంఖాలుగా క థలు వస్తున్నాయి. '' ఆంధ్రజ్యోతి'' ఫ్రంట్ పేజ్‌లో పాలమూరులో ఏవిధంగా ఆకలిచావులు సంభవిస్తున్నాయో, మంత్రిగారి నియోజకవర్గంలో ఏవిధంగా ఆకలి చావులు సంభవిస్తున్నాయో వార్తా కథనాలు వున్నాయి అధ్యక్షా.

డా. యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, పేపర్‌లో వచ్చిన వార్తలకు సంబంధించి నేను ఎప్పటికప్పుడు తెలుసుకొని, మా జిల్లా పరిషత్ సభ్యులను, మండల్ ప్రజాపరిషత్ సభ్యులను పంపించి ప్రతి గ్రామంలో వెరిఫై చేయించడం జరిగింది. ఈ వార్తలు వాస్తవాలు కాదు. చిన్నమ్మ అనే ఆమె భర్త ఆరు నెలల క్రితం ఎయిడ్స్‌తో చనిపోయాడు. ఆమె కూడా ఎయిడ్స్‌తో బాధపడుతున్నందున డిజెర్ట్ చేయడం జరిగింది. మెంబర్స్‌కు పంపడానికి నేను ఒక రిజాయిండర్ తయారు చేశాను. ఇవి వాస్తవాలు కాదు. జిల్లా లెవెల్‌లో జరిగిన మీటింగ్స్‌లో నేను సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేశాను. జిల్లాలో పేదవారు కొంతమంది తమ తల్లిదండ్రులను విడిచిపెట్టి దూరప్రాంతాలకు కూలికి పోతారు. వారి ఆలనాపాలనా చూడలేని పరిస్థితుల్లో , అటువంటి వారిని ఐడెంటిఫై చేసి కావలసిన ఆహారం అందించవలసిందిగా నేను చెప్పిన విషయం తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

( శ్రీ యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు. )

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు రెండు విషయాలు చెప్పారు. నేను వాటి జోలికి వెళ్లదలచుకోలేదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు వై.యస్. రాజశేఖరరెడ్డిగారు పోయిన అసెంబ్లీ సెషన్‌లో కష్టపడి గంటసేపు చిట్టా చదివారు. నిన్న కూడా వారు తమ ప్రసంగంలో వివరాలు చెప్పారు. మరలా వివరాల్లోకి వెడితే చర్విత చర్వణం అవుతుంది. వారు చెప్పిన దానిలో నూటికి నూరుపాళ్లు సత్యం వుందని అంగీకరించారు. 30 లక్షల పైచిలుకు బియ్యం ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌కు వెచ్చించినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. '' ఈ ప్రోగ్రామ్ బ్రహ్మాండంగా వుంది. నేను హెలికాప్టర్‌లో తిరిగి కూలీలను అడిగాను. వారంతా సంతోషంగా వున్నారు. వారి ఇళ్లలో బస్తాల నిండుగా బియ్యం వున్నాయి'' అని చెప్పారు. అదంతా నిజమే అయితే మహబూబ్‌నగర్ జిల్లాలో పదిలక్షలమంది ప్రజలు ఎందుకు వలసపోతున్నారు? మీరు కల్పించే పనులు నిజమే అయితే ఎందుకు ఆకలి చావులు సంభవిస్తున్నాయి? వలసపోయిన వారి వృద్ధ తల్లిదండ్రులు ఆలనాపాలనా లేక చనిపోతున్నట్లు మంత్రిగారు చెబుతున్నారు. తెలుగుదేశం సర్పంచ్ వున్న గ్రామం విషయం పూర్తి వివరాలతో చెబుతున్నాను. పానగల్ మండలంలోని తులగచర్ల గ్రామంలో తెలుగుదేశం సర్పంచ్ వున్నాడు. అక్కడి వారు వలసపోయారు. ఈ డిటెయిల్స్ కాదనగల రా? మీకు అనుకూలమైన వార్తలు వస్తే కరెక్ట్. ప్రభుత్వానికి వ్యతిరేకమైన వార్తలు వస్తే నెగెటివ్ యాటిట్యూడ్ .

డా. యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, వారు నేను చెప్పింది మిస్‌లీడ్ చేస్తున్నారు. నేను గతంలో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ చేపట్టకముందు వచ్చిన వార్తల విషయంలో, క్లియర్‌గా జిల్లా పరిషత్తులో, డిడిఆర్‌సి మీటింగ్స్‌లో చర్చించి , సర్పంచ్‌లను కోరడం జరిగింది. ఎన్నో దశాబ్దాలుగా మా జిల్లాలో కూలీలు యితర ప్రాంతాలకు వలసపోవడం జరుగుతోంది. గత సంవత్సరం ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రజలకు పని కల్పించాము. వలసలు చాలావరకు ఆగిపోయాయి. వాస్తవాలు తెలుసుకోవలసిందిగా చంద్రశేఖర రావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏవిధంగా ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఆపాలి, రైస్ ఆపాలి అని కాంగ్రెస్ వారు ప్రయత్నం చేస్తున్నారు. మరొకవైపు మహబూబ్‌నగర్ జిల్లాలో ఆకలి చావుల గురించి మాట్లాడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, గవర్నమెంట్‌లో వుండి ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ వారికి విజ్ఞత వుండాలి. కాంగ్రెస్ పార్టీ వారు ఏదో మాట అన్నారని వారి భుజం మీద తుపాకీ పెడుతున్నారు. తిమ్మిని బమ్మి చేసి మాట్లాడడం ఏమిటి? సోనియాగాంధీ గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరువు నిధులను యివ్వడంలో కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల పట్ల వివక్షత చూపుతున్నారని అన్నారు. ఆమె కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు. She is well within her right. మీరు ఇవన్నీ రాజకీయాలకు వాడుకుంటూ, ప్రతిపక్షాల గురించి ఏవిధంగా మాట్లాడుతున్నారు? వారిని బదనాం చేసి కరువు విషయంలో తప్పించుకుందామంటే సరిపోదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

నేను అన్‌పార్లమెంటరీ ఏమి చెప్పాను? నేను కాంగ్రెస్ పార్టీ తరఫున వకాల్తా పుచ్చుకొని మాట్లాడడానికి లేను. అంత తొందర ఎందుకు? అంత దయనీయ స్థితిలో వున్నారా? కరువును కూడా చివరకు రాజకీయం చేసి పార్టీల మీద నెపం పెట్టడం, బాధ్యతగల ప్రభుత్వానికి సమర్థనీయం కాదు. మీరు సమర్థవంతమైన జవాబు చెప్పాలని చెప్పే ప్రయత్నం నేను చేస్తున్నాను. అంతే తప్ప నేను కాంగ్రెస్ వారు చెప్పింది కరెక్ట్ అని వకాల్తా పుచ్చుకొని చెప్పడం లేదు. ఇక్కడ భయంకరమైన కరువు వున్నమాట వాస్తవం . మీరే రిపోర్టులో చెప్పారు. రెయిన్ ఫాల్ ఎంత తక్కువ వుందో, పంటల విస్తీర్ణం ఎంత తగ్గిపోయిందో , ఆ వివరాలన్నీ మీరు యిచ్చిన నివేదికలోనే వున్నాయి. కరువును ఎదుర్కోవడానికి , ప్రతిపక్షాలన్నింటిని విశ్వాసంలోకి తీసుంకోవాలని, విజ్ఞత ప్రదర్శించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతిపక్షాల వారు తప్పకుండా మీరు చేసే తప్పులు ఎత్తిచూపి విమర్శిస్తారు. దాన్ని పెద్ద యిస్యూ చేసి , నెపం కాంగ్రెస్ మీద పెట్టడం , యింకొకరి మీద పెట్టడం కరెక్ట్ కాదు. ఈ రకమైన పద్ధతుల ద్వారా తప్పిం్చకోవాలనుకోవాలనుకోవడం కరెక్ట్ కాదు.

ఉ.11.50

మంత్రి నాగం జనార్దన్‌రెడ్డిగారు ఇక్కడ వాదన కోసం మాట్లాడుతున్నారు. కాని వారి హృదయానికి కూడ తెలుసు. గత మూడు సంవత్సరాల నుండి ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 45 మంది ఆకలి చావులకు గురయ్యారు. దీని నుండి ప్రభుత్వం తప్పించుకోవడానికి ప్రయత్నం చేయకూడదు. రిపీటెడ్‌గా మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్నటువంటి ఈ ఆకలి చావులను ఎదుర్కోవడానికి గవర్నమెంట్ సిన్సియర్ ఎఫెర్ట్ చేసి, ఒక మానిటరింగ్ సెల్‌ను పెట్టి, ప్రత్యేక అధికారుల బృందాలను పంపించాలి. పత్రికల్లో ఊరికే రాయరండి. తెలుగుదేశం పార్టీకి చెందిన కృష్ణమ్మ అనే సర్పంచ్ ఈ రోజున వలస పోయింది. పత్రికలో పలానా మండలం, పలానా ఊరు అని చెప్పి వ్రాశారు. అది వాస్తవమో, కాదో మీరు రిపోర్టు తెప్పించుకొని, దాని మీద ఏ చర్యలు తీసుకోవాలో ఆలోచించండి. అటు పోవాలి కాని, ఇక్కడ శాసనసభలో వాదన కోసం కాదు. ఈనాడు ఎవరు అవును అన్నా, కాదన్నా, మహబూబ్‌నగర్ జిల్లా కరవు కరాళ నృత్యానికి ప్రత్యక్ష తార్కాణంగా నిలుస్తున్నది. భేషజానికి, ఫాల్స్ ప్రిస్టేజ్‌కు పోకుండా దయచేసి వెంటనే ప్రభుత్వం ఒక ప్రత్యేక ఐ.ఏ.ఎస్.ల బృందాలను పంపించి, ప్రతి మండలం యొక్క పూర్తిస్థాయి సమాచారం తెప్పించుకొని, మహబూబ్‌నగర్ జిల్లాలో కరవు పరిస్థితులను అరికట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం .

ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌లో చేసింది ఎంత, మేసింది ఎంత? ఆ లెక్కలు మీరే చెప్పండి. ఆ వివరాల్లోకి నేను పోదలచుకోలేదు. పత్రికల్లోనే వచ్చాయి. అనేక మంది మంత్రులు, ఎం .ఎల్.ఏ.లు, ఏ పార్టీ వాళ్లు అయినా కావచ్చు, పలానా పార్టీ అని చెప్పడం లేదు, మండలాధ్యక్షులతో సహా స్వయంగా ఆ బియ్యాన్ని అమ్ముకొంటూ ఉండగా, స్వయంగా మీరే కేసులు పెట్టారు. అటువంటి కేసుల ఎన్ని పెట్టారు, పట్టుకున్న బియ్యం ఎంత? చిత్తశుద్ధితో, నిజాయితీతో మీరు చెప్పండి. సభ ముందు పెట్టండి. సభను విశ్వాసంలోకి తీసుకోండి. ఈ వలసలను అరికట్టే దానికి , చావులను అరికట్టే దానికి ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌ను ఉన్నది ఉన్నట్లుగా ఆ ప్రజల సంక్షేమాకి, ఆ కూలీల సంక్షేమానికి అమలుచేయడానికి ఏ ప్రయత్నం చేయాలో అన్ని పార్టీల శాసనసభ్యులతో

చర్చించి , శాసనసభను విశ్వాసంలోకి తీసుకొని, పటిష్టమైన కార్యక్రమం రూపొందించి, అది సద్వినియోగం అయ్యేటట్లు చేయాలని కోరుతున్నాను. అట్లాగే దుర్వినియోగం అయిన దాంట్లో ఏమి చర్యలు తీసుకున్నారు, ఏ కేసులు పెట్టారు, కేసులు ఎట్లా నడుస్తున్నాయో ఆ వివరాలన్నింటిని కూడ సభ ముందు పెట్టవలసిన అవసరం ఉందని నేను ఈ రోజున డిమాండ్ చేస్తున్నాను. .........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, ఇదేమిటండీ? అరిస్తే ఏమవుతుంది? This kind of indecency is not desirable. ఈ అరుపులు, పెడబొబ్బలు కరెక్టు కాదు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంటే చాల గ్లోరిఫైడ్ రికార్డు ఉంది. We cannot spoil the atmosphere of the House. Our House is known to be a good House in the country. We have to be within our limits.

అధ్యక్షా, గతంలో శాసనసభలో ప్రతిపక్షాలన్నీ డిమాండ్ చేశాయి. వరసగా రెండు సంవత్సరాల పాటు కరవు వచ్చింది, కొన్ని జిల్లాల్లో, కొన్ని ప్రాంతాల్లో అయితే వరసగా మూడు సంవత్సరాలు పాటు కరవు వచ్చింది, కాబట్టి, రుణాల మీద వడ్డీ మాఫీ చేయించండి అని అంటే, గవర్నమెంట్ ముందుకు వచ్చి, సహకార రుణాల మీద వడ్డీని మాఫీ చేయడానికి ఆదేశాలిచ్చింది. అదే విధంగా కమర్షియల్ బ్యాంకుల రుణాల మీద కూడ వడ్డీ మాఫీ చేయించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమయితే, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరుతున్నాను. ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని రుణాలన్నింటిని రీ-షెడ్యూలింగ్ చేయించాలి. అయితే అటు వైపు నుండి, ప్రభుత్వం నుండి చర్యలు కనబడటం లేదు. ఆ చర్యలు తీసుకోవాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాను.

అధ్యక్షా, ఒక ప్రక్క ముఖ్యమంత్రిగారు కరవు ప్రాంతాలను ఆదుకొంటామని చెపుతున్నారు. మరో ప్రక్క పవర్ సెక్టార్ చూసినట్లయితే, ఈవేళ రైతులు విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారు. 9 గంటల పవర్ సప్లయ్ చేస్తామన్నారు. ఏ ఒక్క మండలంలోనూ ఏ ఒక్క సబ్ స్టేషన్ నుండి తొమ్మిది గంటల పాటు పవర్ సప్లయ్ కావడం లేదు. ఎక్కడ పోయినా రైతులు చెపుతున్నారు. రైతుల ఆక్రోశానికి నిదర్శనం రాష్ట్రంలోని వందలాది సబ్ స్టేషన్ల మీద దాడులు జరగడమే. ఈనాడు రైతులకు నిజంగా మేలైన పవర్ సప్లయ్ ఉంటే, పొలాల్లో వారికి ఉండవలసిన పనులే ఉంటే, రైతులకు మీరు నమస్కారం పెట్టి ధర్నాలకు రమ్మన్నా రారు. ఆయన తన పొలాన్ని విడిచిపెట్టి రాడు. రైతులు ఎప్పుడు రోడ్ల మీద ధర్నాలకు దిగుతారండీ? ఈనాడు వందలాది, వేలాది మంది రైతులు ధర్నాలకు దిగితే, వారి మీద కేసులు పెట్టారు. సబ్ స్టేషన్ల నుండి కరెంట్ రావడం లేదు మహాప్రభో అని ధర్నాకు దిగితే, వారిని అణచివేయడానికి నల్గొండ, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో వందలాది కేసులు పెట్టారు. మీకు సిన్సిరిటి ఉంటే, రైతుల మీద పెట్టిన కేసుల్ని వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి. వారికి మీరు ఇచ్చిన మాట నెరవేరలేదు కాబట్టి వారు ధర్నాకు దిగారు. వారి తప్పు కాదు, ప్రభుత్వం తప్పు. కాబట్టి, భేషరతుగా ప్రభుత్వం వెంటనే కేసుల్ని ఎత్తివేయాలి.

ఇక ట్రాన్స్‌ఫార్మర్ల సప్లయ్ విషయానికి వస్తే , పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు వచ్చిన తరువాత, సరైన పద్ధతిలో ట్రాన్స్‌ఫార్మర్లు సప్లయ్ కావడం లేదు. లో ఓల్టేజ్ ప్రాబ్లమ్ ఉంది. దానిని వెంటనే ప్రభుత్వం నివారించాలని డిమాండ్ చేస్తున్నాం .

నల్గొండ జిల్లాలో ఒక చిత్రమైన పరిస్థితి ఉంది. అక్కడ ఉండబడే కరెంట్ డిపార్టుమెంట్ వాళ్లు రైతులు తమ కనెక్షన్స్‌ను కన్‌వర్ట్ చేసుకున్నా, చేసుకోకపోయినా, ఇక 3 హెచ్.పి. మెటార్లు లేవు అన్ని 5 హెచ్.పి. మోటార్లే కాబట్టి మీరు చచ్చినట్లుగా 5 హెచ్.పి. టారిఫే కట్టాలంటూ రైతులకు బిల్లులు పంపిస్తున్నారు. విద్యుత్‌శాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. కన్‌వర్ట్ చేసుకున్న రైతుల నుండి 5 హెచ్.పి. టారిఫ్ వసులు చేయాలి కాని, కన్‌వర్ట్ చేసుకోకపోయినా, ఆల్‌రెడీ కన్‌వర్షన్ అయిపోయిందంటూ ఆ మేరకు బిల్లులు వసూలు చేస్తుండటంతో రైతులు ఆందోళనకరంగా ఉన్నారు. వెంటనే దీని మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలని, దీనిని అరికట్టాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజున ప్రాజెక్టుల క్రింద ఉన్నటువంటి ఆయకట్టుకు, ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వం చాల ఇబ్బంది కల్గిస్తున్నది. ఒక ప్రక్క కరవుతో ప్రజలు విలవిలాడుతుంటే, మరో ప్రక్క వేసిన పంటలను కూడ పోగొట్టుకునే పరిస్థితిని ప్రభుత్వం కల్పించింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీళ్లు విడుదల చేశారు రైతులు డిమాండ్ చేస్తే. విడుదల చేసిన తరువాత, వేలాది ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. 16 రోజుల్లోనే మళ్లీ నీళ్లు విడుదల చేశారు. రైతులంతా పెట్టుబడులు పెట్టారు. అయితే వెంటనే నీటి విడుదలను ఆపివేయడంతో పంటలు అన్నీ ఎండిపోయే పరిస్థితి వచ్చింది. వెంటనే భారీ నీటిపారుదల శాఖ మంత్రిగారు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం జరిపి, సెక్రటేరియట్‌లోని వారి అధికారిక కార్యాలయం నుండి పత్రికా విలేఖరుల సమావేశం పెట్టి ప్రకటన కూడ చేశారు-- మా తప్పు వల్లే పంటలు ఎండిపోయాయి కాబట్టి సాగర్ ఎడమ, కుడి కాలువలకు సంబంధించిన రైతాంగానికి మేము నష్టపరిహారం చెల్లిస్తామని అధికారికంగా మంత్రిగారు ప్రకటన చేశారు. తరువాత మూడవ రోజుకే ముఖ్యమంత్రిగారేమో మా మంత్రిగారు అవగాహన లేని మంత్రి, ఆయన తప్పు చెప్పారని చెప్పి ముఖ్యమంత్రిగారే స్వయంగా ప్రకటనలిచ్చారు. నష్టపరిహారం ఎగవేశారు. దాని తదనంతరం, దేవుని దయవల్ల కొంత తుఫాను వచ్చి శ్రీశైలం, నాగర్జునసాగర్‌లో కొంత వాటర్ వచ్చింది. అప్పుడు అన్ని పార్టీల వాళ్లు, రైతులంతా బ్రహ్మాండమైన ఆందోళన చేస్తే, అప్పుడు ప్రభుత్వం దిగివచ్చి సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేశారు. బయటకు 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని చెపుతున్నప్పటికీ, వాస్తవానికి 17,18 వందల క్యూసెక్కులకు మించి రావడం లేదు. పొలాలకు నీరు అందడం లేదు. అందువల్ల ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో సుమారు 2 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను--ఆ పంటల్ని కాపాడవలసిన బాధ్యత ఈనాడు ప్రభుత్వం మీద ఉంది. రైతులు పెట్టుబడులు పెట్టుకున్నారు. కాబట్టి 5 వేల క్యూసెక్కుల నీటిని ఉన్న పళంగా విడుదల చేయాలని కోరుతున్నాను. దీని మీద సత్వర చర్యలు తీసుకోవాలి. మీరు ఇచ్చే నీరు ఎటూ కాకుండా పోతున్నది, కాబట్టి ఎక్కువ నీటిని విడుదల చేసి పంటల్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం .

అదే విధంగా కరవు వంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు, ప్రభుత్వం తెలంగాణా ప్రాంతం పట్ల వివక్షత చూపుతున్నది. వేరే ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, ఉరుకులు, పరుగుల మీద నష్టపరిహారం ఇస్తుంది, అదే తెలంగాణా ప్రాంతమైతే, వివక్షత చూపుతున్నది. గత సంవత్సరం కరీంనగర్ , వరంగల్, మెదక్ జిల్లాల్లో వడగండ్ల వాన కురవడం వల్ల సుమారు 500 కోట్ల రూ.లు విలువైన వరి పంట నష్టమైంది. దానికి గాను ఇతర ప్రాంతాల్లో ఇచ్చినట్లుగా హెక్టారుకు రూ.1250 లు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయగా, కేవలం 1000 రూలు మాత్రమే ఇచ్చారు. మేము అనేక పర్యాయాలు డిమాండ్ చేశాం . ఈ వ్యత్యాసాన్ని నిర్మూలించి, తెలంగాణా ప్రాంతంలో ఇతర ప్రాంతాలతో సమానంగా నష్టపరిహారం ఇవ్వడానికి అవసరమైతే,ఫమన్ కోడ్‌ను సవరించాలని డిమాండ్ చేస్తున్నాను.

ఆదిలాబాద్ జిల్లాలో ఈ మధ్య పెన్‌గంగ్‌కు వరద వచ్చింది. 20 వేల ఎకరాల్లో పంట నష్టం వచ్చింది. ఆ జిల్లా మంత్రిగారు కూడ అక్కడ పర్యటించారు. నష్టపరిహారం ఇస్తామన్నారు. అయితే ఇంతవరకు చెల్లించలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, ఇంజనీర్ల లోపం వల్ల ఆదిలాబాద్ జిల్లాలోని సాత్నాల ప్రాజెక్టుకు గండి పడింది. దాదాపు ఏడెనిమిది వందల ఎకరాలు ముంపుకు గురై, నష్టం జరిగితే, కేవలం 150 ఎకరాల్లోనే నష్టం కల్గిందని చెపుతున్నారు. దానిని సరైన పద్ధతిలో పరిశీలన చేసి, సాత్నాల ప్రాజెక్టు గండి వల్ల పంటలు కోల్పోయిన వారందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పడాల భూమన్న (ఆదిలాబాద్): అధ్యక్షా, ఆదిలాబాద్ నియోజకవర్గంలో పెన్‌గంగ్ ముంపుకు గురైన రైతాంగానికి నష్టపరిహారం కింద 93 లక్షల రూపాయాలను విడుదల చేస్తూ జి.ఓ జారీ చేయడమే కాకుండా, నష్టపరిహారం పంపిణీ చేయడం కూడ అయింది.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు : అధ్యక్షా, ఈ కరవు తాకిడికి వేలాది పశువులను కబేళాలకు తరలించే పరిస్థితి వచ్చింది. తెలంగాణా, రాయలసీమలాంటి ప్రాంతాల్లో పశువులకు నీళ్లు పెట్టుకోవాలంటే ఈ రోజున విపత్కర పరిస్థితి ఉంది. ఎక్కడా చెరువుల్లో నీళ్లు లేవు. ఆ పశువులను కాపాడాలంటే, ప్రభుత్వం ఖచ్చితంగా ప్రతి ఊరిలో పశువులు నీళ్లు త్రాగడానికి గాను ఎంతో కొంత డబ్బు కేటాయించి, సిమెంట్ కుండీలను నిర్మాణం చేస్తారా, ఏమి చేయాలో ఆలోచించి ఖచ్చితంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

మ . 12 . 00

పశుగ్రాసంతో పాటు పశువులకు త్రాగేనీరు గురించి కూడా విపత్కర పరిస్థితి ఏర్పడుతుంది . కాబట్టి గ్రామ పంచాయతీల ద్వారా ప్రతి గ్రామానికి పశువులకు నీళ్లు త్రాగడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ప్రభుత్వం చేయకపోతే చాలా పెద్ద ప్రమాదం వస్తుంది . పశుగ్రాసం చాలా ప్రాంతాల్లో కొరత ఏర్పడుతుంది . దీనికి డెల్టా ప్రాంతాల నుండి ఎక్కడనుండి పంటలు వస్తాయో అక్కడ నుండి పెద్దఎత్తున పశుగ్రాసాన్ని సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి . విద్యుత్ బిల్లుల గురించి గత శాసనసభ సమావేశాలలో డిమాండ్ చేసినప్పుడు ఎండిపోయిన బావులకు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు . ఎక్కడా పంటలు పండింది లేదు, మీరు పవర్ సరిగా ఇవ్వలేదు . వోల్టేజి సరిగా లేదు . అనేక గ్రామాలలో దీనివలన పంటలు పండలేదు . భేషజానికి, ప్రెస్టేజికి పోకుండా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నవారికి ఈ సీజన్‌కు ఖచ్చితంగా వ్యవసాయ విద్యుత్ బిల్లులు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము . గ్రామాలలో త్రాగునీటి కొరత చాలా తీవ్రంగా ఉంది . త్రాగునీటి మోటార్లు గానీ, పిడబ్ల్యుఎస్ సోర్స్‌గాని కరంటు సరఫరా సరిగా లేదు కనుక ఇబ్బంది వచ్చింది . కాబట్టి త్రాగునీటి మోటార్లకు, పంపుసెట్లకు వెంటనే ప్రత్యేక ఫీడర్ల ద్వారా నిరంతరాయంగా సరఫరా చేసి ఖచ్చితంగా త్రాగునీరు ప్రజలకు అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి . మీరు జన్మభూమిలో సేకరించినా, ఇతర సందర్భాలలో సేకరించిన వివరాల ప్రకారం వృద్ధులకు వృద్ధాప్య పింఛనులు శాంక్షన్ చేసి వారికి సామాజిక భద్రత కలిగించాలి . వైట్ రేషన్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్న వారు లక్షలాది మంది ఉన్నారు . అర్హులైన వారికి వెంటనే వైట్ రేషన్ కార్డులు ఇప్పించితే వారిని ఆకలిచావుల నుండి రక్షించిన వారం అవుతాము . కాబట్టి అర్హులైన వారికి వైట్ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాము . మహబూబ్ నగర్ జిల్లాను ప్రత్యేకమైన జిల్లాగా గుర్తించి , అక్కడ సివియారిటీ ఎక్కువ ఉంది కాబట్టి మానిటరింగ్ సెల్ ఏర్పాటుచేసి ప్రత్యేకమైన బృందాలను పంపి చర్యలు తీసుకోవాలి తప్ప 'తూతూ మంత్రం '' గా చేయకుండా ఆకలిచావులను నిరోధించాలి . ఆ ప్రాంతం శాపం, పాపానికి గురి కావద్దని మనవిచేస్తున్నాను . నాగార్జున సాగర్ లెఫ్ట్‌కెనాల్ ద్వారా వెంటనే 5 వేల క్యూసెక్కుల నీరు రిలీజ్ చేసి పంటలు కాపాడాలని డిమాండ్ చేస్తూ, మీకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవసభ్యులు చంద్రశేఖర రావుగారు , నాగార్జున సాగర్ ఎడమకాలువకు 5 వేల క్యూసెక్కుల వాటర్ రిలీజ్ చేయాలని అడగడం జరిగింది . అదేవిధంగా ఈ విషయాన్ని నల్గొండ జిల్లా మంత్రి శ్రీమతి ఉమా మాధవ రెడ్డి, ఎంపి సుఖేందర్ రెడ్డి గారు, నర్సింహులు గారు, జానారెడ్డిగారు ఎడమకాలువ క్రింద వున్న పంటలకు 2 వేల 750 క్యూసెక్కులు సరిపోవడంలేదు ఎక్కువ కావాలని అన్నారు . ఖమ్మం జిల్లాకు సంబంధించి మంత్రిగారు, జిల్లా కలక్టరు, కొండబాల కోటేశ్వర రావుగారు , ఖమ్మం జిల్లా జోన్ -II పంటలు కాపాడడానికి కొంత నీరు కావాలని అన్నారు . 3 రోజుల క్రితం ఇరిగేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేశాను . నాగార్జున సాగర్, రైట్, లెఫ్ట్ కెనాల్ క్రింద వున్న స్టాండింగ్ క్రాప్స్‌ను కాపాడడానికి నీరు విడుదల చేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నాము . 2750 నుండి వాటర్ ఎవైలబిలిటీ దృష్టిలో పెట్టుకుని , ఎగ్జిస్టింగ్ క్రాప్స్‌ను దృష్టిలో పెట్టుకుని లెఫ్ట్ కెనాల్ ద్వారా 4000 క్యూసెక్కుల వాటర్ రిలీజ్ చేయాలని నిర్ణయించాము . ఈ ఉదయం 3200 క్యూసెక్కుల వాటర్ డిశ్చార్జ్ అవుతుంది . ఫ్రీ ఫ్లో కంటిన్యూ చేయాలని చెప్పాను . రేపు ఉదయానికి 4 వేల

క్యాసెక్కులకు పెరిగే అవకాశం ఉంది . ఏది ఏమైనా ఈ రాష్ట్రప్రభుత్వం నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ జోన్ 1, 2 ద్వారా ఖమ్మం వరకు, రైట్ కెనాల్ ద్వారా ఎగ్జిస్టింగ్ క్రాప్స్‌ను తప్పనిసరిగా కాపాడేవిధంగా అన్ని రకాలుగానూ చర్యలు తీసుకుంటున్నాము . వాటర్ మేనేజ్‌మెంట్ వలన కొన్ని సమస్యలు వస్తున్నాయి . దయచేసి ప్రజా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను . అందరూ సభ్యులు కోరినట్లు నల్గొండ, ఖమ్మం, గుంటూరు జిల్లాల్లో ఉన్న స్టాండింగ్ క్రాప్స్‌ను తప్పనిసరిగా కాపాడుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను .

శ్రీ కె సుబ్బారాయుడు : అధ్యక్షా, చంద్రశేఖర రావుగారు మాట్లాడుతూ డ్రై ఏరియాలలో .....

Dr. M.V. Mysoora Reddy:- They can give reply. ప్రతి సభ్యునికి ఈ విధంగా రిప్లయి చెబుతూ పోతూ ఉంటే ఎట్లా ?

ఛైర్మన్ : చెప్పండి సుబ్బారాయుడు గారూ. Let the Hon'ble Minister give reply.

శ్రీ కె సుబ్బారాయుడు : వారు అక్కడి రైతాంగం గురించి చెప్పడం జరిగింది . ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చాలా క్లియర్‌గా చెప్పారు . ఎక్కడయితే బావులలో నీరు లేకుండా ఎండిపోయి ఉంటాయో అక్కడ ట్యారిఫ్ వసూలు చేసే ప్రసక్తి లేదని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు జారీచేసిన విషయం మీద్వారా గౌరవసభ దృష్టికి తెస్తున్నాను . 2 హెచ్ పి నుండి 5 హెచ్ పి వరకు జనరల్ వెరిఫికేషన్ లేకుండా చేస్తున్నారు . ఎక్కడయినా జరిగి ఉంటే తప్పకుండా సరిచేయడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటాము . పంటలు కాపాడడానికి 9 హెచ్‌పి పవర్ ఇచ్చి అన్నిరకాలుగా ఆదుకోవడం జరుగుతున్నది . ఇండస్ట్రీస్‌కు, డొమెస్టిక్‌కు కట్ చేసి 9 గంటలు పవర్ అగ్రికల్చర్‌కు సప్లయి చేస్తున్నామని మీద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి(నల్లమడ) : అధ్యకా? చరిత్రలో కని విని ఎరుగని విధంగా ......

( కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యుల నుండి అభ్యంతరం )

CHAIRMAN: I have already given to you. You are going to get answers.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : ప్రత్యేకమైన, భయంకరమైన కరువు పరిస్థితి నెలకొంది . తినడానికి తిండిలేక, త్రాగడానికి నీరు లేక, పశుగ్రాసం లేక వేలాదిమంది ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు . నైరుతి రుతుపవనాలు 625 మి . మీ కి గాను . 34 శాతం తక్కువగా 411 .7 మి. మీ వర్షపాతం నమోదు అయింది . ఈశాన్య రుతుపవనాలు 163 . 3 మి మీ లకు 18 శాతం తక్కువగా నవంబరు 6 వరకు 131 . 6 మి . మీ వర్షపాతం నమోదు అయింది . ఫలితంగా గోదావరి, కృష్ణా పెన్నా రివర్‌బేసిన్ ప్రాజెక్టుల నీటిమట్టాలు గణనీయంగా తగ్గాయి . భూగర్భజలాలు అడుగంటి, వేలాది చెరువులు ఎండిపోయాయి . సుమారు 18 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయారు . ఒక్క మాటలో చెప్పాలంటే తీవ్రదుర్భిక్షం తాండవిస్తున్నది . ఈ విపత్కర పరిస్థితి, రాష్ట్రంలో అనావృష్టి , ప్రతికూల పరిస్థితులను సమీక్షించి రాష్ట్రప్రభుత్వం స్పందించి 22 జిల్లాల్లో 870 మండలాలను కరువుమండలాలుగా ప్రకటించినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను . నేషనల్ హార్టికల్చర్ డైరెక్టర్ జె పి నాగే గారి ఆధ్వర్యంలో కరువుబృందాన్ని పంపింది . వ్యవసాయం, నీటి సరఫరా పశుగ్రాసం , వేతన ఉపాధి వంటి అంశాలకొరకు కేంద్రప్రభుత్వం నుండి రు 1920 కోట్లు మాత్రమే కాకుండా 20 లక్షల మెట్రిక్‌టన్నుల బియ్యాన్ని సరఫరా చేయాలని కోరింది .

కేంద్రప్రభుత్వం అనుమతించే లోపల నిధులు మంజూరుచేసి ఆదుకోవాలని 1 . 4 . 2002 తరువాత ఇన్‌పుట్స్, సబ్సిడి విత్తనాలు, గ్రామీణ నీటి సరఫరా, పట్టణ నీటిసరఫరా కు
రు 2005 కోట్లు మంజూరుచేసిందని సభాముఖంగా మనవిచేస్తున్నాను . ప్రజలకు కష్టం వస్తే ఏ ప్రభుత్వమయినా సహాయసహకారాలు తప్పకుండా అందజేస్తుందనే విషయం మనవిచేస్తున్నాను . ఎవరికయినా కష్టం వస్తే స్వామీ, మాకు సహాయం చేయి, మమ్ములను ఆదుకోమని భగవంతుని ప్రార్థిస్తాము .
మ.12.10

సాక్షాత్తు ఆ భగవంతుడే కినుక వహిస్తే, ప్రకృతి సహకరించకపోతే, ఈ విపత్తును ఎవరికి చెప్పుకోవాలనేది అర్థం కాని పరిస్థితి వుంది. ఈ కరువుకు ఏ పార్టీ కాని, ఏ వ్యక్తులూ కాని కారణం కాదు. ఋతు పవనాల వైఫల్యం కాని, ప్రకృతి వైపరీత్యం కాని, భౌగోళిక పరిస్థితి కాని దీనికి కారణమని నేను సభా ముఖంగా మనవి చేస్తున్నాను.

అన్ని పార్టీలు, పార్టీలకు అతీతంగా దీనిని ఒక జాతీయ విపత్తుగా భావించి విమర్శలు మాని ఈ ప్రభుత్వానికి సలహాలూ, సూచనలూ చేయమని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కరువును రాజకీయాల కోసం వాడుకోవడం, రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా మాట్లాడడం అత్యంత దురదృష్టం, అత్యంత దారుణం. గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డి గారు మిర్యాల గూడలో సెప్టెంబర్ 20వ తేదీన మాట్లాడుతూ 'బాబు ప్రభుత్వం వైఫల్యం వల్లనే కరువు వచ్చింద'ని మాట్లాడారు. కరువును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, చాలా దురదృష్టం.

ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కారణం కానే కాదు. 40 ఏళ్లుగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమాన్ని, సౌభాగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్ ప్రణాళిక రూపొందించుకుని, తగిన జాగ్రత్తలు తీసుకుని, అంకిత భావంతో, చిత్తశుద్ధితో పరిపాలించి వుంటే, ఈ రోజున దాదాపు 40 లక్షల కుటుంబాలు పేదరికంలో వుండిపోయేవి కాదు, దుర్భర దారిద్ర్యంలో వుండేవి కాదు. కాబట్టి, గత పాలకులు కూడా దీనికి బాధ్యత వహించాలని సభాముఖంగా మనవి చేస్తున్నాను. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని అవలంభిస్తోంది పనికి ఆహార పథకం విషయంలో.

ఒక వైపున ప్రతిపక్ష నాయకులు పల్లెల్లో ప్రచారం చేస్తూ, మీకు కరువు కార్యక్రమాలు చేపట్టారా, మీరు ఇబ్బందులలో వున్నారా అని ప్రజలను రెచ్చగొడుతూ, ఇంకొక వైపున కేంద్ర ప్రభుత్వంతో ఎట్టి పరిస్థితులలోనూ ఆంధ్ర ప్రదేశ్‌కు బియ్యాన్ని సరఫరా చేయవద్దని, అక్కడ అవకతవకలు, కుంభకోణాలు జరుగుతున్నాయని చెప్పడం చాలా దురదృష్టకరం, విచారకరం. ఒక విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ వారే కాకుండా, మిగతా వారు కూడా పనికి ఆహార పథకంలో వున్నారు. ఎం.పి.పి.లు, జడ్.పి.టి.సి.లు, కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు వుండే చోట్ల చాలా ఎక్కువ పనులు జరిగాయి.

ఉదాహరణకు పులివెందులతోసహా జిల్లాలో జరిగిన అన్ని పనులలోను పనికి ఆహార పథకం కార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారు. రోశయ్య గారు చాలాసార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసారు, హనుమంతరావు గారు విజ్ఞప్తి చేసారు. సెంట్రల్ కమిటీకి విన్నపాలు చేసారు. అదే విధంగా కోర్టుకు కూడా వెళ్లారు అంటే, పనికి ఆహార పథకం అమలైతే, ఎక్కడ తెలుగుదేశం పార్టీ ప్రజల యొక్క అభిమానాన్ని చూరగొంటుందోనన్న దుర్బుద్ధితో వీరు అడ్డు తగులుతున్నారు. ఏ మాత్రం బియ్యం రాకపోయినా అందుకు కాంగ్రెస్ పార్టీ వారే బాధ్యత వహించాలని మీ ద్వారా సభకి మనవి చేస్తున్నాను.

చైర్మన్ : త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి : సర్, రాయలసీమ మొత్తం మీద అనంతపురం జిల్లాలో కరువు చాలా ఎక్కువ. దయచేసి నాకు అవకాశం ఇవ్వండి. గౌరవ ప్రతిపక్ష నాయకులు ఒకసారి మాట్లాడుతూ, సి.ఎం.గారి పర్యటనను విమర్శించడం చాలా దురదృష్టకరం. ఒక పిక్చర్‌లో చూసాను. ఒక రాజకీయ నాయకుడు ఒక మంత్రిని విమర్శిస్తాడు. ఏదో ఒక విపత్తు జరిగి, అర్జంట్‌గా హెలికాప్టర్‌లో వెళితే మరునాడు ఆయన పేపర్ స్టేట్‌మెంట్ ఏమిస్తాడంటే, అన్ని డబ్బులు ఖర్చు పెట్టి అక్కడకి వెళ్లాలా అని. ఒక వేళ వెళ్లకుండా వుంటే, మినిస్టర్‌గారు నిమ్మకు నీరెత్తినట్లు వుంటారు, స్పందించలేదని అంటారు. గతంలో మీరెప్పుడైనా చూసారా, ముఖ్యమంత్రులు హైదరాబాదుకే పరిమితమై, ఎ.సి. భవంతులకే పరిమితమయ్యారు.

కాని ఈ ముఖ్యమంత్రి గారు ఎక్కడ విపత్తు వచ్చినా, ఎక్కడ ప్రకృతి వైపరీత్యం వచ్చినా, కొన్ని గంటల వ్యవధిలో అక్కడకు వెళ్లి వారిని ఓదార్చిన సంగతి తెలుసు. ఇటువంటివి మీరు ఎప్పుడైనా గతంలో విన్నారా, కన్నారా ? ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ప్రజలలోకి, పల్లెల్లోకి వెళ్లి మీకు స్కూల్ బిల్డింగులు కావాలా, డ్రైనేజ్ కావాలా అని అగుతున్నారంటే, ఇంతకంటే చైతన్యం, ఇంతకంటె స్ఫూర్తి, ఇంతకంటే అవగాహనను ఏ ప్రభుత్వం ఇస్తుందో ఆలోచించమని కోరుతున్నాను.

అదే విధంగా కాంగ్రెస్ వారు అధికారంలో వుండగా వారి పదవులు నిలబెట్టుకోవడానికే ప్రతి రోజూ ప్రయత్నించారు తప్ప పేద ప్రజల సౌభాగ్యాన్ని, సంక్షేమాన్ని గురించి ఆలోచించిన పాపాన పోలేదు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎప్పుడూ కూడా సభలలో కాని, బహిరంగ సభలలో కాని, వేదికలమీద కాని, అసెంబ్లీలో కాని, ఆత్మహత్యల గురించి పదే పదే మాట్లాడడం చాలా దురదృష్టకరం, విచారకరం. ఎవరైనా కష్టాలలో కాని, నష్టాలలో కాని వున్నపుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలే కాని, వారిని బలహీనులను చేసి, మనోధైర్యాన్ని హరించేలా చేసే విధంగా మాట్లాడి, వారు ఆత్మహత్యలకు పాల్పడడానికి పరోక్షంగా దోహదపడడం చాలా విచారకరం. దయచేసి మీకు చేతులు ఎత్తి నమస్కరిస్తున్నాను, ఆత్మహత్య అనే పదాన్ని ఎవరూ వాడకూడదని మనవి చేస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలో లేనపుడు మాత్రమే పేద ప్రజల మీద ప్రేమ పుట్టుకొస్తుంది. రాయలసీమలో రాయలసీమ పోరాట సమితిని ఏర్పాటు చేసారు. వారు పాదయాత్రలు చేస్తూ చెప్పారు. రాయలసీమలో త్రాగునీరు, సాగునీరు తెస్తాము, దీనిని సస్యశ్యామలంగా చేస్తామని ఉచిత వాగ్దానాలను చేసారు. వారు అధికారంలోకి వచ్చిన తరువాత తమ పదవులను నిలబెట్టుకోవడానికే సరిపోయింది తప్ప ఒక్క చుక్క మంచి నీరు ఇచ్చిన పాపాన పోలేదు, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఒక సెంటెన్స్ చెప్పారు. Andhra Pradesh Chief Minister is of no consequence to Sonia Gandhi. దీనికి తెలుగులో అర్థం ఏమిటంటే, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గారు సోనియా గాంధి గారికి ఒక లెక్కా అని. 7.6 కోట్ల మంది ప్రజల చేత, ప్రజాస్వామ్యబద్ధంగా రెండవ సారి కూడా వారి అభిమానంతో ఈ పదవిని వారు అధిరోహించారు.

సి.ఎం. గారికి అవమానం జరిగితే 7.6 కోట్ల మంది ప్రజలకు అవమానమేనని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. సోనియా గాంధి గారు మౌంట్ అబూలో కాని, ఇంకా వేరే చోట్ల కాని మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు మాత్రమే ఇవ్వమని అన్నారు కాని, ఆంధ్ర ప్రదేశ్‌కు ఇవ్వమని అనలేదు. దయచెసి నేను చెప్పేది ఒక్కటే. అటువంటి పరిస్థితులలో వారికి ఈ ఆంధ్ర ప్రదేశ్ మీద అభిమానం లేదని స్పష్టంగా తెలుస్తోంది. అలాగే పనికి ఆహార పథకం తెలుగుదేశం పార్టీ వారి జేబులలోకి వెళ్లిందని చెప్పారు, అది అబద్ధం. అనంతపురం జిల్లాలో ఈ మధ్యనే కొన్ని కేసులు బుక్ చేసారు. కె.రామచందర్, అమడగూర్ మండలం, వారు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. అలాగే కె.కుల్లాయప్ప, కె.కె. అగ్రహారం, బుగ్గాయపల్లి సముద్రం మండలం, ఆయన కూడా కాంగ్రెస్ పార్టీ వారే. ఎస్.పద్మనాభయ్య, దండువారిపల్లి, ఆయన కూడా కాంగ్రెస్ పార్టీ వారే.

ఈ విధంగా చూస్తే, చాలా మంది కాంగ్రెస్ పార్టీ వారు అవకతవకలకు పాల్పడ్డారు. ఇంతకు ముందు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ, పందికొక్కులని అన్నారు. మరి వీరిని ఏమనాలో అర్థం కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ వారు ప్రతి ఒక్క చోటా అవినీతికి పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. ఏ పార్టీవారైనా నేరం చేస్తే, నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తే, చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వుంది.

ఇంకొక విషయం ఏమిటంటే, ఎక్కడ మాట్లాడినా, ఉచిత విద్యుత్ గురించి లేనిపోని వాగ్దానాలు చేస్తున్నారు. వీరు 14 రాష్ట్రాలలోను, ఒక అర్ధ రాష్ట్రంలోనూ అధికారంలో వున్నారు. నిజంగా వారికి పేద ప్రజలపై అభిమానం వుంటే, వారి రాష్ట్రాలలో కనీసం ఒక్క రాష్ట్రంలో అయినా పైలట్ ప్రాజక్ట్‌గా ఉచిత విద్యుత్‌ను ఇవ్వమనండి. ఊరికే లేనిపోని ప్రకటనలు చేసి, అభూత కల్పనలు చేయవద్దని మనవి చేస్తున్నాను.

CHAIRMAN: No. Please conclude it. Not more than that. What is that you are talking? Please conclude.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అదే విధంగా దేశంలో వుండే 550 జిల్లాలలోను అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. ఇక్కడ ఇన్‌పుట్ సబ్సిడీలు ఇచ్చే విషయం గురించి ఆలోచించండి. ఇంతకు ముందు ఎన్నో కరువులు వచ్చాయి. గంజి కరువు వచ్చింది, పెద్ద కరువు వచ్చింది, మనిషిని మనిషి చంపే కరువు వచ్చింది. ఏ కరువు వచ్చినా, ఏ ప్రభుత్వమూ స్పందించలేదు. ఒక్క రూపాయి కూడా పంటలకు నష్టపరిహారం ఇవ్వలేదు.

కాని ఈ ప్రభుత్వం మాత్రం దాదాపు రు.160 కోట్లు పంటల నష్టపరిహారం క్రింద ఇచ్చింది. దీనిని బట్టి చూస్తే, ఎవరికి పేద ప్రజలపై ప్రేమ, అభిమానం వున్నాయో తెలుస్తుంది. అదే విధంగా గత ప్రభుత్వం 10,000 క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలను కూడా సరఫరా చేయలేదు. కాని ప్రస్థుతం ఒకసారి 1.15 లక్షల క్వింటాళ్లు, రెండవ సారి 1.75 లక్షల క్వింటాళ్లు మొత్తం దాదాపు 4.95 లక్షల క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలను ఇచ్చిన ఘనత, కీర్తి, ప్రతిష్ట, ఒక తెలుగుదేశం పార్టీకే చెందుతుంది.

నీరు మీరు వంటి అనేక కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టింది. గతంలో కొన్ని వందల చెరువులు తెగిపోయాయి. ఒక్క చెరువుకు కూడా రిపేర్ చేపట్టలేదు. కాని ఈ ప్రభుత్వ హయాంలో, అనంతపురం జిల్లానే ఉదాహరణగా తీసుకుంటే, 579 సప్లయ్ ఛానెల్స్‌ను నిర్మించడం కాని, 660 చెరువుల రిపేర్లను చేపట్టడం కాని జరిగింది. దాదాపు 20,000 ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చింది అంటే అది ఈ ప్రభుత్వ ఘనతేనని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నన్ని ప్రజాయుత, ప్రజాహిత, అభివృద్ధి కార్యక్రమాలను యావత్ భారతదేశంలోనే ఏ ప్రభుత్వమూ చేపట్టలేదని మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా 2, 3 సలహాలను ప్రభుత్వానికి ఇస్తాను. అనంతపురం జిల్లాలో దాదాపు రు.70 కోట్లు త్రాగునీటికి ఇచ్చారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దానికి మూలం. దానిని కంప్లీట్ చేస్తే, దాదాపు 1500 గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం అందుతుంది. అదే విధంగా హిందూపూర్, మడకశిర, గోరంట్ల ప్రాంతాలలో త్రాగునీటి ఇబ్బంది చాలా ఎక్కువగా వుంది. అక్కడ ఒక ప్రత్యేకమైన త్రాగునీటి ప్రాజక్ట్‌ను ఏర్పాటు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మ.12.20

అదే విధంగా అనంతపురం జిల్లాలను ఆదుకొనేది మిల్క్ మరియు సిల్క్. వీటి విషయంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు మార్కెటింగ్ ఫెసిలిటీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో ఉన్న ఆరు వేల ప్రయివేటు ట్యాంకులను పునరుద్ధరించాలి. అప్పుడు భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంది. అనంతపురం జల్లా ప్రజలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు

గాను, అదనంగా నిధులు ఇవ్వాలని కోరుతన్నాను. విద్యార్థులకు ఫీజు లను మాఫీ చేయాలి. కర్నాటక ప్రభుత్వం పెన్నా, చిత్రావతి నిదులపై అడ్డకట్ట కడుతున్నందున ప్రభుత్వం స్పందించి జాతీయ జల వనరుల కమిటీతోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ చర్చించి ఈ అడ్డుకట్టలను లేకుండా చేయాలని కోరుతున్నాను.

## ప్రకటన

CHAIRMAN : I am to announce to the House that working lunch has been arranged for Members. Press is also invited.

## లఘు చర్చ

(కొనసాగింపు)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :– అనంతపురం జిల్లాలో ' రెస్కో'లకు ప్రభుత్వం గ్రాంటునిచ్చి ఆదుకోవాలని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉంది. కరువు ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించడంతోనే కరువు నివారణ కార్యక్రమం జరుగుతుందా అని అడుగుతున్నాను. ప్రభుత్వం రాష్ట్రంలో 870 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఏ ఒక్క సహాయం చేయలేదు. రైతులను ఆదుకోడానికి గానీ, మంచినీటి కొరత తీర్చడానికి గానీ, పశుగ్రాసం అందించే కార్యక్రమం గానీ చేయలేదని చెప్పడానికి చింతిస్తున్నాను. గౌ. ముఖ్యమంత్రి గారు జూలై, ఆగస్టు మాసాల్లో వ్యవసాయరంగానికి 9 గంటల పాటు, గృహ అవసరాలకు 24 గంటలపాటు, విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పి ఆగస్టు 15వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ రాష్ట్రంలో బావుల క్రింద సేద్యం చేసే రైతాంగం 23 లక్షల మంది ముఖ్యమంత్రి గారిపై, విద్యుత్ శాఖ మంత్రి గారిపై నమ్మకం పెట్టి, బోర్ల ద్వారా వచ్చే నీటిని ఆధారంగా చేసుకొని, కొద్దో గొప్పో పంట పండించుకొవచ్చన్న తపనతో నాట్లు వేశారు. 15 రోజులైనా తిరగకముందే ప్రభుత్వం విద్యుత్ సరఫరాను ఇవ్వకపోవడం వల్ల, లో ఓల్టేజీ వల్ల, మోటార్లు కాలిపోయి తీవ్ర ఒడుదుడుకులకు లోనైయ్యారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల వేసిన ప్రత్తి, మిరప పంటలు ఎండిపోయాయి. అసలే వర్షాలు లేక కరువుతో బాధపడుతున్న రైతాంగం, విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా లేకపోవడం వల్ల మిరప, వరి, ప్రత్తి పంటలను కోల్పోవలసి వచ్చింది. రైతులు పెట్టిన పెట్టుబడికి కూడా పూర్తిగా నష్టం వచ్చింది. ఇది ప్రభుత్వం కావాలనే, రైతులపై ప్రేమ లేకుండా చేసింది. రైతులకు తక్కువ ధరకి విద్యుత్ సరఫరా చేస్తే ట్రాన్స్‌కోకి ఆదాయం తగ్గుతుందనే ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారంగా రాష్ట్రంలో 90శాతం విద్యుత్ ఉత్పత్తి ఉన్నా, రైతులకు విద్యుత్ సరఫరా చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయాయి. రైతుల పెట్టుబడి పోయింది. వేసిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను.

అక్టోబరు 3,4వ తేదీల్లో, రాష్ట్రంలో నెలకొని ఉన్న కరువు పరిస్థితులను ప్రధాన మంత్రి గార్కి వివరించి, రాష్ట్రానికి బియ్యం, కరువు సహాయం అందించమని కోరడానికి వెళ్లిన ముఖ్యమంత్రి గారు మా రాష్ట్రంలో 151 మిలియన్ యూనిట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా అందు 146 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు.ఈ దేశంలోనే ఎక్కువగా విద్యుత్ ఉత్పత్తి చేసే రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని చెప్పడం జరిగింది. దీనిని బట్టి చూస్తే, మన రాష్ట్రంలో ఉత్పత్తికి, డిమాండ్‌కి ఉన్న తేడా కేవలం నాలుగు శాతం మాత్రమే అని తెలియజేస్తున్నాను. అంటే రోజుకి 23 గంటల సేపు విద్యుత్ సరఫరా చేయవచ్చు. ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్ ప్రకారంగా వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయవచ్చు. కానీ చేయలేదు. తద్వారా వేసుకొన్న పంటలు ఎండిపోయాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులు పంటలు వేసుకొని బ్రతుకుదెరువు చూసుకొందామని అనుకొంటే కనీసం రెండు, మూడు గంటలైనా విద్యుత్ సరఫరా చేయకపోవడం వల్ల మోటర్లు,

ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయాయి. పంపుసెట్లు ఉన్న 23 లక్షల మంది రైతాంగానికి నష్ట పరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నష్ట పోయిన రైతులకు కరెంట్ బిల్స్ మాఫీ చేయాలి. రైతులకు లాభపడే పనులు ఈ ప్రభుత్వం ఒక్కటి కూడా చేయలేదు. రైతుల రుణాలు నిర్బందంగా వసూలు చేస్తున్నారు. రుణాలను రీ షెడ్యూల్ చేయాలి. కొత్త రుణాలు ఇవ్వాలి ప్రభుత్వం బాధ్యత వహించి వరి పంట వేసి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి మూడు, నాలుగు వేల రూపాయలు, ప్రత్తి పంట వేసిన వారికి కనీసం రెండు వేల రూపాయలు, మిరప పంట వేసిన వారికి ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వం కరెంటు బిల్స్‌ని నిర్భందముగా వసూలు చేస్తున్నది. విద్యుత్ అధికారులు బిల్స్ కట్టని వారి ఇళ్లకు వెళ్లి కలర్ టీవీలు, కుర్చీలు వంటి సామాగ్రిని తీసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి గారు ఎండి పోయిన బోర్స్‌కి, బావులకు బిల్స్ తీసుకోమని చెప్పారు. మీరు ఎంత మంది రైతులకు సంబంధించిన బిల్స్‌ని మాఫీ చేశారో మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగం ముఖ్యంగా పంపు సెట్ల క్రింద పంట వేసుకొన్న రైతాంగాన్ని ఆదుకోడానికి ఖచ్చితంగా గత, ప్రస్తుత సంవత్సరపు కరెంటు బకాయిలను మాఫీ చేయాలని కోరుతున్నాను. లేకపోతే రైతాంగం ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితిని మీరే కల్పించినట్లు ఔతుంది. విద్యుత్ సరఫరా వల్ల ఏర్పడ్డ నష్టానికి మీరు బాధ్యత వహించరా అని అడుగుతున్నాను.

నాగార్జునసాగర్ క్రింద ఉన్న మూడు లక్షల ఎకరాల ఆయకట్టు రైతాంగం, ప్రభుత్వం నీటి సరఫరా చేస్తామని చెపితే వారు నాట్లు వేసుకొన్నారు. కానీ నీటి సరఫరా నిలిపివేయడం వల్ల నష్టపోయారు. భారీ నీటిపారుదల శాఖమంత్రి గారు నష్ట పరిహారం ఇప్పిస్తారని చెప్పడం జరిగింది. కానీ ముఖ్యమంత్రి గారు ఆయనకి (భారీ నీటిపారుదల శాఖమంత్రి) అవగాహన లేదని చెప్పారు. ఒకవేళ వారికి నష్టపరిహారం ఇస్తే, రాష్ట్రంలో ఉన్న 23 లక్షల పంపుసెట్లు కలిగిన రైతాంగానికి విద్యుత్ సరఫరా చేయకపోయినందువల్ల వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాల్సి వస్తుందన్న దురాలోచనతో వారికి ఇవ్వకుండా చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీతో నష్ట పరిహారం ఇస్తామని అన్నారు. ఒక్క రుపాయి కూడా ఇవ్వలేదు. అందరికి నష్ట పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను.
మ. 12.30

తెలంగాణా ప్రాంతంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు మీరు చేపట్టి కట్టకపోతే, వాటిని పూర్తి చేయకపోతే ఈ కరువు ఎప్పటికీ ఉంటూనే వుంటుంది. అందువల్ల నా డిమాండు ఏమిటంటే, వరంగల్ జిల్లాకు సంబంధించినంతవరకు ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశకు 1996వ సంవత్సరంలో ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి గారిచే శంకుస్థాపన చేయబడింది. ఆ శిలాఫలకం ఇంకా అలాగే ఉంది. వారు ముఖ్యమంత్రి అయి ఇప్పటికి 6, 7 సంవత్సరాలు గడిచాయి. ఇంతవరకు అక్కడ 6 కిలోమీటర్లు కూడా త్రవ్వలేదు, భూసేకరణ చేయలేదు. కనుక వెంటనే ఆపనిని చేపట్టాలని తమ ద్వారా కోరుతున్నాను. దీని మూలంగా నల్గొండ, వరంగల్, ఖమ్మం మూడు జిల్లాలకు సంబంధించిన మెట్ట ప్రాంతాలలో కరువు ప్రాంతాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించబడుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా 25 సంవత్సరాలు గడచినప్పటికీ ఇంకా ఎస్ఆర్ఎస్‌పి మొదటి దశ పూర్తి కాలేదు. ప్రతి సంవత్సరం ఇంకో సంవత్సరంలో అవుతుందని చెబుతున్నారు. రూ. 200 కోట్లు ఇస్తేనే గానీ అది పూర్తి కాదు. జిన్నారం కాల్వ డిబిఎమ్ 48 క్రింద లక్ష ఎకరాల భూమి సాగు అయ్యే అవకాశం ఉంది. అది మా ప్రాంతానికి సంబంధించినది. వెంటనే దానికి కావలసిన డబ్బు కేటాయించవలసిందిగా మనవి చేస్తున్నాను.

దేవాదుల ప్రాజెక్ట్‌కు సంవత్సరంన్నర క్రితం ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇంతవరకూ సర్వే కూడా జరపలేదు. మొన్న తెలంగాణా ప్రాంతానికి చెందిన కాంగ్రెసు పార్టీ ఎమ్ఎల్ఏలం అందరం అక్కడకు వెళ్లి వచ్చాము. ఆ శిలా ఫలకం పెద్దఎత్తున పెట్టారు. గానీ ఇంతవరకూ సర్వే లేదు, దేవాదుల ప్రాజెక్ట్‌కు వెళ్లడానికి కనీసం మట్టి రోడ్డు కూడా వేయలేదు. దయచేసి వెంటనే దానిని చూడలని కోరుతున్నాను. వరద కాల్వల కొరకు శంకుస్థాపన చేసి పది సంవత్సరాల కాలం గడిచింది. దానికి కూడా ఇంతవరకు భూసేకరణ చేయలేదు.

ఇకపోతే మంచి నీటి సమస్య. నేను సూటిగా అడుగుతున్నాను. మీరు ఇచ్చిన రిపోర్టులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్‌డబ్ల్యుఎస్ కింద వచ్చే డబ్బుల వివరాలు ఇచ్చారు. కానీ కరువు కింద ఎంత డబ్బు రిలీజ్ చేశారు? ఎన్ని బోర్స్ కొత్తవి త్రవ్వారు? ఎన్ని ఎండిపోయిన వాటిని గుర్తించారు? ఎన్ని వాటర్ స్కీములకు చెందినవి ఎండిపోయాయో చూశారా? వాటి త్రవ్వకాలకు సంబంధించి ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయండి. నాకు తెలిసి ఇంతవరకూ ఎక్కడా డబ్బు రిలీజ్ చేయలేదు. మీరు ఎక్కడ, మంచినీటి కోసం ఎంత ఖర్చు పెట్టారు, మంచి నీటి బావులను లోతు చేయడానికి, కొత్త వాటిని త్రవ్వడానికి , బావులు ఎండిన చోట్ల గుర్తించి వెంటనే కొత్త వాటిని వేయడానికి వెంటనే నిధులు కేటాయించాలని, యుద్ధ ప్రాతిపదికపై ఈ కార్యక్రమం చేయకపోతే ఆ ప్రాంత ప్రజలు మంచినీటికి కూడా కష్టపడవలసిన పరిస్థితి వస్తుంది. కనుక ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇకపోతే లక్షలాది పేద ప్రజానీకం, రైతులు రూ.10,000 పెట్టి కొన్న ఎద్దును రూ.2,000 లకు సంతలలో అమ్ముకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. నోరు లేని జీవాలను పోషించే శక్తి లేక వారు అలా చేయడం జరుగుతోంది. పశుగ్రాసం కూడా లభించక పోవడంతో రైతులు ఆ విధంగా చేయవలసి వస్తున్నది. ఇందుమూలంగా పశు సంపద పూర్తిగా నాశనం అయ్యే రిస్థితి వుంది. మొత్తం రాష్ట్రంలో 13 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం సరఫరా చేసశామని మీరు అంటున్నారు. దానిని బట్టి ఈ ప్రభుత్వం ఘనత ఎట్టిదో ఒకసారి అర్థం చేసుకోవాలి అందువల్ల ప్రతి మండలంలోనూ కనీసం రూ. 10 లక్షల పశుగ్రాసం ఇచ్చి, కబేళాలకు పోకుండా పశు సంపదను కాపాడుకోవాలని తెలియజేస్తున్నాను.

అలాగే వెంటనే మండలాలో ఉన్న పేదలకు ఈ రోజు అన్నం కూడా దొరకని పరిస్థితి ఉంది. మండలానికి కనీసం రెండువేల మంది వృద్ధులు ఉంటున్నారు. వారిని రక్షించలేని పరిస్థితులు ఉ న్నాయి. కాబట్టి వృద్ధాప్య పెన్షన్స్ మంజూరు చేయాలి. వితంతువులకు పెన్షన్స్ మంజూరు చేయాలి విద్యార్థులకు ఫీజులు మాఫీ చేయాలి. పరీక్ష ఫీజులు కూడా మాఫీ చేయాలి. అదే విధంగా ఆత్మహత్యలు చేసుకున్న పేద రైతు కుటుంబాల వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఇంతవరకూ రైతులకు కొత్త రుణాలను ఇవ్వలేదు. రైతులకు ఇచ్చిన అప్పుల విషయమై రీషెడ్యూల్ చేసి క్రాప్ లోన్ ఇవ్వాలని , సహకార బ్యాంకుల ద్వారా ఇప్పించాలని డిమాండు చేస్తున్నాను. అలాగే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, గిరిజనులకు, మైనారటీలకు, బిలో పావర్టీ లైన్ ఉన్న రైతులకు రుణాలు మంజూరు చేయాలని, పైప్ లైన్‌కు గాను మోటారులను సబ్సిడీ రేటుతో మంజూరు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

ముఖ్యంగా కూలీలకు గత సంవత్సరం 31.5 లక్షల టన్నుల బియ్యం తెచ్చారు. 26 లక్షలకు మాత్రమే శాంక్షను ఇచ్చారు. అందులో సగం దుర్వినియోగం అయిందని మీకు తెలుసు. కానీ ఇప్పుడు కూలీలకు ఎటువంటి పనులూ లేవు. కనీసం పనికి పోదామన్నా ఎక్కడా ఎటువంటి పనులూ దొరకడం లేదు. అందువల్ల కూలీలు మా డోర్నకల్ నుంచి వరంగల్‌కు వస్తున్నారు. ఇదివరలో కూలీలకు రోజు వారీ రూ. 70 లేక 80 దొరికేది. ఇప్పుడు రోజుకు రూ. 20 లేక 30 కూడా దొరకడం లేదు. అది కూడా యుక్తవయసులో ఉన్న పిల్లలను కూలీలుగా తీసుకుంటున్నారు తప్ప ముసలి వారిని తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. వెంటనే ప్రభుత్వం దీనిని గమనించి వారికి పని కల్పించి వారిని ఆదుకోవాలి. మీరు అవినీతి చేస్తే, లక్షలాది టన్నుల బియ్యం దుర్వినియోగం అయితే, పని లేకుండా తీసుకుని, ప్రొక్లైనర్స్ ద్వారా పనులు చేయడంతో, బియ్యం పథకం దుర్వినియోగం అయిందని మేము చెబుతూ ఉంటే అదేదో బియ్యం రాకుండా ఉండడానికి మేము చెబుతున్నాము, నిందారోపణలను చేస్తున్నామని అంటున్నారు. ఇదంతా మీ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు , ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న ఆరోపణలని తెలియజేస్తున్నాను. అందువల్ల ప్రభుత్వం వద్ద ఇంకా 5 లేక 6 లక్షల టన్నుల బియ్యం ఉన్నాయి. మూడు లక్షల టన్నుల బియ్యం కేంద్రం ఇచ్చింది. 9 లేక 10 లక్షల టన్నుల బియ్యం మీ చేతిలో ఉంది. 26 లక్షలు

అని మీరు చెబుతున్నారు. మిగతా బియ్యం మీ వద్ద ఉన్నాయా? దానిని వెంటనే ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని ప్రజలకు పని కల్పించాలని కోరుతున్నాను.

చెక్ డ్యామ్‌ను పది, 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి కట్టినట్లైతే గ్రౌండు వాటర్ పెరుగుతుంది. ఏరు, వాగు వంటి వాటికి చెక్ కార్యక్రమాలు చేయండి. వెంటనే చెక్ డ్యామ్స్‌కు నిధులు మంజూరు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. మా ప్రాంతం అంతా , అంటే డోర్నకల్ అంతా కరువుతో అక్కడి ప్రజలు విలవిలలాడుతున్నారు. అక్కడ బావులు, కుంటలలో నీరు లేదు. మాకు ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ త్రవ్వాలి. జిన్నారం కాల్వను పూర్తి చేయాలి. దానికి కావలసిన నిధులు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఎస్ఆర్ఎస్‌పి రెండవ దశ పనులు వెంటనే చేపట్టవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. మా ప్రాంతం సస్యశ్యామలం అయ్యేలా చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలోని కరువు పరిస్థితుల గురించి మెట్ట ప్రాంతం లేదా తెలంగాణాను ఆనుకుని 23 లక్షల పంపుసెట్లు కలిగిన రైతులు మోటార్లు కాలిపోయి వాటిని రిపేరు చేసుకోలేక పంటలు ఎండి పోయాయి. చాలా నష్టాలలో, కష్టాలలో వున్నారు. కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితులలో ఉన్నారు. వారి కరెంటు బిల్లులను ఖచ్చితంగా మీరు రద్దు చేయాలని , రూ. 3,300 ఒక్కొక్క హెచ్‌పికి డబ్బు కట్టుకున్నారు. అలా వారి నుండి డబ్బులు తీసుకుని నాలుగు ఐదు ఏళ్లు అయింది. సుమారు రెండు లక్షల మంది రైతుల వద్ద డబ్బు కట్టించుకుని పొలాలో వైర్లు ఇస్తున్నామన్నారు. కానీ ఇంతవరకూ అది ఇవ్వలేదు. బోర్‌కు కండక్టర్ ఇచ్చి, కనెక్షన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

డా.డి.శివరాం :- అధ్యక్షా, రాష్ట్రంలోని కరువు పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు నేను మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా నియోజక వర్గంలో సోదర శాసన సభ్యులలాగా ప్రభుత్వాన్ని నిందించడానికో, వ్యక్తులను నిందించడానికి నేను ఇక్కడ మాట్లాడటానికి నుంచో లేదు. ఉన్న గ్రావిటీ ఆఫ్ ఇష్యూను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాను. ముఖ్యంగా మా ప్రకాశం జిల్లా ప్రాంతం మాకు ఎలాంటి సాగునీరు అష్యూర్డ్‌గా వచ్చే ప్రాంతం లేదు. సాగర్ కెనాల్ టేల్ ఎండ్ మూలంగా మామూలు రోజులలోనే సరైన నీరు రావడం లేదు. ఇప్పుడు ఉన్న అనావృష్టి పరిస్థితులలో మా ప్రాంతానికి చాలా దురదృష్టకరమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ నాడు ప్రకాశం జిల్లాలో చూసినట్లైతే రమారమి 40 శాతం రైన్ ఫాల్ తగ్గింది. వేసిన పంటలన్నీ మొదటి సీజనులోనే పూర్తిగా మాడిపోయాయి. దానికి సరైన సహాయం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మాకు కొంతవరకు సహకరించాయి.

మ.12.40

నిన్నే మాట్లాడుతూ ప్యాడి, సీడ్స్ కాని లేదా ఇతర మెట్ట ప్రాంతాలకు సంబంధించిన బజరా, జొన్న, మినుము, శనగ, సన్‌ఫ్లవర్ వీటి అన్ని టిని కూడా సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఇచ్చింది. ఇంకా ఇవ్వవలసిన అవసరం కూడా వుందని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. డ్రింకింగ్ వాటర్ విషయంలో కూడా నూటికి 85 గ్రామాల్లో సరిపోయే విధంగా సప్లయి కావడం లేదు. బోరు బావులు కూడా ఎండి పోయాయి వీటి అన్నిటిని కూడా రిపేర్ చేయడం లేదు, నీరు ట్రాన్సుపోర్టేషన్ ఇంకా ఎక్కువ చేయవలసిన అవసరం వుందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. పనికి ఆహారం పథకం క్రింద లేదా కరువు పరిస్థితుల క్రింద స్పెషల్‌గా అక్కడ రైస్ ఇచ్చి, దానికి మ్యాచింగ్ గ్రాంట్ కొంత ఇచ్చి ఈ కరువు పనులు ఏర్పాటు చేయాలని నేను మిమ్ములను కోరుతున్నాను. ఈ మధ్యనే ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్సు ద్వారా గ్రామ సభలు పెట్టి సర్పంచి, ప్రజాప్రతినిధుల ద్వారా ఐడింటిఫై చేసి పనులు చేయించడం, దానిని మేము చాలా ఆహ్వానిస్తున్నాము. ఈ పద్ధతిలో వీలైనంత తొందర్లో వాటి అన్నిటిని ముందుకు తీసుకొచ్చి కరువు ప్రాంతాలలో ఆహారం ఇస్తూ పని కల్పించవలసిందిగా కోరుతున్నాను. దీనివల్ల ఈ మైగ్రేషన్ ఆఫ్ లేబర్ కూడా ఆగిపోతుంది అని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇంత కరువు తాండవిస్తున్నా కూడా నేను అకౌంట్సులోకి పోవడంలేదు

ఎందుకంటే నా ముందు సోదరులు అందరు కూడా చెప్పి ఉన్నారు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి తగు సహాయం రావలసిన అవసరం వుంది. మన రాష్ట్రానికి సెంట్రల్ టీమ్ ఇక్కడి వచ్చి చూసిపోవడం జరిగింది. దానికి రమారమి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలు సహాయం కావాలని అలాగే 20,25 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం ఫుడ్ ఫర్ ప్రోగ్రామ్ క్రింద కావాలని అడిగాము. నిన్న కొంతమంది బిజెపి నాయకులుచెప్పారు. ఇక్కడ మీరు ఏమి చేస్తున్నారు అని మాట్లాడడం జరిగింది. చాలా దురదృష్టకరం ఇక్కడ మాట్లాడే పద్ధతి చూస్తే, బ్రిటిష్ సామ్రాజ్యం ఉన్నది పైన వాళ్ల నుంచి మనం అడుక్కోవాలనే పద్ధతిలో వాళ్లు మాట్లాడడం చాలా హాస్యాస్పదంగా అనిపిస్తావున్నది నిన్న ఇక్కడ వింటూవుంటే. సెంట్రల్ గవర్నమెంటు మనందరం కలసిమెలసి చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది . అందరు కలసి డిమాండ్ చేసి తీసుకోవలసిన అవసరం వుండగా, ''ఏదో మేము పోయి అక్కడ చెబుతాము ఇక్కడ మీరు ఏమి చేస్తున్నారు' అంటూ అసెంబ్లీలో మాట్లాడడం న్యాయమా అని నేను అడుగుతున్నాను. మరొక ప్రక్క నుంచి చూస్తావుంటే అక్కడ కాంగ్రేస్ వారు మాట్లాడుతున్నారు నాకు ఒకటి అర్ధం కావడం లేదు. ఇవాళ వారు ఇన్ని మాట్లాడుతూవుంటే అక్కడ వాళ్ల లీడర్ సోనియాగాంధీగారు వీరికి అసలు అపాయింట్‌మెంటు కూడా ఇవ్వని పరిస్థితి కనిపిస్తావున్నది.

(అంతరాయం)

కరువు విషయమే మాట్లాడుతున్నాను, కరువు విషయం తప్పితే ఇంకా ఏమి మాట్లాడడం లేదు, మీరు రాష్ట్ర ప్రజలందరిని కరవడానికి ప్రయత్నం చేస్తున్నారు. కరువు విషయం వదిలివేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కరవడానికి ప్రయత్నం చేస్తున్నారు ఈ కాంగ్రేస్ నాయకులు. మనందరం కలసి ఇక్కడ ఏకతాటిపై నిల్చి సెంట్రల్ గవర్నమెంటును మనకు కావలసిన సహాయం అడుగుదాము. కొంతమంది అయితే ఇక్కడ అది, ఇది చేస్తున్నారు, అన్నీ తప్పుచేస్తున్నారు. పచ్చ చొక్కాలు తిన్నాయని చెబుతున్నారు. మా ప్రకాశం జిల్లాలో పనికి ఆహారం పథకం క్రింద పోయిన సీజన్‌లో జరిగిన పనులలో కాంగ్రేస్ ఎంఎల్‌ఏలు ఉన్న చోట్ల చాలా ఎక్కువ పనులు జరిగాయని విషయం మీ అందరికి తెలుసు. ఇది అంత రికార్డు. నేను కాంగ్రేస్ పార్టీ నాయకులు ఎవరైనా సరే దె ఆర్ వెల్‌కమ్ దేర్. అక్కడకు వచ్చి ప్రతి నియోజకవర్గాన్ని ఎవరైనా చూడండి, ఇట్ ఈజ్ ఎ ఛాలెంజీ దేరీజ్ నోడౌట్ ఎబౌట్ ఇట్ ఏ నియాజకవర్గంలో ఎక్కువ, ఎక్కువ పనులు అయినాయి, ఎలా జరిగాయి everything is on record. వాళ్లు అన్ని చేయాలని మేము కోరాము. రాజశేఖరరెడ్డిగారు, లీడర్ ఆఫ్ అపోజిషన్ ప్రతిసారి పచ్చచొక్కాలని చెబుతారు. మాకు గర్వంగా వుంది పచ్చచొక్కాలు వేసుకొన్నందుకు పచ్చచొక్కాలనే ప్రజలందరు అభిమానిస్తున్నారు. నిన్న ఎలక్షన్సు చూస్తే అది తేటతెల్లమయింది, 4 జడ్‌పిటిసి ఎన్నికలు జరిగితే మూడు స్థానాలలో తెలుగుదేశం పార్టీని గెలిపించారు. అంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలందరు అభిమానిస్తున్నారు. అదే గట్టి నిర్ధారణ అని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. పనికి ఆహార పథకం క్రింద కరువు ప్రాంతాలలో పనులు కల్పిస్తున్నాము దీనికి అనఅవసరమైన నిందలు వేయవద్దు అని మీ ద్వారా వారిని కోరుతున్నాను. మీరు చెప్పింది ప్రజలు వినకపోయినా కూడా ఒక అనుమానం కల్గుచేసే ఈ తుచ్చ ప్రచారం మాత్రం ఈ కాంగ్రేస్ నాయకులు చేస్తున్నారు. ఈ నెగటీవ్ మెంటాల్టి అది సోనియాగాంధీగారి దగ్గర నుంచే, అమె చెప్పిందే నేను చెప్పవలసిన అవసరం లేదు.

(అంతరాయం)

జలీల్‌ఖాన్ కళ్లు మూసుకుంటే ఏమి చేయలేను, చెవులు మూసుకొంటే నేను ఏమి చెప్పలేను. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న 7 కోట్ల ప్రజలు వాళ్ల నాయకురాలు రాష్ట్రం గురించి ఏమి మాట్లాడారో ప్రతి ఒక్కరికి తేటతెల్లమైన విషయం మీ అందరికి తెలుసు. పొరపాటు అన్నామని చెప్పమనండి తప్పులేదు, ఎందుకంటే మనిషి అన్న వారు అప్పుడప్పుడు నోరు జారతావుంటారు తప్పులేదు. పొరపాటు అన్నాము ఆంధ్ర రాష్ట్ర ం మాకు కూడా ముఖ్యమని ఆమెను చెప్పమనండి She came to some conclusion. ఆంధ్ర రాష్ట్రం ఇక మనకు రాదు, తెలుగుదేశం పార్టీ గెలుస్తుంది, కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తి లేదు,

ఆంధ్ర రాష్ట్రం గురించి ఏమి మాట్లాడినా కూడా ఏమి ఫర్వాలేదు ఎందుకంటే ఎలాగు రాదు అనే దృష్టితోటే సోనియాగాంధీగారు ఆంధ్ర రాష్ట్రాన్ని రైట్ ఆఫ్ చేశారు. అందుకే వారేమేమి మాట్లాడినా చెల్లుత్తి. నేను కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. ఒకసారి ఒక గ్రూప్, ఇంకొసారి ఇంకొక గ్రూప్ అవుతుంది, ఏదో మాట్లాడుతారు. ఆమె ఇంటి తలుపు దగ్గరకు కూడా వీళ్లని రానీయని, అన్యాయమైన పరిస్థితిలో ఉన్నారు వాళ్లు. ఆంధ్ర రాష్ట్రం యొక్క సౌభాగ్యం కోసం అందరం కలసి పనిచేద్దాము. రేపు ఎన్నికలప్పుడు ప్రజల దగ్గరకు పోదాము అక్కడ ఓట్లు వేయించు కుందాము . మీకు వేసే వాళ్ల మీకు ఓట్లు వేస్తారు, మాకు వేసే వాళ్ల మాకు ఓట్లు వేస్తారు, అప్పుడు చూసుకుందాము. రాష్ట్రం యొక్క అవసరాల కోసం అందరం కలిసి మెలిసి పనిచేయాలి, ఇక్కడ మనందరం ఒకటి, నేను వింటూనే వున్నాను మీరు అది చేశారా ఇది చేశారా అని మాట్లాడుతున్నారు అది అన్యాయం . ఆంధ్ర రాష్ట్రం మన కన్నతల్లి మనం దీని కోసం పోరాడాలి, ఎన్నికలప్పుడు మనం రాజకేయం చేసుకోవచ్చు అని అందరిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారికి సూచన ఇస్తున్నాను. అఖిలపక్షాన్ని పంపించండి ఈ రాష్ట్రంలో పరిస్థితులు చాలా ఘోరంగా ఉన్నాయి అని సెంట్రల్ గవర్నమెంటును ఎక్కువ సహాయం కావాలని అడుగుదాము. అది ఏదో అర్థింపు కాదు. This is our right. ఏ ప్రాంతం నుంచి అయితే పన్నులు వసూలు చేస్తున్నారో, ఏ ప్రాంతం నుంచి మీకు ఒక సార్వభౌమాధికారం మీకు ఇచ్చామో, కష్టాలో ఉన్న ప్పుడు ఆదుకోవలసిన అవసరం సెంట్రల్ గవర్నమెంటుకు వున్నది. వాళ్ల మనకు ఏమి దానం చేయడం లేదు. కాంగ్రేస్ నాయకులు నెగటివ్ ప్రచారం మానండి, ప్రజలు మీ నెగటివ్ ప్రచారాన్ని విశ్వసించరు, మీరు పాజిటివ్ యాక్సెప్టులో రండి, పాజిటివ్ యాక్సెప్టులో వచ్చినప్పుడే ప్రజలు కూడా మిమ్ములను హర్షిస్తారు అని నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ప్రభుత్వాన్ని నేను రిక్వెస్టు చేస్తున్నాను మాజిల్లాలో 56 మండలాలు వుంటే 55 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేశారు. ఒక్క గిద్దలూరు మాత్రమే ఎక్స్‌క్లూడ్ చేయడం జరిగింది, ఆ ప్రాంతాన్ని కూడా కలపాలని, కోపరేటివ్ బ్యాంక్స్, నేషనలైజ్ బ్యాంక్స్ లోన్సు అన్ని రిషెడ్యూలు చేయాలని నేను కోరుతున్నాను. వడ్డీ, పిల్లల స్కూల్ ఫీజులు మాఫీ చేయాలని నేను కోరుతున్నాను. ఈ మధ్య మాకు సబ్సిడీ మీద సీడ్సు కూడా ఇవ్వడం జరిగింది, ఇంకా సరిపోయే పరిస్థితి లేదు ఇంకా ఎక్కువ కావాలి . మా జిల్లాకు 16 వేల క్వింటాళ్ల బెంగాల్‌గ్రామ్ ఇవ్వడం జరిగింది దానిని ఇంకా ఎక్కువ చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పుడే ఒక సోదరుడు చెప్పినాడు, మీరు మంచి చేస్తున్నారు అంటే, వాళ్లే కాదు అంటున్నారు, ఏది మంచో తెలుసు ఎట్లా అంటే, కాంగ్రేస్ వాళ్లు అదికారంలోకి వస్తే తెలుస్తుంది అంటే, కాంగ్రేస్ వాళ్ల అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ మరొక 25 సంవత్సరాలు అంధకారంలోకి పోతుందని ప్రజలందరికి అర్థం అయినది. దయచేసి ఇకనైనా మీ బుద్దులు మార్చుకోండి, బుద్దులు మార్చుకొని చేసిన తప్పులకు సిగ్గుపడి ప్రజాప్రభుత్వాలు కలసి ముందుకు రావడానికి నేర్చుకోండి, ప్రజలందరూ మిమ్ములను హర్షిస్తారు. మీకు కనీసం ఈ సీట్లైన ఉంచుతారు, లేకపోతే ఈసారి వారు కూడా వుండరు, పోయినసారి జనార్దనరెడ్డి లీడర్ షిప్‌లో ఉన్న సేట్లే మిగల వచ్చు ఏమో ఉంచి చూసుకోండి. మీ ద్వారా మరొకసారి విన్నవించుకుంటున్నాను.

మ.12.50

ఈ కరువు ప్రాంత ప్రజలను ఆదుకోవటం తెలుగుదేశంపార్టీ తనయొక్క కర్తవ్యంగా భావించి ప్రజలందరినీ కాపాడాలని మరొక్కసారి కోరుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యు. పురుషోత్తంరెడ్డి(రామన్నపేట): అధ్యక్షా, ఈనాడు "Prevailing drought situation and relief measures taken by the Governemnt" అనే సబ్జక్ట్‌పై డిబేట్ జరుగుతోంది. కరువు ఎందుకు వచ్చింది, నివారణకు ఏమేమి మెజర్స్ తీసుకున్నారని మేము అడగాలి, ఫలానా మెజర్స్ తీసుకున్నామని వారు చెప్పాలి. 40 సంవత్సరాలనుండి కాంగ్రెస్ ఏమి చేసింది, ప్రస్తుతం మీరేమి చేస్తున్నారో చెప్పండి. గత 30 సంవత్సరాల్లో ఇంత పెద్ద కరువు ఎన్నడూ రాలేదు. ఈ సంవత్సరం పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. అయినా మన ప్రచారం ఎట్లా ఉందంటే, దూరప్రాంతాలకు వెళితే ఆంధ్రప్రదేశ్ అంతా సస్యశ్యామలంగా ఉందని, చంద్రబాబునాయుడు చక్కని పరిపాలన, చల్లని పరిపాలనలో ప్రజలంతా సమృద్ధిగా ఉన్నారని అంతా అనుకుంటున్నారు. నేను 40 రోజులు అమెరికా వెళ్లి వచ్చాను. అక్కడ మన వారంతా ఏమంటున్నారంటే మనకన్నీ సిమెంట్ రోడ్లు పడ్డాయని,

కాలువలన్నీ పూర్తయ్యాయని, ప్రాజెక్ట్‌లన్నీ పూర్తయ్యాయని, సుబ్బరాయుడుగారు 24 గంటలూ కరెంట్ ఇస్తున్నారని, ఆగస్ట్ 15 నుండి 24 గంటలూ కరెంట్ ఇస్తున్నారని అన్నారు. నేనేమి అనటంలేదు, అక్కడివారు హైదరాబాదుకు వస్తే చాలు ఇక్కడి పరిస్థితులు చూసి సగం చచ్చిపోతారు. గ్రామాలకు వెళితే ఏమీ కనబడటంలేదు. చార్లీ చాప్లిన్ అనే సినిమా ఆర్టిస్ట్ ఒక మాట చెప్పారు, "life is a comedy if you look at it from a long shot and it is a tragedy if you look at it from a close shot." దగ్గరనుండి చూస్తే జీవితం విషాదమని, దూరంనుండి చూస్తే వినోదమని దాని అర్థం. ఆయన చాలా అనుభవంతో ఈ విషయం చెప్పారు. దూరప్రాంతాలవారికి అంతే కన్పిస్తుంది. బిల్ గేట్స్ వస్తున్నాడని గేట్స్ అన్నీ తెరిచి ఉంచారు. క్లింటన్ వచ్చాడు, ఏదో చేస్తాడని అన్నారు, ఏమీ చేయలేదు. బయటవారి కోసం డబ్బు ఖర్చుచేసి ఏమీ సాధించాము? మహానుభావుడు కాళోజీ నారాయణరావుగారు ఈరోజు పరమపదించారు. ఆయన ఒకటి చెప్పారు, ''ఆకలి మంటలు ఒక వైపు, అన్నపురాసులు ఒకవైపు.'' అంటే ధనికుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు, కాంట్రాక్టర్ ఇంకా పెద్ద కాంట్రాక్టర్ అవుతున్నాడు, ఒక ఇండస్ట్రీ ఉన్నవారు మరో 10 ఇండస్ట్రీలు పెడుతున్నారు, 10 ఎకరాలు ఉన్నవారు 100 ఎకరాలు సంపాదిస్తున్నారు, మిగిలిన పేదవారికి ఏమీ లేదు.

శ్రీ జి. బాబూరావు: ఎమ్.ఎల్.ఎ.లు మంత్రులు అవుతున్నారు.

శ్రీ యు. పురుషోత్తంరెడ్డి: పాపం ఎమ్.ఎల్.ఎ.లు బయటకు చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మనకు ఉన్న రూ.50 లక్షలు పోయాయి. ఇంతకుముందు ముఖ్యమంత్రితో సహా మనందరకు హౌస్ సైట్స్ దొరికేవి, అవి కూడా ఇప్పుడు మనకు గతిలేదు. అడిగే దమ్ము మీకు ఉందా? అయిదు పైసలు ఖర్చుపెట్టే ఎమ్.ఎల్.ఎ. ఎవరైనా ఉన్నారా? లంచం తీసుకోకుండా పనిచేసే ఆఫీసర్ ఎవరైనా ఉన్నారా? మంత్రుల మాట కూడా వినే ఆఫీసర్ లేడు. సెక్రటరి మా మాట వినటంలేదు, డైరెక్టర్ మా మాట వినటంలేదు, కలెక్టర్ మా మాట వినటంలేదని మంత్రులు అంటున్నారు. ఇక మనకేమో సబ్‌ఇన్‌స్పెక్టర్ కూడా మాట వినటంలేదు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు జిల్లాపరిషత్ సభ్యులను చూస్తే గడగడలాడతాడు, మండలాధ్యక్షుడు మండలపరిషత్ సభ్యులను చూస్తే గడగడలాడతాడు. కాని ఎమ్.ఎల్.ఎ.లు అయిన మనం భయపడుతున్నాము. ప్రభుత్వం మన చేతుల్లో ఉందనే ఆలోచనే మనకు రావటంలేదు. మనకు ధైర్యం లేదు, ధైర్యం పోయింది. మనందరి పరిస్థితి అది. కాస్త ధైర్యం తెచ్చుకోండి.

శాశ్వత కరువుకు దోహదం చేసే అంశాలలో జనాభా పెరుగుదల ముఖ్యమైనది. దానిని ఆపే ప్రయత్నం లేదు. మనలో ఒకొక్కరికీ 5, 6 మంది ఉన్నారు. చైనాలో "one or none" అంటున్నారు, కాని ఇక్కడ దానికి భిన్నంగా ఉన్నది. సంపాదన కూడా పెరగవలసిన అవసరం ఉన్నది. క్రొత్త ప్రాజెక్ట్‌లు నిర్మించటంలేదు, కాలువలు త్రవ్వించటం లేదు, విద్యచ్ఛక్తి ఉత్పత్తి లేదు, నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా అమ్ముతున్నారు, ఎరువుల వాడకం తగ్గింది, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించటంలేదు, కరెంట్ కోత మరియు లో ఓల్టేజ్ సమస్యలు. ఇన్ని సమస్యలు ఉంటే ఇంక పంటలేమి పండిస్తారు? ప్రాజెక్ట్‌లలో నీరు లేదు. కరెంట్ లేకపోతే గొట్టపు బావులలో లోతు ఎట్లా చూస్తారు? శాశ్వత కరువు నివారణకు చెట్లు నాటుట, ఇంకుడు గుంతలు త్రవ్వుట చేస్తున్నామన్నారు. శాశ్వత కరువు నివారణకు ఇవి పరిష్కారం కావు. ఇంకుడు గుంత ఒక్కటి ఇప్పుడు చూపించమనండి, మీరు మొన్న నాటిన చెట్లు చూపించమనండి. కోట్ల రూపాయలు మనం చెట్ల కొరకు ఖర్చుచేశాము. మనకు అవేమీ చెందలేదు, మంత్రులకు చెందలేదు, మనకూ చెందలేదు, ఆఫీసర్స్‌కు చెందాయి. మొన్న పాపం ఛీఫ్ మినిస్టర్‌గారు కలెక్టర్లతోఒక మాట అన్నారు, ''మీరు చేస్తున్న పనులకు మా ఓట్లు పోతున్నాయి'' అన్నారు. ఆ పరిస్థితిలో మనం ఉన్నాము. ఇక్కడనుండి మనం రూ.500 కోట్లు పంపించామనే సంతోషం తప్పితే జవాబుదారీతనం లేదు. నాటిన చెట్లు ఎక్కడ ఉన్నాయో చెప్పమనండి. ఎఫోర్‌స్టేషన్ అంటున్నారు, ఇవన్నీ మీరు పట్టించుకోవటంలేదు. విమర్శించటమే మా పని కాదు. మా విమర్శ నిజమా, కాదా అనేది కూడా ఆలోచించాలి.

కేంద్రప్రభుత్వ పథకాలన్నీ మన వాటిక్రింద లెక్క వేసుకుంటున్నాము. ఈమధ్య రూ.3,600 కోట్లు విలువైన బియ్యం మనకు వచ్చాయి, చాలా సంతోషం. కాని పనులు ఏమైనా పథకం ప్రకారం జరిగాయా? పద్ధతి ప్రకారం జరిగాయా? అసలు ఎమ్.ఎల్.ఎ.కు ఒక్కటైనా శాంక్షన్ చేసే అధికారం ఉందా? ధైర్యం తెచ్చుకోండి, మీకు ముఖ్యంగా ధైర్యం కావాలి. ఇప్పుడు ఎమ్.ఎల్.ఎ.ల పరిస్థితి ఏమిటి? సర్పంచ్‌కు ఉన్న అధికారం కూడా మనకు లేదు. ఇప్పుడు రూ.5 లక్షలు ఇచ్చారు. అడిగే ధైర్యం మీకు లేదు. ఎమ్.ఎల్.ఎ.లుగా ఇక్కడ ఉండేది ఎందుకు? దీనిని మరచిపోయి మనకేదో వచ్చింది, నేనేదో తెచ్చానంటే ఎట్లా? గవర్నర్ జనరల్‌గా మరియు ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ రాజగోపాలచారిగారు చాలా గొప్ప నాయకుడు. వారు ఒకటి చెప్పారు. ఒక ఎడ్లబండి పోతూ ఉందట, ఇక్కడివారు చూసి ఉండరు, ప్రస్తుతం లారీలు మరియు ట్రాక్టర్లు మాత్రమే కనబడుతున్నాయి. పాతరోజుల్లో బియ్యం ఎడ్లబండి మీదే తీసుకెళ్లి మార్కెట్‌లో అమ్మేవారు. ఆవిధంగా ఎడ్లబండి ఎండలో ఆ బరువు లాగలేక అవస్తపడుతూ వెళుతూంటే శునకం ఒకటి వచ్చి బండి క్రింద దూరింది. దానికి కూడా ఆ ఎడ్లబండి దారిలోనే పోయే పని ఉంది. చూసే వారివద్ద ఇంప్రెషన్ కొట్టేయాలని ఆ శునకం ఒకటే వగరుస్తుందట. ఎంత పెద్ద బరువు తాను మోస్తున్నానో చూడమని చెప్పాలనే ప్రయత్నం చేస్తోందట. నీడ కోసం అది ఎడ్లబండి క్రిందకు వచ్చి ఆవిధంగా యాక్షన్ చేస్తున్నది. ఆవిధంగా తెచ్చి మేము తెచ్చామంటూ వీపు చరుచుకుంటే ఏమి లాభం?

డా. ఎన్. జనార్థనరెడ్డి: తెచ్చింది చంద్రబాబునాయుడు, చెప్పుకుంటుంది మీరు.

శ్రీ యు. పురుషోత్తంరెడ్డి: ఎవరు చెప్పుకుంటే వారికి వర్తిస్తుంది.

మ.1.00

గాంధీగారేమన్నారు? nature can take care of your need not your feed. కాని మనిషికి ఒకటే ఆశ. ఎంత సంపాదించినా ఇంకా సంపాదించాలని. 50 వేల కోట్ల రూపాయలువస్తే ఆ డబ్బు ఎక్కడ ఖర్చు పెట్టారు? అన్నీ అనుత్పాదక పథకాలకే పెట్టారు. ఏమని అడిగితే ఒక దానికి ఒకటి చెబుతారు. ఈ వెలుగు అంటే ఏమిటో నాకు తెలియదు. ఇదివరకు రోష్నీ అని వుండేది. రోష్ణి అంటే కూడా వెలుగే. ఒకాయన ఒక షావుకారు దగ్గర కెళ్లి కిలో నూనె ఎంతని అడిగాడు. దానికి ఆ షావుకారు ఏడున్నర అన్నాడు. అప్పుడే ఒక సాయిబు కూడా వచ్చి నూనె కిలో ఎంత అని అడిగితే దానికి షావుకారు సాడే సాత్ అన్నాడు. అప్పుడు ఆయన నాకు ఒక ధర చెబుతున్నావు. సాయిబుకు ఒక ధరి చెబుతున్నావని ఆ షావుకారుతో తగాదా పెట్టుకున్నాడట. అలా వుంది ఈ వెలుగు పథకం . ప్రజలు మనలను చూస్తున్నారన్న విషయం మనం మరచిపోకూడదు. మన యొక్క అభ్యున్నతి ఏవిధంగా తెలుస్తుందంటే మన పేయింగ్ కెపాసిటీని బట్టి లెక్క కడతారు. మన పేయింగ్ కెపాసిటీ చాలా ఎక్కువగా వుంది. కరెంట్ చార్జీలు ఇంత ఎక్కువ ఎక్కడా లేవు. నీటి తీరువా మనంత ఎక్కువ ఎక్కడా లేదు.బస్ చార్జీలు మన లాగ ఎక్కడా లేవు. త్రాగునీటి పన్ను మనకంటే ఎక్కువ ఎక్కడా లేదు. ఇక ఆబ్కారీ ఆదాయమైతే చెప్పడానికే లేదు. 20 శాతం కసుక చేయకపోతే నీకు ప్రమోషన్ లేదు డిమోషనే అంటున్నారు. టార్గెట్ 20 పర్సెంట్ చేసితీరాలంటున్నారు. రిజిస్ట్రేషన్‌ల ఫీజులు మనంత ఎక్కడా లేవు. కాబట్టి మనం చాలా పైక పోయాము. చంద్రబాబు గారి పరిపాలన ఎంత బాగుంది? ఈ మధ్య మన ఎక్సయిజ్ కమీషనర్ కేరళ ఎక్సయిజ్ కమీషనర్ ఒక దగ్గర కలిసినప్పుడు మ్మ దగ్గర ఏవిధంగా వుంది ఎక్సయిజ్ షాపుల పరిస్థితి అని అడిగితే మా దగ్గర 300 షాపులున్నాయని అయన చెబుతూ మీ దగ్గర ఎలా వుందని అడిగాడట . దానికి మన ఎక్సయిజ్ కమీషనర్ మీ స్టేట్ అంతా 300 షాపులు మాత్రమే వున్నాయి. మా దగ్గర ఒక్క హైదరాబాదులోనే 300 షాపులున్నాయని చెప్పాడట. ఇదీ మన ఘనత. మన గొప్పదనం. మేం చెబితే ఆయనకు నచ్చదు. కనీసం మీ మంత్రులైనా ఆయనకు చెప్పండి. హౌస్ సైట్స్ ఆయన తీసుకుంటే తప్పు లేదు. ఇక్కడ కూర్చొని ఏదైనా అడిగితే తప్పా? ప్రిన్సిపుల్ అడ్డువస్తుందా? ఈ మధ్య దాని గురించి అడిగితే నేను కొన్ని ప్రిన్సిపుల్స్ పెట్టుకున్నాను. నన్ను నాభార్య కూడా అడగడానికి సాహసించదు అని అన్నారు. కాని రామారావు గారు భార్య మాట వినేవారు. విని......

(అంతరాయం)

శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రం కరవుతో అతలాకుతలం అవుతున్నదని మనం కరవు మీద సభలో చర్చ పెట్టుకున్నాము. మనం కరవు మీద డిస్కస్ చేయాలి కాని ఇంత నాన్-సీరియస్‌గా సభ జరగడం దురదృష్టకరం. let us all be serious about the discussion on the prevailing drought situation in the state.

CHAIRMAN: Please come to the subject.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః కష్టకాలంలో ఆదుకుంటున్నారు. అందుకే రు.3600 కోట్ల విలువగల బియ్యం ఇచ్చారు. ఆయనేమన్నారు? ఫుడ్ ఫార్ వర్క్ అన్నారు. అంటే ఆహారం కోసం పని. కాని మీరేమన్నారు. పనికి అహారమని తిప్పి వేశారు. ఇందులో ఏమీ మిస్ యూజ్ కాలేదన్నారు. నా దగ్గరకు రండి చూపిస్తాను. ప్రైమ్ మినిస్టర్ రోజ్‌గార్ యోజన కింద సడక్‌లు వచ్చాయి. ఆ సడక్‌లను శాంక్షన్ చేసే టైమ్‌లో రైస్ కాంపోనెంట్ లేదు. అగ్రిమెంట్ టైమ్‌లో రైస్ కాంపోనెంట్ లేదు. మరి ఈ బిల్లు పే చేసేటప్పుడు రైస్ ఇస్తున్నారు. చెప్పండి ఎందుకు? ఈ రైస్ కాంపపోనెంట్ ఎక్కడికి పోతున్నది?ప్రైమ్ మినిస్టర్ రోజ్‌గార్ యోజన కింద వంద కోట్ల రూపాయలు వస్తే వంద కోట్లూ ఇవ్వాలి కదా. మరి ఈ 40 కోట్లు ఎక్కడికి పోతున్నాయి? కాబట్టి ఇప్పటికైనా ఉత్పత్తిక్త తోడ్పడని పథకాలను తీసుకొని డబ్బును వృథా చేయకండి. ఈ వేస్ట్ అవుతున్నవన్నీ ఎవరు తింటున్నారు? ఏ ఆఫీసుకు వెళ్లినా లంచాలు లేనిదే పనులు జరగడం లేదు. ఏ పని కోసం అధికారులను కలవడానికి వెళితే వాళ్లు దొరకడం లేదు. అధికారులను అడిగితే ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ అంటున్నారు. కలెక్టర్లు దొరకడం లేదు. ఏమనంటే వీడియో కాన్ఫరెన్స్ అంటున్నారు. ఈ మధ్య ముఖ్యమంత్రి గారు డైరెక్ట్‌గా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులు ఏర్పాటు చేసి వారితో నే డైరెక్టుగా సంబంధాలు పెట్టుకుంటున్నారు కదా. అందుకే వాళ్లు దొరకడం లేదు. ప్రతి దానికీ ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ అని చెబుతున్నారు. కాబట్టి మమ్మల్ని కూడా పిలిచిఈ ఫుడ్ ఫార్ వర్క్ ప్రోగ్రామ్‌లో కాని మరేయితర కార్యక్రమాలలో కాని ఏలా జరుగుతున్నాయి, ఏమి దుర్వినియోగమువుతున్నదని అడిగితే తప్పా. నేనే సర్వజ్ఞుడిని అని అనుకోవాలా?

శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డిః అధ్యక్షా, ఈ ఫుడ్ ఫార్ వర్క్ ప్రోగ్రామ్‌కు సంబంధించి ఆల్ పార్టీ మీటింగ్స్ జరుగుతున్నాయి. ఆ మీటింగులకు వారు రాకుండా మమ్మల్ని పిలవడం లేదని చెప్పడం సమంజసం కాదు.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, ఇలాంటి మీటింగులు ఎక్కడాజరగడం లేదు.

మ 1.10

శ్రీ గుమ్మడి నరసయ్య(ఎల్లందు)ః అధ్యక్షా, ఈరోజు మనం చాలా సీరియస్ విషయం మీద చర్చించుకుంటున్నాం . మన రాష్ట్రంలో కరువు సమస్య చాలా తీవ్రంగా వుందనే విషయాన్ని మనమందరమూ కూడా గుర్తించి ఈరోజు దానికి పరిష్కార మార్గమేమిటని ఆలోచన చేయడానికి చర్చించుకుంటున్నాం . ఇరువైపుల నుంచి కరువు నివారణకు కావలసిన సూచనలు, సలహాలు, చర్యలను ఆలోచించాలన్నది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ చర్చ చర్చ వరకే కాకుండా, కరువు నివారణకు నిర్థిష్టమైన కార్యాచరణ ప్రణాళికను చేపట్టాలి. అటువంటి కార్యాచరణ ప్రణాళిక ఏమైనా వుందో లేదో తెలియజేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ కరువు విషయంపై మనం ఇప్పటికే వివిధ సందర్భాలలో ఎన్నో దఫాలుగా మాట్లాడుకోవడం జరిగింది. కాని దాని నివారణకు సమగ్రమైన ప్రణాళికను చేపట్టలేదు. దాని ఫలితమే నేడు ఏర్పడిన కరువు అనే విషయాన్ని మనం గుర్తించాలి.

మన రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి అవసరాలకు మించి అవుతోందనే విషయం మనకందరికీ తెలిసిందే. కాని ప్రజలు కరువుతో కొట్టుమిట్టాడుతున్నారు. అవసరానికి మించిన ఉత్పత్తులున్నపుడు కరువు రావలసిన అవసరం లేదు, ప్రజలు దానికి గురి కావలసిన అవసరం లేదు. కాని మన ప్రజలు కరువుకు ఎందుకు గురవుతున్నారనే దానిపై చర్చించి పరిష్కార మార్గాన్ని ఆలోచించాలి. మనకున్నటువంటి నీటి వనరులను వినియోగంలోకి తెచ్చుకోలేక పోవడం, అందుబాటులో వున్న నదీ జలాలను వినియోగించుకోకపోవడం అన్న దే ఈ కరువు కారణ మని మనం గుర్తించాలి. ఇప్పటికే పాతవి వుండగా, దేవాదుల వంటి మరి కొన్ని ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేశాం . గోదావరి జలాలు వినియోగించుకోవడంపై మనం ఇప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాం . అందుకే ఈ కరువు దాపురించిందని మనం గుర్తించాలి. ప్రాంతీయ అసమానతలు, ఆర్థిక అసమానతలను నివారించే విధానం గాని ప్రణాళిక గాని ప్రభుత్వం వద్ద లేకపోవడమన్నది ఈ కరువుకు కారణమని నేను భావిస్తున్నాను. అభివృద్ధి పేరిట భారీ స్థాయిలో అప్పులు చేసి, రాష్ట్ర ప్రజల పరిస్థితిని పరిగణలోకి తీసుకోకుండా అనుత్పాదక రంగాలకు ఖర్చు చేసినటువంటి ఫలితమే ఈ కరువు అని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. 1996 నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు చెప్పుచేతల్లో వున్న కారణంగా భారీ నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించలేక పోయామన్నది మనం గుర్తించాలి. పబ్లిక్ సెక్టారును బజారుపాలు చేస్తున్నారన్నది మనం అవగతం చేసుకోవలసిన అవసరం వున్నది. దీని ఫలితంగా కూడా మనం ఈనాడు కరువు కాటకాలను ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. నేను చెప్పదలుచుకున్నదేమంటే తక్షణమే ఈ కరువు బాధితులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో కరువు మండలాలుగా ప్రకటించబడినవి 900లకు పైగా వున్నాయి. ఈ మండలాలలో కరువు నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు, నిర్దిష్టమైన ప్రణాళిక ఏమైనా వుంటే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . శాశ్వత కరువు నివారణకు గోదావరిపై ఇచ్చంపల్లి, పోలవరం, దేవాదుల ఇంకా ఇతరత్రా ప్రాజెక్టులను చేపట్టాలి. అదే విధంగా నా నియోజకవర్గంలో కిన్నెరసాని, పాకాలేరు, అల్లేరు తదితర పెద్ద నదులున్నాయి. వీటిలో ప్రవహించే కొన్ని వేల టిఎంసిల నీరు సముద్రంలో కలుస్తున్నాయి. వృధాగా పోతున్న ఈనీటిని రాష్ట్రంలో వ్యవసాయానికి, ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవడంలో మనం వెనకబడిపోయాం . ఈ నీటిని వినియోగించుకోవడానికి కావలసిన ప్రాజెక్టుల నిర్మాణానికి మన ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు మంజూరు చేయాలని కోరాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని అసలు కేంద్రమే చేపట్టాలని నేను డిమాండు చేస్తున్నాను. రాష్ట్రంలో లభ్యమయ్యే నీటి వనరులను అన్ని ప్రాంతాలకు సమానంగా పంపిణీ చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో చర్చించి ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ విషయంపై 1982-84 లో పుచ్చలపల్లి సుందరయ్యగారు చేసిన సూచనలు కూడా కొన్ని వున్నాయి. వాటిని కూడా చర్చించి తగు చర్యలు చేపట్టవలసిన అవసరం వుంది.

ఈరోజు అందరూ మాట్లాడుతూ, వర్షాలు లేక రాష్ట్రంలో కరువు వచ్చిందని అంటున్నారు. కాని కరెంటు సరఫరా సరిగా లేక కూడా కరువు వచ్చిందని నేను భావిస్తున్నా ను. మా దగ్గర కరెంటు సరిగా లేక రెండు, మూడు సార్లు మోటార్లు కాలిపోతే రైతులందరూ కలిసి ఆందోళన చేయడానికి సబ్‌స్టేషన్‌కు వెళితే వారిని అరెస్ట్ చేశారు. వారితోబాటు ఆందోళనలో పాల్గొన్న ఇల్లెందు మండల ప్రెసిడెంటు బుర్రా వీరస్వామిని బట్టలు ఊడదీసి ప్రజలంతా చూసేలా తీసుకెళ్ళి పోలీసు స్టేషన్‌లో నిలబెట్టారు. సాధారణ బెయిల్ దొరకకుండా కండిషనల్ బెయిల్ ఇచ్చేలా చేశారు. ఇటువంటి పనులు చేస్తారు గాని వారి బాధలు తీర్చడానికి, ఎందుకు ప్రజలు ఆందోళన చేస్తున్నారో అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయడం లేదు.

మరొక విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటలపాటు కరెంటు ఇవ్వకపోయినా ఖచ్చితంగా 9గంటలు మాత్రం ఇస్తామని చెబుతూనే ఎక్కడైనా కరువు ప్రాంతాలలో లో ఓల్టేజీ సమస్య వుంటే, దాన్ని మాదృష్టికి తీసుకొస్తే కరెంటు ఛార్జీలను, విద్యార్థుల ఫీజులను రద్దు చేస్తామన్నారు. కరువు పీడిత

ప్రాంతాలలో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారు తాను చెప్పిన మాటలను నిలబెట్టుకుని వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. విద్యార్థుల ఎంట్రెన్స్ ఫీజు, ఎగ్జామ్ ఫీజులను, రైతుల వ్యవసాయ మోటార్ల కరెంటు ఛార్జీలను, రైతులు ఇతరత్రా తీసుకున్న అప్పులన్నింటినీ రద్దు చేయాలని, కరువు నిధులను కేటాయించి వాటిని నీటి వనరుల వినియోగానికే వెచ్చించాలని కోరుతున్నాను.

కరువు ప్రాంతాలలో చేపట్టే పనుల విషయంలో ప్రజల వాటాను అడుగుతున్నారు. గ్రామాలలో తమ వంతు వాటాను ఇచ్చే పరిస్థితుల్లో ప్రజలున్నారా? అని అడుగుతున్నాను. కరువు పేరిట ఇచ్చే నిధులతో చెరువులు, కుంటలు, ఆనకట్టలు, ప్రాజెక్టులు నిర్మాణం చేసి, నీటి వనరులను సద్వినియోగం చేసుకుని వ్యవసాయానికి, రైతులకు మేలు కలిగేలా చర్యలు చేపడితే కరువు నివారణ సాధ్యం అవుతుందని ప్రభుత్వానికి గుర్తు చేస్తూ, ఆ దిశలో ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. జైపాల్‌యాదవ్: అధ్యక్షా, ఈరాష్ట్రంలో కరువన్నది కొత్తేమీ కాదు. ఇది ప్రకృతి శాపం వల్ల, పాలకుల నిర్లక్ష్యం వల్ల గత కొన్ని సంవత్సరాల నుంచి సంభవిస్తున్న పరిణామం . ఈ రాష్ట్రాన్ని సుదీర్ఘంగా పాలించినటువంటి కాంగ్రెస్ పార్టీకి దూరదృష్టి, విజన్ గాని ప్లాన్ గాని లేనందువల్ల, కరువు నివారణ చర్యలు తీసుకోకపోవడమన్నది ఈ కరువుకు కారణమైంది.
మ. 1.20

అందుగురించి ఈ కరవును శాశ్వతంగా నివారించాలనే ఉద్దేశంతో గత 7 సంవత్సరాలనుంచి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి అంచెలంచెలుగా కరవు నివారణ చర్యలను చేపట్టడం జరిగింది. గత సంవత్సరం కరవు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారి ప్రయత్నం వల్ల ఈ రాష్ట్రానికి 31 లక్షల 50 వేల టన్నుల బియ్యం రావడం ,ఈ రాష్ట్రంలో వున్న ప్రతి మారుమూల ప్రాంతంలో కూడా పనులు చేపట్టడం, అన్ని సౌకర్యాలు కల్పించడం, వలస పోతున్న కూలీలకు పనులు కల్పించి వలస నివారణ కార్యక్రమాలను చేపట్టి కూలీలను ఆదుకోవడం మనందరికీ తెలుసు. ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువ కరవు వస్తే అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం గురించి అనేక ఆరోపణలు చేస్తూ ఇటు రాష్ట్రంలోగానీ, అటు కేంద్రంలోగాని ఈ సంవత్సరం 31 లక్షల మెట్రిక్ టన్నులకు బదులు 25 లక్షల మెట్రిక్ టన్నులబియ్యాన్ని, అదేవిధంగా వివిధ రంగాలలో ఖర్చు చేయడానికి 1200 కోట్ల రూపాయలు అడిగితే కేంద్ర ప్రభుత్వానికి అపోహ కలిగే విధంగా వీరు అడ్డుకోవడం నిజం కాదా అని అడుగుతున్నాను. ఈ అసెంబ్లీలోగాని, బయటగాని ఎదుర్కొనే శక్తి లేక ఫుడ్ ఫర్ వర్క్‌పై ఎస్. రామచంద్రరావు అనే అడ్వొకేట్ చేత హైకోర్టులో కేసులు వేయించిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. రామచంద్రరావు ఎలాంటి గుణగణాలు కలిగిన వ్యక్తి? గతంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఆయన మీద కూడా కేసులు వేసిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అదేవిధంగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా కాలేజీలకు పర్మిషన్ ఇచ్చారనే నెపంతో కేసులు వేసిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను......

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. కరువు నివారణ కొరకు ప్రభుత్వం చేపట్టే చర్యల గురించి మీరు ఏమైనా చెప్పండి, కాని ఒక న్యాయవాది గురించి ఇలా చెప్పడం తగదు. న్యాయవాది గురించి మీకు తెలియంది కాదు, ఎవరు ఆయనను నియామకం చేసుకొంటే వారి తరఫున వాదించడం జరుగుతుంది. ఆయన పేరు చెపితే మీరు అంత భయపడడం ఎందుకు? పనికి ఆహార పథకం బియ్యం దుర్వినియోగం జరిగిందా లేదా? దీనిపై కాంగ్రెస్ పార్టీ వైపునుంచి హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి రామచంద్రరావు అనే న్యాయవాది వాదిస్తున్నారు. నిజంగా దుర్వినియోగం జరగకుండా ఉంటే మీకు ఇబ్బంది ఎందుకు? గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్టు వుంది ఇది. It is subjudice. The advocate is pleading the case before the Hon'ble High Court.

(శ్రీ కాగిత వెంకటరావు తదితరులనుంచి అభ్యంతరం)

ఇది సబ్‌జుడిస్, కోర్టులో పెండింగులో ఉంది. ఆ న్యాయవాదిని ఎంగేజ్ చేసుకొంటే ఆయన కోర్టులో వాదిస్తుంటే సభలో తనను తాను డిఫెండ్ చేసుకోలేని ఆ న్యాయవాది గురించి చర్చ చేస్తున్నారు. ఇది సభా సాంప్రదాయమా?......

శ్రీ జి. జయపాల్ యాదవ్ : నా ఉద్దేశం ఒక వ్యక్తి పైన, ఒక న్యాయవాది పైన ఆరోపణలు చేయడం కాదు. ఎన్.టి. రామారావుగారిపైన కూడా కేసు వేయడం జరిగింది....

శ్రీ టి. జీవన్‌రెడ్డి : ఎవరు వారిని ఎంగేజ్ చేసుకొంటే వారి తరఫున వాదిస్తారు, అడ్వొకేట్స్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మీకు తెలియకుంటే ఎట్లా? ...

శ్రీ జి. జయపాల్ యాదవ్ : ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి మనం హర్షించాలి తప్ప ఈ విధంగా ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమంపై, లోకల్ బాడీస్‌మీద, పవర్ మీద కేసులు వేయించి అభివృద్ధిని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని చెప్పడం దాని భావం . మీరు ప్రభుత్వానికి సహకరించండి, మంచి సలహాలు ఇవ్వండి. రాష్ట్రంలో ఇంకా అభివృద్ధిని ఏవిధంగా సాధించాలి, కేంద్రంనుంచి నిధులను ఏవిధంగా సాధించుకోవాలి, అందుకు మనం ఉమ్మడిగా, సమైక్యంగా ఏ విధంగా ప్రయత్నం చేయాలో ఆవిధంగా చేస్తే ప్రజలు హర్షిస్తారు తప్ప ఈవిధంగా అభివృద్ధిని అడ్డుకొంటే ఎవరూ హర్షించరని మనవిచేస్తున్నాను. వారు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో కరవును ఏవిధంగా నిరోధించాలో మన ముఖ్యమంత్రిగారికి ఒక విజన్ ఉంది. దీర్ఘ కాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవడం జరుగుతోంది, అదేవిధంగా తాత్కాలికంగా కూడా కరవు నివారణ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం నిరంతరం కరవుకు గురయ్యే మండలాలు ఏవైతే ఉన్నాయో ఆ మండలాలలో 1995 లోనే వాటర్ షెడ్ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. మా మహబూబ్‌నగర్ జిల్లా విషయానికి వస్తే 780 వాటర్ షెడ్ పథకాలను ప్రారంభించడం జరిగింది, ఆ పనులు కొనసాగుతున్నాయి. ఒక్కొక్క వాటర్ షెడ్ పథకానికి రూ. 20 లక్షల రూపాయలవరకు కూడా వెచ్చించి , అన్ని రకాల కార్యక్రమాలను చేపట్టి కూలీలకు పనులు కల్పించి ఆవిధంగా వలసలను నివారించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అదేవిధంగా వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో స్వాతంత్ర్యం రాకముందునుంచి వున్న చెరువులు అనేకం ఉన్నాయి. మా జిల్లాలో కూడా పది వేల చెరువులు ఉన్నాయి. గతంలో ఒకసారి చెరువు నిండితే రెండు పంటలు పండేవి. ఇప్పుడు ఒకసారి నిండితే ఒక పంట కూడా పండని పరిస్థితి ఏర్పడింది. చెరువులు పూడుకపోవడమే దీనికి కారణం . చెరువులలో పేరుకుపోయిన ఒండ్రును ఏవిధంగా తీయాలి, ఏ విధంగా మరమ్మత్తులు చేయాలి అని ఆలోచించి నీరు–మీరు కార్యక్రమాన్ని గాని, జల సంరక్షణ కార్యక్రమాన్నిగాని చేపట్టి గత ఏడు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవం కాదా ఒకసారి మీరు గుండెమీద చేయి వేసుకొని చెప్పండి. మనకు కష్ట కాలం వచ్చింది, ఈ కష్ట కాలంలో ప్రజలకు ధైర్యాన్ని కల్పించవలసింది పోయి ఈరకంగా వ్యవహరించడం సమంజసంవ కాదు. గత 10 సంవత్సరాలలో చూస్తే 8 సంవత్సరాలుగా వర్షపాతం తగ్గుకుంటూ వస్తున్నది. వర్షపాతం తగ్గడానికి కారణం ఏమిటి? మనం ఏ కార్యక్రమాలను చేపట్టాలి, ప్రజలలో ఏరకంగా ధైర్యాన్ని కల్పించాలనేది ఆలోచించాలేగాని మీ లబ్ది కొరకు కరవును కూడా రాజకీయం చేసి ప్రజలలో అధైర్యాన్ని కల్పించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. అదేవిధంగా మా జిల్లా విషయానికి వస్తే మా జిల్లాలో కృష్ణా, తుంగభద్రా నదులు ఉన్నాయి. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత మా జిల్లాలో వున్న కొల్లాపూర్‌గాని, వనపర్తిగాని, ఆలంపూర్‌గాని, మఖ్తల్‌గాని, ఆత్మకూర్‌గాని –అక్కడ వున్న బాక్ వాటర్స్‌తో చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను చేపట్టి రైతులను ఆదుకొన్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రిగారు జూరాల ప్రాజెక్టుకు

ఇప్పటివరకు రూ.250 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. మంత్రిగారు ఇచ్చిన సమాచారం ప్రకారంగా 2003 సంవత్సరం నాటికి 1 లక్షా 2 వేల ఎకరాలకు నీరు అందించడానికి కూడా ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈరోజు పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ఈ ప్రభుత్వంపై మా జిల్లా ప్రజలకు నమ్మకం ఉంది. వీటిని పూర్తి చేయడం చంద్రబాబు నాయుడుగారు ఒక్కరికే సాధ్యమౌతుంది. ఈరోజు కల్వకూర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా లిఫ్ట్ ఇరిగేషన్ గాని – ఈవిధంగా అనేక లిఫ్ట్ ఇరిగేషన్స్‌కు ప్రభుత్వం హామీ ఇచ్చింది. హామీ ఇచ్చిన మేరకు ఈ మార్చి లోపల పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది.
మ.1.30

మార్చిలో ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది . దానికి సంబంధించి సాంకేతికపరమైన అంశాలు కూడా సర్వే చెయించి, ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం హామి 3చ్చింది . దీనినికూడా కాంగ్రెసువారు ఎదో ఫౌండేషన్ వేశారు – అవి పునాది రాళ్ల కావు, అవి సమాధి రాళ్లు అని ప్రచారం చెయడం మంచిది కాదు . శ్రీ చంద్రశేఖరరావుగారు చెప్పారు, 45 మంది వక్తులు చనిపోవడం జరిగింది,. దీనికి ప్రభుత్వం 16 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరిగింది . మా జిల్లాలో కూడా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు మరియు వ్యవసాయ కూలీలకు పెన్షన్లు ఇచ్చారు . ఇతర రాష్ట్రాలకు వలన పోతుంటె, కనీసం రెండు పూటలా అన్నం పెట్టడానికి రు . 75 ఇవ్వడం జరిగింది . వారిని ఆదుకోవడం జరిగింది . ఇంకా కరువు పెన్షన్లు ఇవ్వాలని కోరుతున్నాను . మా జిల్లాలో వున్న యువతి యువకులు చాలా మంది కూలీలు 20 వేలు, 40 వేలు అప్పు తీసుకుని ఇళ్లు కట్టుకుంటున్నారు . కాంట్రాక్టర్ల దగ్గర పనులకు చేసుకుంటున్నారు . తిరిగి వచ్చేవరకు తల్లిదండ్రులను చాసేవారు లేరు – అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ వృద్దులను ఆదుకుంటున్నది . పెన్షన్లు ఇస్తున్నది . విధిలేని పరిస్థితిలో కొన్ని మరణాలు సంభవిస్తున్నాయి . ఈ రాష్ట్రంలో నిరుపేదల కొరకు తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడా లేనివిధంగా ఇళ్ల నిర్మాణం చేసింది . ప్రతి పూరి గుడిసెల వారికి, పేద వారికి అన్నదమ్ములు సంసారం చేసుకోవడానికి ఇళ్ల నిర్మాణం కార్యక్రమం చేసి, వారికి తల దాచుకోవడానికి చేయడం జరిగింది . రోజు అంతా పని చేసి రాత్రిపూట సుఖంగా నిద్రించడానికి పెద్ద ఎత్తున ఇళ్లు నిర్మాణం చేశారు . మా జిల్లాలో ఆ విధంగా చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను . కరువు నివారణకు కొన్ని శాశ్వతమైన చర్యలు తీసుకోవడానికి నేను కూడాప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను . మెట్ట పంటలు వేసుకునే వారికి సబ్సిడిపై విత్తనాలు ఇవ్వాలని కోరుతున్నాను . పశువులకు గడ్డి విత్తనాలు, రైతులకు పాలసేకరణ ధరలు రేట్లు తగ్గించకుండా వుండాలి . పూర్వం లాగా దానిని పునరుద్దరించాలి . వ్యవసాయదారులకు 9 గంటలకు తక్కువకాకుండా కరెంటు సరఫరా చేయాలని కోరుతున్నాను . లిఫ్టు ఇరిగేషన్‌గాని, స్ప్రింక్లర్స్‌గాని, ఇక్విప్‌మెంట్సు అన్ని కూడా సబ్సిడీపై ఇవ్వాలి . రైతుల రుణాలను రిషెడ్యూలు చేయాలి . 50 శాతం ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వాలి . చే తివృత్తుల వారికి, కమ్మరి, కుమ్మరి, రజకులు, నాయిబ్రాహ్మణులు, షెపర్డ్సు మొదలైని వారు తీసుకున్న లోన్సుపై వడ్డీ రాయితీ ఇవ్వాలి . ముందడుగు, ఆదరణ, చేయూత, రోష్ని, సిఎంఇవై లకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి వారికి ఉపాధి కల్పిరిచాలని కోరుతున్నా . ఈ కరువును జాతీయ విపత్తుగా గుర్తించడానికి కేంద్రప్రభుత్వానికి మనమందరం కూడా సలహా ఇచ్చి ప్రయత్నం చేయాలి . వరదలు, భూకంపాలు, తుఫానులు వచ్చినప్పుడు జాతీ య విపత్తుగా ప్రకటించి, ఎక్కువ నిదాలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి . మా జిల్లాలో 64 మండాలలో 58 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు . ఉదాహరణకు ఆమనగల్ చుట్టుప్రక్కల వున్న మండలాలలో వర్షపాతం తక్కువగా వుంది . ఈ మండలాలను మొత్తం కరువు మండలాలుగా ప్రకటిచాలి . ఆమన్‌గల్‌ను కరువు మండలంగా ప్రకటించలేదు . వడ్డెరపల్లి, నారాయణపేట్, పాలమూరు, ఆత్మకూరు, దీపనగల్లు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలి . ఈ కరువు కాలంలో అందరూ ప్రభుత్వానికి సహకరించాలి . కరువును దృష్టిలో పెట్టుకుని రాజకీయం చేకుండా మంచి సులహా ఇచ్చి ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను . కూలీలకు అందరికి పనులు కల్పించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ బి. నారాయణరెడ్డి (అనంతపూర్)--ఈ సంవత్సరం రాష్ట్రంలో కరువు విపరీతంగా వుంది . అనంతపూర్ జిల్లాలో ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి వర్షపాతం త గ్గిపోతున్నందు వల్ల బాధ పడే పరిస్థితి అందరికి తెలుసు . ముఖ్యంగా అనంతపూర్‌లో వున్న రైతాంగం, పరిస్థితి చాలా దీనావస్థలో వుంది . పంట పెట్టుకుని, కుటుంబాన్ని పోషించుకోవాలనే ఉద్దేశ్యంతో అప్పులు చేసుకుంటున్నారు . అటువంటప్పుడు వర్షాలు లేక, కరెంటు లేక పంట పండించే పరిస్థితి లేనప్పుడు ఆ చేసుకునే అప్పులు తీర్చలేక ఆత్మ హత్యలు చేసుకున్నటువంటి పరిస్థితి ప్రభుత్వానికి తెలుసు . కాబట్టి ఆత్మహత్యలు చేసుకునే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెసు శాసనసభ్యులమైన మేము కొంత మందిమి భిక్షాటన చేసి, ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు ఎమౌంటును డిస్ట్రిబ్యూట్ చేయడానికి మా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధిగారిని పిలిచి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది . ప్రభుత్వానికి కనువిప్పు కలిగించడం జరిగింది . ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడం జరిగింది . ఇన్‌పుట్ సబ్సిడి కూడా సక్రమంగా పంపిణీ చేయకుండా కేవలం కొంతమందికి, అందులో వున్న కొంత మంది నాయకులకు పంచారనే విషయం ప్రభుత్వానికి తెలిసినప్పటికి కూడా కేవలం ముగ్గురు ఆఫీసర్లను మాత్రమే సస్పెండు చేసి, దుర్వినియోగం అయిన నిధులను రాబట్టుకోలేకపోవడం జరిగింది . తరువాత, ఇన్‌స్యూరెన్సు వున్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వకుండా వున్నారు . ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వవలసిన రైతులకు ఇన్‌స్యూరెన్సు వస్తుందని ఇవ్వడం లేదు . ఇప్పటివరకు ఇన్సూరెన్సు రాకపోతే, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను . ఎలిజిబిలిటి వున్న రైతులందరికి ఇవ్వాలి . ఇన్‌స్యూరెన్సు వచ్చినప్పుడు ప్రభుత్వం తప్పకుండా ఆ మొత్తాన్ని వెనక్కు బ్యాంకుల నుంచి తీసుకోండి? ఇన్‌స్యూరెన్సు కట్టిన వారికి ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వకపోవడం చాలా పొరపాటు . అలాగే మా జిల్లాలో రెండు బస్తాలు పండితే తప్ప ఇన్‌స్యూరెన్సు వచ్చే పరిస్థితి లేదు . పంట మొత్తం పోయింది కాబట్టి ఇన్‌స్యూరెన్సు రావడం లేదు . ప్రతి నాలుగు సంవత్సరాలకు కంటిన్యుయస్‌గా కరువు వుండడం వల్ల 5o కిలోలు కూడా రానటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది . దయచేసి, ఇన్‌స్యూరెన్సు కట్టిన రైతులకు కూడా ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చి – ఒకవేళ ఇన్‌స్యూరెన్సు డబ్బులు వచ్చినప్పుడు వెనక్కు తీసుకోవాలని సూచన చేస్తున్నాను . సబ్సిడి ప్యాకేజీ కింద అనంతపూర్‌కు దాదాపుగా రు . 350 కోట్లు ఇస్తారనే మాట ప్రభుత్వం చెప్పింది .

మ 1 . 40

అయితే ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో కేటాయించలేదు.. ఎడిషనల్ ఫండ్స్ కూడా కేటాయించలేదు . రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పిన మాటలు మాటలకే పరిమితం అయినాయి . సభలో రెవిన్యూ మంత్రిగారు లేరు . నేను చెప్పే సూచనలు నోట్ చేసుకుని, వాటికి సమాధానం వస్తుందో రాదో అని అనుకోవలసి వస్తున్నది . దయచేసి మేమిచ్చే సూచనలు గాని, మా జిల్లాకు సంబంధించిన అంశాలపై తప్పకుండా సమాధానం చెప్పాలనీ, మా జిల్లాకు స్పెషల్ ప్యాకేజి క్రింద ఎడిషనల్ ఫండ్స్ కేటాయించలేదు, ఇప్పుడు కేటాయిస్తున్నారా ? లేక రెగ్యులర్‌గా ఇచ్చే ప్యాకేజిలో కలుపుతున్నారా ? తెలియజేయాలని కోరుతున్నాను . మాకు రు 12 కోట్లు డ్రిప్ ఇరిగేషన్‌కు ఇచ్చామనే మాట చెప్పారు . ఇప్పటికి 11వ మాసం గడుస్తున్నా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు . దీనిపై ఇంతవరకు 2,400 అప్లికేషన్లు వస్తే ఇంతవరకు ఒక్కటి కూడా క్లియర్ చేయకుండా 17 . 7 .2002 లో రు . 1 కోటి శాంక్షన్‌చేసి పక్కపైసా కూడా ఖర్చు చేయలేదు . ఈ పరిస్థితిని ప్రజలు ఆలోచన చేసే పరిస్థితి ఉంది . ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ రైతులు అప్పుచేసి తెచ్చుకున్న కన్జంప్షన్ గత రెండు సంవత్సరాల నుండీ ఇవ్వలేదు . ఇక్కడ ఉండే ఎండి హార్టి కల్చర్ ఒకమాట చెబుతారు . జిల్లాలో ఉండే హార్టీకల్చర్ అధికారి ఒకమాట చెబుతారు . జిల్లా అధికారి అరటి, బొప్పాయికి ఇవ్వమని అంటారు . ఇక్కడ ఎండి అన్నింటికీ పేమెంట్, సబ్సిడీ ఇస్తామని అంటారు . మాకు రావలసిన 65 శాతం సబ్సిడీలో ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదంటే ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలు శంకించే పరిస్థితి వస్తున్నది . దయచేసి దీనికి తప్పకుండా సమాధానం చెప్పాలి . పంటలు వేసుకోడానికి అక్కడి వాతావరణం అనుకూలంగా లేదు .

ఇంకా చాలా సమస్యలను ప్రభుత్వదృష్టికి తేవలసి ఉంది . దయచేసి మరొక 10 నిముషాలు ఇవ్వండి . డ్రిప్ ఇరిగేషన్ పైప్ల విషయంలో ఎన్నిసార్లు ప్రభుత్వదృష్టికి తెచ్చినా కూడా ప్రయోజనం లేకుండా ఉంది . మా జిల్లా నాయకులను అందరిని తీసుకుని కర్ణాటక వెళదామనే మాట చెప్పినపుడు, ప్రభుత్వం ఏ విధమైన కార్యక్రమాలు చేసినా పూర్తి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని చెబితే ఇంతవరకు ఆ ప్రయత్నం చేయలేదు . ముఖ్యమంత్రిగారు, కర్ణాటక ముఖ్యమంత్రితో సంప్రదించుతారనే మాట ఇంతవరకు లేదు . అలాగే ఈ సంవత్సరం మాకు రావలసిన టిబి డ్యాం ద్వారా విడుదల అయ్యే నీరు డిసెంబరు 15వ తేదీవరకు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలి . ఇంతవరకు హెచ్ ఎల్ సి క్రింద దిగువ ప్రాంతాలకు నీరు రానందున ఆ ప్రాంతంలో పంటలు వేసుకోలేదు . కొమ్మనాల నుండి క్రింది వరకు డిసెంబరు 15 వరకు తప్పకుండా నీరు ఇస్తూ, పెద్దవడుకూరు మండలాన్ని కరువు ప్రాంతంగా డిక్లేర్ చేయాలి . కరువు ప్రాంతాలను ఏ ప్రాతిపదిక మీద ప్రకటిస్తున్నారనేది బాగా ఆలోచన చేయాలి . కాంగ్రెస్ శాసనసభ్యులు ఉండే నియోజకవర్గాలలో , మండలాల్లో ప్రపోజల్ ఇచ్చినా మా జిల్లా మంత్రి చేస్తున్నారని ఒకమాట, జిల్లా కలక్టరు చేస్తున్నారని ఒకమాట చెబుతున్నారు . ఎవరు శాంక్షన్ చేస్తారనేది క్లారిటీ లేకుండా పోయింది . ముఖ్యంగా సోనియా గాంధీగారు మిగిలిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇవ్వాలని అంది అనే మాట చెప్పినపుడు ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, అధికారంలో ఉండేపార్టీ ఏ ప్రాతిపదిక మీద శాంక్షన్ చేస్తున్నారు అనే విషయం బాగా ఆలోచన చేయండి . తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ఉన్నపుడు, మండల ప్రెసిడెంట్లు వున్నపుడు చేసే శాంక్షన్ మీరు డ్రౌట్ సిట్యుయేషన్ బట్టి చేస్తున్నారా ? బాగా గమనించండి . మాట్లాడే మాటలలో కాదు . మనం ఏ విధంగా చేస్తున్నామనేది ఆలోచించుకోండి . పేమెంట్‌కు సంబంధించి కూడా డబ్బు, ముఖ్యంగా ఎడ్వాన్స్ రైస్ రు 500 లకు ఇచ్చేది రు 800 చేశారు . ఎక్కడపనులు అక్కడ ఆపివేసినా కూడా ఇస్తున్నారు . కొంతమంది అధికారులు కావలసిన వారికి పని స్టార్ట్ చేయకుండా ఎడ్వాన్స్ ఇస్తున్నారు . వర్క్ ప్రోగ్రెస్ టోటల్ ఎక్స్‌పెండిచర్‌కు సరిపోని పరిస్థితి ఉంది . వర్క్ కంప్లీట్ అయింది అన్నప్పుడు క్లియరెన్స్ ఇచ్చేపరిస్థితి లేకుండా ఉంది . ఇటువంటి వ్యత్యాసాలు ఉండడం చాలా దయనీయమైన, దురదృష్టకరం . దయచేసి గమనించండి . ఏది ఏమైనా అన్ని ప్రాంతాల కోసం అధికారంలో ఉండే ప్రభుత్వాలు తప్పకుండా చేయాలి . ఏ పార్టీ అధికారంలో ఉన్నా వివక్షత లేకుండా చేయవలసి ఉంటుంది . తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రు 30 . 5 లక్షలు తేవడానికి మనస్ఫూర్తిగా రిజల్యూషన్ చేయడానికి కాంగ్రెస్ పార్టీ యునానిమస్‌గా రిజల్యూషన్ చేసింది . ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ కరువు ఉంది . 30 కాకపోతే 60 లక్షలు తెచ్చేందుకు మీతో ఢిల్లీరావడానికి సిద్ధంగా వున్నాము . కాంగ్రెస్, తెలుగుదేశం అని కాకుండా మీరు సపోర్ట్ చేసే బిజెపి ప్రభుత్వాన్ని అడగడానికి మేము వస్తాము . దానిని దుర్వినియోగం చేయకుండా, అది మీరు గానీ, మేము గానీ పేదవారిని ఆదుకోడానికి అందరం మనస్ఫూర్తిగా చేద్దాము . తిన్నవారిని శిక్షించడానికి కేవలం ఒక ఎల్‌డిసిని, ఒక ఆఫీసర్‌ను సస్పెండ్ చేయడం కాకుండా బాధ్యులైన వారిని సస్పెండ్ చేయడమే కాదు, డిస్మిస్ చేయడానికి కూడా సిద్ధంగా ఉండం డి . మాపార్టీలో ఎవరైనా తింటే ఉరిశిక్ష వేయండి . మీకు అధికారం ఉంది . వారు ఎవరయినా దయచేసి ఉపేక్షించవదు . ఈ రోజు బొప్పాయి పంట పండితే ఎకరానికి రు 25 వేలు పెట్టుబడి పెట్టినప్పుడు కెజి 20 పైసలు పలికే పరిస్థితి లేదు . అదే పంట ఢిల్లీలో అమ్మినపుడు కెజి రు 23 వరకు ఉంది . హైదరాబాదులో రు. 10 వరకు అమ్ముతున్నారు . రైతుకు 20 పైసలు రాని పరిస్థితి ఉంది . దీనికి మార్కెట్ ఫెసిలిటి ప్రభుత్వం ఏ విధంగా కలుగజేస్తుంది అనేది ఆలోచించండి . రైతుకు గిట్టుబాటు ధర రానప్పుడు చేసిన అప్పులు ఏ విధంగా తీర్చాలో తెలియని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది . దీనిని అరికట్టవలసిన బాధ్యత అధికారంలో వున్న ప్రభుత్వం మీద ఉంది . పండిన బొప్పాయిపండును స్కూలు పిల్లలకు, హాస్టల్స్ ఉండే పిల్లలకు ప్రభుత్వం కెజి రు 1 కి కొని సి . విటమిన్ క్రింద సప్లయి చేసినపుడు అక్కడి రైతులను ఆదుకోడానికి అవకాశం ఉంది .

మ.1.50

ఇక్కడ పిల్లలకు కూడా సరైన పోషకాహారం ఇచ్చే అవకాశం ఉంది. దయచేసి బాగా ఆలోచన చేయండి. ప్రభుత్వం రైతులను ఆదుకున్నప్పుడు మాత్రమే సరైనటువంటి పాలన అందించడానికి అవకాశం ఉంది. కేవలం మేము ఇన్ని కోట్లు అప్పు

తెచ్చాము . మేము తిన్నాము ప్రజలకు అందుబాటులోకి రాలేదు అన్నప్పుడు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా ఉంటుంది. ఈ రోజు మా జిల్లాలో తాగడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నప్పుడు ప్యారలల్ కెనాల్ తీసుకురావడానికి మనస్పూర్తిగా ప్రయత్నం చేయండి. ముఖ్యంగా హంద్రీ – నీవా చెప్పారు. ఒకసారి 40 టిఎంసిలకు ఫౌండేషన్ వేశారు. మళ్లీ 15 టిఎంసిలకు వేశారు. ప్రజలు ఏ విధంగా ప్రభుత్వాన్ని గురించి ఆలోచన చేశారో తెలుసుకోండి. ప్రభుత్వం అసత్యాలు చెబుతున్నది ఏ విధంగా నమ్మాలి? ఏ కార్యక్రమాలు చేయాలి అని ఆలోచన వచ్చి దారి తెలియక దిక్కు తోచని పరిస్థితులలో మా జిల్లాలో ఉన్న రైతాంగానికి ఏ సమాధానం చెబుతారు? ముఖ్యంగా బావుల పైన, బోర్ల పైన ఆధార పడ్డారు. మా జిల్లాలో కరెంటు కనెక్షన్ కూడా కట్ట లేకుండా డిస్‌కనెక్ట్ అయినప్పటికీ బ్యాంకుల నుంచీ రెండు రూపాయల వడ్డీకి తెచ్చి కట్టారు. మీరు కడితే డిస్‌కౌంట్ వస్తుంది అంటే కడితే ఇంతవరకు సెంట్రల్ నుంచి రావలసిన రిటర్న్స్ రాలేదు. ఈ రోజు మా అనంతపురం జిల్లాలో ఉండే రైతాంగానికి ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు రెండు, మూడు సంవత్సరాల నుంచి వేసుకున్న వారికి డిసెంబరు లోపల ఇచ్చే ప్రయత్నం చేయండి. పళ్ల తోటలకు కావలసిన గిట్టుబాటు ధర పొందడానికి కాని, పల్ప్ చేయడానికి ఇండస్ట్రీస్ స్థాపించాలని కోరుతున్నాను. ఈ ఫుడ్ ఫర్ వర్క్‌కు శాంక్షన్ ఇచ్చి సరైన కార్యక్రమాలు చేయండి. అధికారులను శిక్షించడానికి ఫలానా వర్క్‌లో అవకతవకలు జరిగాయని చెప్పినప్పుడు చర్యలు తీసుకోవాలి. వారి మీద సరైన ఎంక్వయిరి చేయాలి. తప్పు చేస్తే శిక్ష పడుతుంది అన్న భయం ఉండాలి.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, 2.30 గంటలకు ముఖ్యమంత్రి గారు రిప్లయ్ చెప్పాలని అనుకుంటున్నారు. రిప్లయ్ చెప్పిన తరువాత చాలా క్లారిఫికేషన్స్ జరుగుతాయి. చాలా టైమ్ పడుతుంది. Therefore, I request the Chair to fix five minutes time to the members who desire to speak. Including winding-up, the discussion should be completed by 2.30 p.m., as the Hon'ble Chief Minister would give his reply.

శ్రీమతి కె. పుష్పలీల(ఇబ్రహీంపట్నం):- అధ్యక్షా, ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా ఒక విన్నపం కూడా చేస్తున్నాను. అందరికీ 5 నిముషాలు అంటున్నారు. కాని నాకు ఎక్కువ సమయం కేటాయించాలని ప్రత్యేకంగా మిమ్ములను కోరుతున్నాను. ఎందుకంటే ఈ కరవు మీద మాట్లాడే వారు అందరి కన్నా నిజానికి ఈ కరవు బాధ పడే వారు మహిళలే కాబట్టి దానికి సంబంధించి అన్ని సమస్యలు మహిళలే ఎదుర్కొంటారు కాబట్టి మహిళా శాసన సభ్యురాలిగా నాకు మాట్లాడడానికి తగిన సమయం ఇవ్వాలని మా స్పీకర్ గారిని కోరుతున్నాను.

కరవు మీద చర్చించడానికి అవకాశం ఇచ్చారు. ఎంతో మంది ప్రతిపక్ష నాయకులు, ఇటు అధికార పార్టీ నాయకులు అందరూ మాట్లాడారు. వారి మాటలలో కరవు గురించి చర్చ పెట్టాలని చెప్పిన తరువాత చర్చించిన తరువాత కరవు రావడానికి కారణాలు ఏమిటి ఆ కారణాలు మనం ముందే గమనించి ఏ రకంగా కరవు రాకుండా చూసుకోవాలి అన్నదాని పైన ఎవరూ కూడా పెద్దగా శ్రద్ధ వహించినట్లు అనిపించలేదు. సలహాలు రాలేదు. ప్రతి పక్షాల వారందరూ మాట్లాడారు అందరి స్పీచ్‌లు విన్నాము. వారు మాట్లాడిన దానిలో కేవలం రాజకీయాలు చేశారని నేను అనడం లేదు. ఏది ఏమైనా రాజకీయాలు చేసేవారు రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే ఎందులోనైనా పొందవచ్చు కాని కరవులో మాత్రం పొందలేరు. ఈ కరవులో నష్టపోయేవారు రాజకీయ నాయకులే అవుతారు. నిష్పక్షపాతంగా కరవు గురించి మాట్లాడి ప్రభుత్వానికి సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలి. ఏ రకంగా ప్రకృతి పరంగా వస్తున్న విపత్తులను ఎలా ఎదుర్కోవాలి? దానికి మానవ మాత్రులుగా మనం చేయవలసిన పని ఏమిటి అని ప్రతి వారు ఆలోచన చేయాలి. ప్రజల భాగస్వామ్యంలో చేపట్టే కార్యక్రమానికి వెళ్లిన నాడే కరవుకు సంబంధించినంతవరకు శాశ్వతమైన పరిష్కార మార్గాన్ని కనుగొన్నవాళ్లం అవుతాము. ఈ రోజు పర్యావరణాన్ని పరిశీలిస్తే ముందు అక్కడ నుంచే స్టార్ట్ అవుతాము. నేను లెక్చరర్‌గా పిల్లలకు పాఠాలు చెప్పేటప్పుడు వర్షం రావడానికి కారణాలు ఏమిటి అని అడిగినప్పుడు ఆ వర్షానికి సంబంధించి కారణం చెప్పమంటే ఈ రోజు చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు తెలుసు. ఎక్కడైతే వాతావరణం బాగా ఉంటుందో , ఎక్కడైతే చెట్లు బాగా ఉంటాయో ఆ చెట్లు పెరగడం వల్ల వర్షాలు పడతాయి. ఈ రోజు చిన్నారులు కూడా దానిని గుర్తించారు. గతంలో

ఉన్న ప్రభుత్వాలు వాటికి సంబంధించినంతవరకు వారి బాధ్యత సరిగా నెరవేర్చలేదు. ఇది క్లియర్‌గా అర్థం అవుతోంది. మన ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత కరవు వస్తూనే ఉంటుంది అని దానికి భవిష్యత్ ప్రణాళిక వేశారు. దానికి మా ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన అనేక కార్యక్రమాలు, కరవును శాశ్వతంగా నిర్మూలించడానికి పెట్టిన కార్యక్రమాలు కూడా సభలో ఉన్న అందరు సభ్యులు గమనించాలి. వన సంరక్షణకు సంబంధించి చెట్లు పెంచడంలో కాని, నీరు మీరు కార్యక్రమం గాని , వాటర్ షెడ్ కార్యక్రమం కాని నిజానికి ఇప్పటి వరకు మాట్లాడిన ప్రతిపక్ష నాయకులు ఎవరూ కూడా పాల్గొనలేదు. పేపర్లో చూస్తే అధికార పార్టీకి సంబంధించిన వారే నీరు మీరు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అధికార పార్టీకి సంబంధించిన వారే వన సంరక్షణ కార్యక్రమం పూర్తిగా నిర్వహిస్తున్నారు. అలాటి కార్యక్రమాలు చేపట్టాలని వారికి ఏ మాత్రం అనిపించలేదు. ఈ రోజు కరవు వచ్చింది అంటే మీరు విఫలం అయ్యారు, ప్రభుత్వం చేపట్టవలసిన కార్యక్రమాలు చేపట్టలేదు అనే ఈ నాయకులు అలాంటి కార్యక్రమాలలో వారు ఎందుకు పార్టిసిపేట్ చేయడం లేదు? భవిష్యత్తు ప్రణాళిక ప్రకారం ఈ రోజు కరవు సహాయం అందించడానికి ప్రభుత్వం విఫలం అయింది అని ప్రతిపక్షం వారు అంటున్నారు. ప్రతిపక్షం వారు కరవు బియ్యం గురించి మాట్లాడుతున్నారు. రోశయ్య గారి లాటి పెద్ద మనుషులు కరవు బియ్యం అంటే తెలుగుదేశం పార్టీ వారి కోసమే పెట్టిన కార్యక్రమం అని మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఈ కరవు బియ్యానికి సంబంధించినంతవరకు మా ముఖ్యమంత్రి గారు ఇచ్చినప్పుడు ప్రతిపక్షం వారు అసలు దానిని ఫ్రీగా ఇవ్వవలసి ఉండే అని సలహా ఇచ్చారు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి మన అందరి ముఖ్యమంత్రి అన్న మాటలు)

కాని మా నాయకులు వారి ఆలోచనా విధానాన్ని కాదని, ఎప్పుడైతే మనం ఫ్రీగా ఇస్తామో అది వారిలో అలసత్వానికి దారి తీస్తుందని ఫ్రీగా ఇచ్చే దానికంటే దానికి ఒక రూపకల్పన చేసి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని అనేకరకాలుగా ఎవరూ వలసపోకుండా చేశారు. స్కూల్ బిల్డింగ్స్ ఇంకా అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత మా ప్రభుత్వానికే దక్కింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పర్మనెంట్ గా పనికి ఆహారం పథకంలో మేము చేసుకున్నాము. టిడిపి కోసమే ఇవన్ని పెట్టారని అన్నారు. కానీ మా ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాని, సర్పంచులు కాని వారు బయట అంటున్నారు. ఈ కరవు పనలు చేస్తున్న వారము మేమే, మీ ముఖ్యమంత్రి గారు పెట్టిన ఈకార్యక్రమం వల్ల బాగుపడింది మేమే. ఏదో లోపల అరుస్తాము కాని ఇంకా బియ్యం వస్తే ఇంకా బాగుపడతాము అని కాంగ్రెస్ వారు బయట చెబుతుంటారు. నిజంగా హండ్రెడ్ పర్సెంట్ దీనికి సంబంధించినంతవరకు మా ముఖ్యమంత్రి గారు పార్టీలకు అతీతంగా పని చేశారు. రైతుకు సంబంధించి మీరు ఏమి చేశారో, మేము ఏమి చేస్తున్నామో చెబుతున్నాను. పార్టీలకు అతీతంగా ఏ రకంగా పని చేశారో చెబుతున్నాను. ఇంతకు ముందు ఎవరూ కూడా ఆ రకంగా పని చేయలేదు. ఈ రోజు ఫుడ్ ఫర్ వర్క్ క్రింద ఏవైతే పనులు ఉన్నాయో అది సర్పంచులు తీర్మానం చేసి ఇవ్వాలని అనే ఒక మంచి ఆలోచనకు ముఖ్యమంత్రి గారు శ్రీకారం చుట్టారు. ఇందులో ఏ పార్టీ అని లేదు. నేను మా ముఖ్యమంత్రి గారు అనే అంటాను. మన ముఖ్యమంత్రి అని అనడానికి మీరు వ్యతిరేకమైన కార్యక్రమాలు చేపట్టారు. మా ముఖ్యమంత్రి గారి గొప్పతనం చెప్పడానికి మేము అనుకోవలసి ఉంది. మా ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమాలను విమర్శనాత్మకంగా తీసుకుంటున్నారు. మంచి పనులు చేశారని మన ముఖ్యమంత్రి గారు చేపట్టారని ఏ ఒక్కరూ కూడా చెప్పలేదు. కాబట్టి దానికి కౌంటర్‌గా చెప్పవలసి వచ్చింది. మా ముఖ్యమంత్రి గారు చేపట్టిన కార్యక్రమాలను ఏ ముఖ్యమంత్రి చేపట్టలేదు. కనీసం మెచ్చుకోవలసింది పోయి ఎప్పుడు చూసినా విమర్శలు చేయడం తప్ప వేరే విధంగా ఆలోచనా విధానాన్ని మార్చుకోలేకపోతున్నారు. ముఖ్యమంత్రి గారు చేపట్టిన కార్యక్రమాలు చూసి ఇతర రాష్ట్రాల వారు కూడా వారి ఆలోచనా విధానాన్ని మార్చుకుని అనుసరించే ప్రక్రియలో ఉన్నారు. కరవుకు సంబంధించినంతవరకు ఇక్కడ అనకూడదు అంటారు కాని వారికి సంబంధించిన జాతీయ నాయకురాలు వారికి సంబంధించిన రాష్ట్రాలలో కరవును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరడం ఎంతవరకు సమంజసం? కరవుకు సంబంధించి అనేక మంది మాట్లాడారు. అసలు ఏమీ చర్యలు తీసుకోలేదు అన్నారు.

మ.2.00

మా రంగారెడ్డి జిల్లాలో వివిధ డిపార్ట్‌మెంట్స్ ద్వారా కరువుకు సంబంధించి అనేక నిధులు యివ్వడం జరిగింది. గతంలో రైతులు పంటలు నష్టపోయినప్పుడు మీరు పలకరించిన పాపాన పోలేదు. మాకు సంబంధించినంతవరకు వరి, ఇతర రకాల పంటలు వడగళ్లు పడి పాడైపోయినప్పుడు తక్షణమే సహాయ సహకారాలు అందించిన ఘనత మా ముఖ్యమంత్రిగారికే దక్కింది. ఇంతే కాకుండా కరువు గురించి ఇంతకుముందు కూడా మాట్లాడారు. అధ్యక్షా, ఇప్పుడు హౌస్‌లో మా సభ్యుల సంఖ్య ఎక్కువగా వుంది. వారి సంఖ్య తక్కువగా వుంది. దీన్ని బట్టే కరువుకు సంబంధించి ఎవరెవరికి ఎంత యింటరెస్ట్ వుందో అర్థం అవుతుంది. నాయకులు కరువు గురించి మాట్లాడి వెళ్లిపోతున్నారు. సమాధానం వినడానికి ఎవరికీ ఓపిక లేదు. ప్రతిపక్షనాయకులు మొదలుకొని అందరూ మాట్లాడి వెళ్లిపోతున్నారు. ఎవరెవరు ఏమి మాట్లాడుతున్నారో వినవలసిన బాధ్యత వారిపైన వుంది.

ఒక ప్రతిపక్ష సభ్యుడుః ముఖ్యమంత్రి గారు కుడా సభలో లేరు.

శ్రీమతి కె. పుష్పలీలః అధ్యక్షా, కరువుకు సంబంధించినంతవరకు ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడిగారు. రైతుల మీద ఎంతో ప్రేమ వున్నట్లు, ఎంతో మమకారం వున్నట్లు వారు మాట్లాడుతున్నారు. ఈనాడు వర్షాలు లేకపోయినా తొమ్మిది గంటలు కరెంట్ యివ్వడంలో ప్రభుత్వం కృతకృత్యమైంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

మీరు చేయలేదు కాబట్టే చెబుతున్నాను. మీ పాలనలో మీరు చేసిన తప్పులు దిద్దుకోవడానికి అనేక కష్టాలు పడుతున్నాము.

ఒక ప్రతిపక్ష సభ్యుడుః ఎవరికి ముఖ్యమంత్రి ? మన ముఖ్యమంత్రి అనండి.

శ్రీమతి కె. పుష్పలీలః అందరికీ ముఖ్యమంత్రి అని ఒప్పుకున్నాను. దయచేసి అందరూ వినాలి అధ్యక్షా. అందరి ముఖ్యమంత్రిగా ఆలోచించినప్పుడు , అందరి శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని వారు అడగాలి. మా ప్రాంతాలను మాత్రమే జాతీయ విపత్తు గల ప్రాంతాలుగా చూడాలని జాతీయ నాయకులు అంటే, వారిని గురించి ఏమనాలి? దానికి సమాధానం యివ్వలేని పరిస్థితిలో వారు వున్నారు. పార్టీలకు అతీతంగా మన ముఖ్యమంత్రిగారు పనిచేసినప్పటికీ, రైతుల పట్ల ఏవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని ప్రశ్నించారు. వర్షాలు లేకపోయినప్పటికీ రైతులకు రోజుకు తొమ్మిది గంటలు కరెంట్ యిచ్చి పంటలు పండించే అవకాశం కల్పించారు. పంటలకు సంబంధించి ప్రతిపక్ష నాయకులు ఎవరయినా రైతులతో '' పంట మార్పిడి విధానం అవలంబించండి. ఆరు తడి పంటలు వేసుకోండి'' అని ప్రజల వద్దకు వెళ్లి సలహా యిచ్చారా అని అడుగుతున్నాను.

చైర్మన్: కంక్లూడ్ చేయండి.

శ్రీమతి కె. పుష్పలీల: రైతులకు సంబంధించిన అనేక రుణాలు మాఫీ చేయడంలో, సహకార బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించడంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు గొప్పగా వున్నాయని గమనించవలసి వుంది. అంతే కాకుండా విద్యుత్తుకు సంబంధించి మీరు ఎన్ని రకాలుగా చెప్పినా, రైతులు నమ్మే పరిస్థితిలో లేరు. ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ఎవరూ ఏమీ చేయలేరు. వర్షాలు పడడంలేదంటే, ప్రకృతిని నాశనం చేసిన ఘనత గత చరిత్రగల వారికి వుంది. ఏ రకంగా చూసినా, వాటిని సరిదిద్దుకోవడానికి పడే అవస్థలు , ప్రకృతి సమతౌల్యానికి తీసుకునే చర్యలు గమనించవలసిందిగా కోరుతున్నాను. వాతావరణాన్ని బ్యాలెన్స్ చేయడానికి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ . వారు బాధ్యత మరచి మాట్లాడుతున్నారు.

కరువును ఎదుర్కోవడంలో, ప్రభుత్వానికి అండగా వుంటామని, అందరం కలిసికట్టుగా వుందామని ఎవరూ అన్నపాపాన పోలేదు. ఈనాడు కరువు బియ్యానికి సంబంధించి ఎన్నో అవకతవకలు జరిగాయని చెబుతున్నారు. ఐదు వేళ్లలో ఒక వేలికి గాయం తగులుతే , మిగతా నాలుగు వేళ్లను కూడా నరుక్కునే విధానం వారు చేశారు. ఆవిధంగా చేయడం వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారు. రంగారెడ్డి జిల్లా లాంటి జిల్లాలలో ఎంతోమంది పేద ప్రజానీకం వున్నారు. రాష్ట్రం మొత్తం మీద వున్న పేద ప్రజానీకం ఎన్నో బాధలుపడుతున్నారు. బియ్యం రాకుండా చేసిన ఘనత కాంగ్రెస్ వారికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. వారు శాయశక్తులా మోకాలు అడ్డడానికి ప్రయత్నం చేశారు. ప్రభుత్వం ఏమి చేస్తున్నదనేది ప్రతిదీ విమర్శనాత్మకంగా చూడడం తప్ప , మెచ్చుకున్న సందర్భం ఒక్కటి కూడా లేదు. వారి నాయకుడు యిదే విధానం అవలంబిస్తూ వుంటే ప్రజల్లో గౌరవం వుండదు.

చైర్మన్: కంక్లూడ్ చేయండి.

శ్రీమతి కె. పుష్పలీల: అధ్యక్షా, మహిళగా నాకు అవకాశం యివ్వాలి. మంచినీటికి సంబంధించి ఎక్కువగా మహిళలే కష్టాలు పడతారు. ప్రభుత్వ పరంగా ఏమి చర్యలు తీసుకున్నారనేది చూసినప్పుడు, మా జిల్లాకు సంబంధించినంతవరకు యిప్పటివరకు కోటి రూపాయలు మంచినీటి వినియోగం కొరకు యివ్వడం జరిగింది. ఎన్నోరకాలుగా, వివిధ కార్యక్రమాల క్రింద డబ్బు రిలీజ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారికి సలహాలు, సూచనలు ఎవరయినా యివ్వవచ్చు. ఒక మంచి కార్యక్రమాన్ని మంచి వుద్దేశంతో చేస్తున్నప్పుడు దాన్ని గురించి మంచిగా మాట్లాడండి. ఒక కాంగ్రెస్ సభ్యుడు మాట్లాడుతూ మాతోపాటు కేంద్రం దగ్గరకు వస్తామని అన్నారు. రాజశేఖర రెడ్డి గారితో మాట్లాడిన తరువాత ఆ మాట చెబితే బాగుండేది. బయటకు వెళ్లాక అయన రానంటే, ఈయనకు బాధ . ఇలాంటి విషయాలకు సంబంధించి వారి నాయకులు, వారు కలిసికట్టుగా వుండి, కేంద్రం నుండి రావలసిన బియ్యం కోసం ఒత్తిడి తీసుకువస్తే బాగుంటుంది. అదనంగా బియ్యం తీసుకువచ్చి ''పనికి ఆహార పథకం '' ద్వారా పేదలను ఆదుకోవలసిన బాధ్యత శాసనసభ్యులుగా మనందరి పైన వుంది. ఆ విషయం మరచిపోవద్దని కోరుతున్నాను.

చైర్మన్: అమ్మా, త్వరగా ముగించండి.

శ్రీమతి కె. పుష్పలీల: కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి. కరువు కాటకాలు ఏవయినా వచ్చినప్పుడు రైతులకు సంబంధించి కానీయండి, వృద్ధులకు సంబంధించి కానీయండి, వికలాంగులకు సంబంధించి కానీయండి, తప్పకుండా పెన్షన్స్ యివ్వాలని మా ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. అంతే కాకుండా రైతులకు సంబంధించి ఖచ్చితమైన విధానం పాటించాలని కోరుతున్నాను. ప్రభుత్వం చెప్పిన విధంగా నడుచుకొని, పంటల మార్పిడి విధానం రైతులు పాటించాలని, ఆ విధంగా పాటించిన రైతులకే సబ్సిడీ విధానం వుండాలని ముఖ్యమంత్రిగారికి సలహా యిస్తున్నాను.

చైర్మన్: ధర్మారావు గారూ, మాట్లాడండి.

శ్రీమతి కె. పుష్పలీల: అధ్యక్షా,

చైర్మన్: దయచేసి కోఆపరేట్ చేయండి.

శ్రీమతి కె. పుష్పలీల: అధ్యక్షా, నేను ఐదు నిముషాలే మాట్లాడతాను. అంతకుమించి సమయం అడగడం లేదు. మేము ప్రజల గురించే మాట్లాడుతున్నామనే విషయం స్పష్టంగా తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఏవయినా కార్యక్రమాలు చేపడితే, భవిష్యత్తును గురించి ఆలోచన చేసే ముఖ్యమంత్రిగారు యిక్కడ వున్నారనే విషయం గుర్తుంచుకోవాలి. ఏది చేస్తే

తమకు లాభం చేకూరుతుందనే విధానానికి స్వస్తి చెప్పవలసిందిగా కోరుతున్నాను. పెద్దలు, అనుభవజ్ఞులు వున్నారు. అందరూ కలిసికట్టుగా జలయజ్ఞంలో పాల్గొంటే రాష్ట్రం సశ్యశ్యామలం అవుతుంది. వాటర్ షెడ్ కార్యక్రమాల్లో, జలయజ్ఞంలో పాల్గొనడానికి అందరు ముందుకు వచ్చి , రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేయాలని, భవిష్యత్తులో రాష్ట్రంలో కరువు రాకుండా రూపుమాపాలని కోరుతున్నాను. అలా కాకుండా '' మా ఇంటికి వస్తే ఏమి తెస్తావు? మీ యింటికి వస్తే ఏమి యిస్తావు?'' అని లాభాపేక్షతో పని చేస్తే లాభం లేదు. కేవలం చర్చలతో లాభం లేదు. పరిష్కార మార్గం చూడాలి. కరువు వస్తూనే వుంటుంది, పోతూనే వుంటుంది, వారు, వీరు ఏమి చేశారనేది కాదు. మనమందరం కలిసికట్టుగా ఏమి చేయాలనేది ప్రశ్నించుకొని, రాజకీయాలకు అతీతంగా పరిష్కార మార్గం చూడాలని ప్రత్యేకించి మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అనేక రకాలుగా విమర్శలు చేయడం, అడ్డు తగలడం కాదు. నిజంగా వీరికి ప్రజల మీద ప్రేమ వుంటే ''పనికి ఆహార పథకం'' బియ్యం, 25 లక్షల మెట్రిక్ టన్నులు మాత్ర మే కాదు, అంతకంటే మూడింతలు ఎక్కువ , సక్సెస్‌ఫుల్‌గా కేంద్రం నుండి తీసుకురావడానికి సహాయపడాలి. అప్పుడే ప్రజలు మిమ్మలను నమ్ముతారని సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఇక్కడ చెప్పడం కాదు, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రభుత్వంతో కలిసివచ్చిన రోజే, నికరంగా ప్రేమ వుందని తెలుస్తుందని మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మ.2.10

శ్రీ యం . ధర్మారావు(హన్మకొండ): అధ్యక్షా, గత సంవత్సరం రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితి ఏర్పడడం, ఇదే శాసనసభలో చర్చించడం జరిగింది. ఆనాడు రాయలసీమలో తీవ్రమైన కరువు పరిస్థితి వుంది. ఈనాడు అతి తీవ్రమైనటువంటి కరువు పరిస్థితి రాష్ట్రంలో నెలకొని వుంది. ఈనాడు రాష్ట్రం ఎదుర్కొంటున్న తీవ్ర కరువుపరిస్థితుల నుండి ప్రజలను ఆదుకునే విషయమై మనం చర్చిస్తున్నాము. ''పనికి ఆహార పథకం'' విషయంలో అన్ని పార్టీలు ఘోష పెడుతున్నాయి. ''పనికి ఆహార పథకాన్ని'' ఫలహారం చేయవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. పార్టీ రహితంగా అందరం దీని విషయంలో చర్చించి, సహాయ కార్యక్రమాలు అమలుచేయవలసిన అవసరం వుంది. ఈ కరువు పరిస్థితుల్లో పల్లెలలోని పేద జనాలకు కూలి నాలి లభించే విధంగా శ్రీ అటల్ బీహారీ వాజ్‌పాయి గారు గతంలో ఎన్నడూ లేని విధంగా, స్వాతంత్ర్య భారత చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా , ఎంతో పెద్దఎత్తున రాష్ట్రానికి నిధులు యిచ్చారు. పేదవారికి పని కల్పించి వారి ఆకలి కడుపులను నింపడం కోసం, పల్లె జనాలు వలసపోకుండా వుండడం కోసం, రాష్ట్రప్రభుత్వం కోరిన వెంటనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సారధి శ్రీ వాజ్‌పాయి ఎంతో మంచి మనస్సుతో రాష్ట్రంలో ఆరు లక్షల పనులు చేపట్టేవిధంగా నిధులు శాంక్షన్ చేయడం జరిగింది. అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు. ఎవరికి చెప్పాలి?

(బెల్)

రాష్ట్రంలోని 28 వేల గ్రామపంచాయతీలు, ఆరు లక్షల పనులను నిర్వహించే విధంగా, ప్రతి పల్లెలోవున్న పేద వానికికూలి లభించే విధంగా చేశారు. గత శాసనసభ సమావేశాల్లో గౌరవ ప్రతిపక్షనాయకులు, ఇదే కరువు పరిస్థితిపై చర్చిస్తూ, కరువు సహాయక కార్యక్రమాల కోసం కనీసం ఒక్కొక్క మండలానికి కోటి రూపాయల పనులు కల్పించవలసిందిగా కోరడం జరిగింది . ఊహించని రీతిలో ఒక్కొక్క మండలానికి సుమారు మూడు కోట్ల రూపాయలు ఈ సంవత్సరం నిధులు కేటాయించడం జరిగింది. బియ్యం రాష్ట్రప్రభుత్వానికి అందజేశారు. ఐదు లక్షల 97 వేల పనులు చేపట్టామని, వాటికి బియ్యం కేటాయింపు జరిగిందని, కోట్లాది పని దినాలు పూర్తి చేసి పేద ప్రజలను ఆదుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే చాలా విశిష్టమైన రీతిలో కార్యక్రమాలు జరుగుతూ వుంటే, దురదృష్టవశాత్తు అక్కడక్కడ అవినీతిపరులు పుట్టగొడుగుల్లాగా పుట్టుకువచ్చి పనికి ఆహార పథకపు బియ్యాన్ని స్వాహా చేసిన విషయం పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చింది. కొన్ని చోట్ల వాస్తవంగా జరిగినట్లు, కొన్ని చోట్ల అవాస్తవమని తెలియవచ్చింది. స్వయంగా రెవిన్యూ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అక్కడక్కడ పొరబాట్లు జరిగినట్లు చెప్పడం జరిగింది.

తప్పకుండా నివేదికలు అందగానే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అనేక సందర్భాల్లో వారు చెప్పడం జరిగింది. అధికారులు కానివ్వండి, రాజకీయపక్షాలు కానీయండి ఎవరు తప్పు చేసినా శిక్షిస్తామని వారు చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మాసాలపాటు రాష్ట్రంలో పనికి ఆహార పథకం చేపట్టగా, పేదవారికి అందవలసిన రైస్ మిల్లర్ల దగ్గర, యఫ్‌సిఐ గోడౌన్స్‌లోను ఎంత వుందనేది సభ ముందుంచవలసిన బాధ్యత ప్రభుత్వానిదే.

బియ్యాన్ని నిల్వ వుంచడానికి ప్రభుత్వ గోడౌన్స్ చాలినమేరకు వున్నాయా, లేదా అనే విషయం చర్చించవలసిన అవసరం వుంది. గత 50 సంవత్సరాల కాలంలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వచేయడానికి అనువుగా మాత్రమే గోడౌన్స్ నిర్మాణం చేయడం జరిగింది. కానీ 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేయడానికి అనువుగా గోడౌన్స్ నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో చేయవలసి వుండగా, ఈనాటి వరకు 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ చేసే మేరకే గోడౌన్స్ నిర్మించడం జరిగింది. రైతులకు రెండు సంవత్సరాల క్రితం అధికదిగుబడి రాగా, వారికి గిట్టుబాటుధర వచ్చే విధంగా ఆ ధాన్యాన్ని ప్రభుత్వం పర్చేజ్ చేసి గోడౌన్స్‌లో నిల్వ వుంచడం జరిగింది. ఆ ధాన్యాన్నే నేడు వాడుతున్నాము. అదే బియ్యాన్ని పనికి ఆహార పథకం కోసం కూడా వాడడం జరుగుతోంది. 50 సంవత్సరాల కాలం కేంద్రంలో, 44 సంవత్సరాల కాలం రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వాలు పరిపాలించాయి. నేను అడుగుతున్నాను. రైతుకు గిట్టుబాటు ధర వచ్చేవిధంగా ధాన్యం నిల్వచేసి, భద్రపరిచే దూరదృష్టి వారికి లేదు. ఆ రకంగా ఆలోచన చేశారా అని అడుగుతున్నాను.

ఈనాడు రైతులు కరువు సమస్యతోబాటు, కరెంట్ సమస్యను కూడా ఎదుర్కొంటున్నారు. నేను రాష్ట్రప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రాష్ట్రంలోని ఏ ప్రజలు అడగకుండానే, పల్లె ప్రజలు అడగకుండానే పల్లెవాసులకు రోజంతా, 24 గంటలు కరెంట్ యిస్తామన్నారు. చాలా సంతోషం . 24 గంటలు లైట్స్ కొరకు కరెంట్ కావాలని రైతులు, ప్రజలు కోరారా? ఏసి పని చేయాలని, రిఫ్రిజిరేటర్స్ పని చేయాలని వారు అడిగారా? రైతు మాత్రం తనకు విధిగా రోజుకు 9 గంటల పాటు ఒకే స్పెల్‌లో కరెంట్ సరఫరా చేయవలసిందిగా కోరడం జరిగింది. వారు రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించారు, ప్రార్థించారు. రైతులు సబ్ స్టేషన్స్ ముందు ధర్నా చేశారు. గ్రామాలలో లైట్స్‌కు కరెంట్ గ్రామవాసులు కోరకపోయినా, మీ అంతట మీరే ముందుకు వచ్చి యిచ్చారు. ఈనాడు ఆ రకంగా కరెంట్ యిస్తున్నారా అని విద్యుత్ శాఖా మంత్రిగారిని అడుగుతున్నాను. అధ్యక్షా, మొదటిపంట చేతికి రాని పరిస్థితి, రెండవ పంట వేయలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని వుంది. ఖరీఫ్, రబీ, రెండు పంటలు లేక దిగజారిన పరిస్థితుల్లో రాష్ట్ర రైతాంగం వుంది. ముఖ్యంగా శ్రీశైలం, నాగార్జునసాగర్, యస్ఆర్‌యస్‌పి జలాశయాల్లో నీరు లేని పరిస్థితి మనమంతా చూశాము. తదుపరి కురిసిన వర్షాల వల్ల యస్ఆర్‌యస్‌పి నిండి ప్రవహించింది. నేడు బావులు ఎండుతున్నాయి. బోరుబావులు ఎండాయి. గత బడ్జెట్ సమావేశాల్లో, వర్షాకాల సమావేశాల్లో కరువు పరిస్థితులను గురించి, ఎండిపోయిన బావులను, బోరుబావులను గురించి చర్చించడం జరిగింది. వీటికి సంబంధించి కరెంట్ కనెక్షన్స్ వున్న వారికి బిల్ కట్టవలసిన అవసరం లేదని చెప్పారు. కాని వాస్తవంగా ఆ పరిస్థితి లేదు. బావులు, బోరుబావులు ఎండిపోయిన చోట సర్వే చేసి గ్రాంట్ యివ్వవలసిందిగా కూడా కోరాము. బోర్‌తీసివేసి, కరెంట్ మోటర్ తీసివేయాలని, సర్వీస్ వైర్ తీసివేయాలని ఆంక్షలు పెట్టారు. రాష్ట్రంలోని రాయలసీమ, తెలంగాణా ఎగువ కోస్తా ప్రాంత రైతులు అనేక యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎక్కడైతే వైర్, కరెంట్ మోటర్ తీసివేయలేదో, అటువంటి చోట్ల మినహాయించి, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వానిదే. దీనిపై చర్యలు తీసుకోవలసిందిగా విద్యుత్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. మేజర్ గ్రామపంచాయతీలు వున్నచోట, 10 వేలు అంతకుమించి జనాభా గల మేజర్ గ్రామ పంచాయతీలు వున్నచోట్ల, రూరల్ వాటర్ సప్లయ్ సోర్సెస్ చెరువో, వాగో, వంకో వున్న చోట్ల , వాటికి ఒకటి, రెండు కిలోమీటర్ల దూరంలో బోర్స్ వేసి, పవర్ కనెక్షన్ యివ్వాలని కోరడం జరిగింది. సింగిల్ ఫేజ్‌లో కరెంట్ యివ్వడం వల్ల , ఎగ్రికల్చర్‌కే రెండు, మూడు దఫాలుగా కరెంట్ రావడం వల్ల వాటర్ సప్లయ్ స్కీమ్స్ సరిగా పనిచేయడం లేదు. వారం, పది

రోజులు కూడా కొన్ని బజార్ల వారికి నీరు అందించలేని పరిస్థితి వుంది. మీరు పునరాలోచన చేసి , మేజర్ గ్రామ పంచాయతీలలో, డ్రింకింగ్ వాటర్ సోర్సెస్ వున్నచోట్ల , సోర్సెస్ ఐడెంటిఫై చేసి, అటువంటి చోట్ల 24 గంటలు కరెంట్ వుండే విధంగా చూడవలసిందిగా కోరుతున్నాను. రోజుకు 24 గంటలు కరెంట్ యిస్తేనే ఒహెచ్ఆర్ ద్వారా డైరెక్ట్ పంపింగ్ జరిగి నీటి సమస్య తీరుతుందని మనవి చేస్తున్నాను.

మ.2.20

ఆ రకంగా మీరు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్.డబ్ల్యూ.ఎస్. స్కీమ్స్‌ను యాక్సలరేట్ చేసి, మంచి నీటి సమస్య లేకుండా చేయాలి. దానితోబాటు ముఖ్యంగా మొదటి పంట పోయింది. రెండవ పంట వేసుకొంటున్నారు. రెండవ పంటలో వరి వేయవద్దని అంటున్నారు. ఈ విషయంలో రైతాంగం చాల ఆందోళనకరంగా, చాల తీవ్రంగా ఆలోచిస్తున్నది. మా పార్టీ కూడ విజ్ఞప్తి చేసింది. కాని మీరు విద్యుత్ సరఫరాను సక్రమంగా చేయడం లేదు. మీరు చెప్పిన ప్రకారమే మొక్కజొన్న, పెసర్లు, పల్లికాయలు, ఐ.డి. క్రాప్స్ వేసుకొంటున్నారు. వీటన్నింటికి నీటిని పెట్టుకోవడానికి గాను తొమ్మిది గంటలపాటు నిరంతరాయంగా పవర్ సప్లయ్ చేయాలని కోరుతున్నాను. మీరు రాత్రి పూట ఆరు గంటలు, పగలు మూడు గంటలపాటు కరెంటు ఇచ్చినట్లయితే అనేక మంది రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. రాత్రి పూట ఎక్కువ సేపు కరెంటు ఇవ్వకపోవడం వల్ల, రాత్రి పూట చీకటిలో పాములు, తేళ్ల బారిన రైతులు పడి, చనిపోవడం కూడ జరుగుతున్నది. ........

ఛైర్మన్ : ధర్మారావుగారు ముగించండి.

శ్రీ ఎం .ధర్మారావు : దయచేసి మీరు నాకు పది నిమిషాలు ఇవ్వాలి.

ఛైర్మన్ : పది నిమిషాలైపోయిందండీ

శ్రీ ఎం.ధర్మారావు : నాకు ఇంకొక పది నిమిషాలు టైమ్ ఇవ్వాలి.

మీరు రాత్రిపూట విధిగా ఆరు గంటలపాటు కరెంటు ఇవ్వాలి. దాని వల్ల వేసుకున్న మొక్కజొన్న, వేరుశనగ, మొదలైన ఆరుతడి పంటలకు నీళ్లు పెట్టుకోవడానికి వీలవుతుంది. మీరు పగటిపూట ఒకేసారి కరెంట్ ఇస్తే, వరి పంటకు నీళ్లు పెట్టుకోవడానికి వీలుండదు. కాబట్టి రైతులకు వెసులుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం దీని మీద తీవ్రంగా ఆలోచించి ఆల్‌రెడీ వేసిన రెండవ పంటను కాపాడటానికి రీ-ఎగ్జామిన్ చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ముఖ్యంగా అర్బన్ వాటర్ సప్లయ్ స్కీమ్స్‌ను కూడ చక్కగా అమలు చేయవలసి ఉంది. కరవు పరిస్థితుల వల్ల ఈనాడు నీటి వినియోగం విపరీతంగా పెరిగిపోవడం వల్ల, బావుల్లోని నీళ్లు లోపలకి వెళ్లిపోవడం వల్ల పంపింగ్ కెపాసిటీ ఎక్కువ కావడం వల్ల భూగర్భ జలాలు ఎండిపోయాయి. ఈనాడు రాష్ట్రంలోని 110 మున్సిపాల్టీలు పవర్ టారిఫ్‌ను కూడ కట్టలేని పరిస్థితిలో ఉన్నాయి. మున్సిపాల్టీల ద్వారా నీటిని సరఫరా చేసే విద్యుత్ కనెక్షన్లకు మీరు కమర్షియల్ టారిఫ్ క్రింద రేట్లు వేస్తున్నారు. వాస్తవానికి దీనిని సర్వీసెస్ సెక్టార్ క్రింద ట్రీట్ చేయాలి. కమర్షియల్ టారిఫ్‌ను విధించడం వల్ల మున్సిపాల్టీలు కరెంట్ బిల్లులు చెల్లించలేకపోతున్నాయి. దాని వల్ల మున్సిపాల్టీలకు సరైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల 110 మున్సిపాల్టీల్లోని కోటి మంది ప్రజలు త్రాగునీటికి చాల ఇబ్బంది పడుతున్నారు. కమర్షియల్ టారిఫ్‌ను విధించడం వల్ల ఆ బిల్లులు చెల్లించలేకపోవడంతో మున్సిపాల్టీల ఆస్థులను జప్తు చేయడానికి వారంట్‌లు కూడ ఇస్తున్నారు. కాబట్టి మున్సిపాల్టీలు తమ ప్రజలకు మంచినీరు అందించేందుకు వినియోగిస్తున్న కరెంట్‌ను సర్వీసెస్ సెక్టార్ క్రింద పరిగణించి, ఆ విధంగా రేటు వసూలు చేయాలని కోరుతున్నాను.

ఇకపోతే ఎస్.ఆర్.ఎస్.పి. ఫేజ్ 1 మరియు 2, ఎగువ కాలువలకు సంబంధించి మాటలు అయితే దొర్లిపోతున్నాయి, సంవత్సరాలు దాటిపోతున్నాయి కాని నీటి క్రింద ఉన్న ఆయకట్టుకు చుక్కనీరు అయినా రావడం లేదు. వరంగల్ జిల్లాకు సంబంధించినంతవరకు ప్రధానంగా 3 లక్షల 50 వేల ఎకరాలకు నికరంగా నీరు అందవలసి ఉంది. ఈ రోజున ఎస్.ఆర్.ఎస్.పి.లో నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. అటు కరీంనగర్ జిల్లాలోనూ, ఇటు వరంగల్ జిల్లాలోనూ సరిసమానంగా వరి పంటకు వాటితోపాటు విధిగా ఐ.డి. క్రాప్స్‌కు కూడ నీటిని సమృద్ధిగా ఇవ్వవలసి ఉంది. రాష్ట్ర ప్రభుత్వమే రెండవ పంట క్రింద ఐ.డి. క్రాప్స్ వేసుకోవలసిందిగా కోరిన మీదట, రాబోయే 15,20 రోజుల్లో మీరు కంటిన్యూస్‌గా కెనాల్స్ నీటిని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మా వరంగల్ జిల్లాకు కాకతీయ కెనాల్ నీరే శరణ్యం కాబట్టి, కాబట్టి రాబోయే 20 రోజుల వరకు కాకతీయ కెనాల్ ద్వారా నీటిని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఆ నీటిని ఉపయోగించుకొని వేసుకొన్న ఆరుతడి పంటలను అయినా కాపాడుకొనే పరిస్థితి ఉంటుంది. అదే విధంగా మెట్ట ప్రాంతాల్లో వేసిన ఆరుతడి పంటలను కాపాడేందుకు గాను చెరువులను, కుంటలను నింపి, రాబోయే మార్చి, జూన్ వరకు రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ఆ ప్రాంత ప్రజలకు త్రాగు నీరు అందించాలని కోరుతున్నాను. ఆన్ అండ్ ఆఫ్ సిస్టమ్ ద్వారా కెనాల్ ద్వారా వాటర్ సప్లయ్ చేసినట్లయితే తప్పనిసరిగా నీళ్లు వస్తాయి. కాబట్టి ఎస్.ఆర్.ఎస్.పి. ద్వారా ప్రధానంగా వరంగల్ జిల్లాకు 8 వేల టిఎంసి ల నీటిని ఆన్ అండ్ ఆఫ్ సప్లయ్ ద్వారా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు వరంగల్ జిల్లా రైతాంగం అంతా ఎదురుచూస్తున్నది. మీరు నీరును కనుక ఇవ్వకపోతే వేసిన పైర్లు ఎండిపోతాయి కాబట్టి, కరీంనగర్, వరంగల్ జిల్లాల రైతాంగాన్ని ఆదుకోవడానికి గాను ఎస్.ఆర్.ఎస్.పి. నీళ్లను అందించడానికి కావలసిన సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా ఈ రోజున తీవ్రమైన కరవు పరిస్థితుల వల్ల ముఖ్యంగా పాడి పశువులు నీళ్లు లేక చనిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి పాడి పశువులను పెంచే రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెసలుబాటు కల్పించవలసిన అవసరం ఉంది. ఈ మధ్యనే పాల సేకరణ ధరను ప్రభుతం రూపాయి, రూపాయన్నర వరకు తగ్గించింది. మొన్ననే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల సేకరణ ధరను పెంచుతున్నామని ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ, తెల్లారిసరికల్లా తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీని వల్ల తెలంగాణా, రాయలసీమ ప్రాంతాల్లోని రైతాంగం అంతా ఆందోళన చెందుతున్నారు. ఆ ప్రాంతాల్లోని తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పాడి పశువులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి వారికి ఉపశమనం కల్గించే విధంగా పాలసేకరణ ధరను తిరిగి యధాస్థితికి తీసుకొని వచ్చి , వారికి సరైన గిట్టుబాటు ధర కల్పించవలసిందిగా కోరుతున్నాను.

మీరు పశుగ్రాసం కొరకు సీడ్స్ ఇస్తామని చెపుతున్నారు. 3 రూపాయాల సబ్సిడీతో సీడ్స్ సప్లయ్ చేస్తామన్నారు. ఒక్కొక్క మండలంలో మూడు, నాలుగు కేంద్రాలను తెరచి, సబ్సిడీ ద్వారా మీరు సీడ్స్‌ను విధిగా సప్లయ్ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా రాబోయే రోజుల్లో పశు సంపదను కాపాడుకొనేందుకు గాను ఎండు గడ్డిని కూడ సబ్సిడీ ద్వారా రైతాంగానికి సరఫరా చేసి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. దీని కోసం రైల్వే శాఖ కూడ నూటికి నూరు శాతం ట్రాన్స్‌పోర్టులో సబ్సిడీ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. కాబట్టి దానిని ఆచరణలో తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఈనాడు కేంద్ర ప్రభుత్వం ఎస్.జి.ఆర్.వై. స్కీమ్‌ను ప్రవేశపెట్టి, మన రాష్ట్రంలో కూడ దానిని అమల్లోకి తీసుకొని రావడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రాధాన్యతా గ్రామాలను గుర్తించి, ఆ గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, స్థానిక పేదలకు ఉపాధి కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఈ పథకానికి సంబంధించి పంచాయితీరాజ్ శాఖ కూడ గైడ్‌లైన్స్ రూపొందించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడ ఇచ్చింది. వాటి ప్రకారం కరవు ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు, నిరుపేద ప్రజలకు ఉపాధి కల్పించి, ఆ ప్రాంత ప్రజలను కరవు నుండి ఉపశమనం కల్గించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

గత శాసనసభ సమావేశాల్లో అన్ని పార్టీల వాళ్లు ఏకగ్రీవంగా తీర్మానం పాస్ చేసి, 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేటాయించవలసిందిగా శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయ్‌గారిని కోరగా, వారు అందుకు సమ్మతించి బియ్యం విడుదల చేశారు. ఈ సంవత్సరం కూడ తీవ్రమైన కరవు ఏర్పడింది. రాబోయే జూన్, జూలై వరకు వర్షాలు పడే అవకాశం లేదు. కాబట్టి మళ్లీ మరో 15 లక్షల మె.ట . బియ్యాన్ని మన రాష్ట్రానికి ఇచ్చి, ఆదుకోవలసిందిగా మా బి.జె.పి. అధికార బృందం వెళ్లి ప్రధాన మంత్రిని కోరడం జరిగింది. వారు తప్పనిసరిగా ఈ రాష్ట్రాన్ని నిష్పక్షపాతంగా ఆదుకొంటానని చెప్పారు. వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. ఎటువంటి డిస్‌ప్యూట్స్ లేకుండా నియోజకవర్గాల వారీగా ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద పనులు చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మ 2 . 30

శ్రీమతి గల్లా అరుణ కుమారి (చంద్రగిరి) : అధ్యక్షా, ఆంధ్రదేశంలో ఎప్పుడూ లేనివిధంగా కరువు విలయతాండవం చేస్తున్నది . నన్నుకన్న నాదేశం నమో నమామి అనే నానుడికి మనకు తెలుసు . అటువంటి గ్రామసీమల్లో రైతులు కడుపు చేత్తో పట్టుకుని అన్నమో రామచంద్రా అనే విధానానికి రైతుల రావలసిన పరిస్థితి ఏరపడింది . కరువును నివారించడానికి చర్చించేప్పుడు దీనిని గురించి మీ అభిప్రాయం ఏమిటి ఏమి చెప్పదలచుకున్నారు అని అడిగితే ప్రభుత్వంలో ఉండేవారు దానిని జోక్‌గా తీసుకుని మీ కాంగ్రెస్ ప్రభుత్వ అలాచేసింది, మీరు ఇట్లా చేశారు, మీ ముఖ్యమంత్రి ఇట్లా చేశారు అని చెప్పడం ఏ మాత్రం సబబు కాదని మనవిచేస్తున్నాను . ఈరోజు ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి, శాసనసభ్యుడు గానీ సభ్యురాలు గానీ ఒకసారి వెనక్కు చూసుకుని మన మన నియోజకవర్గంలో ఏమి జరుగుతున్నది, మన జిల్లాలో ఏమి జరుగుతున్నది అని కళ్లు తెరచిచూస్తే అక్కడ జరుగుతున్న దారుణకృత్యాలకు మనం కూడా భోరున ఏడవాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను . మా చిత్తూరు జిల్లాను తీసుకుంటే పనికి ఆహారం పథకాన్ని అందరం అప్రిషియేట్ చేస్తున్నాము . ఎందుకంటే పనిచేసే లేబర్‌కు మంచి కూలి దొరుకుతుంది . గ్రామాలలో పని దొరుకుతుంది అని శాసనసభ్యులం అంతా చాలా ఉత్సాహంగా పాల్గొని చేశాము . రాను రాను దానిని నీరుగార్చే పనులు ఎవరుచేశారనే ప్రశ్న వేసుకోవాలని మీద్వారా అందరినీ అడుగుతున్నాను . చిత్తూరు జిల్లాలో ఈనాడు 326 టన్నుల బియ్యం ఇవ్వాల్సినప్పటికి 4 మాసాలయినా కూలి చెల్లించలేదు . రోజుకు రు 32 దినకూలీ బాకీ ఉంది . అది అడిగితే రాజకీయం చేశారు అని అనగలిగారు అంటే మీ గుండె ల మీద చేయి వేసుకుని చెప్పండి . పనికి ఆహారం అని కూలీల శ్రమ దోచుకుని వారికి రావలసిన బకాయి ఇవ్వకపోతే కరువు ఏ విధంగా తీర్చగలుగుతారు ? మా చిత్తూరు జిల్లాలో డైరీ డెవలప్‌మెంట్, పౌల్ట్రీ రెండూకూడా మహిళలకు సంబంధించి వారి శక్తి సామర్థ్యాలపై నూటికి నూరు శాతం అధారపడిన పరిశ్రమలు . ఇప్పుడు డైరీలేదు, పౌల్ట్రీ లేదు . డ్వాక్రా పథకం, వెలుగు, రోష్ని అని పెద్దఎత్తున మీరు పెట్టారు . కాని వీటిని మీరు ఏవిధంగా ఇంప్లిమెంట్ చేశారు ? మంత్రులు, ముఖ్యమంత్రులు మా జిల్లాకు వచ్చినపుడు 4, 5 లోన్లు ఇచ్చి రోష్నీ అయింది, వెలుగు పథకం అయింది, అని చెబుతున్నారు దీనివలన ప్రయోజనం చేకూరుతుందా ? మీ పథకాలు మంచివే, కాదని అనడంలేదు . ఇవి సక్రమంగా ఇంప్లిమెంట్ కావడంలేదు . ఈనాడు వ్యవసాయ ఆధార కుటుంబాలు, వ్యవసాయం లేకపోవడం వలన పౌల్ట్రీ, డైరీ లను మహిళలు చాలా శక్తియుక్తులతో పైకి తెస్తున్నారు . చిత్తురులో 75 శాతం వ్యవసాయాధార కుటుంబాలే . కూలీలు ఉన్నారు . వాళ్లంతా బ్రతకాలంటే ఈ పరిశ్రమలు బ్రతకాలి . డ్వాక్రా పథకాలు అందరికీ అందడంలేదు . 15 మంది రివాల్వింగ్ ఫండ్ పెట్టుకుని లోన్ గురించి ఎంఆర్‌వో చుట్టూ తిరగడానికే వారి జీవితం అంతా ఐపోతున్నది . కాబట్టి చిత్తూరు జిల్లాలో పౌల్ట్రీకి, డైరీకి కావలసిన లోన్లు ఇచ్చి మహిళలను ఆదుకోవాలని కోరుతున్నాను . అక్కడ విద్యుత్ కొరత చాలా ఉంది . జూలై, ఆగష్టులో 9 గంటలు ఇస్తాము, తరువాత 24 గంటలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు . అది గాలిలో కలిసిపోయింది . ప్రకృతి వికటించింది కాబట్టి అన్ని గంటలు ఇవ్వలేము అంటున్నారు . విద్యుత్ కొరత ఎంత దారుణం అంటే మా చిత్తూరు జిల్లాలో 1 లక్ష 80 గొట్టపు బావుల ద్వారా వ్యవసాయం జరుగుతుంటే, విద్యుత్ సరఫరా సరిగా లేక రెండు నెలలకు ముందునుండీ అక్కడ కరువు విలయతాండవం చేస్తున్నది . ఎండిపోయిన పొలాలు, ఏడిచే

రైతులతో వెలవెలబోతున్నది . గత సమావేశాలలో కూడా ఈ విషయం రైయిజ్ చేయడం జరిగింది . శానంపట్టులో అక్కడ వున్న కరంటు అఫీషియల్స్ దారుణకృత్యం వలన 4 రోజులు గ్రామానికి కావలసిన కరంటు కట్‌చేస్తే త్రాగునీరు లేక గ్రామం మొత్తం కూర్చుంటే, వారిని పట్టుకుని కొట్టే పరిస్థితి ఏర్పడి, అక్కడ ఎంతచేయాలో అంత చేశారు . ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు విద్యుత్ కొరత తీర్చండి . దయచేసి విద్యుత్ శాఖ మంత్రి సుబ్బారాయుడు గారిని కోరుతున్నాను . విద్యుత్ కొరత తీర్చండి . సాగునీరు, త్రాగునీరు లేకుండా మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు . పిల్లలు మహిళలు సుఖపడాలంటే, వారు కూలీలు చేసుకుని వచ్చి బావులకు వెళ్లి గంటలు గంటలు వేచి ఉండి నీళ్లు తెచ్చుకోవడం జరుగుతున్నది . మహిళలపైన చిత్తశుద్ధి ఉంటే పైన ఆకాశాహర్మ్యాలు చూపించకుండా విద్యుత్ కొరత తీర్చి త్రాగునీరు అందించండి . అప్పుడే మహిళల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంది అని తెలుస్తుంది . జిల్లాకు మంత్రులు వస్తున్నారు, పోతున్నారు . కరువు నివారణ గురించి ఆలోచించకుండా రాళ్లు వేద్దాము, ప్రారంభోత్సవాలు చేద్దాము అనేదానికి పరిమితం కాకుండా కరువు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలని ఆలోచించాలని మీద్వారా కోరుతున్నాను . మా జిల్లాలో చిత్తూరు సుగర్ ఫ్యాక్టరీ మూతపడింది . తిరుపతి సుగర్ ఫ్యాక్టరీ మూతపడింది . చెరకును బెల్లం చేయవద్దు అంటున్నారు . చెరకు వేయవద్దు, వరి వేయవద్దు, వేరుశనగకు ఎర్రగొంగళి పురుగు ఉందని వేయవద్దు అంటున్నారు . ఈ విధమైన పరిస్థితిలో రైతులను ఏ విధంగా ఆదుకోవాలని అనుకుంటునారు అని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను . మీ జిల్లాలో హంద్రీ నీవా, గాలేరు నగరిలకు గౌరవ మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు గారు శంకుస్థాపన చేసిన శిలాఫలకాలు ఉన్నాయి . కనీసం వాటినయినా చేపట్టగలిగితే బాగుంటుంది . ముఖ్యంగా వర్షాభావంతో త్రాగడానికి నీళ్లు లేక చాలా అవస్థలు పడుతున్నాము . చంద్రగిరికి కల్యాణి డ్యాం వాటర్ ఇస్తే కనసం అక్కడ త్రాగడానికి నీరు ఉంటుంది . కల్యా ణి డ్యాం వాటర్ ఇస్తామని రైతులను నమ్మించి ఇప్పుడు సీపేజ్ వాటర్ సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు .
మ.2.40

వారు అంత త్యాగం చేసినందుకు కనీసం కళ్యాణి డ్యామ్ వాటర్ అయినా చంద్రగిరి చుట్టుప్రక్కల గ్రామాలకు ఇవ్వమని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారికి, మంత్రులకూ రిప్రజెంటేషన్లు ఇవ్వడం జరిగింది. కనీసం చంద్రగిరి చుట్టు ప్రక్కల గ్రామాలకు కళ్యాణి డ్యామ్ నుంచి నీటిని అందించేందుకు అయ్యే ఖర్చును గురించి ఒక ప్రాజక్ట్ రిపోర్ట్‌ను సంబంధిత అధికారులు రూపొందించి ప్రభుత్వానికి పంపించారు. దానిని తప్పనిసరిగా పరిశీలించాలని కోరుతున్నాను.

ఇక ప్రభుత్వం అందించే విత్తనాలలో నాణ్యత లేదు. డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో లాస్ట్ టైమ్ ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గారు కూడా ప్రామిస్ చేసారు. ఈసారి నాణ్యత కలిగిన విత్తనాలను సబ్సిడీ మీద ఇస్తామని అన్నారు. కాని విత్తనాలు లేవు. ఇచ్చిన విత్తనాలను వేస్తే, మొలకలు రావు, వచ్చిన చోట్ల నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ముఖ్యమంత్రిగారు ఈ మధ్య వాయిల్పాడుకు వచ్చి చూడడం జరిగింది. కాని ఇంతవరకూ కరువు నివారణ గురించి రైతులకు ఏమి ప్రణాళికలు తయారు చేసారో తెలియకుండా వుంది. తప్పకుండా దానిని గురించి కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఇంకొక విషయం, కరువు గురించి అందరూ మాట్లాడాలని అనుకున్నాము, ఆ అవకాశం కోసం రెండు రోజుల నుంచి అందరమూ కాచుకుని వున్నాము. మొట్టమొదటిసారిగా మాట్లాడినపుడు సోనియా గాంధీగారు మౌంట్ అబూ లో ఏదో మాట్లాడారని అన్నారు. అసలు వారు న్యూస్ కరెక్ట్‌గా చదివారా లేదా అని నాకు అనుమానం వస్తోంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి తీవ్ర అంతరాయం)

ఆంధ్ర ప్రదేశ్‌కు డబ్బులు ఇవ్వవద్దని ఆమె ఎప్పుడూ చెప్పలేదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు సరిగా నిధులను ఇవ్వడం లేదు, మనం ఇంకా తెచ్చుకోవాలని చెప్పారు. దానిని రాజకీయం చేసి, మీ అసహాయతను కప్పిపుచ్చుకోవడానికి, మీ

చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి నిన్నటి నుంచి సోనియా గాంధీ, సోనియా గాంధీ అని అరుస్తున్నారు, కరువును డైవర్ట్ చేసారు తప్ప, ఆమె తప్పుగా మాట్లాడింది ఏమీ లేదు. అనంతపురం, వరంగల్లు జిల్లాలకు ఆమె వచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ పైన ప్రేమ వుండడంవల్లనే కరువు వచ్చిన చోటుకల్లా ఆమె వచ్చి, డబ్బులు ఇచ్చి వెళ్లారు. నేను ఒకటే చెబుతున్నాను. మీ అసహాయతను, చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి సోనియా గాంధీని ఒక బాణంలాగ ఉపయోగించి సభను తప్పుదోవ పట్టించవద్దని కోరుతున్నాను.

అధ్యక్షా, చదువుల పండుగను నిర్వహించారు. నిజంగా చాలా బాగుంది. దానికి చాలా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. డ్రాప్ అవుట్స్‌ను పిలిపించారు.

(ట్రెజరీ బెంచెస్‌చే తీవ్ర అంతరాయం)

మీరు ఒకసారి ఆగండి. నిజాలు మాట్లాడితే మీరు ఎందుకు సహించలేరు? ప్రతిదానికీ మీరు ఎందుకు అరుస్తారు? అసలు మహిళలపట్ల ఏమాత్రం గౌరవమైనా చూపించారా అని అడుగుతున్నాను. చదువుల పండుగను నిర్వహించారు, నేను కూడా అందులో పాల్గొనడం జరిగింది. నేను మా నియోజక వర్గంలోని పాకాల మండలానికి వెళ్లాను. అక్కడ ఒక అమ్మాయి వుంది. కోఆర్డినేటర్ నా దగ్గరకు ఆ అమ్మాయిని తీసుకొచ్చి, 2, 3 సార్లు తీసుకొచ్చాము, ఆ అమ్మాయి వెళ్లిపోతోంది, ఎం.ఎల్.ఏ. గారూ, మీరు చెప్పండని నాకు చెప్పారు. అక్కడకు వాళ్ల అమ్మా, నాన్నా కూడా వచ్చారు. నేను ఆ అమ్మాయిని పిలిపించి అడిగినపుడు ఆమె హృదయ విదారకంగా చెప్పింది. ఆ అమ్మాయి అమ్మ పుట్టు గుడ్డి. ఆమె ఒక్కతే అమ్మాయి, ఒక చిన్న తమ్ముడు వున్నాడు. ఆమె కూలికెళ్లి సంపాదించి, తమ్ముడిని చూసుకుంటూ, ఇంట్లో తల్లికి సహాయపడుతూ వుంటుంది. ఆ అమ్మాయి చదువుకోవడానికి వస్తే, అక్కడ కుటుంబ సభ్యులంతా వస్తే. అందుకని ఆమె 3 సార్లు తిరిగి వచ్చింది.

మనం డ్రాప్ అవుట్స్‌ను తీసుకొస్తున్నాము, చదివిస్తున్నాము. కాని అసలు ఆ అమ్మాయి తల్లితండ్రులను ఎవరు కాపాడతారు? అటువంటి సంఘటనలు కోకొల్లలుగా వున్నాయి.

(ట్రెజరీ బెంచెస్‌చే తీవ్ర అంతరాయం)

మనం కళ్లు మూసుకుని కూర్చుంటే లాభం లేదు, ఊరికే అరిస్తే లాభం లేదు. పథకం ఇంప్లిమెంటేషన్‌లో వచ్చే కష్ట నష్టాలను గురించి ఆలోచించి దానికి ఒక సొల్యూషన్‌ను చూడాలి.

(తిరిగి అంతరాయం)

అధ్యక్షా, అలాగే హౌజింగ్‌ను తీసుకోండి. ఇప్పటికి 500 ఇళ్లను ఇచ్చారు. ఈ 5 సంవత్సరాలలో మూడవ సంవత్సరం జరుగుతోంది. 500 ఇళ్లను ఇచ్చి, ఈ సర్టిఫికెట్ లేదు, ఆ సర్టిఫికెట్ లేదని వారిని తిప్పిస్తున్నారు తప్ప ఆ 500 ఇళ్లను ఇంతవరకూ కంప్లీట్ చేయలేదు.

(ట్రెజరీ బెంచెస్‌చే తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, ఇంతకు ముందు వారు గంటలకు గంటలు మాట్లాడారు. నేను 5 నిమిషాలు మాట్లాడితేనే వారు అసలు ఊరుకోవడం లేదు.

శ్రీమతి కె.పుష్పలీల : మీరు కరువును గురించే మాట్లాడండి.

(గౌ. ఉప సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః ఇళ్లు లేకపోవడం కూడా కరువులో ఒక భాగమే. ఇళ్లు ఇస్తామని చెప్పి చాలా నియోజక వర్గాలలో ఇళ్లు కొట్టించేసారు. హౌజింగ్ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, హౌజింగ్ కావలసిన వారికి అందరికీ ఇళ్లు ఇవ్వాలి. ఇది కూడా కరువుకు సంబంధించిందే, నేను రాజకీయాల గురించి మాట్లాడడం లేదు.

(తిరిగి అంతరాయం)

మీరు మాట్లాడేది మాట్లాడేసి మేము ఇది కూడా మాట్లాడవద్దంటే ఎట్లా ?

(శ్రీమతి కె.పుష్పలీలచే అంతరాయం)

మీకు మంత్రి పదవి ఇప్పుడే ఇవ్వరు, కొంచం ఓపిక పట్టు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి ః ఏమి కంక్లూడ్ చేయడమండీ, అసలు మాట్లాడనివ్వడం లేదు. నియోజక వర్గానికి ఒక్క ఇల్లు కూడా లేదు. ఇది కూడా కరువుకు సంబంధించిందే. వారు ఇళ్లను కొట్టెయ్యమని చెప్పారు. ఇళ్లను కొట్టేస్తే, ప్రజలు చెట్ల క్రింద వున్నారు. తరువాత మా జిల్లాలో వుమెన్ ఇండస్ట్రీ క్రింద పౌల్ట్రీ, డైరీలు వున్నాయి. వాటిని పునరుద్ధరించాలని, అనంతపూర్‌కు ఇచ్చిన ప్యాకేజ్‌నే చిత్తూరుకు కూడా ఇవ్వాలని, హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజక్ట్‌లను యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టాలని కోరుతున్నాను. పనికి ఆహారం పథకం క్రింద చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. కాని చెరువులను కూలీలు త్రవ్వే పనులు కాదు. బావులలో నీరు రావాలంటే, చెరువులను కాని, చెక్ డ్యామ్స్‌ను కాని యుద్ధప్రాతిపదికన చేపట్టి, పనికి ఆహారం పథకం క్రింద సప్లయ్ ఛానెల్స్ ఇవ్వాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఎస్. వెంకటేశ్వర రావు (ఎల్లవరం)ః అధ్యక్షా, వాస్తవంగా అతివృష్టి, అనావృష్టి అనేవి ప్రకృతి సహకరించనప్పుడు సంభవిస్తుంది. వాస్తవంగా గత 35 సంవత్సరాల నుండి ఎప్పుడూ లేని విధంగా ఈ ఆంధ్ర రాష్ట్రంలో కరువు ఏర్పడడం, దానికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గత సమావేశాలలో కేంద్ర ప్రభుత్వాన్ని, దేశ ప్రధాని వాజ్‌పాయ్ గారినీ ఒప్పించి ఈ రాష్ట్రానికి 31.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కార్మికులను ఆదుకోవడానికి ఈ రాష్ట్రంలో పనులను జరిపించి, వ్యవసాయ కార్మికులు వలస పోకుండా కాపాడడం జరిగింది.

అయినా ఈ సంవత్సరం తీవ్రమైన కరువు ఈ రాష్ట్రంలో ఏర్పడడం, ఈ రాష్ట్రంలో వున్న ప్రజలకు పని కల్పించడానికి, కరువును రూపుమాపడానికి ఈ రాష్ట్రానికి 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం, రు.1200 కోట్ల రూ.లను అందించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఈ శాసన సభ ద్వారా మనం ఒక తీర్మానం కూడా చేయడం జరిగింది.

** As asterisk befor the name indicates conformation by the Member

మ. 2.50

వాస్తవంగా, అతివృష్టి, అనావృష్టి ఏర్పడగా, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నారు. జన్మభూమి కార్యక్రమంలో రూ. 1400 కోట్లని వెచ్చించి, మారుమూల గ్రామాలకు, గిరిజన తండాలకు, హరిజన బస్తీలకు అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పాఠశాల భవనాల్ని కట్టించడం జరిగింది. ఆ రకంగా అభివృద్ధి జరిగినా, ఈ కార్యక్రమాన్ని రాజకీయం చేసిన చరిత్ర, కాంగ్రెస్ పార్టీకే దక్కింది. నేడు రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోంది. దేశంలో ఏ రాష్ట్రంలో కరువు వచ్చినా, అతివృష్టి అనావృష్టి పరిస్థితులేర్పడ్డా, ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కరువు నివారణకు ప్రత్యేక శ్రద్ధగైకొని చర్యలు తీసుకోవాల్సిన అవసరం, బాధ్యత ఉంది. రాష్ట్రంలో గానీ, దేశంలో గాని ఇటువంటి అతివృష్టి అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డప్పుడు ప్రతిపక్ష పార్టీలు కూడా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వ్యవసాయ కార్మికులకు పని దొరక్క, పశువులకు పశుగ్రాసం లేక ఇబ్బంది పడుతుంటే, ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలు నెరవేరలేదని, **'రోమ్ రాజ్యం కాలిపోతుంటే, ఫిడేలు వాయించినట్లుగా'** వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఈ రాష్ట్రంలో పర్యటనలు జరిపినది వాస్తవం కాదా, గమనించాల్సిన అసరం ఉంది.

( అంతరాయం )

అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారు నా నియోజక వర్గం రావడం జరిగింది. నోముల నర్సయ్య, పుల్లయ్య అనే రైతులకు నాలుగు ఎకరాల పొలం వుంది. వారు రెండు బోర్స్ వేసుకోవడం జరిగింది. ఒక దాంట్లో 1 1/2 ఇంఛ్ వాటర్ వస్తే, అది ఎండిపోతే, మరో బోర్ ద్వారా రెండెకరాల పొలం చేసుకొన్నారు. ఈ బోర్ సబ్ స్టేషన్ ప్రక్కన్ ఉంది. అది ఎండిపోతే కరెంటు వల్లే ఎండిపోయిందని అంటున్నారు. వాస్తవాలు రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. థర్మల్ స్టేషన్‌లో వచ్చిన అంతరాయం వల్ల సెప్టెంబరు నెలలో 9 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయడంలో కొంత ఇబ్బంది వచ్చింది. వారం పది రోజులు సక్రమంగా కరెంటు ఇవ్వలేకపోయారు. ఇన్ కమింగ్‌లో 7, 8 గంటల కరెంటు పోయింది. అప్పుడు ఎ,బి గ్రూప్స్‌లకు 9 గంటల పాటు కరెంటు ఇవ్వలేకపోయాము. కానీ, వాస్తవాలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ వారు మాట్లాడుతున్నారు. నేడు సబ్ స్టేషన్స్‌లో మీటర్లు ఉన్నాయి. ఎక్కడ కరెంటు రాలేదో స్పెసిఫిక్ గా కాంగ్రెస్ నాయకులు, ప్రతిపక్ష నాయకుడు చెప్పాలని కోరుతున్నాను. రెడ్యానాయక్ గారు వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడారు. 1967వ సంవత్సరంలో శ్రీరామ్ సాగర్ శంకుస్థాపన చేశారు. శ్రీరామ్ సాగర్ రెండవ దశ ప్రదానకాలువ 284కి. మీ. నుండి 346 కి.మీ. వరకు ఉంది. దీని క్రింద 4 లక్షల 40 వేల ఎకరాలు ఉంది. మొదటి దశలో, 1983 వరకు పది లక్షల ఎకరాలు సేద్యంలోకి రావలసి ఉంటే, ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 1 క్రింద రెండవ దశలో వరంగల్‌లో 3లక్షల ఎకరాలను మాత్రమే సేద్యంలోకి తెచ్చారు. ఆనాడు ఎన్.టి.రామారావు గారు ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడు అయిన తరువాత వరల్డ్ బ్యాంకు ద్వారా ఫేజ్ 1, ఫేజ్ 2 ల్లో ఫేజ్ 3 లో 7 లక్షల ఎకరాలకు అదనంగా, ఎస్.ఆర్.ఎస్.పి. మొదటిదశలో సేద్యంలోకి తీసుకు వచ్చిన చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గారికే దక్కింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మొదటి దశను పూర్తి చేయకపోవడమే కాకుండా, కనీసం రెండవ దశ ఊసు కూడా పలకలేదు. అటువంటి వ్యక్తులకు నేడు శాసనసభలో మాట్లాడే హక్కు లేదు. రాజశేఖరరెడ్డి గార్కి, కాంగ్రెస్ పార్టీకీ హక్కులేదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ ఆర్.వెంకటరెడ్డి (సుజాతానగర్):-అధ్యక్షా, వారు ఏమి మాట్లాడుతున్నారు. 1996లో......

(అంతరాయం )

డెప్యూటీ స్పీకర్ :– వెంకటరెడ్డి గారు మీరు కూర్చోండి. మధ్యలో మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :– వాస్తవాలు చెపితే, కాంగ్రెస్ సభ్యులకు, ప్రతిపక్ష నాయకునికి వినే ఓపిక లేదు. కరువు చర్చపై ప్రతిపక్ష నాయకుడు మూడు గంటలపాటు మాట్లాడారు. శ్రీరామ్ సాగర్ రెండవ దశ 1996 మార్చి 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు నా నియోజకవర్గంలోని తిరుమలగిరిలో శంకుస్థాపన చేశారు. వెంకటరెడ్డి గారు మాట్లాడుతున్నారు. వాస్తవాలు ఆయనకేమి తెలుసు. శ్రీరామ్ సాగర్ పై అవగాహన లేదు.

(అంతరాయం)

1999వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి గారిపై విశ్వాసం ఉంచి గెలిపించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడానికి, నా నియోజక వర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి, ముఖ్యమంత్రి గారిని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడం జరిగింది. శ్రీరామ్ సాగర్ పనులు ముదలు పెడకతామని చెప్పడం జరిగింది. 284 కి.మీ నుండి 295 కి.మీ వరకు టెండర్లను పిలవడం జరిగింది. ఆక్టేరు వాగుపై రూ.8 కోట్లతో బ్రిడ్జ్ టెండర్లు పిలవడం జరిగింది. పనులు జరుగుతున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :– కంక్లూడ్ చేయండి.

మ.3.00

రాబోయే 2004 సంవత్సరం నాటికి శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి 284 నుంచి 347 వరకు 4 లక్షల ఎకరాలలో ఆరుతడి పంటలకు నీరు అందించడానికి మొన్ననే ముఖ్యమంత్రి గారు వివరణ ఇవ్వడం జరిగింది. 2004 సంవత్సరం నాటికి ప్రధాన కాల్వ పూర్తి చేస్తామని మంత్రిగారు చెప్పడం జరిగింది. మీ ద్వారా దీనిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోతున్నాము. ఎక్కువ మొత్తం నిధులు కేటాయించి 2004 నాటికి కాలువను పూర్తి చేయాలని మీ ద్వారా ముఖ్య మంత్రి గారికి తెలియజేస్తున్నాను. 3 లేక 4 గంటలు ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. వాళ్లు మాట్లాడుతున్నపుడు మేము మాట్లాడలేదు. విన్నాము. వాస్తవాలను మేము మాట్లాడుతున్నాము. ఈ రోజు ప్రతిపక్ష పార్టీల వారు మాత్రమే మాట్లాడాలనే విధానం సరియైనది కాదు. ఈ సభలో 294 మంది సభ్యులు ఉన్నారు. శాసన సభ్యులుగా మాకు హక్కులు ఉన్నాయి. మా నియోజక వర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడే అవకాశాన్ని సభాధ్యక్షులుగా మీరు మాకు ఇవ్వాలి. ఆ విధంగా సభా సంప్రదాయాన్ని మీరు పాటించవలసిన అవసరం ఉంది .

ఈ రోజు పార్లమెంటులో ఉన్న సభ్యులకు మాట్లాడడానికి సమయాన్ని కేటాయించే పద్ధతిగా మన రాష్ట్ర శాసన సభలో ఉన్న 294 మంది సభ్యులకు ఎక్కువ సమయాన్ని కేటాయించాల్సిందిగా తమను కోరుతున్నాను. ఎందుకంటే మా నియోజక వర్గ సమస్యలను గురించి మాట్లాడే అవకాశాన్ని మాకు ఇచ్చి, మా హక్కులను కాపాడవలసిందిగా మీ దృష్టికి తెస్తున్నాను.

నేను రెండు మూడు సూచనలు చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రతి గ్రామానికి రూ. 5 లక్షల చొప్పున పనులు కేటాయించడం జరిగింది. ప్రభుత్వం 1000 జనాభా ఉన్న గ్రామనికి 5 లక్షలు, ఎక్కువ జనాభా ఉన్న గ్రామానికి 5 లక్షలు కేటాయించడం జరిగినది కాని జనాభా ప్రాతిపదిక మీద నిధులు విడుదలచేసి పనులను

కేటాయించి ఆ గ్రామాలలోని జనులు వలసలు పోకుండా చేయాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. వ్యవసాయ కార్మికులను , గ్రామ కార్యదర్శి ద్వారా గుర్తించి ఈ రోజు మనం పనులను గుర్తించి టెక్నికల్ శాంక్షన్ వేటికైతే ఇస్తున్నామో ఆ పనులు మొదలుకాకముందే అక్కడ ఆ గ్రామీణ డీలరుకు బియ్యం వెళితే ఈ రోజు కార్మికుడు పని చేస్తే బియ్యం ఇచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ విధంగా చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. రైతాంగం అనేక విధాలుగా ఇబ్బందులలో ఉన్నారు. రైతులను కాపాడడానికి ఆరుతడి పంటలు వేయాలని చెబుతున్నాము. వాస్తవంగా పండ్ల తోటలను ప్రోత్సహించి నట్లయితే ఈ రోజు కరువు బియ్యం నుంచి పండ్ల తోటలకు గుంటలు తీసుకునేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వవలసిందిగాను , హార్టీకల్చర్ నుంచి రైతాంగాన్ని ఆదుకోవడానికి పండ్లతోటల పెంపకానికి 50 శాతం సబ్సిడీ కింద పండ్ల మొక్కలను రైతులకు ఇవ్వాలని కూడా తెలియజేస్తున్నాను.

మనం చెబుతున్న విధంగా పంటల మార్పిడికి 50 శాతం పండ్ల తోటల పెంపకం కోసం మొక్కల కోసం 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని తెలియజేస్తూ్నాను. అలాగే చెట్లకోసం గుంటలు తీసుకొనడానికి కరువుకు బియ్యం ఇచ్చి, ప్యాడీ వేయకుండా రైతాంగాన్ని పండ్ల తోటల పెంపకం వైపు మళ్లింప చేసే విధంగా చర్యలు చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా రైతాంగాన్ని ఆదుకోవాలని తెలియజేస్తున్నాను.

పశుగ్రాసం కోసం ఎక్కువ నిధులను కేటాయించాలని, మంచినీటి సమస్యను తీర్చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులను కేటాయించాలని కోరుకుంటూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, కరువుపై జరిగిన చర్చలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మూడు రోజులుగా అన్ని రాజకీయ పార్టీల వారూ రాష్ట్రంలో ఉన్నటువంటి కరువు పరిస్థితులను శాసన సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఐతే ఈ రోజు మనం ఆలోచించినట్లైతే గత 35 సంవత్సరాలుగా ఎప్పుడూ రానటువంటి కరువు నేడు మన రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో, మండలాలలో ఉంది. అంతా ఉంటే టిడిపి పార్టీ శాసన సభ్యులుగా ఈ సభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలను కోరేది, కరువును అన్ని రాజకీయ పార్టీల వారూ రాజకీయాలకు అతీతంగా తీసుకోవాలని, అందరూ కలసి ఉండాలనికోరుతున్నాను. అన్ని పార్టీల వారూ, అందరూ సహకరిస్తే తప్ప మనం ముందుకు పోలేము. కాబట్టి అందరం కూడా దీనికి సహకరించాలని , రాష్ట్రంలోని కరువు పరిస్థితిని అప్పుడే ఎదుర్కోగలమని తెలియజేస్తూ, అందుకు మీరంతా ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను.

ప్రస్తుత పరిస్థితులను చూసినట్లైతే , కొన్ని పార్టీలు దీనిని కూడా రాజకీయం చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నాయని తెలియజేస్తున్నాను. అయితే మీకు నేను తెలియజేసేది ఈ రోజు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలసి సహాయం చేయకపోతే ప్రభుత్వం ఎంత చెప్పినా సరే మనం ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. మనందరికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసు. రాష్ట్రం మొత్తంలో ఏ ఒక్క జిల్లాకో, మండలానికో కాకుండా, రాష్ట్రం మొత్తం మీద కరువు పరిస్థితులు నెలకొని వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం , ఈ ముఖ్యమంత్రిగారు , ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రజలను ఆదుకోవడం సాధ్యం కాదు. కనుక మనందరం ఆలోచించి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సహాయాన్ని పొందాలి. అందుకుగాను మనందరం నడుంబిగించి ఒకటిగా ఉండాలని తెలియజేస్తున్నాను. కాంగ్రెసు పార్టీ వారు కోరుతున్నది, ఈ మధ్య జరిగిన పరిణామాలన్నీ కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. వారు ఆటంకాలు కలిగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వస్తే, రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి టిడిపి పార్టీకి మంచి పేరు వస్తుందని, ప్రఖ్యాతి వస్తుందని, కరువు సహాయం ప్రజలకు అందితే మా పార్టీకి మేలు జరుగుతుందని

చెప్పి కాంగ్రెసు పార్టీ వారు ఆటంకాలు కలిగిస్తున్నారు. దయచేసి అటువంటి అడ్డంకులు కలుగ చేయవద్దు. కరువును రాజకీయం చేయకండి. రాజకీయాన్ని కరువు చేయకండి. రాజకీయాలు ఎన్నికల్లో మాట్లాడుదాము. మీ పాలసీ మీద మీరు చెప్పండి. మా పాలసీ మేము చెబుతాము. ప్రజలకు ఎవరిపైన నమ్మకం ఉంటే వారికి ఓట్లు వేస్తారు. ఎవరు, ఏపార్టీ వారు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తారన్నది ప్రజలు గమనించి ఓట్లు వేస్తారు తప్ప ఈ రోజు కరువును రాజకీయం చేసి రాష్ట్ర ప్రజానీకానికి అన్యాయం చేయవద్దని ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల సభ్యులను కోరుతున్నాను.

ఈ మధ్య జరిగిన పరిణామాలలో రోశయ్య రాసిన లేఖలకు, సోనియా గాంధీ ఈ రోజు ప్రధాన మంత్రి వద్దకు వెళ్లి చెప్పినటువంటి పరిస్థితి చూసిన తర్వాత నేను కాంగ్రెసు పార్టీకి ఒకటే తెలియజేస్తున్నాను. రేపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావలసిన ఆర్థిక సహాయం గాని, బియ్యం గానీ రాకపోతే దానికి కాంగ్రెసు పార్టీయే బాధ్యత వహించవలసి ఉందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఈ రోజు పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. రేపు డిసెంబరు నుంచి రాష్ట్రంలో ఇంకా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుంది. వాటిని మనందరం అధిగమించాలని అందుకు మీ అందరూ సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

వారి అభిప్రాయాలూ మూడు రోజులుగా విన్నాము. నా అభిప్రాయాన్ని నేను ఈ సభలో చెబుతున్నాను. మీకు నచ్చితే వినండి, సహకరించండి. మధ్యలో ఆటంకం చేయవద్దని తెలియజేస్తున్నాను. గత 7 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించింది. ప్రత్యామ్నాయంగా అన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలను అందజేయడం జరిగింది. ఐతే రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ఇరిగేషన్‌పై ఎక్కువగా దృష్టిని పెట్టవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా సరే ఒక ఎకరానికి నీరు అందించాలంటే ప్రత్యామ్నాయంగా ఎంత డబ్బు అయినాసరే ఖర్చు పెట్టి ఆ ఎకరానికి మనం నీరు అందించవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ సభ ద్వారా ప్రత్యామ్నాయంగా ఇరిగేషన్ కార్యక్రమాలపై ఎక్కువ దృష్టి పెడితే తప్ప భవిష్యత్తులో మనం కరువును అధిగమించలేమని తెలియజేస్తున్నాను.

ఈ రోజు కరువు మండలాలను గుర్తించడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం మార్గదర్శకాలు పెట్టాలనితెలియజేస్తున్నాను. కరువు మండలాలను ప్రకటించడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో, మండలాలలో, జిల్లాలలో ప్రజలంతా , రైతులంతా చాలా ఇబ్బందులు పడుతున్నారని మనం గుర్తించవచ్చు. మా శ్రీకాకుళం జిల్లాలో 38 మండలాలకు, అందులో 19 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. గత పది సంవత్సరాల నుంచి భూగర్భజలాలు పూర్తిగా ఎండిపోయిన మండలాలు ఈ జాబితాలో లేకపోవడం వ్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేది ఎవరో కింది స్థాయి అధికారులు ఇచ్చినటువంటి లెక్కల ఆధారంగా తీసుకోకండి. గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను తెలుసుకుని ఏ మండలం పూర్తిగా కరువుతో ఉందో పరిశీలన జరిపి అన్ని ప్రాంతాలకు న్యాయం చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి మా జిల్లాలో గత పది సంవత్సరాలుగా భూగర్భ జలాలు లేకుండా ఉన్న రణస్థలం, పాతపట్నం, టెక్కలి, కవిటి, జి.సిగడం ఈ 5 మండలాలను కూడా జాబితాలోకి తీసుకోండి. ప్రతి సంవత్సరం కరువుతో ఈ మండలాలు వుంటున్నాయి. అయితే ఇచ్చిన లిస్టులో ఈ 5 మండలాల పేర్లు లేవు. కాబట్టి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మీరు పర్యవేక్షించి , పూర్తి వివరాలను తెలుసుకుని శ్రీకాకుళం జిల్లాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ రోజు కరువు మండలాలను గుర్తించడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం మార్గదర్శకాలు పెట్టాలనితెలియజేస్తున్నాను. కరువు మండలాలను ప్రకటించడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో, మండలాలలో, జిల్లాలలో ప్రజలంతా , రైతులంతా చాలా ఇబ్బందులు పడుతున్నారని మనం గుర్తించవచ్చు. మా శ్రీకాకుళం జిల్లాలో 38 మండలాలకు, అందులో 19 మండలాలను

కరువు మండలాలుగా ప్రకటించారు. గత పది సంవత్సరాల నుంచి భూగర్భజలాలు పూర్తిగా ఎండిపోయిన మండలాలు ఈ జాబితాలో లేకపోవడం వ్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేది ఎవరో కింది స్థాయి అధికారులు ఇచ్చినటువంటి లెక్కల ఆధారంగా తీసుకోకండి. గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను తెలుసుకుని ఏ మండలం పూర్తిగా కరువుతో ఉందో పరిశీలన జరిపి అన్ని ప్రాంతాలకు న్యాయం చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి మా జిల్లాలో గత పది సంవత్సరాలుగా భూగర్భ జలాలు లేకుండా ఉన్న రణస్థలం, పాతపట్నం, టెక్కలి, కవిటి, జి.సిగడం ఈ 5 మండలాలను కూడా జాబితాలోకి తీసుకోండి. ప్రతి సంవత్సరం కరువుతో ఈ మండలాలు వుంటున్నాయి. అయితే ఇచ్చిన లిస్టులో ఈ 5 మండలాల పేర్లు లేవు. కాబట్టి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మీరు పర్యవేక్షించి , పూర్తి వివరాలను తెలుసుకుని శ్రీకాకుళం జిల్లాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో మంచి వనరులు ఉన్నాయి.

మ.3.10

ఇప్పటికే చాలా ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్స్ ఐడింటిఫై చేశాము, దానిని ప్రభుత్వానికి ఇచ్చాము. కాబట్టి మనం ఎన్ని కార్యక్రమాలు చేసినాసరే ఇరిగేషన్ లేకపోవడం వల్ల రైతులు అందరు కూడా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి 9,10 ప్రాజెక్టులు కనీసం 30 కోట్ల రూపాయలతో అవడానికి అవకాశం వుంది. దానిని పరిశీలన చేయాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అన్నిటికంటే ముఖ్యమైనది రేపు డిసెంబరు నెల నుంచి మనకు త్రాగునీటికి చాలా ఇబ్బందులు రాష్ట్రంలో ఉన్నాయి. నీటి ఎద్దడిని ఇప్పటి నుంచే సర్వే చేసుకొని బోరు బావులు తయారు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. మా జిల్లాలో వంశధార, నాగావళి కాని మొదట్లో వర్షాలు పడడంవల్ల సుమారుగా2,3 లక్షలు ఎకరాలకు నీరు ఉండే పరిస్థితులు ఉండి చాలామంది రైతులు వరి నాటారు. చివర్లో కరువు రావడంవల్ల వంశధారలో పూర్తిగా నీరు లేకపోవడంవల్ల పెట్టుబడి పెట్టిన రైతులు అందరు కూడా పూర్తిగా నష్ట పోయారు. కాబట్టి ఈరోజు ప్రభుత్వం ఇన్‌పుట్స్, సబ్సిడీ రూపంలో ఇచ్చినా సరే, రేపు భూముల్లో పూర్తిగా తేమ లేకపోవడం వల్ల అది పట్టించుకొనే పరిస్థితిలో రైతులు లేరు. గ్రామీణ స్థాయిలో పరిశీలన చేసి సహాయం అందించవలసిందిగా ఈసందర్భంగా కోరుతున్నాను. రాష్ట్రంలో పశువులు అన్నీ కబేళాలకు పోయే పరిస్థితులు ఉన్నాయి. వచ్చే సంవత్సరం వర్షాలు పడినాసరే వ్యవసాయం చేసుకోడానికి పశువులు ఉండే అవకాశాలు లేని పరిస్థితులు అన్ని జిల్లాలో వుంది. రైతులు 20 వేల రూపాయలు ఖరీదు చేసే పశువులను పశుగ్రాసం లేకపోవడం వల్ల 5,6 వేల రూపాయలకు అమ్మి రైతులు నష్టపోతున్నారు. యానిమల్‌హజ్‌బెండరీ డిపార్టుమెంటు ప్రతి జిల్లాలో సర్వేచేసి అక్కడ ఉన్నటువంటి పశువులను ఆదుకోడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. చాలామంది రైతులు క్రాప్ ఇన్సూరెన్సు చేశారు. ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో ప్రతియొక్క రైతుకు ఇన్సూరెన్సు అందించాలని చాలా కృత నిశ్చయంతో ఉన్నప్పటికి కూడా ఇన్సూరెన్సు కంపెనీలు ప్రభుత్వానికి సహకరించక పోవడంవల్ల రైతులకు పూర్తిగా ఇన్సూరెన్సు అందనటువంటి పరిస్థితి వుంది. ప్రభుత్వం ఇన్సూరెన్సు కంపెనీలతో చర్చలు జరిపి ఆ కార్యక్రమాన్ని రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పనికి ఆహారం పథకం క్రింద 31 లక్షల టన్నులు తెచ్చాము, ప్రతిపక్షం వారు చాలా విమర్శలు కూడా చేశారు. పనికి ఆహార పథకంలో రాజకీయాలు లేవు, కలెక్టర్లకు ఎవరైతే ఉత్తరాలు రాశారో వారి అందరికి పనులు మంజూరు చేశారు. ప్రతి జిల్లాలో కాంగ్రేస్, తెలుగుదేశం, అన్ని పార్టీల వారికి పనులు చేశారు. ప్రతిపక్ష నాయకులు చాలామంది మాట్లాడి తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పందికుక్కులాగా బియ్యాని తిన్నారని చాలా సందర్భంలాలో చెప్పారు. నేను చాలా బాధ పడ్డాను. ఎక్కడో ఒక దగ్గర అన్యాయం జరిగితే ఎక్కడో ఒక దగ్గర తప్పు జరిగితే అందరి శాసన సభ్యులను ఆ విధంగా తిట్టడంవల్ల బాధపడ్డాను చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రభుత్వానికి, స్పీకర్‌గారికి పత్రికల వాళ్లు కూడా ఉన్నారు వారికి కూడా తెలియపరుస్తున్నాను. ప్రతి జిల్లాలో అన్ని పార్టీల వాళ్లు పనిచేశారు. 10 పనులు తీసుకొని ర్యాండమ్‌గా చెక్ చేయండి, ఎవరైతే

తప్పుచేశారో, వాళ్లు చేసిన పనులు బాగాలేదని ఆ పార్టీని మనం బయట పెడితే వారే బాధ్యులు అవుతారని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఎప్పుడైనా సరే రాష్ట్రానికి మంచి జరిగినట్లయితే రాజకీయాలకు అతీతంగా మీరు సహకరించాలి. గతంలో కొద్దిగా కరువు వుంటే 30 లక్షల టన్నులు బియ్యం తెచ్చాము. ఈరోజు రాష్ట్రం అంతా కరువు వుంది . మనం చేస్తున్నటువంటి కార్యక్రమాలవల్ల, చేస్తున్న పరిణామాలవల్ల కేంద్ర ప్రభుత్వం కూడా మీ మాసంలో పడి ఎందుకు ఇవ్వాలని చెప్పి ఆలోచనలో పడింది. ఇప్పటి నుంచి అయినా మీరు సహకరించి అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రానికి మంచి జరగడానికి, ఈ కరువు సహాయం అందరికి అందించడానికి అందరం కలసి పనిచేద్దాము, రాష్ట్రాన్ని ఆదుకొందాము. ఎన్నికలు వచ్చినప్పుడు మీ అభిప్రాయాలు మీరు చెప్పండి, మా అభిప్రాయలు మేము చెబుతాము. ప్రజలకు ఎవరు మంచి చేయాలనికొంటే వారికి ఓట్లు వేస్తారు కాని తప్పుడు ప్రచారంలో మీరు ముందుకుపోయి రాష్ట్రాన్ని మాత్రం వెనుకబడేటట్లు చేయవద్దు అని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇప్పుడు నేను చెప్పిన విషయాలన్నీ కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. జైహింద్, జై జన్మభూమి.

శ్రీ పి.జగన్ మోహనరావు(బొబ్బిలి): అధ్యక్షా, కరువు మీద చర్చకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గతంలో మాట్లాడిన తెలుగుదేశం శాసన సభ్యులు చాలామంది కాంగ్రేస్ పార్టీకి ముందుచూపు లేదు. వీళ్ల చేసినటువంటి పనులవల్లనే ఈరోజు పర్యావరణం నాశనం అయినది. ఈ రాష్ట్రం అధోగతి పాలైనది కరువు ఈ విధంగా రావడానికి కారుకులని చెప్పి వారు నిందించడం జరిగింది. దీనిని మేము నిరద్వందంగా ఖండిస్తున్నాము. పర్యావరణం గురించి ఏమి జాగ్రత్తలు తీసుకున్నారు నా ముందే మాట్లాడిన శాసన సభ్యురాలు అన్నారు. 363 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంక్ నుంచి అప్పు తీసుకొచ్చింది కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వమే. జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా రిమోట్ సెన్సింగ్ ద్వారా దానిని గుర్తించి వరల్డ బ్యాంక్ నుంచి అప్పు తీసుకొని ప్రయత్నం చేశాము. నేను అటవి శాఖ మాత్యులుగా ఉన్నప్పుడు పూజ్యులు విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆ డబ్బు శాంక్షన్ చేయడం జరిగింది. మీరు వచ్చిన తరువాత దానిని ఖర్చు పెట్టారు. ఒక్కసారి మనస్పూర్తిగా చెప్పండి 363 కోట్ల రూపాయలు సక్రమంగా ఖర్చు పెట్టి వుంటే అనుకున్న రీతిలో ఫలితాలు లభించివుంటే ఈ నాడు ఈ దుస్థితి రాదు, ఈ పరిస్థితి రాదని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. మళ్లీ ఏ ప్రాతిపదికన 700 కోట్ల రూపాయాలు అడిగారు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం 1983లో అధికారంలోకి వచ్చింది. మా జిల్లా తీసుకుంటే వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, ఆ జిల్లా వాస్తవ్యులు ఇరిగేషన్ మంత్రిగా ఉండగా మేము అనేక ఇరిగేషన్ ప్రాజెక్ట్సు ఇవ్వడం జరిగింది. 1983 నుంచి 1989 వరకు ఒక్క ప్రాజెక్టు మీరు తెచ్చారేమో మీరెవరైనా చెబితే చెప్పండి లేదా అంటే మేము దేనికైనా సిద్దమే. ఈ జిల్లాలో 1983 నుంచి 1989 వరకు ఒక్క ప్రాజెక్టు అయినా తెచ్చారా చెప్పండి. మీరు ఫౌండేషన్‌లు వేశారు అంతే,

(అంతరాయం)

ఇంకా నిజాలు చెబుతాము.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, జగన్‌మోహన్‌రావు పెద్ద మనిషి, వెంగళరావుగారు 1975లో శంఖుస్థాపన చేశారు. దానికి 36 కోట్ల రూపాయలు మూడుసంవత్సరాలలో ఖర్చు పెట్టి 24 వేల ఎకరాలు వినియోగంలోకి తెచ్చాము. 32 వేలకోట్ల రూపాయలు వెంగళరాయసాగర్ ప్రాజెక్టుకు, ఆంధ్ర ప్రాజెక్టుకు ఖర్చు పెట్టాము. వెంగళరాయసాగర్ కాని ఆంధ్ర కాని 1975 నుంచి 1993 వరకు ఎంత ఖర్చు పెట్టారు? 1993 నుంచి 1999 వరకు ఎంత ఖర్చు పెట్టాము, మీ జిల్లా ప్రాజెక్టుల మటుకే మీరు గుండె మీద చేయివేసుకొని మీరు చెప్పండి. వెంగళరావుగారు శంఖుస్థాపన చేసిన 22 ప్రాజెక్టులలో 18 ప్రాజెక్టులు వుయి ఆర్ గివింగ్ వాటర్. మళ్లీ దాని గురించి శంఖస్థాపన రాళ్లు సమాధిరాళ్లు అయినది మీ టైములో, పూర్తి చేసింది మా టైములో మూడు, నాలుగు సంవత్సరాల క్రితం మీరు చెప్పుకుంటా పోతున్నారు. 30 సంవత్సరాల క్రితం శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టులను

పూర్తి చేసినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీదే. పొద్దాక మూడు సమాధి రాళ్లను పెట్టుకొని మూడు సంవత్సరాల క్రితం వేసిన వాటిని పట్టుకొని మాట్లాడుతున్నారు. వాటికి కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి అప్రూవల్ తెచ్చింది కూడా ఈ ప్రభుత్వమే. కేంద్ర ప్రభుత్వం నుంచి అప్రూవల్ కోసం కూడా ప్రయత్నంచేయలేదు. క్లియరెన్సు కోసం ప్రయత్నం చేయలేదు. సెంకడ్‌ఫేజ్ శ్రీరామ్‌సాగర్ ఎప్పుడు అండీ క్లియరెన్సు వచ్చింది? భీమా, పులిచింతలకు 1997 పర్మిషన్ వస్తే 1998లో మేము మొదలు పెట్టాము, అయినా అవలేదని చెబుతున్నారు. 33 ప్రాజెక్టులు 33 సంవత్సరాలు పడుకొని వుంటే మాట్లాడని కాంగ్రేస్ పార్టీకి నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడే హక్కులేదు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడేటటువంటి హక్కు కాంగ్రేస్‌కు జన్మజన్మలకు రాదని చెప్పి మీకు ఈసందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి.జగన్ మోహనరావు:అధ్యక్షా, 1989లో మళ్లీ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 12 వేల ఎకరాలకు నీరు ఇచ్చింది.
మ.3.20

ఎన్.టి.ఆర్.గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లాకు వచ్చే నీరు వదిలి నదిలోకి వెళ్లే ఏర్పాటుచేశారు తప్ప భూములలోకి ఎక్కడ వెళ్లాయి? కాలువలు ఎక్కడ త్రవ్వారు? మంత్రిగారూ, 1992-93 పంచవర్ష ప్రణాళిక ఎవరు పెట్టింది? మీరు నిజాలు తీస్తే అర్థమౌతుంది. మీ హయాంలో వచ్చింది చిత్రకూట బుడ్డవలస మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఒక్కటే. అందులో ఇప్పుడు చుక్క నీరు కూడా లేదు. రండి, మీరు ఒకసారి వచ్చి చూడండి. ప్రజలు ఏమంటున్నారో వినండి. కేవలం కాంట్రాక్టర్ కోసం, అక్కడ ఉన్న శాసనసభ్యుని టిప్పర్లు, ప్రొక్లెయినర్లు వాడుకోవటం కోసం దానిని తీసుకువచ్చారు. రూ.2 కోట్ల కేటాయింపులు ఈ ప్రాజెక్ట్‌కు జరిగితే ఆ లబ్దిపొందాలని తప్ప ప్రజలకు ఉపయోగపడే రీతిలో చేయలేదు. నాబార్డ్‌నుండి తెప్పించిన డబ్బు కోసమే చేశారు. వారి సొంత అన్నగారి అబ్బాయి, పేరు చెప్పమంటే చెబుతాను, జోన్-5 తెలంగాణా రీజియన్‌లో అపాయింట్ అయితే ఎ.పి.ఐ.ఐ.డి.సి.కి డెప్యుటేషన్ మీద తీసుకువచ్చి తరువాత ఇరిగేషన్‌లోని క్వాలిటి కంట్రోల్‌కు తీసుకువచ్చి వారి పనులు చేయించుకుని అక్రమంగా, అన్యాయంగా ఆర్జించారు. ఆ కాలువలన్నీ పాడుచేయటంవలన ఈనాడు క్రింద భూములకు నీరందటంలేదు. వెంగళరాయసాగర్ క్రింద ఉన్న ఆయకట్టు మీరు చెప్పినట్లుగా 24,700 ఎకరాలు అయినప్పటికీ 19,800 ఎకరాలకు మాత్రమే నీరందించగలుగుతున్నారు. దానికి కారణం వారు నిర్మించిన కాలువలు సరిగా లేకపోవటం, యాక్విడెక్ట్‌లు కాలిపోవటం. ఫోర్త్ రీచ్ ఆఫ్ వెంగళరాయసాగర్ కొట్టుకుపోయింది. ఇటువంటి అవినీతి కార్యక్రమాలు చేసింది అప్పుడున్న శాసనసభ్యులు. వారికి అనుకూలంగా ఈ ప్రభుత్వం పనిచేసింది. ఈరోజు కూడా వారికి అండగా నిలుస్తూ చేస్తున్న కార్యక్రమాలు చాలా ఉన్నాయి. అవి కూడా చెప్పమంటే చెబుతాను, మీకు కావాలంటే అవి కూడా చెబుతాను. వారు ఏవిధంగా చేస్తున్నారో, ఏవిధంగా కొమ్ముకాచి చేయించుకుంటున్నారో, మీ అధికారాలను ఏవిధంగా ఉపయోగించుకుంటున్నారో చెబుతాను. శాశ్వతంగా కరువుకొరకు ఏవైనా కార్యక్రమాలు చేస్తున్నారో చెప్పండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: ఇది డిబేట్ కాదు, కరువు మీద చర్చ, కరువు మీద చెప్పండి. డిబేట్ చేయవద్దు , టైమ్ లేదు, మాట్లాడవలసిన సభ్యులు చాలామంది ఉన్నారు.

శ్రీ పి. జగన్మోహనరావు: వారు చాలా ఘనంగా చెప్పారు, చాలా ప్రాజెక్ట్‌లు తెచ్చామని చెప్పారు. తెచ్చినా లాభం ఏమిటి? అవి సక్రమంగా ఉన్నాయా? ఇంప్లిమెంటేషన్ బాగుండాలని మా శాసనసభ్యులు చెప్పారు. సక్రమంగా వినియోగించాలనేదే మా అభ్యర్థన. గత కొన్ని సంవత్సరాలుగా విజయనగరం జిల్లాల్లో ప్రతి మండలంలో ప్రతి సంవత్సరం కరువు వస్తూనే ఉన్నది. ఒక్క

శాశ్వత కరువు నివారణ పథకం కూడా ఇక్కడ చేపట్టలేదు. మొన్న జరిగిన ఎన్నికల్లో తప్ప 1983 నుండి తెలుగుదేశంపార్టీకి ఉత్తరాంధ్ర ఎంతో సపోర్ట్ ఇచ్చింది. కాని ఉత్తరాంధ్రను పూర్తిగా నెగ్లెక్ట్ చేశారు. ఇది కాదంటారా? ఇది వాస్తవం కాదా?

తోటపల్లి బ్యారేజ్ నిర్మించి 98 సంవత్సరాలు అయిపోయింది. ఏదో ఒక రోజు అది కొట్టుకుపోతుంది. దీనికి సంబంధించి ఈనాటికి కూడా ఒక్క ప్రపోజల్ కూడా లేదు. పెద్ద వరద వస్తే ఈ బ్యారేజ్ కొట్టుకుపోతుంది. ఇది 60,000 ఎకరాలకు నీరందిస్తోంది. మీ అంచనాల ప్రకారం జపాన్‌ను దీనికొరకు డబ్బు అడిగారు, వారు సంసిద్ధతను వ్యక్తంచేశారు. అది మీకు వస్తుందా? మీరు ప్రణాళికాబద్ధంగా చెప్పండి. ఈ సంవత్సరంలో ఈ పనిని ఇన్‌వెస్టిగేట్ చేస్తామని, ఈ సంవత్సరంలో ఈ పని పూర్తిచేస్తామనే మాట మీరు చెప్పండి. మాటలు చెబుతున్నారు తప్ప పనులు చేయటంలేదు, కేటాయింపులు అంతకంటే లేవు. తోటపల్లి సర్కిల్ ఒకటి క్రియేట్ చేశారు, స్టాఫ్‌ను ఇవ్వలేదు. శాశ్వత కరువు నివారణ కొరకు మీరు చేస్తున్న పనులు ఏవి? ఈ బ్యారేజ్ కొట్టుకుపోతే అక్కడి రైతుల పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఆలోచించండి. దీని కాస్ట్ బెనిఫిట్ రేషియో మోర్ దేన్ 2 . ఈవిధంగా ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్‌కు లేదు. అది కూడా మీరు పరిగణనలోకి తీసుకోవాలి. రేపు ఆ ప్రాజెక్ట్ వస్తే 2 లక్షల ఎకరాలకు పైబడిన భూములకు నీరందుతుంది. నిత్యం కరువుతో కొట్టుమిట్టాడుతున్న రెండు జిల్లాలకు సంబంధించిన మండలాల్లో ప్రజలకు ఉపాధి దొరుకుతుంది. దానిగురించి ఆలోచనచేయాలి.

పెద్దగడ్డగురించి తెర్లాం శాసనసభ్యులు డి.డి.ఆర్.సి.లో అనేకసార్లు చెప్పారు. పెద్దగడ్డద్వారా 6,000 ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంది కాబట్టి దీనిని ఎక్స్‌టెండ్ చేయమని చెప్పారు. ఇప్పుడు నాయుడువలసవరకు వస్తుంది, బాడంగి మండలం వరకు రావాలని అడిగితే దానికి ఒక్క మాట కూడా సమాధానం లేదు. దీనిగురించ కాస్త శ్రద్ధ తీసుకోమని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. నిత్యం కరువుతో ఉండే మండలం ఇది. దీనికి సంబంధించిన కార్యక్రమం పూర్తిచేయాలి. అదేవిధంగా మంగళగడ్డ పనులు 10 సంవత్సరాల క్రితం ప్రారంభించారు. ఎన్నిసార్లు ఎంతమంది శాసనసభ్యులు అడిగినప్పటికీ పూర్తిచేయలేదు. దానిపై చర్య తీసుకోవటంలేదు. మా జిల్లా అంతా కొండలతో నిండి ఉంది, సెలయేర్లు అనేకం ఉన్నాయి, నదులు నిత్యం పారుతుంటాయి. వాటికి చెక్‌డ్యామ్స్ , డైవర్షన్ కెనాల్స్ అడుగుతుంటే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. మా జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ సుమారు 202 ఉన్నాయి. మా పార్వతీపురం డివిజన్‌లోనే 54,750 ఎకరాల ఎస్యూర్డ్ ఇరిగేషన్ ఉండగా వాటిలో కేవలం 24,640 ఎకరాలకు మాత్రమే నీరందించే కార్యక్రమాలు చేపట్టారు తప్పించి మిగిలినవాటిగురించి శ్రద్ధ తీసుకోవటంలేదు. ఇంకా చెప్పాలంటే ఒట్టివాగు క్రింద 17,364 ఎకరాలకు నీరందించవలసి ఉండగా 14,799 ఎకరాలకు, సీతారాం ఆనకట్ట క్రింద 3,753 ఎకరాలకు నీరందించవలసి ఉండగా3,3000 ఎకరాలకు, వేగావతి క్రింద 2,664 ఎకరాలకు నీరందించవలసి ఉండగా 2,132 ఎకరాలకు మాత్రమే నీరందిస్తున్నారు. ఈవిధంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అసలు కరువుగురించి ఏమాత్రం పట్టించుకోవటం లేదు. ఎలక్ట్రిసిటి విషయానికొస్తే అక్కడ ఉన్న నదులనుండి అనేక ఫిల్టర్ పాయింట్స్ ఉన్నాయి. కరెంట్ ఏకధాటిగా 9 గంటలు ఇవ్వమని అనేకసార్లు రిప్రజెంటేషన్ ఇచ్చినప్పటికీ 2 స్పెల్స్ , 3 స్పెల్స్‌లో ఇవ్వటంవలన పంటంతా నాశనం అయిపోయింది. దానికి బాధ్యులు ఎవరు? దానిగురించి ఈ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుంది?

పశుగ్రాసం విషయంలో మీకు నిజంగా చిత్తశుద్ధి ఉందా? విశాఖ డెయిరీవారిని పిలిచి కలెక్టర్‌గారిముందు మేము చెప్పాము. గ్రోత్ సెంటర్స్‌లో 1500 ఎకరాలు ఎక్వైర్ చేశారు. దాని రేటు ఎక్కువ ఉంది కాబట్టి ఎవరూ ముందుకువచ్చి అక్కడ ఇండస్ట్రీస్ పెట్టటంలేదు. ఆ స్థలం ఖాళీగా ఉంది కాబట్టి విశాఖ డెయిరీనుండైనా లేక ప్రభుత్వంనుండైనా నిదులు సమకూర్చి పశుగ్రాసం తెచ్చి పెంచండి, దానిని జిల్లాకు సప్లై చేయండంటే దానిపై ఎటువంటి చర్యా లేదు. 200 ఎకరాల ఎన్.ఎస్.ఎల్.కి సంబంధించిన భూమి కూడా ఖాళీగా ఉంది. దానిగురించి అడిగినా చర్య తీసుకోలేదు. ఇప్పటికీ త్రాగునీరు లేని మండలాలు చాలా ఉన్నాయి. వాటిగురించి ఒక్క మాట కూడా చెప్పటంలేదు. ఎంతసేపు మా నాయకురాలి మీద దుమ్మెత్తిపోయటం తప్ప మీరు చేస్తున్నది ఏమిటి? మీరు తెచ్చిన బియ్యాన్ని సక్రమంగా పంచండి అన్నాము. ప్రజలు ఈనాడు మావైపు చూస్తున్నారు.

సమర్థవంతమైన ప్రతిపక్షం ఇక్కడ ఉన్నది, సమర్థులైన ప్రతిపక్ష నాయకులు ఇక్కడ ఉన్నారు. తప్పకుండా మాకు న్యాయం చేస్తారని వారు ఎదురుచూస్తున్నారు. మేమేదైనా అడిగితే రాజకీయం చేస్తున్నామని, వద్దన్నామని అంటున్నారు. కేంద్రం నుండి బియ్యం తీసుకురండి . తప్పకుండా మేమూ సహకరిస్తాము, మీతోపాటు మేము కూడా వస్తామని, ఇప్పుడు ఇస్తున్న బియ్యం కంటే ఎక్కువ బియ్యం తీసుకువద్దామని మేము చెబుతున్నాము. కేంద్రం ఇచ్చిన బియ్యాన్ని ప్రక్కదోవ పట్టించి మీరు చేస్తున్న కంటితుడుపు సహాయక చర్యలను ప్రజలు ఎవరు కూడా హర్షించరు. చాలామంది పొట్టచేత పట్టుకుని వలసవెళుతున్నారు. దానిగురించి నిర్మాణాత్మకమైన ఆలోచన చేయండి, మమ్మల్ని కూడా ఇన్‌వాల్వ్ చేయండి. తప్పకుండా సలహాలు ఇస్తాము. శాశ్వత కరువు నివారణ చర్యలకు తప్పకుండా సహకరిస్తామని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి(నందికొట్కూరు): అధ్యక్షా, ఈనాడు మనం కరువుకాష్టంలో ఉన్నటువంటి పరిస్థితులనుగురించి చర్చించుకుంటున్నాము. దీంట్లో మనం గమనించవలసిన చాలా ముఖ్యమైన విషయం ఉన్నది. కరువుకు, క్షామానికి మధ్య ఉన్న తేడాను మనం గమనించాలి. ఈ సంవత్సరం లేదా గత సంవత్సరం ఉన్న వర్షాభా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కరువు ఉందని మనం నిర్ణయం తీసుకుంటాము. ప్రభుత్వం కూడా కొంతవరకు సహాయం అందచేస్తుంది. క్షామానికి గురైన ప్రాంతాలు కూడా ఈ రాష్ట్రంలో ఉన్నాయి. వాటిలో రాయలసీమ జిల్లాలు , మహబూబ్‌నగర్‌వంటి తెలంగాణా జిల్లాలు ముఖ్యమైనవి. 5, 6 సంవత్సరాలనుండి ఇక్కడ కరువు పరిస్థితులు ఉండటంవల్ల ఈ ప్రాంతాలను క్షామపీడిత ప్రాంతాలుగా గుర్తించవలసిన అవసరమున్నది. ఈనాడు దాదాపు 800 పైచిలుకు మండలాలను మనం కరువు మండలాలుగా డిక్లేర్ చేసుకున్నాము. ఈనాడు ఆ ప్రాంతాల్లో రిలీఫ్ ఇస్తున్నాము.

మ.3.30

అధ్యక్షా, కొన్ని జిల్లాలలో క్షామ పరిస్థితులుండగా మరికొన్ని జిల్లాలలోకరవు పరిస్థితులున్నాయి. కాని అన్నిటిని ఒకేవిధమైన కరువు ప్రాంతాలుగా గుర్తించి రిలీఫ్ ఇవ్వడంలో అర్థం లేదని దానివల్ల సరియైన న్యాయం జరగడం లేదని నా అభిప్రాయం . క్షామ ప్రాంతాలకు భారీయెత్తున రిలీఫ్ ఇవ్వవలసిన అవసరముంది. ముఖ్యంగా ఇటువంటి పరిస్థితుల్లో ఈ ప్రాంతాలలో రిలీఫ్ అందించ వలసిన అంశాలు రెండుంటాయి. దీనిలో ఆర్థికపరమైన అంశం ఒకటి కాగా మరొకటి సాంఘికపరమైన అంశం . ఈ పరిస్థితుల్లో ఫుడ్ స్కేర్సిటీ, డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్, మైగ్రేషన్, అనెంప్లాయ్‌మెంట్,డిసీజెస్, పవర్ జనరేషన్ లేకపోవడం వల్ల రిజర్వాయర్లలో నీరు లేకపోవడం, పైర్లు ఎండిపోవడం మొదలైనవి ఆర్థికపరమైన అంశాలు కాగా సోషల్ ప్రాబ్లమ్స్ ఏమిటంటే మేము ముఖ్యంగా మా రాయలసీమప్రాంతంలో చూస్తున్నది. ముఖ్యంగా ఇటువంటి పరిస్థితుల్లో సోషల్ బిహేవియర్‌లో కూడా మార్పులు వచ్చి లాఅండ్ ఆర్డర్ ప్రాబ్లమ్స్ కూడా తలెత్తే అవకాశాలున్నాయి. గ్రామాల్లో పేదరికం వల్ల ప్రాస్టిట్యూషన్, దొంగతనాలు, దోపిడీలు జరిగే పరిస్థితి వుంటుంది. అందువలన ఈ రెండు అంశాలను దృష్టిలో పెట్టుకుని క్షామ ప్రాంతాలను, కరవు ప్రాంతాలను టాకిల్ చేయవలసివుంటుంది. ఈ కరవు అనేది మన దేశానికి కాని మన రాష్ట్రానికి కాని కొత్త కాదు. ఇది ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు. మనము ఇదే సభలో దాదాపు ప్రతి సీజన్‌లో కూడా దీని గురించి చర్చిస్తూనేవున్నాము. కాని కొత్త విషయాలు కాని కొత్త సజెషన్స్ కాని ఎప్పుడూవచ్చినట్లు నాకు కనపడ లేదు. ఇంత ఇంపార్టెంట్ సబ్జెక్ట్‌పై డిస్కస్‌చేస్తున్నప్పుడు దానిని అందరూ రాజకీయంగా ఉపయోగించుకోవడం తప్ప మరొకటి జరగడం లేదు. ఇంతకు ముందు మాట్లాడిన గౌ.సభ్యులు పురుషోత్తమ రెడ్డి కారు కొన్ని విషయాలు కథల రూపంలో చెప్పారు. నేను కూడా ఒక కథ చెప్పడానికి అధ్యక్షుల వారు అనుమతించాలని కోరుతున్నాను. ఎందుకంటే నేను రాయలసీమ నుండి వచ్చినవాణ్ణి. ముఖ్యంగా మా రాయలసీమ ప్రాంతం ఎక్కువగా క్షామానికి గురయ్యే ప్రాంతం కాబట్టి నాకు ఈ విషయం గురించి మాట్లాడడానికి కాస్త ఎక్కువ టైమ్ ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, కొన్ని కొత్త సజెషన్స్ ఇవ్వడానికి నాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఈనాడు జరిగిన చర్చలో కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, తమ వ్యక్తి గత విషయాల గురించి మాట్లాడారు. కొంతమంది ప్రాజెక్టుల విషయం వరకు వెళ్లారు. మరికొంత మంది ఎంఎల్‌ఏల హౌస్ సైట్స్

గురించి మాట్లాడారు. ఈవిధంగా సబ్జెక్ట్ డీవియేట్ అయి ఒకరిపై ఒకరు బురద జల్లుకునే ప్రయత్నం చేశారు తప్ప కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఎవరూ ఇవ్వలేదు. ఈ సందర్భంగా నేను కూడా ఒక కథ చెప్పదలుచుకున్నాను. రాజకీయంగా బద్ధశత్రువులైన ఇద్దరు వ్యక్తులు మార్నింగ్ వాక్‌కు బయలుదేరారు. ఒకాయన తన పెంపుడు కుక్కతో వెళుతున్నాడు. ఇంకొకాయన ఆయనను చూసి ఏంటి? ఈరోజు కుక్కతో వాకింగ్‌కు వచ్చావని అన్నాడు. ఇంకొక వ్యక్తి ఏమిటి నాతో మాట్లాడని వ్యక్తి ఈరోజు నాతో మాట్లాడుతున్నాడని ఆశ్చర్యపోయి అతనితో ఎన్నడూ మాట్లాడని వాడివి ఈరోజు నాతో మాట్లాడుతూ నాతో ఘర్షణకు దిగుతున్నావు జాగ్రత్త అన్నాడు. అవతలి వ్యక్తి నేను నీతో మాట్లాడలేదు. నీ కుక్క తో మాట్లాడాను. అన్నాడు. కాబట్టి ఈ కరువుపై మాట్లాడేటపుడు ఎవరూ కూడా నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వలేదు. ఇంతకుముందు కూడా 1976-78లో ఒక గ్రేట్ ఫెమిన్ వచ్చింది. అప్పుడెంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. అప్పుడు సర్వజనిక్ సభ వారు చేసిన సేవలు ఎవ్వరూ మరచిపోకూడదు. జస్టిస్ రణడే ఆధ్వర్యంలో అప్పుడు వారు చేసిన సేవలు గాని సజెషన్స్ గాని ఎంతో ముఖ్యమైనవి. దానికి అందరూ చేతులెత్తి నమస్కారం చేయాలి. అటువంటి దే ఈ మధ్యన ఒక సంఘటన జరిగింది. అదేమంటే గంగా-కావేరీలను లింకప్ చేయమని సుప్రీంకోర్టు యూనియన్ గవర్నమెంటుకు ఒక డైరెక్షన్ ఇచ్చింది. అందుకు కాను మనం సుప్రీం కోర్టుకు సెల్యూట్ చేయాలి. ఈ విషయం మన దేశం యొక్క ముఖ చిత్రం మారడానికి తోడ్పడుతుంది. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ వాళ్లు పనికి ఆహారపథకంలో అవకతవకలు జరిగాయని చెప్పారు. ఎక్కడో కొన్ని చోట్ల జరిగిన అవకతకలు జరిగాయని అన్ని చోట్లా జరుగుతున్నాయని చెప్పి అంతమాత్రాన్న మొత్తం అన్ని చోట్లా జరిగాయనిఫిర్యాదులు చేసి ఆ పథకాన్ని అమలు కాకుండా అడ్డుకోవడం ఎంతమాత్రం సమంజసం కాదు. అవినీతి విషయంలో చైనా లాంటి దేశాల్లో ఎంత స్ట్రిక్ట్‌గా వుంటారో అందరికీ తెలిసిందే. అక్కడ అవినీతి చేసిన వారి తల తరిగే పరిస్థితి వుంది. అవినీతిపరులను ఫైరింగ్ స్క్వాడ్స్ ముందు పెట్టి కాల్చివేసే పరిస్థితి వున్నా అక్కడ ఇంకా కరప్షన్ వున్న విషయం మనం గుర్తించవలసివుందని మీదృష్టికి తీసుకువస్తున్నాను. స్వాతంత్ర్యానంతరం 1972-73లో మన దేశంలో బ్రహ్మాండమైన కరవు ఏర్పడింది. అప్పుడు తిండిగింజలు కూడా దొరకక ప్రజలు దోపిడీలకు, దొంగతనాలకు పాల్పడడం వల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ కూడా వచ్చింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. దానిని గ్రేట్ స్కేర్సిటీ ఇయర్‌గా చెప్పుకున్నారు. అప్పుడు రిలీఫ్ వర్క్స్ కొరకు రు.192 కోట్ల రూపాయలన కేటాయించారు. అప్పుడు చేపట్టిన రిలీఫ్ మెజర్స్ విషయంలో కూడా కొన్ని అవకతవకలు జరిగినట్లు ఫైండింగ్స్ వున్నాయి. నేను వాటిని చదువుతాను. Indian Economy - Recent Trends and Prospects Commerce Research Bureau, Bombay.వారు ఈవిధంగా తమ ఫైండింగ్స్ రాశారు." One just does not know how much of this amount has reached the drought effected people. In fact, what was done to bring relief to the drought stricken people was awfully inadequate. " ఇది ఆనాడు కాంగ్రెస్ పార్టీ కరువు సహాయక చర్యల కోసం ఏర్పాటు చేసిన రిలీఫ్ ఫండ్ అసలు ప్రజలకు సరిగా అందలేదని, సరిగా ఉపయోగపడలేదని ఆరోజు ఒకఫైండింగ్ కూడా వచ్చింది. అధ్యక్షా, నేను విమర్శించడం కోసం దీనిని చెప్పడం లేదు. కేవలం కొన్ని చోట్ల జరిగిన అవకతవకల వల్ల అన్ని చోట్లా ఈ పనులు నిలిచిపోవడంతో నా నియోజకవర్గంల్లో కేవలం పది శాతంపనులకు మాత్రమే కూలీలకుబియ్యం సరఫరా చేయడం జరిగింది. బియ్యం సరఫరా ఆగిపోయినందువల్ల ఇంకా 90 శాతం పనులకు సంబంధించిన బియ్యం కూలీలకు అందవలసివుంది. ఇటువంటి పరిస్థితులేర్పడడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని తెలియజేస్తున్నాను.

మ. 3.40

కరువు పరిస్థితుల్లో మనం ఎదుర్కొనే సమస్య ముఖ్యంగా ప్రైస్ రైజ్. కరువు వచ్చినపుడు నిత్యావసర వస్తువులతోబాటు అన్నింటి ధరలు పెరుగుతాయి. దీని వల్ల పేదవాళ్లు అఫెక్ట్ అవుతారు. గ్రామీణ ప్రాంతాలలో దారుణమైన పరిస్థితులు ఏర్పడుతాయి. సంవత్సరానికి 365 రోజులుంటే, బాగా అభివృద్ధి చెందిన పంజాబు వంటి ప్రాంతాలలో కూడా అగ్రికల్చర్ సెక్టారులో కేవలం 80 రోజులు మాత్రమే పని దినాలు దొరుకుతున్నాయంటే, నిత్యమూ కరువు, క్షామానికి గురయ్యే మాలాంటి ప్రాంతాలలో ఇక పరిస్థితులు ఏవిధంగా వుంటాయో ఊహించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. డ్రౌట్‌ను, ఫెమైన్ కండిషన్స్‌ను మనం

ఎదుర్కోవాలంటే ఆస్ట్రేలియన్ మోడల్ మనం అనుసరించవలసిన అవసరం వుంది. ఇంతకు ముందు సభ్యులు ఫాడర్ స్కేర్సిటీ గురించి మాట్లాడారు. ఫాడర్‌ను సబ్సిడీ రేట్లకు సరఫరా చేసే పాత పద్ధతి మన దగ్గర వుంది. ఈరోజు డెయిరీ గాని, లైవ్‌స్టాక్‌గాని సర్వైవ్ కావాలంటే కొత్త పద్ధతిన మనం ఫీడ్‌ను సప్లై చేయవలసిన అవసరం వుంది. మొక్కజొన్న లేదా ఇతర కాంబినేషన్స్‌తో గల ఫీడ్‌ను సబ్సిడీతో సప్లై చేయాలి. మనం ఏవిధంగానైతే రైస్, గోధుమలను ప్రొక్యూర్ చేసుకుని గోదాముల్లో స్టాక్ చేసుకుంటామో, అదే విధంగా ఆస్ట్రేలియాలో క్యాటిల్ ఫీడ్, ఫాడర్‌ను బఫర్‌స్టాక్స్‌లో పెట్టి ఇటువంటి కరువు పరిస్థితులు ఏర్పడినపుడు రిలీజ్ చేస్తారు. ఈ పద్ధతి గురించి మనం ఒక సారి ఆలోచించవలసినఅవసరం వుంది. మనం ఏమి చేసినా షార్ట్‌రన్‌లో కాకుండా లాంగ్ రన్‌లో ఉపయోగపడేలా ఒక ఫండ్ అన్నది తయారు చేసుకుని చర్యలు తీసుకుంటే ప్రయోజనం వుంటుంది. ఏదో ఇపుడు కొన్ని ప్రాంతాలలో కరువు వచ్చింది కదా అని టెంపొరరీ మెజర్స్ తీసుకుంటే భవిష్యత్తులో దాన్ని సమర్థవంతంగా ఎదుర్కోలేమని మనవి చేస్తున్నాను. లాంగ్‌రన్ ప్లాన్ వుండాలి.

కరువు వచ్చినపుడు మండలాలను కాదు చూడాల్సింది. రాష్ట్రంలో ఈ ఫెమైన్ వల్ల, డ్రౌట్ వల్ల అఫెక్ట్ అయిన కుటుంబాలు ఎన్నో గుర్తించవలసిన అవసరం వుంది. ఈ ఎక్సర్‌సైజ్ రెగ్యులర్‌గా, కంటిన్యుయస్‌గా జరగాలి. ఎన్ని కుటుంబాలు వాస్తవంగా కరువు వల్ల అఫెక్ట్ అయ్యాయి, మనం ఎన్ని కుటుంబాలకు సహాయం అందించాలన్నదే చూడాలి గాని మండలాలు కాదు. మనం ఏవైతే పనులు చేపడుతామో, వాటిల్లో మిషన్స్‌ను ఉపయోగించడం బ్యాన్ చేయవలసిన అవసరం వుంది. ఇటువంటి కరువు పరిస్థితుల్లో కేంద్రమే కాకుండా అంతర్జాతీయ సంస్థలు కూడా మన రెస్క్యూకు రావలసిన అవసరం వుంది. అంతర్జాతీయ సంస్థల నుండి కూడా ఫండ్స్‌ను మోబలైజ్ చేయవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు, వారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకొస్తున్నాను. రాయలసీమలో చాలా ఇరిగేషన్ ప్రాజెక్టులున్నాయి. దాదాపుగా ఈ ప్రాజెక్టులన్నీ కూడా శ్రీశైలం రిజర్వాయర్‌ను బేస్ చేసుకుని అక్కడి నుంచే నీరు తీసుకునే పరిస్థితులున్నాయి. తెలుగుగంగ, కెసి కెనాలు, ఎస్ఆర్‌బిసి అదే విధంగా భవిష్యత్తులో రాబోయే హంద్రీ-నీవా, గాలేరు-నగరి మొదలైన ప్రాజెక్టుల కెనాల్స్ అన్నింటికీ నీరు వెళ్లాలంటే శ్రీశైలం రిజర్వాయర్‌లో 854 లెవెల్‌ను తప్పకుండా మెయిన్‌టెయిన్ చేయాలి, అలా రెగ్యులర్‌గా మెయిన్‌టెయిన్ చేస్తేనే రాయలసీమలోని ప్రాజెక్టులకు నీరు చేరుతుంది. అంతకంటె తక్కువ లెవెల్ వుంటే నీళ్లు పోయే పరిస్థితులు లేవు. నాగార్జున సాగర్‌లో పవర్ జనరేషన్ కు నీటిని సప్లై చేస్తూనే, ఆ లెవెల్‌ను మెయిన్‌టెయిన్ చేస్తే రాయలసీమలో కొంతవరకు కరువు తగ్గుతుంది. మనం రెయిన్‌ఫాల్‌ను మెజర్ చేస్తున్నాం, ఎప్పుడో ఒకసారి కుంభవృష్టి వస్తుంది. అప్పుడు రన్ ఆఫ్‌లో వాటర్ అంతా కూడా సముద్రంలో కలిసిపోతోంది. ఆ రెయిన్‌ఫాల్‌నే పరిగణలోకి తీసుకుంటున్నారు. అలా గాకుండా పంటలకు అవసరమైన స్టేజీలో పడిన రెయిన్‌ఫాల్‌నే పరిగణలోకి తీసుకుని ఎంత వర్షపాతం పడిందో నమోదు చేయాలే తప్ప కుంభవృష్టి పడినపుడు రికార్డు స్థాయిలో రెయిన్‌ఫాల్ రికార్డు అయింది, కరువు తగ్గిందని పేర్కొనే పరిస్థితి వుండకూడదు.

పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన వెలుగు ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేస్తోంది. కరువు పనులకు సంబంధించి బియ్యాన్ని అన్ని జిల్లాలకు సమానంగా పంచుతున్నాం . ముందు కరువు దారుణంగా వున్న జిల్లాల్లోని కుటుంబాలు బెనిఫిట్ పొందిన తర్వాత వేరే ఇతర జిల్లాలను సెలెక్ట్ చేసుకుని వారికి ఇవ్వాలి గాని అన్నింటికీ ఒకేలా పంచే పరిస్థితి వుండకూడదు. ఈరోజు గ్రామాలలో మనం ఒక విషయాన్ని గమనించాలి. వర్కింగ్ జనాభా ఎంత వుంది, పనులు చేస్తూ ఎంతమంది బతుకుతున్నారు, పనులు చేయలేనటువంటి ముసలివాళ్లు చిన్నపిల్లలు ఎంతమంది వున్నారో లెక్కలు తీసుకోవాలి. పనులు చేసే వారికి పనులు కల్పించడం, పనులు చేయలేని పరిస్థితుల్లో వున్న ముసలి వాళ్లు, బాలికలు, చిన్నపిల్లలు, విడోస్ మొదలైన వారందరికీ కూడా డబ్బు రూపేనా సహాయం చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే వాళ్లు పనులు చేయలేరు గనుక. ఒక్కొక్క నియోజకవర్గంలో దాదాపు రెండువేల వరకు ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ పర్సన్స్ వున్నారనే విషయాన్ని మనం గమనించాలి. పని

కల్పించినా వారు చేసే పరిస్థితుల్లో లేరు. కావున వీరందరినీ ఈ కరువు పరిస్థితుల్లో ప్రత్యేకంగా ఆదుకోవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నా ను. ప్రైస్‌రైజ్‌ను అధిగమించడానికి మనం ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలి.

మన ముఖ్యమంత్రిగారు ఈరోజు ఒక నేషనల్ డిబేట్‌కు అంకురార్పణ చేశారు. గంగా-కావేరీ అనుసంధానం గురించి ఎప్పటి నుంచో మాట్లాడుతున్నాం . మన ముఖ్యమంత్రిగారు స్టార్ట్ చేసిన విషయంపై సెంట్రల్‌లో, అదే విధంగా అన్ని రాష్ట్రాలలో డిబేట్ మొదలైంది. గంగా-కావేరీ నదులను లింకప్ చేయాలని కేంద్రానికి సుప్రీం కోర్టు కూడా ఒక డైరెక్షన్ ఇచ్చింది. ఈ రెండు నదులను లింకప్ చేసే ఈ దేశ ముఖ చిత్రమే మారిపోతుంది. ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క రిసోర్స్ వుంటుంది. సౌదరేబియాకు పెట్రోలియం ప్రధాన రిసోర్స్, జర్మనీకి ఐరన్ ఓర్, కోల్ రిసోర్సెస్ వున్నాయి. కాని ఈ దేశానికే నదులే ముఖ్య వనరులుగా వున్నాయి. రివర్ వాటరే ఈ దేశానికి ఒక శ్రీరామరక్ష . ఈ దేశ ముఖ చిత్రాన్ని మార్చడానికి, మన ప్రాంతాలు సస్యశ్యామలంగా వుండాలంటే, ఒక పంటకు బదులు మూడు పంటలు పండించడానికి, ఒక ఎకరంలో నాలుగుసార్లు పంటలు వేసుకోవడానికి పది సంవత్సరాలలో ఈ గంగా-కావేరీ నదులను లింకప్ చేసే బృహత్ కార్యాన్ని పూర్తి చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఒక డైరెక్షన్ ఇచ్చింది. దేశహితం కోసం ఎంతో మంచి డైరెక్షన్ ఇచ్చిన సుప్రీంకోర్టుకు ఈ దేశ ప్రజల తరుపున, క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ ప్రజల తరపున శెల్యూట్ చేస్తూ ముగిస్తున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డి: స్పీకర్ సార్, ఈ దినం మీరు ఆంధ్రజ్యోతి పేపర్‌ను చూసే వుంటారు. పేపర్లలో వున్న అన్ని విషయాలను చదవను గాని న్యూస్ ఐటెమ్స్‌లో వున్న కొన్ని మచ్చుతునకలను మాత్రమే చదివి వినిపిస్తాను.

**'' తల్లి చనిపోయింది .... తనయులు 'తాకట్టు' పడ్డారు**
**బతకాలంటే ఊరు విడిచిపెట్టాల్సిందే-వలసవెళ్లిన ఉపసర్పంచ్**
**తెలుగుదేశం ఉపసర్పంచ్ బాలకిష్టమ్మ చంద్రబాబు సొంత జిల్లాలోని కుప్పంకు కూలీకి వెళ్లిన విషాదం**
**పురుషోత్తం మరణించాడు – అతని భార్య లింగమ్మ కూడా ఆకలి చావు చస్తుందేమో . ఆమెకు తినడానికి పిడికెడు మెతుకులు లేవు.**
**కంప చెట్లల్లో ఆకలి చావుకు సిద్ధమైన నిలువెత్తు బతుకులు''**

ఒక జిల్లా గురించి ఈవిధంగా వ్రాశారు. కాని ఈ దినం రాష్ట్రమంతా కూడా చాలా చోట్ల మెట్ట ప్రాంతాలలో ఇదే పరిస్థితి వుంది.
మ. 3.50

మనం ఒక్కమారు ఆలోచన చేయాలి, కరవు గత నాలుగైదు సంవత్సరాలుగా ఉంది, అయితే ఈ సంవత్సరం కరవు తీవ్రత మరీ ఎక్కువగా ఉంది. అటువంటి పరిస్థితులలో రైతులకుగాని, వ్యవసాయ కూలీలకుగాని పనులు లేకపోవడం, పశువులకు మేత లేకపోవడం, మంచి నీటి కొరత – ఇవన్నీ కరవు వల్ల వచ్చిన సమస్యలు. దీనికి ఒకరు బాధ్యులని నేను చెప్పను. కాకపోతే ఆపదలో వున్న వ్యక్తిని ఆదులోవాలి. నేను అన్ని సమస్యల జోలికి పోను, కాని ఈరోజున ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలోని రైతులు వ్యవసాయం వదలివేయలవసిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ఒక వైపున కరవు, మరొక వైపున పన్ను పోటు. పన్ను పోటు ఎంత వుందో ఈనాడు మిత్రులు గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. అందరూ శ్రీ వైష్ణవులే కాని బుట్టలోని రొయ్యలు మాయమైనట్టుగా వుంది ఇది. 31 లక్షల టన్నుల బియ్యం మన రాష్ట్రానికి వస్తే రైతు కూలీలు వలస పోవలసిన అవసరం ఏమి వచ్చింది. ఈ విషయం అందరూ ఆలోచన చేయవలసిన అవసరం ఉంది కదా? కేవలం ప్రొక్లెయినర్లతో కార్యక్రమాలు జరిగాయేమో గాని పేదరికాన్ని అనుభవిస్తున్న కూలీలకు పనులు దొరికి వున్నట్లయితే ఈ రకమైన వార్తలు పత్రికలలో వచ్చివుండేవి కాదుకదా అధ్యక్షా? ....

(అంతరాయం)

గత రెండు సంవత్సరాలలో కరవు మీద మూడు సార్లు చర్చ జరిపాం . చర్చ జరిగినప్పుడల్లా నోట్ ఇస్తున్నది ప్రభుత్వం . ప్రభుత్వం ఈనాడు ఇచ్చిన నోట్‌ను ఒకమారు పరిశీలించండి. అందులో డెఫిసిట్ రెయిన్ ఫాల్ గురించిగానీ, సోన్ ఏరియా గురించిగానీ, రిజర్వాయర్స్ లెవల్స్‌గురించి గానీ ఇచ్చిన వివరాల గురించి చూసినట్లయితే బ్రహ్మాండంగా ఉంది, అందులో ప్రభుత్వాన్ని తప్పు పట్టవలసిన అవసరమే కనిపించడంలేదు. ఇక మిగతా విషయాల జోలికి పోతే ఈ నోట్‌ను ఎంత తరచి తరచి చూసినా, భూతద్దం పెట్టి వెతికినా ఎక్కువ భాగం కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడిగిన విషయాలే కనిపిస్తున్నాయి తప్ప ఖర్చు పెట్టింది ఎక్కడో ఒక మూలన దాగినట్టు కనపడుతోంది. ఈ ప్రభుత్వం కేంద్రాన్ని అడిగింది చూస్తే ఎంత బ్రహ్మాండంగా వుంది అబ్బా అనిపిస్తోంది. దీనిని బట్టి చూస్తే రాష్ట్రం బాగు పడుతుంది, కరవు బారినుంచి ప్రజలు బయటపడతారు, ఏమీ ఇబ్బంది వుండదేమో అనుకొన్నాను. కాని కరవు సహాయ నిధుల నుంచి ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టింది చూసినట్లయితే పంచ పాండవులు మంచం కోళ్లలా ముగ్గురు వున్నారని చెప్పి రెండు వేళ్లు చూపించి ఏమీ అర్థం కాక బోర్డు మీద ఒకటి అని వ్రాసి ఎంత మంది వున్నారో తెలియకుండా కడకు దానిని కూడా తుడిచివేసినట్టు వుంది పరిస్థితి. నోట్‌లో వుండే విషయాలే చెపుతున్నాను, మీరు బాధపడవలసిన అవసరం లేదు. కరవు మండలాల ప్రకటన విషయానికివస్తే ఈ నోట్ తయారుచేసిన వ్యక్తి ఎవరో నాకు తెలియదు, ప్రభుత్వం తయారుచేసిందేమో నాకు తెలియదు కాని ముఖ్యమంత్రిగారు పెట్టిన పర్‌ఫార్మెన్స్ ఇండికేటర్స్ చూస్తే ఎ ప్లస్ ఇవ్వాలో జడ్ ప్లస్ ఇవ్వాలో నాకు అర్థం కావడంలేదు. జులై నాటికి 836 మండలాలు కరవుకు గురయ్యాయని 1.8.2002 నాడు ప్రకటించారు. మళ్లీ 8.10.2002 న అంటే అక్టోబరు నెలలో 925 మండలాలు కరవుకు గురి అయ్యాయన్నారు, అంటే మొదట ప్రకటించిన మండలాలు కాక మరో 89 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. దీనినిబట్టి చూస్తే ఈ మండలాలలో రెయిన్ ఫాల్ బాగా వుండి తరువాత తగ్గిపోయిందన్న మాట. కరవు మండలాలలను ప్రకటించిన తరువాత మరో మూడు మాసాలలోనే మరో 89 మండలాలు కరవుకు గురి అయ్యాయని ప్రకటించారంటే కరవు మండలాలను ప్రకటించడంలో ప్రభుత్వం ఎంత శ్రద్ధ వహించిందో అర్థమౌతోంది. ఏ మండలాలలో కరవు తీవ్రంగా వుందో, ఏ మండలాలలో అంత తీవ్రంగా లేదో తెలుసుకోకుండానే గుడ్డెద్దు చేలో మేసినట్టుగా ఏదో ప్రజలు కరవు అంటున్నారు కాబట్టి మనం కూడా కరవు మండలాలను ప్రకటిస్తే పోతుంది అనే ధోరణి కనపడుతోందే కాని నిజంగా కరవు మండలాలు ఎన్ని వున్నాయి, కరవు తీవ్రత ఎక్కడ ఎంత వుంది అనేది ప్రభుత్వర ఆలోచన చేసి వుంటే పరిస్థితి ఈవిధంగా వుండేది కాదు. ఇది మంచి సాంప్రదాయమేనా ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. జులై మాసంలోనే కరవు మండలాలను ప్రకటించడం అంటే ఇది బ్రతికి వున్నవాడికే పాడె కట్టినట్టుగా ఉంది, అంత అధ్వాన్నంగా కనపడుతోంది. వాస్తవంగా ఏ మండలంలో ఎలాంటి పరిస్థితి ఉంది, ఎక్కడెక్కడ ఏమేమి పనులు చేయవలసిన అవసరం వుందో తెలుసుకొని కరవు మండలాలను ప్రకటించాలి. జులై నెలలోనే కరవు మండలాలను ప్రకటించారంటే మేమేదో గొప్పగా ఆదుకొంటున్నామని చెప్పడానికే ఇది పనికివస్తుంది తప్ప ఇల్లు అలకగానే పెళ్లి కాదు. ఇల్లు అలికిన తరువాత చాలా కార్యక్రమాలు చేస్తేనేగాని పెళ్లి కాదు. మీరు మాన్యువల్ ప్రకారం కరవు మండలాలను ప్రకటించారు, కాని మాన్యువల్ ప్రకారం తీసుకోవలసిన అన్ని చర్యలను తీసుకొన్నారేమో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. అలాంటి చర్య ఒక్కటి కూడా తీసుకొన్న పాపాన పోలేదు. కేవలం కరవు మండలాలను ప్రకటించి కావలసిన చర్యలు తీసుకోకపోతే మాన్యువల్‌ను మాత్రం ప్రకటించవలసిన అవసరం ఏమి వచ్చింది అధ్యక్షా? మాన్యువల్‌లో వున్న విషయాలగురించి ఆలోచించకుండా ఊరికే కరవు మండలాలను ప్రకటిస్తే సరిపోతుంది అనుకొంటే నిజంగా కరవు పీడిత ప్రజానీకం పట్ల, కరవు ప్రాంతాలపట్ల ప్రభుత్వం తీసుకొన్న శ్రద్ధ ఏపాటిదో తేటతెల్లమౌతున్నది. పోనీలెండి అధ్యక్షా. ఈ నోట్ చూస్తే చాలా మటుకు నాకు కనపడుతున్నది కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం అడగడమే. ఈ రాష్ట్రంలో తీసుకొన్న చర్యలేమిటో నాకు కనపడడం లేదు. కరవు మండలాలను ప్రకటించి చేయవలసిన పనులు

మాత్రం చేయకుండా ఇంటికి వచ్చిన వాడిని నీవు ఏమి ఇస్తావు, మా వాడు పోయాడు అని అడిగినట్లుగా కేంద్ర ప్రభుత్వాన్ని 26.7.2002 వ తేదీనాడు 610 కోట్లు అడిగారు. సరే, కేంద్రం నుంచి బృందం వచ్చింది, వారు వచ్చి చూసి వెళ్లిన తరువాత అడిగే మొత్తం రూ. 810 కోట్లకు పెరిగింది. అదేవిధంగా 15 లక్షల టన్నుల బియ్యం అడిగారు. సరే, బాగానే వుంది. కాని మళ్లీ దానిని రివైజ్ చేసారు, 1210 కోట్ల రూపాయలు, 25 లక్షల టన్నుల బియ్యం కావాలన్నారు. కేంద్రం నుంచి తాము ఎంత తెచ్చుకొన్నా మాకు సంతోషమే, మేము బాధపడము, మేము అడ్డు పడము. మీరు ఎంత సంపాదించుకొస్తే అంత మంచిది కూడా. రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలని కోరేవాళ్లమే తప్ప నష్టం జరగాలని కోరుకోము. మా లీడర్‌గారు చెప్పారు, మీరు ఏ రెజల్యూషన్ పెట్టినా మేము సిద్ధమే. రూ. 20 లక్షలు కావాలని పెడతారో, రూ.40 లక్షలు కావాలని పెడతారో, కోటి రూపాయలు కావాలని పెడతారో పెట్టండి, మేము సంతకం పెడతాం , రెజల్యూషన్‌ను పాస్ చేద్దామని చెప్పారు. ఎంత డబ్బు అడిగినా కూడా మేము కాదనడంలేదు. అయితే కేంద్ర ప్రభుత్వాన్ని ఏ నిధినుంచి డబ్బు అడిగారు? మీరు అడిగింది ఎన్.సి.సి.ఎఫ్. నుంచి – అంటే నేషనల్ కేలమిటీ కంటిన్జెన్సీ ఫండ్ నుంచి అడిగారు. మొదట రూ. 610 కోట్లు కావాలని అడిగి, తరువాత దానిని రూ. 810 కోట్లకు పెంచారు. ఇప్పుడు అది రూ. 1210 కోట్లకు వచ్చింది. అయితే కేంద్ర ప్రభుత్వాన్ని ఈ నిధి నుంచి డబ్బు అడిగేటప్పుడు ఆ గైడ్ లైన్స్ క్రిందికి వస్తామా, ఆ నిధి నుంచి ఇంత డబ్బు వస్తుందా లేక ప్రజలను మభ్యపెట్టడానికే ఇలా అడుగుతున్నామా అనేది ఒకమారుఆలోచించుకోండి. నేషనల్ క్యాలమిటీ కంటిన్జెన్సీ ఫండ్ రూ. 1800 కోట్లతోనో, రూ. 2000 కోట్లతోనో వుంటే మన రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే రూ. 1210 కోట్లు అడిగింది అంటే ఈవిధంగా నిజంగా చిత్తశుద్ధి వుండే అడిగారా, డబ్బు వస్తుందనే అడిగారా, అక్కడినుంచి వస్తే ఖర్చు పెడతామని ప్రజలను మభ్యపెట్టడానికి అడిగారా అనేది ఆలోచించండి. ముఖ్య మంత్రిగారు అడపాదడపా ఢిల్లీ యాత్రకు వెడుతుంటారు, ఢిల్లీ యాత్ర చేసి వచ్చినప్పుడు ఈనాడు పత్రికలో వచ్చింది . అన్నింటిగురించీ నేను చెప్పను. ఎందుకంటే ఈ రాష్ట్రంలో మీరు కరవును రాజకీయం చేస్తున్నారు, రాజకీయ లబ్ది కోసం ఈవిధంగా చేస్తున్నారని అంటారు కాబట్టి వాటి జోలికి నేను పోవడం లేదు. కాని కొన్ని విషయాల జోలికి మాత్రం పోతాను. వారు ఢిల్లీకి పోయి ప్రధాని వాజ్‌పాయిగారిని కలిసి రూ. 810 కోట్లు, 15 టన్నుల బియ్యం కావాలని కోరారు. అయితే ప్రధాని ఇచ్చిన హామీ ఏమిటో పేపర్లో వ్రాయలేదు. హోం మినిస్టర్ అధ్వానీగారిని కూడా వీరు కలిసి అదే కోరికను రిపీట్ చేసి రూ. 810 కోట్లు, 15 లక్షల టన్నుల బియ్యం కావాలన్నారు. అయితే వారు కేంద్రంనుంచి ఒక బృందాన్ని పంపిస్తామన్నారు. బృందం రానూ వచ్చింది, పోనూ పోయింది. ఈలోగా వాన కూడా వచ్చింది. కొన్ని మండలాలలో వరదలు కూడా వచ్చాయి. అయితే జరిగిందేమిటో నాకు అర్థం కాలేదు. ఈ నిధినుంచి డబ్బు వచ్చిందో లేదో ఆలోచన చేస్తే కడకు సున్నానే కనపడుతున్నది.

సా.4.00

ఆర్థికమంత్రి యశ్వంత్ గారిని కలిశారు. కరువుపై ఉదార సహాయం ఆయనను కోరుతే ఆయన ఏమీ పలికినట్లు లేదు. వ్యవసాయమంత్రి అజిత్‌సింగ్ గారిని కలిశారు. సేమ్ రిపిటీషన్, అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డ్ లాగా రు. 810 కోట్లు 15 లక్షల టన్నుల బియ్యం కోరారు. త్వరలో రాష్ట్రానికి కేంద్ర బృందం పంపుతామని వారు చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు: ఫిగర్ మారుతోంది.

డా. ఎం. వి మైసూరారెడ్డి : నాకు అవుతే మారదు. మీరే మార్చారు . రు. 610 కోట్ల నుండి రు. 810 కోట్లకు, తిరిగి రు. 1210 కోట్లకు పోయారు. 'పది' అంకెకు ఏమి ప్రాధాన్యత వుందో నాకు అర్థం కావడంలేదు. మీరు అంకెలు మార్చుతున్నారు తప్ప, నేను మార్చలేదు. మరలా అదేమాట ''త్వరలో రాష్ట్రానికి కేంద్ర బృందం ''. గ్రామీణాభివృద్ది శాఖ మంత్రి శాంతకుమార్ గారిని పనికి ఆహార పథకం గడువు పెంచుకుంటామని అడిగితే ఆయన ఒ .కె. అన్నారు. అది మాత్రం జరిగింది. వస్తాయో, రావో

తెలుసుకోకుండానే అడగడంలో అర్థం ఏమిటి? అడిగేదేదో ఎక్కువే అడుగుదాం . భావ దారిద్ర్యం ఎందుకు? వచ్చినంతే వస్తుంది. చచ్చినోడి పెళ్లికి వచ్చిందే చాలు అన్నట్లుగా అడగడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు: మీ పార్టీ వారే లేఖలు వ్రాశారు. ఆంధ్ర రాష్ట్రానికి 31 లక్షల టన్నుల బియ్యం వస్తే మీకు ఎందుకు తక్కువ వచ్చాయి అని, లక్ష టన్నులే వచ్చాయి, నిద్రపోతున్నారా అని ఎట్లా లేఖలు వ్రాశారు?

డా. ఎం. వి మైసూరారెడ్డి : పరిశ్రమల శాఖ మంత్రి ఎందుకు కష్టపడతారు? ఆర్థికమంత్రి, రెవిన్యూమంత్రి వున్నారు కదా. దయచేసి యింటరప్షన్స్ వద్దు. నేను వివరణ పత్రంలో చూశాను. 26.7.02 తేదీనాటి వివరణ పత్రంలో యిచ్చిన వివరాలు చెబుతున్నాను. 81.80 లక్షల హెక్టార్ల సాగుభూమికి గాను కేవలం 25.37 లక్షల హెక్టార్ల సాగు భూమిలో మాత్రమే నాట్లు వేసినట్లు తెలిపారు. ఈరోజు మాకు యిచ్చిన నోట్‌లో 81.80 లక్షల హెక్టార్లకు గాను యించుమించు 64.13 లక్షల హెక్టార్లలో నాట్లు వేసినట్లుగా చెప్పారు. అసెంబ్లీలో చర్చ జరిగిన నాటి తరువాత వర్షాలు ఎప్పుడు పడ్డాయో నాకు తెలియదు. నాట్లుపడ్డ భూమి విస్తీర్ణం యింత పెరగడానికి కారణం ఏమిటో కూడా నాకు తెలియదు. ఎందుకంటే ఏ ప్లస్ యివ్వమంటారా, లేక జడ్ ప్లస్ యివ్వమంటారా అని పెర్‌ఫార్మెన్స్ ఇండికేటర్‌లో అడిగారు. మీరు తీర్పుచెప్పండి ఏ ప్లస్ లేదా జడ్ ప్లస్ ఏది యివ్వాలనేది. అధ్యక్షా, 26.7.02 తేదీనాడు యిచ్చిన నివేదికలోని 5వ పేజ్‌లో విత్తన సబ్సిడీకి రు. 60 కోట్లు కావాలని వ్యవసాయ శాఖ అడిగినట్లుగా చెప్పారు. మంత్రిగారు వివరణలో "జిల్లాలలో త్వరగా దిగుబడిని యిచ్చే వంగడాలతో సహా అవసరమైన ప్రత్యామ్నాయ విత్తనాలను అవసరమైన పరిమాణంలో సేకరించి, కార్యక్రమాన్ని కొనసాగించవలసిందిగా వ్యవసాయశాఖను కోరడమైనది . 19.74 లక్షల హెక్టార్ల విస్తీర్ణానికి జిల్లాలలో వర్తింపచేయడం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తున్నది. వర్తింపజేసే పంటలకు గాను సిద్ధంగా వుంచిన విత్తనాలు ప్రతిపాదించిన ప్రాంతాల విస్తరణ స్కేల్స్ , వ్యవసాయరంగంలోని సాగు వివరాలను అనుబంధం రెండులో చూపడం జరిగిందని చెప్పారు. మొత్తం సబ్సిడీ రు. 59.94 కోట్లు యిచ్చారు. మూడు మాసాల ముందర రు. 60 కోట్లతో కంటింజెన్సీ ప్లాన్ చేసి విత్తనాలు సప్లయ్ చేస్తామని చెప్పి, చివరకు రు.25 కోట్లు రిలీజ్ చేశారు. రు. 25 కోట్లు రిలీజ్ చేస్తే ఎన్ని చోట్ల ధర్నాలు, పికెటింగ్‌లు జరిగాయో, యంఆర్‌వోలు, యండివోలు ఎట్లా దాచుకున్నారో అందరికీ తెలుసు. ఎయివోలు విత్తనాలను పంపిణీ చేయలేక దొంగల మాదిరి దాచుకొని, పోలీస్ స్టేషన్ల నుండి కూపన్స్ యిచ్చిన సంగతి పత్రికల్లో చూశాము. హైటెక్‌ప్రభుత్వం కదా మనది. ఈ హైటెక్‌ప్రభుత్వంలో ఒక లెక్కలు, వివరణలో ఒక లెక్కలు, వెబ్‌సైట్‌లో మరొక లెక్కలు వుంటాయి. ఒక వెబ్‌సైట్ కూడా పెట్టారు. ఆ వెబ్‌సైట్ చూసినట్లయితే మంచినీటికి మాత్రం రు. 80 కోట్లు అని పెట్టారు. On 03rd August, 2002, the Government has issued the necessary Government Order releasing Rs. 20.00 crores to the Commissioner and Director of Agriculture towards providing agricultural input subsidy for supplying of seeds to the farmers and Rs. 5.00 crores towards supply of fodder in the affected districts, to the Director of Animal Husbandry Department. One crore rupees from calamity relief fund has been released to each affected district for the purpose of augmentation of drinking water for both urban and rural areas. అధ్యక్షా, తమరు సమయం కేటాయిస్తే చదువుతాను. జూలై 26వ తేదీ నోట్ యిచ్చిన తరువాత రెండుసార్లు కరువు చర్చ జరిగింది. అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి కేంద్ర సహాయం కోరడం జరిగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటికి కలిపి త్రాగునీటి సరఫరా కోసం ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రు. 46 కోట్ల మొత్తం విడుదల చేసింది. ఈ సంవత్సరం కూడా రూరల్ వాటర్ సప్లయ్‌కి పెంచారు. అర్బన్ వాటర్ సప్లయ్‌కి రు. 100 కోట్లు, రూరల్ వాటర్ సప్లయ్‌కి రు. 250 కోట్లు పెంచారు. గతంలో రు. 610 కోట్లు అడగగా యిప్పుడు రు. 1210 కోట్లు అడిగారు. ఇన్‌పుట్ సబ్సిడీ పర్ అనంతపూర్ డిస్ట్రిక్ట్ రు. 63.75 కోట్లు. ఎక్స్‌పెండిచర్ రు. 53 కోట్లు. రూరల్ వాటర్ సప్లయ్‌కి రు. 45.57 కోట్లు. చాలామంది మిత్రులు ఎక్కడా బోర్ వేయలేదని, ఎక్కడా ఒక్క మంచినీటి పథకానికి రిపెయిర్ చేయలేదని, పశువులు కబేళాలకు పోతున్నాయని, గ్రామాలలో పనులు జరగడంలేదని చెప్పడం జరిగింది . చాలమంది ఈ లెక్కలు చూసి వుండకపోవచ్చు. వాస్తవ పరిస్థితులు చూసి చెప్పారు. రు. 63 కోట్లు యిన్‌పుట్ సబ్సిడీ లాస్ట్ యియర్ కరువు కోసం యిచ్చింది,

యిప్పుడు ఈ సంవత్సరం నోట్‌లో ఈ సంవత్స్వరం యిచ్చినట్లు చూపించారు. 26.7.02 తేదీనాడు చెప్పినప్పుడు '' గత సంవత్సరం అనంతపురం జిల్లాలో అనావృష్టి పీడిత రైతులకు విత్తన సబ్సిడీ క్రింద రు. 63.75 కోట్లు విడుదల చేయడం జరిగింది '' అని చెప్పారు. మంచినీటికి రు. 45 కోట్లు విడుదల చేశారు. ఈరోజు మాకు చూపుతున్న లెక్కల్లో ఈ కరువుకు రిలీజ్ చేసినట్లు చూపుతున్నారు. వాస్తవం చెప్పాలంటే గత సంవత్సరం కరువుకు సంబంధించిన లెక్కలు ఈ సంవత్సరం చూపించారు. మీరు విడుదల చేసిన జీవోలలో ఈ సంవత్సరం కరువుకు విడుదల చేసినట్లుగా చూపించారు. 3.8.02 తేదీ నాడు జీవో విడుదల చేశారు. ఈనోట్ వాస్తవమా, కాదా? గత సంవత్సరం కూడా కలిపి ఈ సంవత్సరం చూపుతున్నారు. ఈ సంవత్సరం నిధులు ఈ మాదిరిగా వున్నాయి. ఒకసారి ఆలోచన చేయండి. On 03rd August, 2002, the Government has issued the necessary Government Order releasing Rs. 20.00 crores to the Commissioner and Director of Agriculture towards providing agricultural input subsidy for supplying of seeds to the farmers and Rs. 5.00 crores towards supply of fodder in the affected districts, to the Director of Animal Husbandry Department. One crore rupees from calamity relief fund has been released to each affected district for the purpose of augmentation of drinking water for both urban and rural areas. ఈనోట్‌లో చెప్పింది వాస్తవమా, కాదా? గత సంవత్సరం కూడా కలిపి ఈ సంవత్సరం యిస్తున్నట్లు చూపుతున్నారు. ఈ సంవత్సరం నిధులు ఈ మాదిరిగా వున్నాయి. ఇది న్యాయమా అనేది ఒకసారి ఆలోచన చేయండి. అటువైపు వున్న శాసనసభ్యులు, ఇటువైపు వున్న శాసనసభ్యులు ఇవేవీ జరగలేదని అంటున్నారు. డబ్బు లేకుండా పనులు ఎలా జరుగుతాయి? డబ్బు రిలీజ్ చేయకపోతే ఎలా వస్తాయి?
సా.4.10

అధికారులు ఏమి చేస్తారు? ఇటువంటి పరిస్థితులు వున్నాయి. కరెంట్ విషయం సర్. ఆగస్ట్ 15వ తేదీ నుండి గ్రామాలకు 24 గంటలు నిరంతరాయంగా కరెంట్ యిస్తామని అన్నారు. ఇదేమి నిర్ణయమో గాని, ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందో, లేదో, సరిగా అమలు జరిగిందో లేదో తెలియదు గాని , ఒకటి కాదు, రెండు కాదు, మూడు కాదు, ఐదు జిల్లాల కొంప మాత్రం ముంచింది. బహుశా ఒకటి, రెండు రోజులు నిరంతరాయంగా సరఫరా జరిగి వుండవచ్చు. మా ఇంట్లో మాత్రం రెండు, మూడుసార్లు కరెంట్ పోయినట్లు గుర్తు. కరెంట్ పోయినప్పుడల్లా మా ఇంట్లో వారు ఇదేనా నిరంతరాయంగా యివ్వడమంటే అని అడిగారు. సేద్యపు నీటి రంగం మీద దీని ప్రభావం పడింది. కరువు వస్తుంది. అది ప్రకృతి వైపరీత్యం . దానికి ప్రభుత్వం ఏమీ చేయలేదు. కానీ ప్రకృతి వైపరీత్యం నుండి ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదనేది ప్రశ్న. శ్రీశైలం రిజర్వాయర్ వుంది. జూలైలో 2వ తేదీ నాడు నీటిమట్టం 800 అడుగులు వుంది. ఆగస్ట్‌లో 752 యఫ్ఆర్‌యల్ వుంది. ఆగస్ట్ ఆఖరు నాటికి యిన్‌ఫ్లోస్ వల్ల నీటిమట్టం 846 యఫ్ఆర్‌యల్‌కు పెరిగింది. దాదాపు 94 అడుగుల నీరు శ్రీశైలం జలాశయంలో చేరింది. ఆగస్ట్ 15 నుండి యిచ్చే కరెంట్ కోసం శ్రీశైలం జలాశయం నుండి నీరు విడుదల చేయకపోతే దాదాపు 854 యఫ్ఆర్‌యల్ దాటి, కెసి కెనాల్ రైతాంగానికి నీరు యివ్వడానికి అవకాశం వుండేది అధ్యక్షా. కానీ కడప, కర్నూల్ జిల్లాలలోని రైతాంగానికి ఎవరికీ నీరు రాక విత్తనంకూడా వేయలేని పరిస్థితి గత వంద సంవత్సరాల్లో ఎప్పుడూ ఏర్పడని రీతిగా ఈ సంవత్సరమే ఏర్పడిందని నేను మీకు గుర్తు చేస్తున్నాను. ఇంతవరకు కెసి కెనాల్ చరిత్రలో విత్తనం పడని దశ అంటూ లేదని మనవిచేస్తున్నాను. ఇది ప్రభుత్వం చేసిన తప్పు కాదా? ప్రభుత్వం చేసిన నిర్వాకం కాదా? ఇది దేవుడొక్కడి వల్ల అయిందా? దీన్ని ప్రకృతి వైపరీత్యం అంటారా? ఎందుకు అంచనా వేయలేకపోయారు? ఇంత టెక్నాలజీ వుండి పొరబాటు ఎందుకు చేశారు? జలాశయం కట్టింది వ్యవసాయం కొరకా, లేక విద్యుత్ కొరకా? ముందు వ్యవసాయానికి, తరువాత విద్యుచ్ఛక్తికి వాడుకోవలసి వుంటుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో కూడా అక్టోబర్ 2001 నాటికి జలాశయంలో 580 అడుగుల నీరు వుంది. మీరే చెప్పారు , 2001లో రబీ పైరు వేయకపోతే 2002లో ఖరీఫ్‌కు జూలైలో నీరు యిస్తామని చెప్పారు. నేను కొత్తగా చెప్పడం లేదు, యివన్నీ పత్రికల్లో వచ్చాయి. పత్రికల్లో వచ్చిన వార్తలు, నేను శాసనసభ్యుల ద్వారా సేకరించిన సమాచారం, ప్రభుత్వ అంకెల నుండి తీసుకున్న వివరాలు చెబుతున్నాను. ఇచ్చిన రిజర్వాయర్ వాటర్ లెవెల్స్ బట్టి అంచనా వేశాను. సీజన్‌లో నీరు యిస్తామన్నారు. కాని కరెంట్‌కోసం శ్రీశైలం నుండి నాగార్జునసాగర్‌కు, నాగార్జునసాగర్ నుండి క్రిందికి తీసుకున్నారు. ఆనీరు కృ

ష్ణా డెల్టాకు పోయిందో, సముద్రంలోకి పోయిందో దేవుడికే తెలియాలి. ప్రభుత్వం దగ్గర అధికారికంగా సమాచారం లేదు. ఈ సమాచారం అంతా పూర్తిగా సభకు తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. It is a crime. Definitely this Government have to face trial before the people. చీఎందుకు చెబుతున్నానంటే, ఇందువల్ల వాటర్ లెవెల్ 500 యఫ్ఆర్‌యల్‌కు పడిపోయింది. ప్రభుత్వం చేతులు ఎత్తేసింది. ఈరోజు మంత్రిగారు చెప్పిన సమాధానం వివరాల్లోకి నేను పోదలచుకోలేదు. శ్రీశైలంలో నీరు తీసి అక్కడ యిస్తారు. శ్రీశైలం నుండి ఎందుకు నీరు తీసి యిస్తున్నారు? లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, రైట్ బ్యాంక్ కెనాల్స్ క్రింద ఒక లక్షా 70 వేల ఎకరాలకు యిస్తున్నారనుకుంటాను. మిగతా ప్రాంతం ఏమయింది? నీరు చెప్పినందువల్ల పంటలు వేసుకొని నష్టపోయిన వారి మాట ఏమిటి? ప్రభుత్వానికి ముందు చూపు, ఆలోచన లేదా? కరెంట్‌కు నీరు యివ్వకుండా, మితంగా వాడుకొని వుంటే ఈరోజు కెసి కెనాల్ క్రింది రైతులకు నీరు యివ్వగలిగేవాళ్లం . నాగార్జునసాగర్ లెఫ్ట్, రైట్‌బ్యాంక్ కెనాల్స్ క్రింద సాగుచేస్తున్న రైతులకు కూడా యివ్వగలిగేవారము. ప్రభుత్వానికి దూరదృష్టి లేకపోవడం వల్ల, కెసి కెనాల్ ఆయకట్ రైతాంగానికి, కృష్ణా లెఫ్ట్, రైట్ బ్యాంక్ కెనాల్స్ క్రింద వున్న రైతాంగానికి అవస్థలు కల్పించినవారు అయినారు. ఇందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత తప్ప మరొకరిని విమర్శించడం సబబు కాదు. కాంగ్రెస్ పార్టీవారినో, ఎక్కడో వున్న సోనియా గాంధీ గారినో నిందించడం కాదు. నూటికి నూరు పాళ్లు యిందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని మనవి చేస్తున్నాను. రిజర్వాయర్స్ పరిస్థితి ఆరకంగా వుంది. క్యాబినెట్‌లో ఒక నిర్ణయం తీసుకున్నారు. ఇవన్నీ పత్రికల్లో వచ్చాయి. మీరు కాదంటే ఏమీ అనను. '' కరెంట్ గృహ వినియోగం తగ్గించి వ్యవసాయానికి సరఫరా'' . రిజర్వాయర్స్ పరిస్థితి యిలా చేజేతులా చేసుకొని సాగునీటి కొరకు కర్నాటకకు పోతారట. అవన్నీ మాట్లాడాము కాబట్టి యిప్పుడు వొదిలిపెడుతున్నాను. ఆత్మవంచన చేసుకోకుండా నిజం చెప్పమని వారిని అడుగుతున్నాను. నిజంగా ఇళ్లకు కరెంట్ సరఫరా తగ్గించి, కమర్షియల్ కరెంట్ తగ్గించి, ఇండస్ట్రీస్‌కు తగ్గించి మీరు వ్యవసాయానికి యిచ్చారా? లేక రైతులను అస్పృశ్యులుగా చూస్తున్నారా అనేది వాస్తవంగా చెప్పండని అడుగుతున్నాను. మెరిట్ ఆర్డర్ అనేది ఎపిఆర్‌సి తీర్పు కాపీ. 2002 – 03కి సంబంధించి అది మెరిట్ కాపీ. అందులో అగ్రికల్చర్‌కు సంబంధించి 12 మాసాలకు , నాలుగు క్వార్టర్స్‌కు కలిపి యిచ్చింది 9,936 మిలియన్ యూనిట్స్. లాస్ట్ యియర్ అంటే 2001– 02 సంవత్సరానికి సంబంధించి మెరిట్‌ఆర్డర్‌లో యిచ్చింది 12,389 మిలియన్ యూనిట్స్. అంటే కరువు వచ్చినప్పుడు ఎక్కువ కేటాయించాలా లేక తక్కువ కేటాయించాలా? వ్యవసాయానికి యిచ్చే విద్యుత్తు ఎక్కువ వుండాలి కదా. కానీ యివ్వలేదు. ఫస్ట్ అండ్ సెకండ్ క్వార్టర్స్‌కు కలిపి అంటే ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు ఆరు నెలలకు కలిపి ఈ సంవత్సరం వాడుకునేది 5,800 మిలియన్ యూనిట్స్. కానీ నిరుడు 7,500 మిలియన్ యూనిట్స్ వాడారు. నిరుటికంటే ఈ ఏడాది వ్యవసాయానికి గడ్డు పరిస్థితి వుందా,లేదా అని అడుగుతున్నాను. జూలైలో వర్షాలు పడడంవల్ల రైతులు విత్తనాలు వేసుకున్నారు. వారు ఎక్కువ విద్యుత్ వాడే అవకాశం వుంది. అందువల్ల గృహావసరాలకు విద్యుత్తును కట్ చేసి వ్యవసాయానికి యిచ్చినట్లా లేక కేవలం మాటలుచెప్పినట్లా? అధ్యక్షా, మరొక ఉదాహరణ కూడా చెబుతున్నాను. కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో పెర్‌ఫార్మెన్స్ ర్యాంకింగ్ అనిపెట్టారు. హాఫ్ యియర్లీ పెర్‌ఫార్మెన్స్ కంపేరిజన్. ఫస్ట్ హాఫ్ యియర్ ఎచీవ్‌మెంట్‌రు. 3,723 కోట్లు. అదే గత సంవత్సరం చూసినట్లయితే రు. 3,396 కోట్లు. అంటే 3,723 కోట్లకు ఆదాయం పెరిగిందంటే అర్థం ఏమిటి? వ్యవసాయం మీద పెరగదు కదా. ఇండస్ట్రీస్, కమర్షియల్ అయితే పెరిగి వుంటుంది. వ్యవసాయానికి విద్యుత్తు యిచ్చి వుంటే నిరుటి కంటే తగ్గి వుండాలి. కానీ తగ్గలేదు. దీన్ని బట్టి చూసినా వ్యవసాయానికి తక్కువ విద్యుత్ యిచ్చినట్లుగా అర్థం అవుతుంది. నేను ఎక్కువ డిటెయిల్స్‌లోకి పోతే వారికి యిబ్బంది అవుతుంది. మన పరిస్థితి ఏమంటే మెరిట్ ఆర్డర్‌లో తక్కువ వుంది కాబట్టి ప్రతి డిస్కాంకు కోటా విధించారు. ఆకోటా ప్రకారం తప్ప ఎక్కువ వాడడానికి వీలులేదు. ఈస్టరన్ డిస్కాంకు ఫస్ట్ క్వార్టర్‌లో 246 మిలియన్ యూనిట్స్, సదరన్ డిస్కాంకు 557 మిలియన్ యూనిట్స్, సెంట్రల్ డిస్కాంకు 904 మిలియన్ యూనిట్స్, నార్త్ డిస్కాంకు 430 మిలియన్ యూనిట్స్ యిచ్చారు. అదేవిధంగా సెకండ్ క్వార్టర్‌కు ఈస్టరన్ డిస్కాంకు 261 మిలియన్ యూనిట్స్, సదరన్ డిస్కాంకు 544 మిలియన్ యూనిట్స్, సెంట్రల్ డిస్కాంకు 1022 మిలియన్ యూనిట్స్, నార్త్ డిస్కాంకు 662 మిలియన్ యూనిట్స్, ఇదీ కోటా అధ్యక్షా. కిరోసిన్ కోటా లాగా డిస్కాంలకు కరెంట్ కోటా యిచ్చారు. అదే విధంగా సబ్‌స్టేషన్స్‌కు కోటా ఫిక్స్ చేశారు. ఆ కోటా ప్రకారమే రిలీజ్ చేశారు. ఎగ్రికల్చర్‌కు, గృహావసరాలకు కలగలిపి రిలీజ్ చేశారు.

గ్రామాలకు కరెంట్ రిలీజ్ చేయడంలేదని సబ్ స్టేషన్స్‌కు వెళ్లి అడుగుతే, " నాదేముంది. ఇంతే రిలీజ్ చేయమన్నారు. మా సబ్‌స్టేషన్ కోటా యింత" అని చెబుతున్నారు. మెరిట్ ఆర్డర్‌లో కోటా ఫిక్స్ చేశారు కాబట్టి ఆ ప్రకారమే విద్యుత్ యిచ్చారు. కోటాకు మించి వాడితే షట్‌డౌన్ చేయడంవల్ల రైతులు యిబ్బందులు పడ్డారు. విద్యుత్ మోటర్స్ వాడుకునే వారు కరెంట్ వున్నప్పుడు వాడుకుంటే అర ఎకరానికి నీరు పారగానే కరెంట్ పోవడం, తిరిగి కరెంట్ వచ్చినప్పుడు మోటర్ వేసుకుంటే అదే అర ఎకరానికి పారడం, మరలా కరెంట్ పోవడం యిదీ పరిస్థితి. ఈ రకమైన పరిస్థితి దాపురించింది. నిజంగా గృహావసరాలకు, పరిశ్రమలకు, కమర్షియల్‌గా ఆపివేసి వ్యవసాయానికి యిచ్చిన దాఖలా ఎక్కడా కనబడదు. పోనీలెండి అధ్యక్షా.
సా .4.20

శ్రీ కె. సుబ్బారాయడు:- అధ్యక్షా,

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- నేను చెప్పడం అయ్యాక వారిని చెప్పమనండి. ఒక్క 5 నిముషాలు ఉంటే వారు సమాధానం ఇవ్వవచ్చు.

సెప్టెంబర్, ఆగస్టు లో రైతు కూలీలు అనండి, వ్యవసాయ కూలీలు అనండి పనులు లేక నానా అవస్థలు పడ్డారు. చాలా మంది టన్నుల కొద్దీ బియ్యం వచ్చాయి. పనులు చేశాము అని మిత్రులు అన్నారు. పనులు జరిగాయో, జరగలేదో, ఆ పనులలో ఏమి అవకతవకలు జరిగాయో వాటి గురించి నేను చెప్పడం లేదు. మీరు ఒక మారు ఆలోచన చేస్తే వీడియో కాన్ఫరెన్స్‌లోనే ముఖ్యమంత్రి గారితో కలక్టర్లు చెప్పారు ఆ విషయం. ఫుడ్ పర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద 2500 టన్నులు పిడిఎస్‌కు డైవర్ట్ చేశారు. పిడిఎస్‌కు డైవర్ట్ చేశాక మళ్లి ఫుడ్ పర్ వర్క్‌కు బియ్యం ఇవ్వాలా, అక్కర లేదా? సమయానికి కోటా లేకపోతే ఇవ్వకుండా ఆ డబ్బు ప్రభుత్వం జమ చేసుకుంటే ఫుడ్ పర్ వర్క్ క్రింద వచ్చిన బియ్యాన్ని పిడిఎస్‌కు డైవర్ట్ చేసి పిడిఎస్‌లో వచ్చిన డబ్బును --

(అంతరాయం)

మీ ముందే జరిగింది. వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టర్స్ చెప్పారు. సర్ పిడిఎస్‌కు డైవర్ట్ చేశాము అంటే సరే అని నెక్స్ట్ పాయింట్‌కు పొమ్మన్నారు. వాస్తవంగా నేను చూశాను అది. పంజాబ్ బియ్యం ఉన్నా లిఫ్ట్ చేయరు. వాడరు. బాగాలేదని, ముతక అని వాసన వేస్తాయని కంపు కొడతాయని అవి లిఫ్ట్ చేయలేదు. మళ్లీ ఇప్పుడు ఎందుకు లిఫ్ట్ చేశారు? కేంద్ర ప్రభుత్వం బియ్యం ఇస్తుందో, లేదోనని లిఫ్ట్ చేశారు.

( టిడిపి సభ్యుల నుంచి లిఫ్ట్ చేయలేదు అన్న మాటలు)

వదిలేశారా? వెనుకకు పంపించారా? దాని గురించి నాకు అక్కర్లేదు. పాపం మా చిన్నా రెడ్డి ఎప్పుడు బియ్యం రెడ్డి, బియ్యం రెడ్డి అంటుంటాడు. జనార్ధన్ రెడ్డి కదా, బియ్యం రెడ్డి అంటాడెందుకో నాకు అర్థం కాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి. రిప్లయ్ కావాలి. క్లారిఫికేషన్స్ ఉన్నాయి.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- కరవుకు బియ్యం 3 లక్షల టన్నులు ఇచ్చారు. ఆగస్టు, సెప్టెంబరులో పనులు జరగలేదు. ఎక్కడైనా కాని పనికి ఆహారం పథకం కాని, మరో పని కాని, మరో పని కాని జరగలేదు. మరి దాని వల్ల ఇబ్బంది కదా? నాకు తెలియక అడుగుతాను. పనికి ఆహారం పథకం అంటే ఉలిక్కి పడతారు ఎందుకు? ఎందుకు గుమ్మడి కాయల దొంగలాగ

భుజాలు తడుముకుంటారు. గైడ్‌లైన్స్ కొన్ని ఇచ్చారు. ఇవి కొన్ని ప్రభుత్వానికి ఉపయోగపడేవి, ప్రజలకు ఉపయోగపడేవి చెబుతాను.

(బెల్)

కొంచెం 5 నిముషాలు ఎక్కువ అయినా ఫర్వాలేదు. టైమ్ ఇవ్వండి.

The objective of the programme and the orientation in these guidelines are to provide wage employment to every person seekig employment within the area he is residing. The effort is to reduce the need for visual migration. The District Collectors should convene meetings of all the Departments and the NGOs. డిస్ట్రిక్ట్ కలక్టర్లకు ఒరిజినల్‌గా గైడ్‌లైన్స్ ఇచ్చారు. దానిలో శాంక్షనింగ్ కూడా ఉంది. Administrative sanction of the works shall be given by the competent authority under respective programmes.The District Collectors shall scrutinise and sanction rice in matching share for all the programmes on the basis of indents received from various Departments, Agencies and Local Bodies. కానీ మళ్లీ కొత్త గైడ్‌లైన్స్ కలక్టర్లకు పెడితే పాపం ఎవరికైనా ఇస్తారా? కేవలం ఒక్కపార్టీకే కావాలి కదా? అందుకని మంత్రి గారి శాంక్షన్ కావాలట. అందుకని మంత్రి గారికి ఇచ్చారు. The MDO and other Engineering staff from different departments shall prepare a technical estimate for works approved in the Gram Sabha basing on SSR rates. The District Collector will issue administrative santion with prior approval of the Minister in charge of the district for FWP. ఏమిటి సర్? ఈ అధికారం నెత్తికి ఎత్తుకోవడం ఎందుకు? ఈ చెడ్డపేరు తెచ్చుకోవడం ఎందుకు? ఫుడ్ ఫర్ వర్క్ అంటే గుమ్మడి కాయ దొంగలా భుజాలు తడుముకోవడం ఎందుకు? పంది కొక్కులు అనిపించుకోవడం ఎందుకు? ఏదైనా కలక్టర్లు ఉన్నారు కదా? కలక్టర్లు శుభ్రంగా ఆర్డర్సు ఇస్తున్నారు కదా? మీకు కలక్టర్ల మీద నమ్మకం లేదా? ముఖ్యమంత్రి గారు రోజు వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడతారుగా. నేను ఇప్పుడే చూశాను. నాకు ఎవరో పంపించారు. నేనైతే పేరు చెప్పను. ఈ ఫుడ్ ఫర్ వర్క్ పేరు ఏమి పేరు అని నేను ఇప్పుడే అడిగాను. FFW/SGRY Special component అంటే అది పేరు, ఇది పేరూనా అంటే కాదు కేంద్ర ప్రభుత్వం దాని క్రింద ఇస్తున్నది. మేము ఫుడ్ ఫర్ వర్క్ అని ముద్దు పేరు పెట్టుకున్నాము అన్నారు. అటువంటి ప్రోగ్రామ్ కరవు పీడిత ప్రాంతాలలో ఏ జిఓలో చూసినా ఇచ్చారు. ఆ కరవు పీడిత ప్రాంతాలలో ఇవ్వాలి అన్నప్పుడు కరవు మండలాలలో ఇవ్వాలి. అనపర్తి నియోజక వర్గంలో అనపర్తి మండలం కరవు మండలంగా డిక్లేర్ చేయలేదు. పై నుంచి కిందకు వస్తాను. అనపర్తి నియోజక వర్గం కరవు మండలం కానప్పుడు అక్కడ ఫుడ్ ఫర్ వర్క్ చేపట్టారు. ఇక్కడ ఏదో గోడౌన్‌లో అనాథరైజ్డ్‌గా వాడుకున్నారని పట్టుకుని జాయింట్ కలక్టర్ రికార్డు చేసిన స్టేట్‌మెంట్ చదివి వినిపిస్తాను. ఎవరిపైనా నిందారోపణ చేయడం లేదు. ఎవరినీ ఏమీ అనడం లేదు. దాదాపు రు.84 లక్షల విలువ గల బియ్యానికి సంబంధించి ఆమె రాసిన రికార్డు చదువుతాను. When the godown in charge was asked about the new empty gunny bags kept in unauthorised godown, he replied that they belong to the MLA, Anaparty and they were kept themselves prior to unloading the food for work rice in unauthorised godown. ఇటువంటివి అన్నీ జరిగాయి. ఇటువంటివి జరిగిన దానికి కరవు పీడిత ప్రాంతాలని చెప్పి బియ్యం వస్తే అనపర్తిలో ఇవ్వండి. తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో ఇవ్వండి. డిక్లేర్ చేయని చోట రు.84 లక్షల విలువ గల బియ్యం ఇచ్చారంటే ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి. ఇప్పటికే పవవర్ అయింది.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:- ఒక్క ఐదు నిముషాలు ఇవ్వండి సర్. ఒక మంచి పాయింట్ ఉంది. 40, 40 సంవత్సరాలు అంటున్నారు. కరవు వచ్చినప్పుడు ఎక్కడైనా తగ్గాలి కాని, రాష్ట్రానికి ఆదాయం పెరుగుతూ పోతున్నది. సేల్స్ టాక్స్, కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్ కాని మైన్స్ అండ్ జియాలజీ కాని వీటి అన్నిటి మీద కలక్టర్స్ కాన్ఫరెన్స్‌లో రెవిన్యూ వచ్చిన దానిని బట్టి గ్రేడింగ్ ఇచ్చారు. బాగా వసూలు చేసిన వారికి ఏ గ్రేడ్, కొంచెం తక్కువ ఉంటే బి గ్రేడ్ అలా సి అని డి అని గ్రేడింగ్స్ ఇచ్చారు.

అంటే ముక్కు పిండి పన్నులు వసూలు చేయమంటున్నారు. టార్గెట్ ఫిక్స్ చేసింది సెప్టెంబర్ 2002 లో రు.1120 కోట్లు. పాపం అచీవ్‌మెంట్ డ్యూరింగ్ సెప్టెంబర్ 2002 రు. 122.98 కోట్లు వచ్చాయి. ఇది కరవైతే కరవు ప్రాంతంలోని ప్రజల మీద శ్రద్ధ ఉంటే ప్రజల మీద అభిప్రాయం ఉంటే ప్రజల మంచి కోరుతుంటే ఇంత ఆదాయం పెరగదు. పన్నులు వసూలు చేస్తుంటే వారికి భారం కాదా? కరవుపీడిత ప్రాంత ప్రజానీకం ఆదాయం ఎట్లా పెంచుతున్నాము అధ్యక్షా? చాలా మంది మిత్రులు మట్లాడుతూ ఈ రాష్ట్ర రెవిన్యూ ఇన్‌కమ్ రు.22 వేల కోట్లు అని చాలా ఆవేశంగా మాట్లాడుతుంటే నేను కూడా విన్నాను. అప్పటికి, ఇప్పటికి కంపేర్ చేస్తే 1981 లో ఎంత? చాలా తేడా వస్తుంది. కేవలం రు.1500 కోట్లు. ఇప్పుడు రు.22 వేల కోట్లు. అటు, ఇటూ చూసుకుంటే రు.100 కోట్లు తేడా ఉంది. ఈ రోజు వారిమీద పన్నుల భారం పడుతోంది. కరవు పన్ను పోటు వల్ల వ్యవసాయ రంగాన్ని విడిచి పెట్టాలని రైతులు అనుకుంటున్నారు. ఊరికే కాదు. అందుకోసం చెబుతున్నాను.

క్రాప్ ఇన్స్యూరెన్స్ విషయం ప్రభుత్వానికి ఇబ్బంది లేనిది. చెప్పమంటే చెబుతాను. క్రాప్ ఇన్‌స్యూరెన్స్ గురించి వదిలేయమంటే వదిలేస్తాను. నాకేమీ ఇబ్బంది లేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:- 5 నిముషాలు ఎక్కువైతే ఏమీ కాదు. నన్ను చెప్పనివ్వండి. క్రాప్ ఇన్‌స్యూరెన్స్ చాలా ముఖ్యం. క్రాప్ ఇన్‌స్యూరెన్స్‌లో క్రాప్ కటింగ్ చేసేటప్పుడు అక్కడ చేసే వారికి ఎక్స్‌పీరియన్స్ లేదు. వారు చేసేది తప్పు చేస్తున్నారు. దీని వల్ల కరవు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్‌స్యూరెన్స్ తీసుకునే వారికి తగ్గిపోతుంది. అక్కడ ఏఏఓ, స్టాటిస్టికల్ ఆఫీసర్ చేస్తారు. వారు చేసిన దాని వల్ల తప్పులు జరుగుతున్నాయి. వారికి కనీసం ట్రైనింగ్ ఇవ్వండి. అందులో యావరేజ్ 5 సంవత్సరాలు తీసుకుంటున్నారు. కరవు ప్రాంతంలో ఉన్న వారికి ఇన్‌స్యూరెన్స్‌లో అన్యాయం జరుగుతోంది.
సా. 4-30

సాధారణ వర్షపాతం పడినప్పుడు, సాధారణ పంట పండినప్పుడు ఇన్సూరెన్స్ తీసుకోవాలనేది ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించారు. పత్రికలలో వచ్చింది. దానిని అమలుచేయడానికి ఏమైనా శాసనం వచ్చిందా అనేది ఆలోచన చేయమని చెబుతున్నాను. బ్యాంకులు లోనులు ఇస్తున్నాయి. ఈ సంవత్సరం ప్రత్యేక పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే ఆగస్టు 30వ తారీఖు తరువాత వర్షాలు పడలేదు. వర్షాలు పడి పంట ఎత్తితే ఎందుకు లోను ఇచ్చారని మీరు బ్యాంకులను నిలదీసే పరిస్థితి ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పిస్తున్నాయి. అంతకు ముందు సెప్టెంబర్ ఆఖరు వరకు ఎవరు లోన్ తీసకున్నారో వాళ్లకు ఇన్సూరెన్స్ ఇస్తూ వున్నారు. దానికి అడ్డంకి చెబుతున్నారు కాబట్టి ప్రభుత్వం టేకప్ చేసి కేంద్రంతో, ఇన్సూరెన్స్ కంపెనీలతో మాట్లాడి సెప్టెంబర్ వరకు లోనులు ఎవ్వరికైతే ఇచ్చారో వాళ్లకు ఇప్పించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత ఈ అంకెలు వున్నాయి చూడండి. సర్ నేను ఇందాకే చెప్పాను. సి.ఆర్.ఎఫ్. 2002-2003 సంవత్సరానికి రూ.218 కోట్లు ఏప్రిల్ తరువాత రిలీజ్ అయింది. అనంతపురమునకు ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడి ఈ సంవత్సరం వచ్చిన సిఆర్.ఎఫ్.లో కలుపుతున్నారు. నేను అడిగేది మంచి వాటికి ఖర్చు పెట్టేది కూడా లాస్ట్ టైమ్‌ది ఈ సంవత్సరం ఖర్చు పెడుతున్నారు. ఈ సి.ఆర్.ఎఫ్. గైడ్‌లైన్స్ ప్రకారం ఇది చాలా తప్పు. అలా చేయకూడదు. సి.ఆర్.ఎఫ్. గైడ్‌లైన్స్ ఒకసారి చూడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. The CRF should be used for meeting expenditure providing immediate relief to the victims of cyclone, drought, fire, floods and hailstorms. ఇది నిరుడు సంవత్సరం జరిగిన దానికి ఈ సంవత్సరం ఖర్చు పెడుతున్నారు. పనులు చేపట్టే దానికి ఈ సంవత్సరానికి డబ్బు లేక రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడి ఎన్.ఎఫ్.సి.ఆర్. క్రింద అడిగారు. The Tenth Finance Commission also recommended for setting up of a separate national fund under the Ministry to provide assistance to the States affected by natural calamity of a rare severity.

(బెల్)

రాష్ట్రానికి సహాయం చేయడంలో కేంద్రం వివక్షత చూపుతోందని, కరవు సహాయం వంటి విషయాలలో కూడా కేంద్రం రాజకీయాలను నడుపుతోందని సోనియా విమర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ విషయంలోను, పంజాబ్ విషయంలోను, కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని గమనిస్తే ఈ సంగతి స్పష్టం అవుతుందని, బాధితులు పంజాబ్‌లో వున్నా, రాజస్తాన్‌లో వున్నా, ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నా ఒక్కటే అన్న సంగతిని మరచిపోరాదని, కరవు తదితర ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు అవసరమైన సహాయాన్ని కేంద్రం అందించని విషయాన్ని మాట్లాడారు. అంటే అది ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకమని చెప్పలేదు. ఒక రాష్ట్రంలో అని కాదు. దేశం మొత్తం మీద అనేక రాష్ట్రాలలో ఇదే పరిస్థితి వున్నది. రాజస్తాన్‌లో ఇప్పటి వరకు వర్షాలు పడక భయంకర పరిస్థితులు వున్నాయి. 4, 5 రాష్ట్రాలలో తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలోను ఇదే పరిస్థితులు వున్నాయని కరవు చర్చ మీద రిప్లయ్ చెబుతూ ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ప్రకృతి మరో మారు కన్నెర చేయడంతో రాష్ట్రంలో ప్రజలు మరీ ముఖ్యంగా రైతులు తల్లడిల్లిపోతున్నారు. మన రాష్ట్రంలోనే గాకుండా దేశ వ్యాప్తంగా అనావృష్టి పరిస్థితులు నెలకొని వున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా దేశంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ ఉత్పత్తులు 15 శాతానికి పడిపోయే ప్రమాదం వున్నది. దేశ వ్యాప్తంగా 13 రాష్ట్రాలలోని 320 జిల్లాలలో కరవు తాండవిస్తున్నదని ప్రాథమిక సమాచారం అని చెప్పారు. అంటే దేశం మొత్తం కరవు వున్నదని రాజస్థాన్‌లో మరీ భయంకరంగా వున్నదని ఒప్పుకున్నారు. కేంద్రం వద్దకు వెళ్లినప్పుడు ఆర్థిక ద్రవ్య లక్షణాలు సాధించడంలో ఆంధ్ర ప్రదేశ్ విఫలం కావడాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తున్నది. ఇదే విషయాన్ని కేంద్రం ప్రపంచ బ్యాంకుకు నేడు స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ నుంచి ప్రపంచ బ్యాంకుకు కూడా ఒక లేఖ అందింది. అప్పుడు ఎన్.డి.ఎ. గవర్నమెంట్ ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్‌కు పరిపాలన విషయంలో వ్యతిరేకమని అర్థం వచ్చింది.

(బెల్)

శాంతి భద్రతల పర్యవేక్షణకు రాష్ట్రంలో వినియోగించిన నిధులను కేంద్రమే భరించాలని, జమ్మూ, కాశ్మీరు రాష్ట్రాలలో శాంతిభద్రతలకు అయ్యే నిధులను కేంద్రమే భరిస్తుందని ఈ విధానాలను మిగిలిన రాష్ట్రాలకు కూడా అమలుజరపాలని మంత్రి యనమల రామకృష్ణుడుగారు కోరారు. అంటే ఆయన దేశ శ్రేయస్సు పట్టని వ్యక్తా? మన ఆర్థిక మంత్రిగారు ఈ మాట అంటే పంజాబు, కాశ్మీరు, కాబట్టడం లేదా? అతను దేశ శ్రేయస్సును, సమగ్రతను కోరడం లేదా? దేశ ద్రోహి అని నేను అనను.

అజిత్‌సింగ్‌గారు రాష్ట్రానికి వచ్చినప్పుడు వారి పర్యటనలో 11వ ఆర్థిక సంఘ మార్గదర్శక సూత్రాలకు లోబడి సహాయం అందిస్తామని, అయితే రాష్ట్రాలు ఈ మార్గదర్శక సూత్రాల పరిధిలోకి రాని అంశాలకు సహాయం కోరుతున్నాయని ఆయన అన్నారు. అలాంటి సర్కార్ పాలనలో అదనపు సహాయం చేయడం కష్టమే అని అన్నారు. కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి ఎక్కువ నిధులు వచ్చాయని ఎన్.డి.ఎ. ప్రభుత్వంలోనే తక్కువ నిధులు వచ్చాయని ముఖ్యమంత్రిగారు టి.డి.ఎల్.పి. సమావేశంలో చెప్పారు. కానీ ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఏదో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని, ఒక వేళ ఇవ్వకపోతే ఎక్కడ ఇబ్బంది పడతామో అని చెప్పి కేవలం కాంగ్రెస్ పార్టీ మీద నిందారోపణలు వేసే దానికి ఇది పనికి వస్తుంది కానీ ఇక్కడ రాష్ట్రాన్ని పాలిస్తున్నది ఈ ప్రభుత్వమే. కేంద్ర ప్రభుత్వం మాత్రం కాదు. మాటి మాటికి నేషనల్ కెలామటీస్ రావాలి, ఫండ్ క్రింద నిధులు అడిగి ఆ రాష్ట్రాలకు సహాయం జరగతపోతే గనుక నిందలు వేయాలని చెప్పి నిందలు వేయడానికి ఉపయోగించుకునే దానికి మాట్లాడుతున్నది తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో కరవు ప్రజానీకాన్ని ఆదుకోవాలి,

(బెల్)

The BJP is only interested in demolishing mosques and helping to repair them. The BJP has no programme for reduction of poverty. The BJP Party will go to any extent including adopting back door method to capture power at the Centre. చాలా సార్లు చెప్పారు. మరల ఎన్.డి.ఎ. ప్రభుత్వాన్ని నెత్తిన ఎత్తుకుని తిరుగుతున్నారు. తిట్టడం, సహకారం తీసుకోవడం , సహకారం తీసుకుని వాళ్ల చేతులు నరికి వేయడం వీరికి అలవాటు కాబట్టి నేను ఏమీ చెప్పలేను. యూజ్ అండ్ త్రో అంటున్నారు. రాజకీయ లబ్ది పొందడానికి రాజకీయ ఆరోపణలు చేయడం చాలా తప్పు. ఇలాంటి సమస్యలను వదలిపెట్టి రాష్ట్ర అభివృద్ధికి, కరవు పీడిత ప్రాంతాలను ఆదుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తే మంచిది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మూడు రోజుల నుంచీ చర్చ జరుగుతూ వున్నది. దయచేసి కంక్లూడ్ చెయ్యండి. ఇప్పటికే ఒక గంట సమయం తీసుకున్నారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- కంక్లూడ్ చేస్తున్నాను సర్. ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నాను. అనంతపురం జిల్లాకు ఇచ్చిన స్పెషల్ ప్యాకేజ్ మాదిరిగా కడప, చిత్తూరు, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలకు కూడా ఇవ్వాలి. ఎందుకంటే నిరంతరం క్షామానికి గురవుతున్న ప్రాంతాలు కాబట్టి ఇవ్వాలని అంటున్నాను. ఏదో కడపలో ప్రతిపక్షనాయకుడు వున్నాడనో, ఇంకొకరు వున్నారనో ఇవ్వకుండా కడప, చిత్తూరు, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఇవ్వాలని అడుగుతున్నాను.

ఇన్‌పుట్ సబ్సిడి చాలా ముఖ్యమైనది. ఇది ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. ఇంతవరకు సబ్సిడి సీడ్‌కు మాత్రం ఇచ్చారు. కానీ విత్తనం వేసి పంట చేతికి రాక గోడాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వలేదు. పంట నష్టానికి ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడి వేరు. విత్తనాలకు ఇచ్చే సబ్సిడి వేరు. సి.ఆర్.ఎఫ్. క్రింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ వున్నాయి. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం రాష్ట్రంలో ఎక్కడైనా కానీ పంట వేసి వర్షం పడక ఎండిపోయిన చోట ఆ రైతాంగానికి కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఇన్‌పుట్ సబ్సిడి అంటే డబ్బు వస్తుంది. విత్తనాలకు సబ్సిడి ఇస్తారు. అది వేరు, ఇది వేరు. ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వమని సి.ఆర్.ఎఫ్. గైడ్‌లైన్స్ వున్నాయి. నాగార్జునసాగర్ క్రింద పొలాలకు నీరు ఇస్తామని అంటే పంట వేసుకున్నారు. నీరు ఇచ్చినప్పుడు పంట బాగుంటే సరి. లేకపోతే పంట నష్టం జరిగిన వాళ్లకు కూడా నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని కోరుతున్నాను.

సా. 4.40

ఇది న్యాయమైన కోరిక. తప్పకుండా ఇవ్వాలి. స్కూల్స్‌లో ఫీజు లేకుండా చేశారు. కాలేజీలలో కూడా పేద విద్యార్థులు చదువుతున్నారు. కాలేజీ ఫీజులను కూడా నిలుపుదల చెయ్యాలి. నీరు లేకపోతే, కరెంటు వాడుకోని వారికే కాకుండా వ్యవసాయ విద్యుత్ బకాయిలను నిలుపుదల చెయ్యాలి. రైతు రుణాలపై వడ్డీ మాఫీ చెయ్యాలి. సెంట్రల్ బ్యాంక్‌కి వచ్చింది. కమర్షియల్ బ్యాంకులకు కూడా ఇవ్వాలి. వృద్దాప్యంలో ఉన్న వారున్నారు. వారికి ఆదాయం ఏమీ లేక చనిపోతున్న పరిస్థితిలో అటువంటి వారికి కరవుభత్యంగా పెన్షన్ మంజూరు చెయ్యాలి. ఆర్టిజాన్స్ ఉన్నారు. చేనేత వంటి ఎందరో వృత్తి కళాకారులున్నారు. వారు కూలీ పని చేసుకోవడం భావ్యం కాదు. ఆ వృత్తి కళాకారులకు అసిస్టెన్స్ ఇవ్వాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః క్లోజ్ చెయ్యండి. కోఆపరేట్ చెయ్యకపోతే ఎట్లా ?

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అయిపోయింది. ముగిస్తాను. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద రైస్ మాత్రమే కాకుండా 20 శాతం క్యాష్ కాంపొనెంట్ కూడా ఇవ్వాలి. దాని వల్ల ఫిక్స్‌డ్ ఎసెట్స్ క్రియేట్ చేసినట్లు అవుతుంది. అప్పుడు రుణాలు లేకుండా ఉంటాయి. కంటికి అభివృద్ధి కనిపిస్తుంది. క్యాష్ కాంపొనెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇవన్నీ శాశ్వత పరిష్కారం కోసం తీసుకోవలసిన చర్యలు. ఈ రకంగా చేస్తే వారిని ఆదుకోడానికి పనికి వస్తుంది.

చాలా పెండింగ్ ప్రాజెక్టులున్నాయి. వాటిని పూర్తి చేస్తే కానీ కరవు పరిష్కారం కాదు. గంగా–కావేరి అనో మహానది అనో లింక్స్ కాదు. కావలసిన సేద్యపు నీటిని అత్యధికంగా ఇవ్వాలి. ఎక్కడయితే హక్కులు సంపాదించుకోగలుగుతామో, ఆ ప్రాంతంలో హక్కులు సంపాదించడానికి కరవు పీడిత ప్రాంత ప్రాజెక్టులకు గాను ఎక్కువ ఖర్చు చేసి, శాశ్వత పరిష్కారం కోసం ప్రాజెక్టులను నిర్మాణం చేస్తే, సమస్య పరిష్కారం అవుతుంది. ట్రిబ్యునల్ మీద చర్చ జరుగుతుంది కనుక అప్పుడు చెబుతాను. ఇప్పుడు అవసరం లేదు. సేద్యపు నీటి రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ విరమిస్తున్నాను.

(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ డ్రౌట్ పరిస్థితి మీద మూడు రోజులు చర్చ చేశాము. అయితే నేను అనుకున్నాను. డ్రౌట్ మీద చాలా నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తారని అనుకున్నాను. ప్రజలు బాధలలో ఉంటే, బురద జల్లే కార్యక్రమం యధావిధిగా కొనసాగించింది. కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ చాలా తక్కువగా వచ్చాయి. ఏది ఏమయినా, ఒకసారి ఆలోచిస్తే, చాలా ఇబ్బందులున్నాయి. ఆ విధంగా రాష్ట్రం మొత్తం మీద సౌత్ వెస్ట్ మాన్‌సూన్ పూర్తిగా దెబ్బతిన్నది. ఆ విధంగా చూస్తే ఓవరాల్‌గా 34 శాతం సౌత్ వెస్ట్ మాన్‌సూన్ దెబ్బతిన్నాము. అదే విధంగా నార్త్‌ఈస్ట్ మాన్‌సూన్ ఈ 13వ తేదీకి 17 శాతం మైనస్‌లో ఉంది. నిన్న కూడా ఒక సైక్లోన్ వస్తే నెల్లూరు, కడప, విశాఖపట్నంలలో వర్షాలు వస్తాయనుకున్నాము. నిన్న సాయంత్రం చూస్తే వెస్ట్ బెంగాల్ సైడ్ వెళ్లి, ఒరిస్సాలో, వెస్ట్ బెంగాల్‌లో కొంత వర్షం పడి, పాకిస్తాన్ వెళ్లిన పరిస్థితి ఉంది. కనీసం కొన్ని సైక్లోన్స్ వస్తున్నాయని అనుకుంటే అవి కూడా రాకుండా వర్షపాతం పూర్తిగా దెబ్బతిన్నది. కొన్ని కొన్ని జిల్లాలలో అయితే పరిస్థితి మరీ భయంకరంగా ఉంది. అన్ని జిల్లాలలో 34 శాతం ఏవరేజ్ ఉన్నా, ఇంకా కొన్ని జిల్లాలలో తక్కువే ఉంది. శ్రీకాకుళంలో 21 శాతం సౌత్‌వెస్ట్‌లో కురిసినా, ఇప్పుడు మైనస్ 47 శాతం ఉంది. ఆల్‌మోస్ట్ రాష్ట్రమంతా ఇబ్బందిలో ఉంది. ఆ విధంగా చూస్తే, పోయిన సంవత్సరం మైనస్ 8 శాతం ఉంటేనే చాలా ఇబ్బందుల పాలయినాము. డ్రింకింగ్ వాటర్, పశువులు, వ్యవసాయం పూర్తిగా దెబ్బతిని, అగ్రికల్చర్‌లో కూడా మనకు మైనస్ గ్రోత్ రేట్ వచ్చింది. ఈ సంవత్సరం చూస్తే, ఒక వైపున వర్షపాతం తక్కువగా ఉంది. ఫ్రీక్వెన్సీ చాలా ఇర్రెగ్యులర్‌గా ఉంది. దీని వల్ల చాలా దెబ్బతిన్నాము. మొదటిసారిగా అన్ని నదులలోను వాటర్ అంతా లేకుండా పోయింది. కృష్ణా నదిలో ఈ సంవత్సరం మొదటి నుంచీ దెబ్బతిన్నాము. శ్రీశైలంలో కానీ, నాగార్జున సాగర్‌లోకానీ ఇన్‌ఫ్లోస్ లేకుండా, పవర్ జనరేషన్ కూడా ఆగింది. కృష్ణా డెల్టాలోతప్ప పూర్తిగా ఆయకట్టుకు నీరు ఇవ్వలేకపోతున్నాము. రెండవ పంటకు కృష్ణా డెల్టాలో కూడా నీరు ఇవ్వలేకపోతున్నాము. గోదావరిలో కూడా మొదటిసారిగా చూస్తున్నాము. ఈ సంవత్సరం రబీకి నీరు ఇవ్వకుండా మొత్తం కలిసి 3,50,000 ఎకరాలకు మాత్రమే నీరు ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా కూడా ఇక్కడ మనం దెబ్బతిన్నాము. ఈ రెండూ కాకుండా గోదావరి ఉంది. కృష్ణ ఉంది. ఈ రెండిటిలో కూడా దెబ్బతిన్నాము. మిగతా అన్ని రిజర్వాయర్లలో – తుంగభద్ర, నిజాంసాగర్, సింగూరు, సోమశిల, కండలేరులలో మేజర్ ఇర్రిగేషన్ దెబ్బతిన్నది. కొద్దిగా నీరు శ్రీరాంసాగర్‌లో వచ్చింది. పోయిన సంవత్సరం 78 టి.ఎం.సి ఇక్కడ ఉంటే, ఈ సంవత్సరం అది 60 టి.ఎం.సిలకు వచ్చింది. ఇక్కడ తప్ప అన్ని రిజర్వాయర్లలో నీరు రాలేదు. అదే విధంగా మీడియం ఇర్రిగేషన్, మైనర్ ఇర్రిగేషన్, పంచాయతీరాజ్ ట్యాంకులలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఈ టైంలో పూర్తిగా నీరు ఉండేది. కానీ ఇప్పుడు ఎక్కడా నీరు రాని పరిస్థితి ఉంది. ఆ విధంగా ఆలోచిస్తే, ఈ రోజు నార్త్ ఈస్ట్ మాన్‌సూన్ దెబ్బతిని రిజర్వాయర్లు అడుగంటే పరిస్థితి వచ్చింది. బోర్స్, కాలువలు, వాగులు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఈ

సంవత్సరం ఖరీఫ్‌లో 81,80,000 హెక్టార్స్‌లో వేయవలసిన దానికి 64.13 లక్షల హెక్టార్స్‌లో పంట వేయడం జరిగింది. ఇంత పంట పెట్టారు కానీ, మాయిశ్చరైజ్ చూసికుని, విత్తనం వేశారు, పంటలు పండుతాయని అనుకున్నారు కానీ డ్రై స్పెల్ వచ్చి, దెబ్బ తిన్న పరిస్థితి వచ్చింది. కృష్ణా, గోదావరి రెండిటిలో 27 లక్షల హెక్టార్స్‌లో వరి సాగు పెట్టేవారము. కానీ ఈ సంవత్సరం 17 లక్షల 94 వేల హెక్టార్లలో వరిసాగు పెట్టాము. అది కూడా 3 శాతం తక్కువ.
సా.4.50

ఖరీఫ్‌లో పరిస్థితి అలా ఉంటే, ఈ రోజున రబీ పరిస్థితి కూడ మారిపోయింది. రబీలో కూడ పంటలు వేసుకొనే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం చూస్తే, వరి పంటను వేసుకొనే అవకాశమే లేకుండా పోయిందని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను. అసలు మన రాష్ట్రానికి కావలసిన ఆహార ధాన్యాలను మనం పండించుకోగల్గుతామా అనే అనుమానం కూడ కల్గుతున్నది. దాని వల్ల వేరే రాష్ట్రాల నుండి వచ్చే బియ్యాన్ని ఉపయోగించుకొనే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా అధ్యక్షా, 15 లక్షల 42 వేల హెక్టార్లల్లో మనం వేరుశనగ వేసుకోవలసి ఉండగా, అందులో 12 లక్షల 14 వేల హెక్టార్లో మాత్రమే పంట పెట్టుకున్నాం . ఆ విధంగా చూస్తే వేరుశనగ పంట దెబ్బ తిన్నది. ఎక్కడ కూడ అవకాశం లేదు. ఇవన్నీ చూసినట్లయితే, రెండు కోట్ల పశువులకు నీళ్లు పెట్టుకోలేని పరిస్థితి వచ్చింది. అనంతపురం జిల్లాలో అయితే ఎక్కడయితే చెరువుల్లో నీళ్లు లేవో, ఆ చెరువుల్లో ఉండే కొంత మాయిశ్చర్‌ను ఉపయోగించుకొని ఆ చెరువుల్లో విత్తనాలు వేసి, ఆ గ్రామాల్లో కమ్యూనిటీ ఫాడర్ కింద పశుగ్రాసాన్ని తయారుచేసుకొనే పరిస్థితి వచ్చింది ఆ విధంగా చెరువుల్లో తప్ప వేరే ఎక్కడా వేసుకొనే పరిస్థితి లేదు. దాని వల్ల గడ్డి లేకుండా పోయింది. అదే మాదిరిగా ఈ రోజున ఇలాంటి కరవు వచ్చినపుడు సామాన్యంగా అయితే ఎవరయితే ఖరీఫ్‌లో పూర్తిగా పనులు చేసుకొని , రబీలో పనులు తక్కువగా ఉంటాయి కాబట్టి అప్పుడు సంపాదించుకున్న డబ్బులతో రాబోయే సంవత్సరం అంతా జీవనం సాగించుకోవచ్చునని గత సంవత్సరం అనుకొంటే, ఈ సంవత్సరం అది కూడ లేదు. ఖరీఫ్‌లో వర్షాలు లేక పంటలు వేసుకోకపోవడం వల్ల పనులు లేవు, ఇప్పుడు రబీలో కూడ పనులు దొరకని పరిస్థితి వచ్చింది. ఆ విధంగా చాల ఇబ్బందులు వచ్చాయి. పోయిన సంవత్సరం ఒకసారి చూస్తే, ఖరీఫ్‌లో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. డ్రై స్పెల్ వచ్చింది. మెట్ట పైర్ల విషయంలో ఇబ్బందులు పడ్డాం . అయితే, అక్టోబరు, నవంబర్ నెలల్లో కొద్దిగా వర్షాలు పడ్డాయి. దానితో రబీలో కొద్దిగా పంటలు పండి, కొంతవరకు కాంపన్‌సేట్ అయింది. అయితే ఈ సంవత్సరం కనుక చూస్తే అంత ఆశాజనకంగా లేదు. ఎక్కడా నీళ్లు లేనందువల్ల పంటలు వేసుకొనే పరిస్థితి లేదు. అదే మాదిరిగాఅధ్యక్షా, మామూలుగా అయితే మీరు ఒకసారి ఆలోచిస్తే, ఈ సంవత్సరం రాష్ట్రంలో కంటిన్యూగా కొన్ని సమస్యలు రావడం, దాని వల్ల రైతుల ఇబ్బందులు చాల ఎక్కువ అయ్యాయి. . వారు పంటలు వేసుకోలేకపోయారు. వేసుకున్న పంటలు కూడ ఎండిపోయాయి. అదే విధంగా తెచ్చుకున్న అప్పు అప్పుగానే మిగిలిపోయే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా రైతుల పరిస్థితి చాలా బాధాకరంగా ఉంది. ఇంకొక ప్రక్క రైతు కూలీలు కూడ ఇబ్బందుల్లో ఉన్నారు. వారికి చాల సమస్యలున్నాయి. ఈ రోజున రైతు కూలీలు పనులు లేకుండా చాల గ్రామాల్లో అవస్థలు పడుతున్నారు.

విద్యుత్ సరఫరా విషయానికి వస్తే, మామూలుగా అయితే రాష్ట్రంలో హైడల్ పవర్ కొంతవరకు ఉంటుంది. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లోని వాటర్‌ను ఉపయోగించుకొని హైడల్ పవర్ తయారుచేసుకొంటూ, ఎప్పుడైనా ఎక్కడైనా థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్‌లో మరమ్మత్తులు వచ్చి, ఆపివేసినపుడు, హైడల్ పవర్‌ను బ్యాలన్స్ చేసుకొంటూ ఉండేవాళ్లం . ఈ సంవత్సరం అది కూడ లేకుండా పోయింది. పూర్తిగా మనం థర్మల్ పవర్ స్టేషన్స్ మీదే ఆధారపడవలసి వచ్చింది. అనుకున్న వర్షాలు పడితే, నీళ్లు వస్తాయి కాబట్టి, ఆ నీటినే ఉపయోగించుకొని అటు వ్యవసాయానికి గాని, ఇటు త్రాగునీటికి గాని ఉపయోగించుకొని పవర్ స్టేషన్స్‌ను మేయిన్‌టేయిన్ చేసుకొనే వాళ్లం . అయితే వర్షాలు రాకపోవడం వల్ల హైడల్ పవర్ జనరేషన్ స్టేషన్స్ మేయిన్‌టేయిన్ చేయడంలో ఎన్నో ఇబ్బందుల్లో పడ్డాం . ఇంకొక ప్రక్క భూగర్భ జలాలు బాగా అడుగంటిపోయాయి. కాబట్టి ఎన్ని నీళ్లు ఉంటే అన్ని నీళ్లు ఉపయోగించుకొని వేసుకొన్న పంటల్ని కాపాడుకొనే పరిస్థితి వచ్చింది. దాని వల్ల వ్యవసాయ రంగానికి విద్యుచ్ఛక్తి వాడకం పెరిగింది. దాని వల్ల కూడ కొన్ని సమస్యలు వచ్చాయి.

అదే మాదిరిగాఅధ్యక్షా, పోయిన సంవత్సరం ఆలోచిస్తే, ఎ.ఆర్.ఆర్. . క్రింద 9968 మిలియన్ యూనిట్లు విద్యుత్ వస్తే, , 12,125 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వ్యవసాయానికి ఉపయోగించుకోగలిగాం . ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు ఆరు నెలల కాలానికి గాను ఎఆర్ఆర్ క్రింద 4557 మి.యూ. విద్యుత్ వస్తే, వ్యవసాయానికి 5613 మి.యూ. వాడుకున్నాం . అంటే 1056 మి.యూ.అదనంగా మనం వాడుకున్నాం . ఎఆర్ఆర్. కంటే 23.18 శాతం అదనంగా వాడుకున్నాం . ఇంతకు మునుపు మైసూరారెడ్డిగారు మాట్లడుతూ చాల విషయాలు చెప్పారు. ఒక్క విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి.

(అంతరాయం )

ఆ విధంగా పవర్ విషయంలో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి విద్యుత్ ఇవ్వకుండా ఏమి చేశారు అని అడిగారు. ఫిగర్స్ చాల స్పష్టంగా ఉన్నాయి. వ్యవసాయ రంగానికి విద్యుత్ ఇవ్వడం కోసమే ఇండస్ట్రీస్‌కు ఇచ్చే పవర్‌ను కట్ చేశాం, ఇళ్లకు ఇచ్చే కరెంట్ కట్ చేశాం . పట్టణ ప్రాంతాల్లో కూడ కోత విధించడం వల్ల కొన్ని ప్రాంతాల్లో అయితే రియాక్షన్ కూడ వచ్చింది. అయినా కూడ రైతులు పెట్టుకున్న పంటలను కాపాడటం కోసం ఆ విధంగా కోత విధించామని చాల స్పష్టంగా చెప్పాం . ఆ విధంగా పంటల్ని కాపాడ గలిగాం అని మీకు తెలియచేసుకొంటున్నాను.

ఈ రోజున మన ముందర త్రాగు నీటి సమస్య కూడ ఉంది. పశువులకు నీరు ఇవ్వడంలో గాని, పశుగ్రాసం ఇవ్వడంలో కాని సమస్య ఉంది. అయితే అధ్యక్షా, చాల మంది మాట్లాడారు ఇంతవరకు ప్రభుత్వం ఏమి చేసిందని. పోయిన సంవత్సరం కరవు రావడం, ఈ సంవత్సరం కూడ కంటిన్యూగా కరవు రావడంతో, అనేక చర్యలు తీసుకున్నాం . ఆ విధంగా ప్రతి రోజు మానిటరింగ్ చేస్తున్నాం . కరవు అన్నది ఏదో ఒక మండలంలోనో, ఒక జిల్లాలోనే , ఒక ప్రాంతంలోనో వస్తే, దానిని చాల సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. కాని ఈ రోజున కరవు రాష్ట్రమంతటా వచ్చి, రైతాంగం అంతా పూర్తిగా ఇబ్బందులో పడినపుడు, త్రాగునీటి సమస్య వచ్చినపుడు, చాలావరకు దానిని ఎదుర్కోవాలంటే, అందరం కలిసి సమర్థవంతంగా పనిచేస్తే తప్ప, సానుభూతితో పనిచేస్తే తప్ప ఇది సాధ్యం కాదని కూడ మీకు నేను తెలియచేసుకొంటున్నాను.

ఈ రోజున రాష్ట్రంలోని రైతాంగం గాని, సామాన్య ప్రజానీకం గాని ఈ సమస్యను అర్థం చేసుకోగల్గుతున్నారు. కాని రాజకీయాల్లో ఉన్న కొంత మంది తమ రాజకీయ లబ్ధి కోసం, రాజకీయ ప్రయోజనం కోసం మాట్లాడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారి ముందర పెట్టి, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు వారిని ఆదుకోగల్గుతామో, అంతవరకు ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీకు తెలియచేసుకొంటున్నాను. దాంట్లో ఎక్కడా కూడ కాంప్రమైజ్ అయ్యే ప్రశ్నే లేదు. రాష్ట్ర ప్రజలు ఎప్పుడైతే ఇబ్బందుల్లో ఉంటున్నారో, వారితోనే ఈ ప్రభుత్వం ఉంటుంది, వారి కష్టనష్టాల్లో భాగం పంచుకొంటాం . తప్పకుండా ఆదుకోవడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తాం . అయితే ఈ సందర్భంగా ఇంకొక విషయం ఆలోచించుకోవాలి. ఇబ్బందులున్నాయి. ఇబ్బందులు లేవని అనలేదు. ఈ ఒక్క రాష్ట్రమే కాదు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఆర్థిక ఇబ్బందులున్నాయి. వీటిని ఎలా అధిగమించాలో ఆ విధంగా అధిగమిస్తూ ముందుకు పోతాం అని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

క్యాబినెట్ మీటింగ్స్‌లో కూడ ఎప్పటికప్పుడు పరిస్థితులను రెవ్యూ చేస్తున్నాం . వ్యవసాయ ఋణాలన్నీ రీ-షెడ్యూల్ చేశాం . ఈ రోజున మీరు మాట్లాడుతున్నారు. వక్రీకరిస్తూ మాట్లాడటం అంటే ఎవరైనా మాట్లాడవచ్చు. అది చాల సులభం . కాని సరైన పని చేయాలంటే దానిని ఏ విధంగా చేయాలో ఆలోచించి చేయవలసి ఉంటుంది. అడ్డం పడాలన్నా, వక్రీకరించి మాట్లాడటం చాల సులభం అని మీకు తెలియచేసుకొంటున్నాను.

ఏదైన పని చేస్తే   ఎందుకు చేశారంటున్నారు. చేయకపోతే ఎందుకు చేయలేదని అంటున్నారు. అందుకు ఉదాహరణ చెపుతాను. ఈ సంవత్సరం జూలై నెలలోనే కరవు వచ్చినపుడు, 873 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాం . అలా ప్రకటించడానికి కారణం, రుణాలను రీ-షెడ్యూల్ చేసుకోవచ్చు, ఫోర్సిబుల్ ఋణాల వసూళ్లను ఆపవచ్చు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి రావలసిన కరవు సహాయం పూర్తిగా వస్తుందనే ఉద్దేశ్యంతో  చేస్తే, మైసూరారెడ్డిగారు దానిని కూడ వక్రీకరిస్తూ మాట్లాడారు. మిమ్మల్ని ఎవరు డిక్లేర్ చేయమన్నారు, అనాలోచితంగా చేశారు, జూన్‌లోనే ఎవరైనా డిక్లేర్ చేస్తారా అని అడిగారు. ప్రతి ఒక్క క్యాబినెట్ మీటింగ్‌లో మీరు చూస్తే మేము చాల స్పష్టంగా చెప్పాం . ఈ రోజు ఉన్న పరిస్థితులను ఆధారంగా చేసుకొని కరవు మండలాలుగా డిక్లేర్ చేస్తున్నాం .  ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకొంటున్నాం . రేయిన్ గేజ్ విషయంలో ఇబ్బందులు వస్తున్నాయి. ఒక మండలంలో అధికంగా వర్షం కురిసిందని రికార్డు అయినప్పటికీ, అదే మండలంలోని కొన్ని ప్రాంతాల్లో అసలు వర్షమే కురవని సందర్భాలు కూడ ఉన్నాయి. అదే విధంగా కొన్ని కమాండ్ ఏరియాలున్నాయి. వాటిలోని కొన్ని గ్రామాల్లో నీళ్లు ఉన్నప్పటికీ, మరికొన్ని గ్రామాల్లో  అసలు నీళ్లే లేని పరిస్థితి కూడ ఉంది. అందుకని గ్రామాన్ని యూనిట్‌గా చేసుకొని కరవు ప్రాంతాలుగా ప్రకటించమని చాల స్పష్టంగా ఆదేశాలిచ్చాం అని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

పంటలు పెట్టారు . కొన్ని రోజుల తరువాత పంటలు ఎండిపోయాయి. కొన్ని రోజుల తరువాత డ్రై స్పెల్స్ వచ్చాయి. ఈ విధంగా అనేక ఇబ్బందులు వచ్చాయి.  వాటిని అధిగమించడానికి టైమ్ టు టైమ్ అనలైజ్ చేస్తున్నాం .  కరవును ఎదుర్కోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంది. రాష్ట్ర ప్రజానీకాన్ని ఆదుకోవడం కోసం అన్ని విధాల ఆలోచిస్తున్నాం . ఆ విధంగా ముందుకు పోతున్నామని కూడ మీకు నేను తెలియచేసుకొంటున్నాను. అందుకని వ్యవసాయ ఋణాలను రీ-షెడ్యూల్ చేయమన్నాం . ఉపాధి కల్పించే పథకాల్లోనూ, పనుల్లోనూ యంత్రాలు ఎక్కడా ఉపయోగించవద్దని చాల స్పష్టంగా చెప్పడం జరిగింది.

సా . 5 . 00

అదేవిధంగా  బలవంతపు వసూళ్లు వ్యవసాయానికి గానీ, విద్యుత్‌కు గానీ ఫోర్సిబుల్ కలక్షన్లు చేయవద్దని చెప్పి బోర్లు, బావులు ఎండినచోట విద్యుత్‌చార్జీలు మాఫీచేశాము . సర్వీసు సరెండర్ చేసిన వారికి ఈ సంవత్సరం కరంటుచార్జీలు లేకుండా మినహాయించడం, 50 శాతం విత్తనాలకు సబ్సిడీ ఇచ్చాము . పశుగ్రాసం కోసం రు 10 కోట్లు ఇచ్చాము . ఇంటర్ వరకు ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజులు మాఫీచేశాము . ఇది ఎయిడెడ్ కాలేజీలకు కూడా వర్తింపజేశాము . ఇంతవరకు 4, 5 క్యాబినెట్ మీటింగులలో ఈ విషయం చర్చించుకుంటూ, ఎప్పటికప్పుడు అప్రయిజ్ చేసుకుంటూ ముందుకు పోతున్నాము . కేంద్రానికి రు 1210 కోట్లు సహాయం కావాలని మొదట కోరాము . 25 లక్షల మెట్రిక్‌టన్నుల బియ్యం అడిగాము . ఇక్కడ చూచిన తరువాత మళ్లీ కరంటు విషయంలో రు 650 కోట్లు అదనంగా కావలసిన పరిస్థితి వచ్చింది . అది కూడా కలుపుకుని రు 1860 కోట్లు కావాలని మళ్లీ రివైజ్ చేసి అద్వానీగారు ఇక్కడకు వచ్చినపుడు రిప్రజేంటేషన్ ఇచ్చాము . ఆ విధంగా ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ లెటర్లు పంపడం జరుగుతున్నది . అయితే కొంతమంది మాట్లాడారు . కేంద్రప్రభుత్వం ఇస్తుందని మీరు ఎందుకు ఉన్నారు . మీరు ఎందుకు యాక్ట్ చేయలేదు అంటే రు.. 205 కోట్లు రిలీజ్ చేశాము . కొంత డబ్బు విత్తనాలు కొనుగోలుకు, పశువుల మేతకు, గ్రామీణ నీటి సరఫరాకు రు 72 కోట్లు ఇచ్చాము . అర్బన్ ఏరియాలకు రు 32 కోట్లు, హైదరాబాద్ మెట్రో వాటర్‌కు రు 5 కోట్లు ఇచ్చాము . మొత్తం రు 205 కోట్లు ఇప్పటివరకు రిలీజ్ చేయడం జరిగింది .

డా ఎం వి మైసూరా రెడ్డి : కొత్తగా ఇచ్చారా, పాతవి కలుపుకుని ఈ ఫిగర్ వచ్చిందా ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : కరువు అంటే ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వస్తుంది . ఆ జిల్లాలకు ఈ సంవత్సరం ఇచ్చాము . ఏప్రిల్ తరువాత వస్తుంది కాబట్టి ఈ సంవత్సరానికే వస్తుంది . ఈ సంవత్సరం బడ్జెట్‌లో కలామిటీ రిలీఫ్ ఫండ్ క్రింద మొత్తం రు 243 కోట్లు మన దగ్గర నుండి పోయిన సంవత్సరం బ్యాలెన్స్ గానీ, కేంద్రం నుండి రు 40 కోట్లు ఎడ్వాన్స్ రిలీజ్ చేసుకున్నాము . అది కలుపుకుని రు 243 ఉంది . ఈ సంవత్సరం బ్రాడ్‌గా చూస్తే డ్రింకింగ్ వాటర్‌కు రు 72 కోట్లు, అర్బన్‌కు రు 32 కోట్లు, మెట్రోకు రు 5 కోట్లు ఇచ్చాము . అగ్రికల్చర్ సీడ్ ఇన్‌పుట్‌కు రు 84 కోట్లు ఇచ్చాము . యానిమల్ హస్బెండరీకి రు 10 కోట్లు సి ఎస్ కంట్రోల్‌కు రు 25 కోట్లు ఇచ్చాము . ఇన్‌పుట్ సబ్సిడీకి అదనంగా రు 6 కోట్లు ఇచ్చాము . ఇవన్నీ కలుపుకుని రు 244 .90 మనం రిలీజ్ చేయడం జరిగింది . ఈరోజు మొత్తం కలామిటీ రిలీఫ్ ఫండ్ క్రింది రు 1 . 60 కోట్లు మైనస్ ఉంది . మన దగ్గర ఉండే డబ్బు రిలీజ్ చేశాము . ఎక్కడా దాపరికం లేకుండా ఏ మాత్రం వెనుకకు పోకుండా రేపు మళ్లీ అవసరం అయితే ఏమిచేయాలో ఆలోచిద్దాము, వెనుకకు పోకుడదు, ప్రజలు కష్టాలలో వున్నారు అని రిలీజ్ చేశాము . చాలామంది సభ్యులు కరంటు విషయం మాట్లాడారు . ఈ 5, 6 సంవత్సరాలలో 72 శాతం ట్రాన్స్‌ఫార్మర్ పెంచాము . సబ్ స్టేషన్లు 46 శాతం పెంచాము . సర్వీసు కనెక్షన్లు 70 . 48 పెరిగింది . క్యాపిటల్ ఎడిషన్ 62 .37 శాతం పెరిగింది . పవర్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 92 శాతం పెంచాము . పర్ క్యాపిటా, పర్ కన్జప్షన్ 38 . 73 శాతం పెరిగింది . ల్యాంకో పవర్ ఫ్యాక్టరీ చాలా సమర్థవంతంగా దేశంలోనే ప్రొడక్షన్‌లో మొదటిస్థానంలో వున్నారు . ఇవన్నీ మీకు కనపడవు, కనపడినా చూడలేరు, చెవులున్నా వినలేరు, కండ్లు మొత్తం మూసుకునే పరిస్థితికి వస్తున్నారు . రాష్ట్రాన్ని వేరే రాష్ట్రాలతో కంపేర్ చేస్తుంటే ఆ రాష్ట్రాలతో మాకు వద్దు ఈ విషయంలో మాట్లాడము అంటారు . మీరు నేషనల్ పార్టీ అంటారు . మీ హై కమీషన్ పర్మిషన్ కోసం ఢిల్లీకి పోతారు గానీ కంపేర్‌తో వేరే రాష్ట్రాలను చూడరు . ఇటీవల కాలంలో ట్రాన్స్‌కో బెస్ట్ ట్రీటెడ్ బోర్డుగా , దీని తరువాత మీరు పరిపాలించే 14 రాష్ట్రాలు వున్నాయి . మన రాష్ట్రం మొదటిస్థానంలో ఉండడం మనకు గర్వకారణం . మీరు ఏదో ఒకటి మాట్లాడి, అభివృద్ధికి అడ్డుపడడం ఏకైక లక్ష్యం అయితే ప్రజలకు బాగా తెలుసు . మనం నాలుగు గోడల మధ్యలో కూర్చుని ఏమి మా ట్లాడుకున్నామో తెలుస్తుంది .

డా ఎం వి మైసూరా రెడ్డి : లైవ్ లేకుండా చేశారు కదా . ఎలా తెలుస్తుంది ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మేము లైవ్ పెట్టించమని స్పీకర్‌గారిని అడిగాము . వారు చెప్పాలి గానీ, మీ భయానికీ లైవ్ పారిపోయింది . మీరు ఏమిచేశారో తెలియదు గానీ లైవ్ పారిపోయారు . లైవ్ ఉంటే మీలో సగం మంది రారు . అదే నాకు కావలసింది . లైవ్ ఉండే పరిస్థితి ఉంటే చాలా సంతోషం . మీరు మాట్లాడిన మాటలు ప్రజలు వింటే వాళ్లు బ్రహ్మాండంగా నిర్ణయించుకుంటారు . ఎవరు ఏమిటో నిర్ణయించుకుంటారు . నాకు అభ్యంతరం లేదు . స్పీకర్‌గారూ, మీరు పిలిపించి మాట్లాడండి . ప్రతిపక్షంగా మీ ఇన్‌ఫ్లుయెన్స్‌ను ఉపయోగించండి . తప్పకుండా లైవ్ పెట్టించాలని మరొకమారు కోరుతున్నాను . గడచిన 6 సంవత్సరాలలో 3550 ఎంవి అదనంగా ఉత్పత్తి చేయగలిగాము . భారతదేశంలో ఇంత పెద్దఎత్తున ఉత్పత్తి చేయగలిగింది ఆంధ్రరాష్ట్రమే . మనం ప్రథమస్థానంలో వున్నామని తెలియజేస్తున్నాను . ఇది మనకు గర్వకారణం . అగ్రికల్చర్ ట్యారిఫ్ గురించి మాట్లాడారు . నేను అడుగుతున్నాను, ఎవరు మాట్లాడినా మీరు పరిపాలించే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కరువు చాలా తీవ్రంగా ఉంది . అయితే వ్యవసాయానికి కరంటు విషయం చూస్తే ఆంధ్రరాష్ట్రంలో ఎంత ఇస్తున్నాము, వారు పరిపాలించే రాష్ట్రాలలో ఎంత ఇస్తున్నారు, అని చూస్తే ఆంధ్ర యూనిట్‌కు 31 పైసా, కర్ణాటక 35 .80, కేరళ 67 . 21, మహారాష్ట్ర 82 . 25 , రాజస్థాన్ పరిస్థితిచూస్తే అక్కడ కరువు భయంకరంగా ఉందని ఒప్పుకున్నారు . అక్కడ ట్రైబల్స్ అడవులలో ఉన్నవారు, వెనుకబడిన ప్రాంతాలలో గడ్డితో అన్నం చేసుకుని తింటున్నారు . అక్కడ రాజస్థాన్‌లో చూస్తే 46 . 33 పైసలు కలక్ట్ చేస్తున్నారు . వెస్ట్ బెంగాల్ 91 .86 పైసలు వసూలు చేస్తున్నారు . నేను అడుగుతున్నాను ఈరోజు నాయకులు గానీ, కాంగ్రెస్ నాయకులు గాని ఏదైనా సరే .

సా.5.10

అధ్యక్షా, ఇవన్నీ చూస్తే, మళ్లీ కథ మొదటికి వచ్చి, ఢిల్లీకి లెటర్స్ వ్రాసుకుంటూ దీనికి పర్మిషన్ ఇవ్వమని అడిగే పరిస్థితి వస్తే మీరు ఏమడిగారో తెలియదు కాని, మీ తీర్మానంలో మాత్రం ఎవరూ పట్టించుకోలేదు. మౌంట్ అబూలో అయితే వీరు చెప్పింది ఎక్కడా పట్టించుకునే పరిస్థితి లేదని నేను తెలియజేసుకుంటున్నాను. ప్రజలను ఎవరూ మోసం చేయలేరు, ప్రజలు చాలా జాగ్రత్తగా వుంటారు.

(కాంగ్రెస్ బెంచెస్ వైపు నుంచి నవ్వులు)

నిన్న కూడా 4 జడ్.పి.టి.సి.లకు ఎన్నికలు జరిగాయి, అందులో మూడింటిలో మేమే గెలిచాము. మీరేమీ భయపడవద్దు, ఇదే మాదిరిగా మాట్లాడండి, మీలో సగం మంది కూడా తిరిగి రారు, మీరు అది కూడా చూస్తారని నేను తెలియజేసుకుంటున్నాను. నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజలు అమాయకులు కాదు. నేను ఒకటే అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీకి నీతి నిజాయితీలు వుంటే వీరి పార్టీని ఒక ఆల్ ఇండియా పార్టీగా చెప్పుకుంటే, ఈ రోజు ఆంధ్ర రాష్ట్రం కంటే ఎక్కువగా కరువు వుందని పదే పదే వీరు, వీరి నాయకులు రాజస్థాన్‌లో మాట్లాడుతుంటే, వీరు చెప్పే పనులు అక్కడ చేసి, ఈ రాష్ట్రంలో చెబితే ప్రజలు సంతోషిస్తారు, హర్షిస్తారు. అంతే కాని, మాటలు చెప్పి, కథలు చెబితే నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరు.

అందుకని, రైతుల నుంచి కరెంట్ ఛార్జెస్ తక్కువగా తీసుకుని, రిఫార్మ్స్ ప్రవేశపెట్టి మొత్తం భారతదేశంలో వున్న ఎలక్ట్రిసిటీ బోర్డులోనే మన ట్రాన్స్కో ప్రథమ స్థానంలో వుందని చెప్పడానికి నేను చాలా గర్వపడుతున్నాను. అది రావడానికి కారణం ఇక్కడ మేనేజ్‌మెంట్ చేసాము, రిఫార్మ్స్ తీసుకొచ్చాము, థెఫ్ట్ కంట్రోల్ చేసాము, సకాలంలో ట్రాన్స్‌కోకు డబ్బులు ఇచ్చాము. అందుకనే ఈ రోజు రివైవ్ చేయగలిగాము, ముందుకు తీసుకుపోతున్నాము.

ఇది చేసిన తరువాత కమ్యూనిస్ట్ పార్టీ వారు ఫాలో అవుతున్నారు, మీ రాష్ట్రాలు ఫాలో అవుతున్నాయి. మీ రాష్ట్రాలు ఫాలో కాకపోతే ఏమవుతారో తెలియదు కాని, మీరు రాబోయే రోజులలో చూడబోతున్నారు. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ ను చూసి మిగతా రాష్ట్రాలు నేర్చుకునే పరిస్థితి వచ్చింది, అందుకు మేము గర్వపడుతున్నాము. ఇటీవలి కాలంలో అయితే కాంగ్రెస్ వారు కూడా 'సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్' గురించి మాట్లాడారు. మేము 6, 7 సంవత్సరాల నుంచి మాట్లాడుతుంటే మీ ముఖ్యమంత్రులకు కూడా అక్కడ క్లాసులు పెట్టి వారికి కూడా నేర్పించే పరిస్థితి వచ్చిందంటే, అది కూడా మా దగ్గర కాపీ కొట్టారు తప్ప మరొకటి కాదు.

మీరు వెక్కిరించవచ్చు కాని, అవహేళన చేయవచ్చు కాని, మీ వారు మేము చేసింది అంతా తు.చ. తప్పకుండా నేర్చుకుంటున్నారు. చాలా సంతోషం. మంచిని ఎవరి నుంచి నేర్చుకున్నా మంచిదేనని నేను తెలియజేసుకుంటున్నాను. పోయిన సంవత్సరం రు.2,500 కోట్లను కరెంట్ విషయంలో సబ్సిడీ ఇచ్చాము. అదే మాదిరిగా రు.895 కోట్లతో వేరే రాష్ట్రాల నుంచి కరెంట్ కొన్నాము. పదే పదే నేను అంటున్నాను. ఈ సంవత్సరం రాష్ట్రంలో వున్న వ్యవసాయాన్ని కాపాడుకున్నాము. కష్టాలు వచ్చాయి, కొన్ని రోజులు సమస్యలు వచ్చాయి. నేను ధైర్యంగా చెప్పగలుగుతున్నాను.

వీలైనంత వరకూ ఎక్కడైనా బావులలో నీరు లేకపోతే తప్ప, ఎక్కడ చూసినా పంటలు కాపాడిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. మానిటరింగ్ చేసాము. మీరు చెప్పారు, చెప్పిన విషయాలను కూడా మా వారు చెప్పారు. ఎడ్రస్‌లు తప్పులు చెప్పారు. ఈ హౌజ్‌లో మాట్లాడేటపుడు ఏ ఊర్లో జరిగింది, ఏ ప్రాబ్లమ్ జరిగింది అనేది చెప్పకుండా, ఎగ్జాంపుల్ చూస్తే, ఒక ప్రతిపక్ష నాయకుడి హోదాకు తగినట్లుగా కాకుండా ఎడ్రస్‌లు తప్పు చెప్పడం, పర్సన్‌లు తప్పు చెప్పడం జరిగింది. ఆ బావులు అన్నీ త్రవ్వి అందులో నీళ్లు లేక అవస్థ పడితే దానిని కూడా వక్రీకరించి మాట్లాడుతున్నారంటే ఏ విధంగా అర్థం చేసుకోవాలో ఆలోచించమని కోరుతున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో కొన్ని ఇబ్బందులు వున్నాయి, నేచర్‌లో కొన్ని సమస్యలు వచ్చాయి. వెస్ట్ బెంగాల్‌లో అయితే 90% గంగ నీళ్లు వస్తాయి, అక్కడ ఏ సమస్యా లేదు. అయినా, అప్పులు ఎక్కువ తెచ్చారు, సమస్యలలో వున్నారు, జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నారు, అవి ఎందుకు వున్నాయనేది నేను చెప్పలేను కాని, ఎన్నో ఇబ్బందులు వున్నాయి.

ఈ రాష్ట్రంలో మెట్ట ప్రాంతం ఎక్కువగా వుంది. మనకు ప్రధానంగా వుండేది గోదావరి ఒక ప్రక్క, కృష్ణా నది మరొక ప్రక్క. ఈ రెండు నదులలో నీళ్లు క్రిందకు పోతున్నాయి. కృష్ణా నదిలో నీరు వుండే పరిస్థితి లేదు. గోదావరిలో కొన్ని ఇబ్బందులు వున్నాయి. లిఫ్ట్ ఇరిగేషన్ వస్తే తప్ప, నీరు వచ్చే పరిస్థితి లేదు. ఈ 10 సంవత్సరాలలో 5, 6 సంవత్సరాలలో కరువు వస్తోంది. రెండు సంవత్సరాలుగా తుఫానులు వస్తున్నాయి. ఆ విధంగా ఆలోచిస్తే, ఈ 7 సంవత్సరాలలో కరువు, తుఫానులతో బాధ పడుతూనే ఇంకొక ప్రక్క లా అండ్ ఆర్డర్ సమస్య చూసుకుంటున్నాము. వారసత్వంగా ఎక్స్‌ట్రీమిజమ్ వచ్చింది, కమ్యూనల్ వయొలెన్స్ వచ్చింది. ఇంకొక ప్రక్క చూస్తే, ముఠా నాయకత్వం కాని, ముఠా కక్షలు కాని విపరీతంగా వుండే పరిస్థితి వచ్చింది.

ఆ విధంగా ఒక ప్రక్క లా అండ్ ఆర్డర్‌ను మెయిన్‌టెయిన్ చేస్తూ, ఇంకొక ప్రక్క ఆర్థిక ఇబ్బందులు వచ్చినా, వాటిని అన్నిటినీ అధిగమించి, ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి, భారత దేశంలో ముఖ్యంగా వుండే 3, 4 రాష్ట్రాలలో ఆంధ్ర రాష్ట్రం వుంది అంటే ఈ 7 సంవత్సరాలలో చేసిన కృషేనని నేను తెలియజేసుకుంటున్నాను. ఇది వాస్తవం, ఎవరూ కాదని అనలేరు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో – నేను చెప్పలేదు, ఇక్కడ వుండే నాయకులే ఆ రోజు తిట్టి, మా నాయకులకు చేతకాదు, వారు సరిగా పరిపాలించలేకపోతున్నారని చెప్పి, ఈ రోజు అసెంబ్లీలో కాంగ్రెస్ నాయకత్వం బ్రహ్మాండంగా చేసిందని చెబితే, ఆ రికార్డ్స్, ఈ రికార్డ్స్ పోల్చి చూసుకుంటే మీకే తెలుస్తుంది.

ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం ఒక ప్రక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ చేసుకుంటూనే నీరు మీరు కార్యక్రమంతో మనం ముందుకు పోయాము. నీరు మీరు కార్యక్రమం గురించి మేము ఎప్పుడు చెప్పినా దానిని కూడా ఎగతాళి చేసే పరిస్థితి వచ్చింది. మేము ఏ మంచి కార్యక్రమం గురించి ఈ హౌజ్‌లో మాట్లాడినా దానిని వక్రీకరించి మాట్లాడం, మమ్మల్ని అవహేళన చేయడం, ఎగతాళి చేయడం ఒక ఆనవాయితీ అయిపోయింది.

ఈ రాష్ట్రంలో ఇబ్బందులు వున్నాయి, నదులలో వుండే నీటిని సద్వినియోగం చేసుకుంటూనే ఎప్పటికప్పుడు భూగర్భ జలాలను పెంచుకుంటే తప్ప ఈ రాష్ట్రానికి మోక్షం లేదు. చాలా సందర్భాలలో చెప్పాను, ముఖ్యంగా అనంతపూర్‌లో కాని, మహబూబ్‌నగర్‌లో కాని, మెట్ట ప్రాంతాలు గల చాలా జిల్లాలలో ఈ సమస్య వుంది. నేను ఈ సమస్యను చెప్పినప్పుడల్లా నా వైపు చూసి ప్రతి ఒక్కరూ ఎగతాళి చేసారు, అవహేళన చేసారు. ఈ రోజు ప్రపంచం అంతా వాటర్ కన్‌జర్వేషన్ గురించి మాట్లాడుతున్నారు. భూగర్భ జలాలు పెంచుకోవాలి, వర్షపు నీటిని భూగర్భ జలాలుగా ఎక్కడికక్కడ మార్చుకోకపోతే ఇబ్బందులు వస్తాయని అంటున్నారు.

అందుకని దూరదృష్టితో ఈ ప్రభుత్వం ఆలోచించి, నీరు మీరు కార్యక్రమాన్ని పెట్టాము. నేను విజన్ గురించి మాట్లాడాలంటేనే నాకు భయమేస్తోంది. నేను ఇక్కడ మాట్లాడితే, కొంత మంది విజన్ అంటే విపరీతార్థాలు తీస్తున్నారు. దృష్టి లోపమని, మాయ అని, ఇంకొకటి అని – నాకు అర్థం కావడం లేదు. విజన్ లేని వక్తులకు ఇవన్నీ కనపడవు. విజన్ వుండే వ్యక్తులకు ఎన్ని సమస్యలు ఎదురైనా అనుకున్న లక్ష్యాలను సాధించడం కోసం ఎవరు ఏమి చెప్పినా, ఆ విజన్‌ను సాధించడం కోసం పట్టుదలతో పనిచేస్తారు. మీరు చెప్పినట్లుగా విని వుంటే ఈ రాష్ట్రంలో ఏమీ జరిగేది కాదు. మీరు ఎన్ని క్రిటిసైజ్ చేసినా కాని, మనస్సాక్షిగా ఈ రాష్ట్రానికి ఏదైతే మంచిదని అనుకున్నామో, అది చేసాము, దాని ఫలితాలు వచ్చాయి.

ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి. తాత్కాలికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, వాటిని అన్నిటినీ తట్టుకుని భారత దేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఒక ఆదర్శ రాష్ట్రంగా తయారయ్యేవరకు నిద్ర పోకుండా పనిచేస్తాము. ఆ ఆత్మ విశ్వాశంతో ముందుకు పోతున్నాము. ప్రజలకు కూడా ఆ ఆత్మ విశ్వాశాన్నే ఇస్తాము. అదే మాదిరిగా నీరు మీరు కార్యక్రమం గురించి చెప్పాను. దాని గురించి చెబితే ప్రజలు అర్ధం చేసుకున్నారు కాని, రాజకీయ నాయకులు, ఆదర్శంగా వుండవలసిన వారు, మీరు ప్రజలకు మంచి చెప్పవలసిన వారు, చెప్పలేకపోయారు. అది చాలా బాధాకరం. గడచిన 5 విడతలుగా అమలు చేసిన నీరు మీరు ఫేజ్ 1, 2, 3, 4, 5, లలో 4,10,642 క్యూబిక్ మీటర్ల పని చేసాము, రు.1571 కోట్లు ఖర్చు పెట్టాము.

ఒక ప్రతిపక్ష సభ్యుడుః– 'అది పేపర్లలో మాత్రమే'

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః– ఏది కనపడినా, మీకు పేపర్ల మీదనే కనపడుతుంది. కలల్లో కనపడుతుంది, మాయగా కనపడుతుంది. చాలా సమస్యలు వున్నాయి, మీరు అది పోగొట్టుకుంటే తప్ప వాస్తవాలు కనపడే పరిస్థితి లేదు. ఎవరికి ఏ కళ్ల అద్దాలు పెట్టుకుంటే, అదే రంగులో కనపడుతుంది. అది గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుంది. అక్కడ మాట్లాడే శాసన సభ్యులు తన నియోజక వర్గంలో బ్రహ్మాండంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసి నా నియోజక వర్గంలో ఈ విధంగా చేసాను, మీరు చూడండి అంటే, ఒక పెద్ద గార్లెండ్ వేసి, ఈ అసెంబ్లీలో సన్మానం చేసి, ఒక ఆదర్శ ఎం.ఎల్.ఎ. గా చెప్పేవాడిని కాని, వెనకాల వుండి రన్నింగ్ కామెంటరీ చేస్తే ప్రజలు మిమ్మల్ని సహించరు. మీ నియోజక వర్గంలో కూడా ఈ కార్యక్రమం ఇచ్చాము. అక్కడ కూడా అమలు జరుగుతోంది. ఒకవేళ అవకతవకలు జరిగితే దానికి మీరు కూడా బాధ్యత తీసుకొని మీరు వాటిని కరెక్ట్ చేయగలిగి వుంటే, నా కంటే మీకు మంచి పేరు వచ్చేది, ఆ విధంగా చేయాలని కోరుకుంటున్నాను.
సా.5.20

మంచి సిద్ధాంతం అనుకొన్నప్పుడు, మంచి కార్యక్రమం అనుకొన్నప్పుడు అమలు చేయడంలో ఒకటో, రెండో తప్పులు ఉన్నా, దానిని ఏ విధంగా సరిచేయాలో అలాగే చేసుకోవాలి. ఆ సిద్ధాంతాన్ని వ్యతిరేకించే పనికి వస్తే అది మంచిది కాదని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం వర్షాలు పడలేదు. వర్షాలు పడి ఉంటేనీరు మీరు కార్యక్రమం గుంచి చేసిన పనుల వల్ల మంచి ఫలితాలు వచ్చేవి.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :– కొట్టుకు పోయేవి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– మైసూరారెడ్డి గార్కి కనిపించడం లేదు. ఆయన ఈ లోకంలో ఉన్నాడో లేదో. వర్షాలు పడి ఉంటే మీరే చూసేవారు.

(అంతరాయం )

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :– దబాయిస్తున్నారు.

(అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- నేను దబాయించను. గట్టిగా చెపుతున్నాను. నాకు దబాయింపు రాదు. దౌర్జన్యాలు, రౌడీయిజం అన్ని మేకే వదిలేస్తున్నాను.

అధ్యక్షా,ఈ రాష్ట్రం ఎప్పటికైనా బాగుపడాలంటే ' నీరు - మీరు' కార్యక్రమం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నదులను అనుసందానం చేసుకొంటూనే, 'నీరు-మీరు' కార్యక్రమం చేసుకోక పోతే చాలా ఇబ్బందులు వస్తాయి. మెట్ట ప్రాంతం బాగుపడాలంటే ఇది తప్పదని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇంకా కంటిన్యూ చేస్తాము. పోయిన సంవత్సరం రెండు వందల కోట్ల రూపాయలు ఆర్.ఐ.డి.ఎఫ్. 8 లో తెచ్చాము. మరో 200కోట్ల రూపాయల కోసం ప్రపోజల్స్ పంపించాము. దీనితో చెక్‌డ్యామ్స్, పర్కొలేషన్ ట్యాంకులు వంటివి చేస్తున్నాము. రాబోయే రెండు నెలల్లో ముఖ్యంగా అనంతపూర్, చిత్తూరు, కడప, ప్రకాశం, మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో ఎక్కువగా చేయాల్సి ఉంది. కరీంనగర్, శ్రీకాకుళం, వరంగల్ తదితర అన్ని జిల్లాలో కూడా చేయాల్సి ఉంది మేజర్ ఇరిగేషన్ ఎక్కడైతే బొత్తిగా లేదో అక్కడ ఎక్కువగా పెట్టి, ఎక్కడైతే ఎక్కువగా ఉందోఅక్కడ తక్కువగా పెడతామని తెలియజేస్తున్నాను. అన్ని జిల్లాలను గుర్తిస్తున్నాము. ఈ నీరు-మీరు కార్యక్రమం క్రింద నాబార్డ్ క్రింద ఆర్.ఐ.డి.ఎఫ్. వస్తుందని తెలియజేస్తున్నాను. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్‌ని ప్రణాళికాబద్దంగా చేయడానికి దీనిని తయారుచేశాము. రూ.970 కోట్లను ఖర్చు చేశాము. ఇంకా ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. ఈ వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం సక్రమంగా చేస్తే చాలా వరకు ఉపయోగపడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు-మీరు, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్ని ఇగ్‌నోర్ చేయమని తెలియజేస్తున్నాను. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్‌ని ఇంటిగ్రేట్ చేసుకొంటూనే, ఈ రెండు కార్యక్రమాలతో మరింత సమర్ధవంతముగా నీటిని వినియోగించుకొని, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్‌ని చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈనాడు ఈ రాష్ట్రములో 6726 వన సంరక్షణ సమితులు ఉన్నాయి. ఇందులో బడుగు, బలహీన వర్గాల వారు పనిచేస్తున్నారు. 13లక్షల ఇరువది వేల మంది ఇందులో పని చేస్తున్నారు. ఇందులో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు ఉన్నారు. ఈ సంవత్సరం 5వేల వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్‌లకు రూ.610కోట్లతో అభివృద్ధి చేయడానికి వరల్డ్‌బ్యాంకు ప్రాజక్టు వచ్చింది. దీని వల్ల చాలా వరకు ఎంప్లాయిమెంట్ జనరేషనే కాకుండా వాటర్ కన్జర్వేషన్ ఎక్కువగా చేయడానికి అవకాశం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.వెంకటరమణారెడ్డి (మెట్‌పల్లి):- కరీంనగర్‌లో ఇవ్వడం లేదు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:-కరీంనగర్ అంతా బ్యూటిఫుల్ కెనాల్స్ వచ్చాయి. ఎన్నో వందల కోట్ల రూపాయలు పెట్టి బ్రహ్మాండమైన లైనింగ్ వర్క్ చేయించాము. శాసనసభలో ల్యాండ్ అండ్ ట్రి వాటర్ యాక్ట్ తీసుకువచ్చాము. దీనిని చేయాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం క్రింద, ఎ.పి.ఆర్.ఎల్.పి. ని చూస్తే 2000 వాటర్ షెడ్ డెవలప్‌మెంట్‌ని అభివృద్ధి చేయబోతున్నాము. సుమారు మూడు వందల కోట్ల రూపాయలను దీంట్లో ఖర్చు చేస్తున్నాము. కర్నూలు, అనంతపూర్, మహబూబ్‌నగర్,నల్గొండ, ప్రకాశం జిల్లాలో చేస్తున్నాము. ఇక్కడ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ బాగా చేస్తున్నారు. ఆ విధంగా ఈ కార్యక్రమం జరుగుతోందని తెలియజ్తేస్తున్నాను.

ఇరిగేషన్ విషయానికి వస్తే, కాంగ్రెస్ హాయంలో 1989-94వ సంవత్సరాల్లో రూ.2380 కోట్లు ఖర్చు చేశాము. ఒక లక్ష57వేల ఎకరాలకు నీరు నీరు ఇస్తే, 1994-02 సంవత్సరాల వరకు రూ.7399 కోట్లు రాష్ట్రంలో ఖర్చు ంచేసి 7లక్షల58వేల ఎకరాలకు నీరు ఇచ్చాము. 14లక్షల57వేల ఎకరాల ఆయకట్టుని స్టెబిలైజ్ చేశాము. ఇది వాస్తవమని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని వారు కాదనలేరని తెలియజ్తేస్తున్నాను. ఇరిగేషన్‌లో వివిధ సంస్థల ద్వారా చాలావరకు డబ్బుని మొబిలైజ్ చేశాము. వరల్డ్ బ్యాంకు, ఎ.పి.3, ఎ.పి.ఇ.ఆర్.పి. గానీ, హైడ్రోలాజికల్ ప్రాజెక్టుగానీ, ఎ.పి. వెల్ ప్రాజక్టు గానీ, ఎ.ఐ.బి.పి. గానీ, నాబార్డు, జె.బి.ఐ.సి. గానీ ఈ విధంగా బాండ్స్ తీసకువచ్చి ప్రాజక్టులన్ని మనం చేయడం జరుగుతోంది. ఈ రోజు 11 మీడియం ఇరిగేషన్

ప్రాజక్టులు ఉన్నాయి. వెంగళరావు గారు ఎప్పుడో ఫౌండేషన్ వేస్తే, ఆ ప్రాజక్టులన్ని పూర్తి చేశాము. మిడియం, మైనర్ ఇరిగేషన్‌లను పెద్దఎత్తున ముందుకు తీసుకుపోవడం జరుగుతోంది. ఎ.పి. 2లో రోజు ప్రభుత్వం రూ.1660 కోట్లు తీసుకువచ్చి రూ.540 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఆ ప్రాజక్టుని ల్యాప్స్ అయింది. తిరిగి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2850 కోట్లు ఎ.పి. 3లో తీసుకువచ్చి రూ.1480 కోట్లు ఖర్చు చేశాము. మొత్తం డబ్బు ఖర్చు చేసేవరకు ఎస్.ఆర్.ఎస్.పి.లో 1092, ఎస్.ఆర్.బి.సి.లో 954 ఖర్చు చేసి రూ.213 కోట్లు సేవింగ్ వస్తున్నది. ఆ డబ్బుని కడెం సరస్వతి కెనాల్, లక్ష్మీ కెనాల్ మిగిలిన పనులకు ఖర్చు చేసి పూర్తి చేయబోతున్నామని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఎక్కడా అశ్రద్ధ చూపించడం లేదు. మౌలిక సదుపాయలను కల్పిస్తున్నది. ఇరిగేషన్ మనకున్న ఏకైక సమస్యగా తీసుకొన్నాము. ఆ విధంగా ముందుకు పోతునాము. లిట్రసీ రేటులో, ఫ్యామిలీ ప్లానింగ్ విషయంలో ఎంత పురోగతి సాధించామో మీకు తెలుసు. మీరు గ్రామాలకు వెళ్లి చూడండి. ప్రతి గ్రామంలో స్కూల్ బిల్డింగ్స్, రోడ్లు, నీటి సౌకర్యాలు కల్పించడమన్నది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినవే. ఈ అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం ప్రభుత్వం పనితీరుకు సాక్ష్యాలని తెలియజేస్తున్నాను. మీరు ఏ ఊరు వెళ్లి మాట్లాడినా వక్రీకరించి మాట్లాడవచ్చు, కానీ, ఆ ఊళ్లలో ఉన్న ప్రజలని అడగండి మీకు చెపుతారు. ఆ విధంగా ఆభివృద్ధి కార్యక్రమాలు చేశాము. ఇరిగేష్షన్ కార్యక్రమాలు చాలా వరకు చేశాము. ఇంకా ముందుకు వెళ్లాల్సి ఉంది. మనకు కొన్ని డిజడ్వాంటేజస్ ఉన్నాయి. వాటన్నిటిని అధిగమించడానికి ఆలోచిస్తున్నామని తెలియజేస్తున్నాను. మేజర్ ఇరిగేషన్ ప్రాజక్టులు ఒక ప్రక్క చేస్తున్నాము. నీరు–మీరు కార్యక్రమం చేసుకొంటూ తాత్కాలికంగా ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము. ఎంప్లాయిమెంట్ జనరేషన్ కోసం రూ.1800కోట్లు ఖర్చు చేసి నాలుగు లక్షల కుటుంబాలకు ఏ విధంగా అర్ధిక సహాయం చేయాలో ఎస్.జ.ఎస్.వై., వెలుగుతదితర పథకాలను ఒక యాక్షన్ ప్లాన్ లో తీసుకొన్నాము. రాష్ట్రంలో పేదరికం నిర్మూలన కోసం వెలుగు ప్రాజక్టుని తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. దీని ద్వారా చాలా వరకు పేదరికాన్ని నిర్మూలించవచ్చని తెలియజేస్తున్నాను. పనికి ఆహార పథకం క్రింద కాంగ్రెస్ పార్టీ వారు పనులు చేసుకొన్నారు. ఇక్కడ, బయట ఆ కార్యక్రమాన్ని అప్రతిష్టపాలు చేయాలని చేస్తున్నారు.

సా. 5.30

ఇప్పుడే ఇక్కడ ఉన్న మిత్రులు మాట్లాడారు. ఈరోజు రాష్ట్రంలో _31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం తెచ్చాము. పోయిన సంవత్సరం మన ఆంధ్ర రాష్ట్రంలో తప్ప మరే రాష్ట్రంలో కూడా కరువు ప్రకటించలేదు. కర్ణాటక ప్రభుత్వం ప్రకటించినా, అది ఒక కమిటీని ఇక్కడకు పంపించి ఆంధ్ర రాష్ట్రంలో ఎలా చేస్తున్నారో చూసి దానిని ఫాలో అవుతామంటూ చూశారు. కానీ వారు దానిని అమలు చేయలేకపోయారు. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం 31 లక్షల, 50 వేల మెట్రిక్ టన్నులు ఇస్తే, ఈ రోజు వారు ఏ విధంగా మాట్లాడుతున్నారో మీరు అర్థం చేసుకోవాలి. ఈ రోజు చాలా నియోజక వర్గాలలో కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ.లు ఉన్నారు. మీ గుండె పైన చేయి వేసుకుని చెప్పండి. మీరు మనస్సాక్షి గా మాట్లాడండి. మీ నియోజక వర్గంలో ఏ విధంగా పనులు అయ్యాయి? దానిలో మీరు భాగస్వాములు అయ్యారా లేదా? మీరు పనులు చేయించారా లేదా ఆ విషయాలను ఆలోచించుకోవాలి. పనులు చేసిన తర్వాత దానిని వక్రీకరించి మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రానికి నష్టంవచ్చే పరిస్థితి తెస్తే ప్రజలు ఉన్నారు. వాళ్లకు తెలుసు. వాళ్లు అర్థం చేసుకుంటారు. మీరు మేము ఏమి మాట్లాడినా జరుగుతుందని అనుకుంటున్నారు. కానీ రేపు ఎన్నికల్లో ఈ పనికి ఆహార పథకానికి మీరు ఏ విధంగా వ్యతిరేకంగా పని చేశారో అది మీకు వ్యతిరేకంగా పని చేస్తుంది. అది వ్యతిరేకంగా పని చేయకపోతే చూడండి. మీరు ఆ విధంగా మాట్లాడలేరు. మీ నియోజక వర్గంలో ప్రజలు ఏ విధంగా చెబుతారో మీరు ఆలోచించుకోవాలి.

ఈరోజు పులివెందుల నియోజక వర్గం, కడప నియోజక వర్గాలలో చూసినట్లైతే ఎక్కువగా పనికి ఆహార పథకం వినియోగించుకున్న నియోజక వర్గం పులివెందుల నియోజక వర్గమే. ఇలా చూసినట్లైతే రాయచోటి ఐతే మా ఎమ్ఎల్ఏ ఉన్న

చోట 10,696 మెట్రిక్ టన్నుల బియ్యం ఇస్తే పులివెందుల నియోజక వర్గంలో 15,622 మెట్రిక్ టన్నుల బియ్యం వాడుకున్నారు.

డా.ఎం .వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- మీ కమలాపురంలో కూడా పనులు జరిగాయి. కానీ మీకు తక్కువ వచ్చి ఉంటుంది. ఆ విధంగా 10,045 మెట్రిక్ టన్నులు వచ్చాయి.

(కాంగ్రెసు పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

గురివిందగింజ ఉంది. దానికి వెనకాల ఉండేది దానికి తెలియకపోవడంతో అది చాలా బ్రహ్మాండంగా ఉంటున్నాను అని ఉలిక్కిపడిందట. ఆ విధంగా ఉంది మీ పని అంతా కూడా.

డా.ఎం .వి.మైసూరా రెడ్డి :- అధ్యక్షా, మేము భయపడటం లేదు.

(అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- ఈ ఒక్క పులివెందులలో ఈ రోజు ఐదు పనులు మీ లీడర్ పొలానికి పనులు చేస్తే అక్కడ మాత్రం తినలేదు. అక్కడ కూడా మీరు ఆలోచిస్తే....

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈల్డ్ అవుతారా? అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గంలో 15 వేల మెట్రిక్ టన్నుల బియ్యం పనికి ఆహార పథకానికి పని చేశారు అన్నారు. ఆ బియ్యాన్ని వాడుకున్నారు అన్నారు. పులివెందుల నియోజక వర్గం మా ప్రైవేట్ ప్రాపర్టీనా? మా ప్రైవేట్ ఎస్టేటా? ఇది ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో ఉందా? కడపలో ఉందా? లేక పాకిస్తాన్‌లో ఉందా? లేక బంగ్లాదేశ్‌లో ఉందా?

అధ్యక్షా, అదీ కాకుండా పులివెందుల నియోజక వర్గం ఒక వేళ శాసన సభ్యులుగా మేము ఉన్నా, పార్లమెంట్ సభ్యులుగా మేము ఉన్నప్పటికీ , అలాగే 6 మండలాలలోనూ మండల ప్రెసిడెంట్స్‌గా మేమే ఉన్నా, 6 జిల్లాపరిషత్ టెరిటోరియల్ నియోజక వర్గ సభ్యులు కాంగ్రెసు పార్టీ మెంబర్స్ వారే ఉన్నా, అన్ కాన్‌స్టిట్యూషనల్ ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటీలు టిడిపి వారు కూడా ఉన్నారు.

రాజ్యాంగేతర శక్తిగా టిడిపి పార్టీకి చెందిన వారు కూడా ఉన్నారు. ఒకవేళ లోక్‌సభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వారే ఉన్నా ,రాజ్య సభ సభ్యులు టిడిపి పార్టీకి సంబంధించిన వారే ఉన్నారు. ఈ ఇచ్చిన 15000 మెట్రిక్ టన్నుల బియ్యంలో వాళ్లకు ఎంత ఇచ్చారు? లేకపోతే వాళ్లు ప్రతిపాదించిన పనులకు ఎంత ఇచ్చారు? కాంగ్రెస్ వారు ప్రతిపాదించిన పనులకు ఎంత ఇచ్చారు? లెక్క చూపించమని చెప్పండి? మాకు అభ్యంతరం లేదు. ఆ పనులు ఏ మేరకు అయ్యాయి? ఈ పనులు ఏ మేరకు అయ్యాయి? వాటిలో నాణ్యత ఏమిటి? వీటిలో నాణ్యత ఏమిటి? అవి బాగా జరిగాయా? ఇవి బాగా జరిగాయా అన్న విషయాలను గురించి ఎంక్వైరీ వేయించండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఎలాట్‌మెంట్ కాకుండా , నాణ్యతకు సంబంధించిన ప్రతి పనికి నూటికి నూరుపాళ్లూ, అంటే ప్రతి పనికి సంబంధించి నూటికి నూరుపాళ్లూ పనుల నాణ్యతకు

సంబంధించి పనులు ఎలా ఉన్నాయో, అవి ఎలా ఉన్నాయో, ఇవి ఎలా ఉన్నాయో అన్న దాని గురించి ఎంక్వైరీ వేయండి. దానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. ఆయనను కూడా పులివెందలకు రమ్మంటున్నాను. ఇద్దరం కలసి పోదాము. పులివెందులను చూద్దాము. కుప్పంలో కూడా చూద్దాము. అక్కడ ఏ విధంగా పనులు జరిగాయో చూద్దాము. బి.ఎన్.రెడ్డి గారు తలకాయ ఊపుతున్నారు. ఆయన గారి వద్ద కూడా చూద్దాము.

(అంతరాయం )

అలాగే దానితోబాటు అనంతపురం జిల్లాలో పెద్దవడిగూరు మండలానికి చెందిన గ్రామం ఆ మండలానికి సంబంధించిన దివాకర రెడ్డి గారి , తాడిపత్రి నియోజక వర్గంలో జిల్లా మొత్తం మీద ఎక్కువ పనులు జరిగాయి. అది కూడా ఎవరెవరి రెకమెండేషన్స్ మేరకు శాంక్షన్ అయ్యాయి? ప్రతిపాదనలు ఎవరివి అన్న విషయాలూ చూద్దాము. అంటే శాసన సభ్యులకు సంబంధించిన నియోజక వర్గాలలో , శాసన సభ్యులు చేసిన ప్రతిపాదనలు కాకుండా లేక వారు చెప్పిన మేరకు కాకుండా ఎక్కువ, ఎక్స్‌ట్రా కాన్స్టిట్యూషనల్ అథారటీ చెప్పిన మేరకు ఎక్కువ అయ్యాయా? ఎలా జరిగాయన్న విషయాన్ని చూద్దాము. అలాగే నాణ్యత విషయంలో అది, ఇదీ రెండూ చూద్దాము. అందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

ఇంకొకటి మాటిమాటికి వారు నా తోట దగ్గర పని చేసుకున్నానని , రోడ్లు, రోడ్లు అని అంటున్నారు. ఒకసారి కాదు రెండు సార్లు అన్నారు. 5 మాసాల క్రితం జరిగిన సెషన్స్‌లో కూడా వారు దీనిని గూర్చి అన్నారు. రోడ్డు వేయించుకున్నానని నిన్న మొన్న కూడా అన్నారు. అది రోడ్డుపని కాదు. వాటర్ అండ్ సాయిల్ వర్క్.. ఆ పని జరిగిన మాట వాస్తవం . నేను కాదనడం లేదు. దానికి సంబంధించిన నాణ్యతను కూడా పరిశీలించండి. అవసరం ఉండి రెకమెండేషన్స్ చేశామా లేదాన్నదానిని గమనించాలి. నేను ప్రపోజల్స్ ఇచ్చి ఉంటే, ఆ ప్రపోజల్స్ అవసరం అక్కడ ఉందా లేదా అన్న విషయాలను కూడా ఎంక్వైరీ చేయించండి.

రెండవది అవసరం ఉన్నా లేకపోయినా ప్రపోజల్స్ ఇచ్చి ఉన్నట్లైతే వాటిని శాంక్షను చేసినట్లైతే, ఆ శాంక్షన్ చేసిన అధికారిపై చర్య తీసుకోండి. ఈ రోజు కూడా చేసిన పని అక్కడ ఉంది దాని నాణ్యత చూడండి. నేను ఇప్పుడు కూడా చెబుతున్నాను నాణ్యత చూడండి. పనులు సక్రమంగా లేకపోతే , ఆ విధంగా సక్రమంగా చేయని వారి మీద యాక్షన్ తీసుకోండి. శాంక్షను చేసింది ఎవరు? జిల్లా మంత్రా లేక జిల్లా కలెక్టరా అన్న విషయాలు నాకు తెలియదు. కానీ ఎవరు శాంక్షను చేసి ఉంటే వారి మీద, అది తప్పుగా శాంక్షను చేసి ఉంటే వారి మీద చర్య తీసుకోండి. అందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అధికారం మీది, ప్రభుత్వం మీది. ఫుడ్ ఫర్ వర్క్‌లు జరిగాయంటే ఆ పనులన్నీ కాంగ్రెసు పార్టీకి సంబంధించిన నియోజక వర్గాలలో జరిగిన పనులే సక్రమంగా జరిగాయి. మీరు చేసిన పనులు అన్నీ కూడా దోపిడీగా జరిగాయి. వేరే ఏవీ అలా కాదు.

(అంతరాయం )

ఫుడ్ ఫర్ వర్క్‌కు సంబంధించిన పనులను చూసేందుకు, మచ్చుకు కొన్ని చోట్లకు పోయి చూద్దాము. ముఖ్యమంత్రి గారు, నేను ఇద్దరం పోతాము. అలా పోయి చూద్దాము. పనులు జరుగకుండానే సిమెంటు రోడ్లు బి.ఎన్.రెడ్డి నియోజక వర్గం ' మరికల్ 'లో సిమెంట్ రోడ్డు వేశామని చెప్పారు. రూ. 16 లక్షలకు సంబంధించి బియ్యం, మెటీరియల్ తీసుకున్నారు. అసలు పనులు జరగలేదు. మెటీరియల్ అదీ ఆకాశంలో ఉన్నాయి. ఆకాశంలో రోడ్డు ఉంది. బిల్లు కాగితాల మీద ఉంది చూద్దామా? డబ్బు మీ కడుపులో ఉంది. నాకు అక్కడకు వెళ్లి చూడడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు. పోదాము

చూద్దాము. దయచేసి ఇవన్నీ కూడా ప్రత్యేకంగా వెళ్లి చూద్దాము. రాష్ట్రంలో జరిగిన మొత్తం పనులకు సంబంధించి టోటల్ కాంప్రెహెన్సివ్ ఎంక్వైరీ అన్నా వేయిస్తారా?
సా.5.40

లేదా, రాష్ట్రంలో జరిగిన మొత్తం పనుల మీద కాంప్రహెన్సీవ్‌గా ఎంక్వైరీ అయినా వేస్తారా? ఇప్పటికే 3600 కోట్ల రూపాయల విలువ గల పనులు జరిగాయి కదా, మొత్తం పనులకు సంబంధించి ఒక కాంప్రహెన్సీవ్ ఎంక్వైరీ వేయిస్తారా? ఇంత ఎందుకంటే విపరీతంగా అన్యాయాలు జరిగిపోయాని మేము ఘోషించాము, మొత్తుకున్నాము, రిసైకిలింగ్ జరిగింది ఇతర రాష్ట్రాలకు అమ్ముకున్నారు. చాలా సింపుల్‌గా ఒక్క రోజులో ఎంక్వైరీ చేయించవచ్చు, ఏమి లేదు, ఏ జిల్లాకు సంబంధించిన జాయింట్ కలెక్టర్ ఆ జిల్లాలో ఉన్నారు. మన రైస్ మిల్లులలో వాడిన కరెంటు ఎంత? ఆ మిల్లులు చేసిన వ్యాపారం ఎంత అవి చూస్తే ఒక్క రోజులో తెలిసిపోతుంది. చేయించండి. చేయించడానికి మీరు ముందుకు వస్తారా? నిన్న చూపించిన డిఐఎఫ్‌డి రిపోర్టు మేము చేసింది కాదే, డిఐఎఫ్‌డి రిపోర్టు చాలా ఇండిపెండెంటు రిపోర్టు, అది ఇంగ్లాండుకు సంబంధించిన ఒక మీ సంస్థ తయారు చేసిన రిపోర్టు కూడా మేము చెప్పినట్లా? ఎందుకండీ అట్లా మాట్లాడుతారు, అధికారంలో మీరు ఉన్నారు, ఎంక్వైరీ చేయించండి, మాకు సంబంధించిన వాళ్లు ఎవరు తప్పు చేసినా ఉరితీయండి, మాకు ఏమి అభ్యంతరం లేదు, ఊరకే అనవసరంగా మాట్లాడతావుంటారు.

(అంతరాయం)

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి: అధ్యక్షా, వారు ఏమి మాట్లాడినా 4 గంటలు ఓర్చుకున్నాము. ఈ రోజు, ఏమి మీకు ధైర్యం లేదా? మేము చెబితే వినేగట్టు లేవా వారికి, పులివెందల నియోజకవర్గంలో రాజశేఖరరెడ్డిగారి బ్రదర్ వై.ఎస్. వివేకానందరెడ్డిగారు ఎం .పి. ల్యాడ్సులో 2 లక్షల40 వేల రూపాయలు ఇస్తే 21 లక్షల రూపాయల విలువగల రైస్ డ్రా చేశారు. ఒకేఒక వర్కుకి ఎం .పి. ల్యాడ్స్ ఎమౌంట్ వచ్చి రెండు లక్షల 40 వేల రూపాయలు దానికి మ్యాచింగ్ డ్రా చేసిన రైస్ వాల్యు 21 లక్షల 60 వేల రూపాయలు ఆ పనిని మీరు ఒక సారి kindly go into the work. It is "providing avenue plantation on all major roads for 120 Kms. Secondly, అసలు అక్కడ చెట్లే లేవట. It is jungle clearance and comprehensive ground water conservation measures along Magameru vagu flowing. అక్కడ చెట్లు లేని పరిస్థితి 25 లక్షల రూపాయలు వాల్యు అంటే ఎం .పి. ల్యాడ్స్ 5 లక్షల రూపాయలు, రైస్ డ్రా చేసింది 20 లక్షల రూపాయలు, జంగిల్ క్లియరెన్సు కోసం మొత్తం రెండు పనులకు 50 లక్షలరూపాయలు. మరొక పని చూస్తే వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఎస్టేట్ ప్రక్కనే నేమ్ ఆఫ్ వర్కు చూస్తే ..... Construction of percolation pond across local vagu, near ఇరుపలపాయ అది ఎక్కడ అంటే వీరన్నగట్టుపల్లి దగ్గర వారి ఎస్టేట్ ప్రక్కన వ్యాల్యు ఆఫ్ వర్కు 11 లక్షల 40 వేల రూపాయలు. మూడే మూడు వర్కు్స్, 61 లక్షల రూపాయల్లో ఎంపి ల్యాడ్స్ మాత్రం 20 శాతం, ఎంపి ల్యాడ్సు ఎమౌంటికి 800 శాతం రైస్ డ్రా చేశారు.

**(అంతరాయం)**

మేడమే స్పీకర్: కూర్చొండి, ఐ విల్ నాట్ ఎలౌ, ముఖ్యమంత్రిగారు,

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి: అధ్యక్షా, నేను ఏమి అంటున్నాను అంటే ఒక బాధ్యత కల్గిన సిఎల్‌పి లీడరు, ఆపోజిషన్ లీడరు, నిన్న ఆయన ఉపన్యాసంలో తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు, మంత్రుల గురించి వాడిన భాష విత్‌డ్రా చేసుకోండి లేకపోతే మీయొక్క పులివెందల నియోజకవర్గంలో దాదాపు 17 కోట్ల రూపాయలు విలువగల్గిన పనులు చేసి మీ ఎస్టేట్ చుట్టు కోట్ల రూపాయలు పనులుచేసి తెలుగుదేశం శాసన సభ్యులను మంత్రులను మాట్లాడి, మేము మాత్రమే పెద్ద మనుష్యులమని

చెప్పుకోవడం కరెక్టు కాదు. మీరు బకాసురులు లాగా పనికి ఆహారం పథకంలో కోట్లాది రూపాయలు పులివెందుల నియోజకవర్గంలో మిస్‌యూజ్ చేస్తూ మీ ఎస్టేట్ చుట్టూ పనులు జరిగితే తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల గురించి మాట్లాడడం కరెక్టుకాదు అని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. రాజశేఖరరెడ్డిగారు,

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, పులివెందుల నుంచి రేడియేట్ అయ్యే అన్నీరోడ్లకు ఎవెన్యూ ప్లాంటేషన్ చేయించడానికి 10 లక్షల రూపాయలు డ్రా చేసుకున్నారు అందులో 10 శాతమో, 20 శాతమో ఎంపి ల్యాడ్స్‌కు సంబంధించిన డబ్బు మిగిలింది రైస్ అని అన్నారు, ఫైన్. అట్లాగే ముగుమనేరుకు సంబంధించిన వాటర్ కన్జర్వేషన్ వర్క్స్, ఫారెస్టు క్లియరెన్సుకి 20 లక్షలరూపాయలు వర్క్ శాంక్షన్ చేయించుకున్నాము. అందులో 20 శాతం ఎంపి ల్యాడ్స్ అయితే మిగిలినవి ఫుడ్ ఫర్ వర్క్. అట్లాగే వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఎస్టేట్ అన్నారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఎస్టేట్ కాదు వై.ఎస్.రాజారెడ్డి ఎస్టేట్. ఇంతకుముందే నేను చెప్పాను కదా ఎస్టేట్ దగ్గర సాయిల్ వాటర్ కన్జర్వేషన్ వర్క్స్ జరిగాయని, నేను జరగలేదని చెబితే కదా,ఇది, అది, అన్నీ. పులివెందుల తాలుకాకు సంబంధించి మా ప్రపోజల్ క్రింద వచ్చిన ప్రతి పని కూడా , మొత్తం పులివెందుల తాలుకా 5,10,15 కోట్ల రూపాయలు వచ్చాయని అంటున్నారు కదా? ఏదైనా కూడా తెలుగుదేశం పార్టీకి సంబందించిన వాళ్ల పనులు ప్రక్కన పెట్టండి, అవి ఎంక్వైరీ చేయించండి. కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన మా మండల ప్రెసిడెంట్సు, మా జడ్‌పిటిసిలు, మా ఎం .పి.లు, మా ఎంఎల్‌ఏలు అడిగిన పనులు కూడా ఎంక్వైరీ చేయించమంటున్నాను కదా? ఎంక్వైరీకి రండి, అధికారం మీది, ఎంక్వైరికి రమ్మనిమని అడుగుతున్నాను. పనులు జరిగాయి, పనులు జరిగాయి అంటే నూటికి నూరు శాతం పనికి ఆహారం పథకానికి సంబంధించిన పనులు దొంగ పనులు అనా మీ ఉద్దేశ్యం . కొన్ని అయినా బాగా జరిగాయా? లేదా? నేను ఇంతకుముందే మాట్లాడినప్పుడు ఒక 20 శాతం 40 శాతం పనులు బాగా జరిగాయి ఒక 40 శాతం, 60 శాతం పనులు దోపిడికి గురైంది . ఆ 20 శాతం, 40 శాతం సక్రమంగా జరిగిన పనులు కాంగ్రేస్ పార్టీ ఆధ్యర్యంలో జరిగిన పనులు అనేది ఖచ్చితం . మీరు కాదని అంటారా? ఎంక్వైరికి రమ్మనమని అంటున్నాము. మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పని ఎంక్వైరీ చేయిద్దాము. మాకు ఏమి అభ్యంతరం లేదు. కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన వాళ్లు ఎవరు ఎక్కడ ఏ విధమైన ఎర్రెగ్యుల్యారిటిస్‌లో పాలుబడిన వాళ్లను బహిరంగా ఉరితీయండి మాకు అభ్యంతరం లేదు. దీనికి మీరు సిద్దమా?

## (అంతరాయం)

ముఖ్యమంత్రిగారు మీరు అంటున్నారు కదా? మొత్తం రాష్ట్రంలో పనికి ఆహారం పథకానికి సంబంధించిన ప్రతి పని ఎంక్వైరీ చేయించడానికి మీరు సిద్దంగా ఉన్నారా?
సా.5.50

రాష్ట్రం అంతా వద్దనుకుంటే పులివెందుల నియోజకవర్గం చూద్దాం, కుప్పం నియోజకవర్గం చూద్దాం. మా దివాకరరెడ్డిగారు కాదు, కూడదని అడుగుతున్నారు కాబట్టి వారి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలానికి సంబంధించిన పనులు ఎంక్వయిరీ చేయిద్దాము. కనీసం ఈ మూడు చోట్లైనా ఎంక్వయిరీ చేయిద్దాం, చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వచ్చిన సమస్యంతా ఏమంటే రాజశేఖరరెడ్డిగారు కాంగ్రెస్ పార్టీలో ఉండి వారిని తిట్టారు, మమ్మల్ని తిట్టారు, ఎవరినీ వదిలిపెట్టరు. వారి పార్టీవారే డిసైడ్ చేసుకోవాలి. నేను అగ్రికల్చర్ కనక్షన్‌కు కరెంట్ ఛార్జీలు కట్టలేదని ఒకరోజు ఇక్కడ మాట్లాడారు. డిఫాల్టర్స్ ఉంటారు. కరెంట్ ఛార్జీలు కట్టకపోతే పెద్ద నేరమని చెప్పిన వ్యక్తి పేదవారి కోసం

నీరు–మీరు, పనికి ఆహార పథకం పెడితే ఆయన ఎస్టేట్ కోసం పనులు చేసుకుని ఎంత బాగా సమర్ధించుకుంటున్నారంటే, నాకెంతో ఆశ్చర్యం వేస్తోంది. కాంగ్రెస్‌పార్టీలో ఉండే నాయకులు ఆలోచించాలి. మీ పొలాలకు, మీ ఇండ్లకు పనులు చేసుకోండి, పనికి ఆహార పథకం మీకే, అన్ని పథకాలూ మీకే. అన్ని పథకాలు మీకు, మీ పొలాలకు, మీ ఇండ్లకు తప్ప ప్రజలకు కానే కాదు. అందుకే పులివెందుల నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయింది. నాయకుడు బ్రహ్మాండంగా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నియోజకవర్గ ప్రజలు దినదినం దిగజారిపోతున్నారంటే అర్థంచేసుకోవాలి. అక్కడ వారికోసం ఖర్చుపెట్టాల్సిన డబ్బులు మీ ఎస్టేట్ కోసం ఖర్చుపెట్టుకుంటుంటే ప్రజలు హర్షించరు. ఇది మంచి పద్ధతి కాదు. మీరేవిధంగా చేశారో అందరికీ తెలుసు. మీరు ఆదర్శంగా ఉండవలసిన ప్రతిపక్ష నాయకులు. దానిని పదేపదే సమర్ధించుకునే పరిస్థితికి మీరు వచ్చారంటే దానికి ఏమి మాట్లాడాలో నాకు అర్థంకావటంలేదు. రాజశేఖరరెడ్డిగారూ, మీ ధైర్యానికి నమస్కారాలు. మీరేమి చేసినా చాలా ధైర్యంగా చేస్తారు. మీ మనస్తత్వం అదని నేను ఎన్నోసార్లు చెప్పాను. రాజశేఖరరెడ్డిగారు తప్పు చేసినా ఉరితీయండి, ఉరివేయండి, మీవల్ల అయినది చేసుకోండని అంటారు. కలెక్టర్‌గారివద్ద, అధికారులవద్ద పనులు చేయించుకుని వారిపైన యాక్షన్ తీసుకోండి, వారిని డిస్మిస్ చేయండనే పరిస్థితికి వచ్చారంటే ఎంత నీతిగా మాట్లాడుతున్నారో అర్థంచేసుకోవాలి. ఈ ప్రక్క పనులు చేసినవారిని పందికొక్కులంటారు. మీవైపు పనులు చేసినవారిగురించి నేనేమీ మాట్లాడను, నేనేమి అనలేను. ఈ విషయం మా పార్టీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: మేడమ్, ................

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: దివాకరరెడ్డిగారూ, ఈ మాట మీరు పబ్లిక్ మీటింగ్‌లో చెప్పండి. మా పొలంలో పనులు చేసుకున్నాము, బాగా చేసుకున్నాము, క్వాలిటీగా చేసుకున్నామని చెప్పండి. ప్రజలు ఏమంటారో విని మరలా వచ్చి నాతో మాట్లాడండి. ఈ రాష్ట్రంలో పనికి ఆహార పథకంలో ఎక్కడ తప్పిదం జరిగినా యాక్షన్ తీసుకోవటం కోసం యాస్కీ పనిచేస్తున్నది. పనుల్లో 10% వెరిఫై చేయించాము. వెరిఫై చేసినప్పుడు ఎక్కడెక్కడ అవినీతి జరిగిందని తెలిసిందో అక్కడ యాక్షన్ స్టార్ట్ చేశాము. ఆవిధంగా ఎంతోమంది ఆఫీసర్స్‌పైన, సర్పంచెస్‌పైన చర్యలు తీసుకోవటం జరిగింది.

ఇంత పెద్దయెత్తున పనులు చేసినప్పుడు 1, 2 తప్పులు జరగవచ్చు. శాంపిల్‌గా చూస్తే ఇటీవల యాస్కీ ఇచ్చిన 1845 వర్క్సు పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు రిఫర్ చేశాము. అందులో క్లాసిఫికేషన్ ఆఫ్ వర్క్సు చేశాము. వాటిల్లో muster rolls not maintained 164, measurements not recorded 284, excess measurements recorded 88, excess payment made 333, usage of machinery 762, sub-standard works done 30, any other irregularities 184. ఈవిధంగా క్లాసిఫికేషన్ చేసి ఎవరు తప్పు చేసినా వారిపై యాక్షన్ తీసుకుంటున్నాము. పులివెందుల, అనంతపురం, కుప్పంలలోనే కాకుండా ఎక్కడ జరిగినా ఒకేవిధంగా డీల్ చేస్తున్నాము, ఎవరినీ వదిలిపెట్టము, తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాము, ఎక్కడ రిపోర్ట్ వచ్చినా తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తున్నాము. స్పెసిఫిక్‌గా వర్క్సు చెప్పమని అనేక సందర్భాల్లో అడిగాను. ఇప్పటివరకు ఒక్క వర్క్ కూడా చెప్పలేదు. డేటా మొత్తం ఇంటర్‌నెట్‌లో పెట్టాము, దానిగురించి మాత్రం మాట్లాడటంలేదు. కావాలని రాజకీయం చేయటం కోసం రాత్రింబవళ్లు పనిగట్టుకుని పనికి ఆహారం పథకంలో కావాలని కాంట్రవర్సీ క్రియేట్ చేస్తున్నారు. మీకు ఒక ఉద్దేశ్యం ఉన్నది. ప్రజలు అమాయకులు కారు. ఈ సంవత్సరం పనులు జరిగాయి. ఎక్కడైనా 1, 2 తప్పులు జరిగిన ప్పటికీ వాటిపై యాక్షన్ తీసుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది.

చాలా పేపర్లలో ఆర్టికల్స్ వచ్చాయి. తెలుగుదేశంపార్టీవారే చేశారని కాదు, మీరు కూడా చేశారని పేపర్లలో ఆర్టికల్స్ వచ్చాయి. మీవారు చేసిన పనులు ఎన్ని వచ్చాయో తెలుగుదేశంపార్టీవారు చేసిన పనులు అన్ని వచ్చాయి. ఒక పేపర్లో అయితే 23,874 పనులలో సుమారు 11,000 వరకు మీవారు చేస్తే 8,000 వరకు మావారు చేశారని వచ్చింది. అవన్నీ వాస్తవాలని నేను

అనుకోవటంలేదు, అయితే దాంట్లో కూడా కొన్ని వాస్తవాలు ఉండి ఉండవచ్చు. వాస్తవాలు ఎక్కడ ఉన్నప్పటికీ మనం యాక్షన్ తీసుకోవాలి. మనం రాజకీయాల్లో ఉన్నాము, ఆదర్శవంతంగా ముందుకుపోవలసిన అవసరమున్నది. సిద్ధాంతపరంగా ఆలోచించినట్లయితే తప్పులు జరిగినప్పుడు వాటిని కరెక్ట్ చేయాలిగాని ఆ పనికే పూర్తిగా అడ్డం పెట్టి ఆంధ్రరాష్ట్రానికి హానిచేసే పరిస్థితికి వస్తే మాత్రం ప్రజలు క్షమించరు. పనిగట్టుకుని ప్రచారం చేసున్నారు. పనులు చేయించుకుని మేము మాత్రం బ్రహ్మాండంగా చేశాము, మిగిలినవారు చేయలేదంటున్నారు. రాష్ట్రానికి వచ్చే బియ్యం రానీయకుండా చేయాలనే దుర్బుద్ధితో చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. మీకు తెలియకుండా చేస్తున్నారని నేను అనుకోవటంలేదు, తెలిసే చేస్తున్నారు. ప్రజలకు మంచి జరిగితే చూసి సహించలేక, మంచి పనులు జరిగితే తెలుగుదేశంపార్టీకి మంచి పేరు వస్తుందని భావించి దీనిని ఆపుచేసే కార్యక్రమం పెట్టుకున్నారు. రాష్ట్ర ప్రజలు అంత అమాయకంగా లేరు. మనం ఇక్కడ కూర్చుని ఏమి మాట్లాడినా జరుగుతుందంటే కుదరదు. నేను గట్టిగా మాట్లాడితే బాగా వింటారు, నేను దౌర్జన్యం చేస్తే వింటారంటే పొరపాటు. ఓటర్లు సైలెంట్‌గా చూస్తున్నారు. నేను తప్పు చేస్తే నన్ను వదిలిపెట్టరు, మీరు తప్పు చేస్తే మిమ్మల్ని కూడా వదిలిపెట్టరు. ఈ విషయం గుర్తుపెట్టుకోవాలి. కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఈమధ్యన ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. గౌహతి స్టేట్‌మెంట్‌లో మీ నాయకురాలుగాని, మీ నాయకులుగాని మాట్లాడింది ఒక్కసారి చూడండి. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌పట్ల వివక్షత చూపిస్తోందన్నారు. దానికంటే ముందు వాజ్‌పేయిగారికి మీపార్టీ స్పోక్స్‌మెన్ ఒక లెటర్ వ్రాశారు. వారి ఛీఫ్ మినిష్టర్స్‌కు, అబ్జర్వర్స్‌కు లెటర్స్ వ్రాశారు. ఈవిధంగా మీరు కావాలని ఇక్కడ కాంట్రవర్సీ చేస్తున్నారు. మీ నాయకురాలు మౌంట్ అబూలో మాట్లాడుతూ చాలా స్పష్టంగా చెప్పింది. ఆంధ్రరాష్ట్రమంటే ఎన్.డి.ఎ.కు ఎందుకు అంత అభిమానం, ఎందుకు ఫేవర్ చేస్తున్నారని అడిగారు. మీరు ఇప్పుడు ఇక్కడ ఇంత సీరియస్‌గా మాట్లాడుతున్నారే మీ నాయకురాలు ప్రధానమంత్రిని కలిసినప్పుడు ఆంధ్రరాష్ట్రంలో కూడా కరువు ఉంది, ఆంధ్రరాష్ట్రాన్ని కూడా ఆదుకోవాలనే ఒక్క మాట చెప్పి ఉంటే ఎంత బాగుండేది. ఆ మాట చెప్పలేదు. నేను దానికి బాధపడటంలేదు.

ఈనాడు మన రాష్ట్రానికి డబ్బులు వస్తున్నాయి, బియ్యం వస్తుంది. తెలుగుదేశంపార్టీ పరపతి పెరిగితే మీపార్టీకి పూర్తిగా దెబ్బతగులుతుందనే ఉద్దేశ్యంతో, ఆంధ్రరాష్ట్రానికి నిధులు రాకూడదనే ఏకైక ధ్యేయంతో మీరు పనిచేస్తున్నారు. మా మీద కోపం ఉంటే మమ్మల్ని తిట్టండి, ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి శిక్షవేయటం మంచిది కాదు. ప్రజలయొక్క జీవితాలతో ఆడుకోవటం మీ పార్టీకి మంచిది కాదు. మిమ్మల్ని ఆలోచించమని చెబుతున్నాను. మూడు రోజులనుండి చర్చ జరుగుతోంది. మీరు సమర్ధించుకుంటున్నారు, చాలా సంతోషం. మీరు సమర్ధించుకుంటున్నప్పుడు ఢిల్లీనుండి ప్రతిపక్ష నాయకురాలుగాని, మీ పార్టీ స్పోక్స్‌మెన్‌గాని మేము ఆ మాట అనలేదని, ఆంధ్రరాష్ట్రంపట్ల మాకూ అభిమానం ఉంది, ఆంధ్రరాష్ట్రంలో కూడా కరువు ఉంది, రాబోయే రోజుల్లో ఆంధ్రరాష్ట్రం తరపున మేము కూడా రిప్రజెంట్ చేస్తామని ఒక మాటగాని, ఒక పేపర్ రిలీజ్‌గాని చేసి ఉంటే ఆంధ్రరాష్ట్ర ప్రజానీకం ఏమి అనుకునేవారో మీరు అర్థంచేసుకోవాలి. ప్రజానీకం బాధలలో ఉన్నారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దు.

సా.6.00

అధ్యక్షా, నా బాధంతా అదే. వాళ్లు ఒక విషియస్ ప్రాపగాండా చేస్తున్నారు. పనికి ఆహారం పథకంలో తప్పులు జరిగాయి కాబట్టిదాని కింద ఇంకేమీ రాకుండా చేయాలని ఒక ప్రాపగాండా చేయడం వల్ల రేపు ఈ పథకం కింద వచ్చే బియ్యం గనుక రాకుండా ఆగిపోతే అందుకు కాంగ్రెస్ పార్టీనే పూర్తి బాధ్యత వహించవలసివుంటుంది తప్ప మరొకరు కాదు. అందుకే దయచేసి కలిసి రండి. ఈ రాష్ట్రానికి అన్యాయం చేయకండి. మీకు ఓట్లు వేయలేదని ప్రజల మీద కోపంతో ఆ పని చేస్తే రేపు మీ ఉనికినే కోల్పోతారు. నాకు ఒక అనుమానం వుంది. అసలు మీ మాటలు ఢిల్లీలో ఎవరు వింటారు? అయినా సరే మీరు ఢిల్లీకి వెళ్లి మీ సి.డబ్ల్యు.సి. లీడర్‌కు చెప్పండి. పార్లమెంటులో మన ఆంధ్ర రాష్ట్రానికి న్యాయం చేయడం కోసం పోరాడమని చెప్పండి. అంతే కాని మీరేమైనా తప్పు చేస్తే ప్రజలు క్షమించే పరిస్థితి లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఆ బాధతోనే చెప్పాను. గత మూడు సంవత్సరాల నుండి నేను పార్లమెంటరీ పార్టీ మీటింగుల్లో కాని మరెక్కడైనా కాని సి.డబ్ల్యు.సి. లీడర్‌ను కాని ఆ పార్టీకి చెందిన మరెవరినైనా నాయకులను కాని నేను ఎప్పుడూ విమర్శించలేదు. ఈ రోజు వారీవిధంగా మాట్లాడుతుంటే రాష్ట్రానికి అన్యాయం చేసే పరిస్థితి వస్తుంటే ఈ విధంగా మాట్లాడవలసివచ్చింది. రాష్ట్రానికి అన్యాయం చేసే వారెవరినైనా సరే వదిలేది లేదు. రాష్ట్రం యొక్క హక్కులను కాపాడడం కోసం ఎవరితోనైనా సరే పోరాడడానికైనా తెలుగుదేశం పార్టీ సిద్ధం గా వుంది. తెలుగుదేశం పట్ల ఎవరు వివక్షత చూపించినా వారిని వదిలేది లేదు. వారితో పోరాడడానికి సిద్ధంగా వుంది.

(అంతరాయం)

అసలు తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలుగువారి ఆత్మాభిమానాన్ని ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసమన్నది అందరికీ తెలిసిందే. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసమే మేము ముందుకు పోతున్నాం . మీరుఒకటి గుర్తుంచుకోవాలి. మా పార్టీలో ఎమ్మెల్యేలంతా కలిసి మాట్లాడుకుంటాం . సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటాం .ఈ రాష్ట్రానికి ఏది మంచి నిర్ణయమనుకుంటే ఆ నిర్ణయాన్ని కలిసికట్టుగా తీసుకునే హక్కు మా తెలుగుదేశం పార్టీకే వుంది. అటువంటి పరిస్థితి మీ పార్టీకి లేదు. మీరు అటువంటి నిర్ణయాలు తీసుకోలేరు. ఎటువంటి నిర్ణయం తీసుకోవాలన్నా మీకు ఒక హైకమాండ్ వుంటుంది. ఆ హైకమాండ్ పర్మిషన్ వచ్చేవరకు మీరు ఎటువంటి నిర్ణయం తీసుకోలేరు. గతంలో రాజీవ్ గాంధీగారు హైదరాబాదుకు వచ్చినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి అంజయ్య గారిని అవమాన పరిస్తే ఆ రోజు ఆంధ్ర ప్రజానీకం మొత్తం తిరుగుబాటు చేసింది. తదనంతర కాలంలో మీ పార్టీని గద్దె దించారు. తెలుగు ప్రజానీకం ఆత్మాభిమానం ఆ విధంగా వుంటుందని నిరూపించారు.

(అంతరాయం)

కాబట్టి మీకు ప్రజల పట్ల ఏమాత్రమైనాఅభిమానం ముంటే... ఏ మాత్రం విశ్వాసం వున్నా మీ పౌరుషాన్ని మీ పార్టీ నాయకుల దగ్గర చూపించండి.. నా దగ్గర కాదు. అధ్యక్షా, ఇదే హౌస్‌లో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ ఈ రోజు సోనియా గాంధీ గారి గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇర్రెలవెంట్‌గా మాట్లాడారని అన్నారు. నేను ఆవిడకు సంబంధించి ఇర్రెలవెంట్‌గా మాట్లాడవచ్చు. కాని మీరు చేస్తున్న పనులను ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం మరచిపోదు. రాజశేఖర రెడ్డి గారూ, ఆవిడ మీ పార్టీకి లీడర్ కాబట్టి మీరంతా ఆవిడకు రెలెవెంట్‌గా మాట్లాడాలి. లేకపోతే మీకు భవిష్యత్తు వుండదు. కాని నాకు ఆ అవసరమేముంది? నేను మీ లాంటి నాయకుల మద్దతుతో రాలేదు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కాపాడడానికి కంకణం కట్టుకున్న తెలుగు పార్టీ తరఫున ఆంధ్ర రాష్ట్ర ప్రజల ప్రతినిధిగా నేను ఎవ్వరికీ భయపడవలసిన అవసరం లేదని ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని, ఆత్మాభి మానాన్నిదెబ్బ తీసే ఎవరితోనైనా పోరాడడానికి సిద్ధంగా వున్నామని ఆంధ్ర ప్రజానీకం యొక్క హక్కులకు భంగం కలిగించే వారెవరినైనా వదిలిపెట్టేది లేదని, నా ప్రజానీకం యొక్క అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ వెనుకంజ లేకుండా కృషి చేయడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా వుందని తెలియజేసుకుంటున్నాను.

(అంతరాయం)

ప్రతిపక్షనాయకుని హోదాలో వుండి పందికొక్కులు అనే మాట మాట్లాడారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సి డబ్ల్యు సి లీడర్‌కు ఇర్రెలవెంట్ అన్నారు. అధికారం కోసం మీ పార్టీ మాదిరిగా ఢిల్లీలో ఏడిగాపులు కాసే సంస్కృతి మా పార్టీకి లేదు. తెలుగు ప్రజల ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టింది తప్ప మీ లాగా ఢిల్లీలోని వారికి సలాములు

చేయడానికి కాదు. తెలుగువారి ఆత్మాభిమానాన్ని తెలుగుజాతి పౌరుషాన్ని చాటి చెప్పుతాము.నన్ను మీ ఇష్టం వచ్చిన ప్రకారం అనుకోండి. నాకేమీ బాధ లేదు. కాని ఈ రాష్ట్ర ప్రజలను అవమానించాలని చూస్తే వారు తిరుగుబాటు చేసినట్లయితే అప్పుడు మీ పార్టీ అడ్రస్ గల్లంతయ్యే పరిస్థితి వస్తుంది. గుర్తుంచుకోండి. కాబట్టి ఏదైనా మాటాడేటపుడు ఒకసారి ఆలోచించుకుని మాట్లాడితే మంచిదని తెలియజేసుకుంటున్నాను.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్ స్పీకర్, పాయింటాఫ్ ఆర్డర్. పేజ్ నెం 414, ఆఫ్ కౌల్ అండ్ షక్దర్ సెకండ్ పేరాగ్రాఫ్ మేడమ్. ఇది అలిగేషన్స్ అగైన్స్ట్ పార్టీ గురించి మేడమ్ స్పీకర్, తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవం కాపాడడం కోసమే పుట్టింది. దానిని మేము కాదనడం లేదు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ అంజయ్య ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాజీవ్ గాంధీ అవమానించారని చెప్పారు. అప్పుడు అంజయ్య గారి క్యాబినెట్‌లో వారు కూడా ఒక మంత్రి గావున్నారు కదా. అప్పుడు ఆయన ఆత్మగౌరవం, పౌరుషం ఏమయిందని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మీరు చెప్పిన దాంట్లో పాయింటే లేదు. దానికేమి రీజన్ చెప్పాలి? ఇవన్నీ మీ కాంగ్రెస్ పార్టీ విజ్ఞతకే వదలేస్తున్నాను. అధ్యక్షా, ఈ డిఎఫ్ఐడి కింద భారతదేశానికి రూ. 5వేల కోట్లు వస్తే, ఆంధ్రరాష్ట్రం ఒక్కదానికే రూ. 2300కోట్ల గ్రాంటు ఇస్తున్నారు.
సా.6.10

నిన్న డి.ఎఫ్.ఐ.డి.కి సంబంధించిన విషయాలు రెండు, మూడు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అభిమానంగురించి చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఆయన చెప్పినదాంట్లో పాయింట్ ఏమీ లేదు కాబట్టి చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగుదేశంపార్టీ ఆత్మాభిమానంతో వచ్చింది. ప్రతిపక్ష నాయకులు మాట్లాడినది మీకు గౌరవంగా ఉంటే నాకేమీ అబ్జక్షన్ లేదు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అపోజిషన్ పార్టీ లీడర్‌కు ఇర్రిలవెంట్ అంటే ఏవిధంగా ఆలోచించుకోవాలో ప్రజలు ఆలోచించుకుంటారు. అది మీకు అంగీకారమైతే నాకేమీ అబ్జక్షన్ లేదు. ప్రజలే నిర్ణయించుకుంటారు. ఇవన్నీ కాంగ్రెస్‌పార్టీ విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. నేను ఫర్‌దర్‌గా పోదలచుకోలేదు. నేను సబ్జక్ట్‌కు వస్తున్నాను. రాష్ట్రంలో ప్రధాన సమస్య కరువు కాబట్టి దానిమీదకే వస్తున్నాను. అందుకే వారు ఏమి తిట్టినా మేము ప్రజలకోసం పడుతున్నాము, ఒప్పుకుంటున్నాము.

ఈనాడు డి.ఎఫ్.ఐ.డి. భారతదేశం మొత్తంలో రూ.5000 కోట్లు గ్రాంట్‌గా ఇస్తే ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే రూ.2,300 కోట్లు గ్రాంట్‌గా ఇస్తున్నారు. ప్రియదేష్‌శంకర్, గ్రెగ్ జాన్సన్ అనే వారిద్దరు ఒక పేపర్ ప్రెజెంట్ చేశారు. అది కూడా డి.ఎఫ్.ఐ.డి. చెప్పలేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు రూరల్ డెవలప్‌మెంట్‌పై ఒక సెమినార్ జరిపితే డి.ఎఫ్.ఐ.డి. చెప్పకపోయినా అందులో ఒక పేపర్ ప్రెజెంట్ చేస్తే డి.ఎఫ్.ఐ.డి. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాంను సర్వే చేసిందని, ఒక రిపోర్ట్ తీసుకువచ్చారని ఈ హౌస్‌లో చెప్పారు. డి.ఎఫ్.ఐ.డి. వారు మాకు ఒక లెటర్ పంపించి తమకు ఏమాత్రం సంబంధంలేదని, కావాలని కొంతమంది ఇది చేశారని, మనకు ఇన్‌కన్వీనియన్స్ కల్గించినందుకు బాధపడుతున్నామని చెప్పారు. ఈ విషయం నేను మీకే వదిలిపెడుతున్నాను, మీరు ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఇక్కడ లేనిపోని దానిని తీసుకువచ్చి 24 గంటలూ ఒక ఇష్యూ చేయాలని ప్రయత్నం చేయటం సరికాదు. అంటే మీరు డి.ఎఫ్.ఐ.డి.నుండి ఊరక వచ్చే డబ్బులు కూడా రానీయకుండా చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. ఇది మంచిది కాదు. ఏదో ఒక పేపర్లో ఒక వార్తను వ్రాయించటం, ఆ వార్తను తీసుకుని ఒక ఇష్యూ చేయటం

కాంగ్రెస్‌పార్టీకి అల వాటైపోయింది. ఇది మంచిది కాదు. మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితులు వస్తే కొంత ఆలోచించుకోవాలి. ఆవిధంగా ఈ రాష్ట్రానికి రూ.2,300 కోట్లు ఉచితంగా డి.ఎఫ్.ఐ.డి. వారు ఇస్తున్నారు. ఇంకా ఇచ్చే అవకాశం ఉన్నది. దయచేసి దీనిని కూడా కాంట్రవర్సీ చేయవద్దని మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నాను.

ఇటీవల కాలంలో భారతదేశంలో ఆంధ్రరాష్ట్రం అన్ని రాష్ట్రాలకంటే ముందుకుపోతోంది. రిఫామ్స్‌లో, ఎఫిషియెన్సీలో, మంచి గవర్నమెంట్ ఇవ్వటంలో అందరికంటే ముందుకుపోతున్నామని గ్రాంట్‌గా స్ట్రక్చరల్ లోన్ ఎడ్జస్ట్‌మెంట్ క్రింద సుమారు రూ.600 కోట్లు ఉచితంగా ఈ సంవత్సరం కూడా ఇవ్వబోతున్నారు. ఆవిధంగా ఆ డబ్బులు కూడా తెచ్చుకుంటున్నాము. కరువుపై నిన్న, ఈరోజు డిస్కస్ చేసుకున్నాము. మనకు చాలా సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను అధిగమించాలంటే మనందరం సమైక్యంగా ముందుకుపోవలసిన అవసరం ఉంది.

ఒక ప్రక్క రాష్ట్ర రైతాంగం ఇబ్బందులో ఉన్నారు. ఇంకొకప్రక్క రాష్ట్రంలో రైతుకూలీలు చాలా బాధలు పడుతున్నారు. అదేవిధంగా త్రాగునీరు లేక, పవర్ సప్లై లేక కొన్ని ఇబ్బందులు రాబోతున్నాయి. మనకు ఉన్న పవర్ జనరేషన్ అంతా ఉపయోగించినా, ఖరీఫ్ మరియు రబీలలో విపరీతంగా వాడితే కొన్ని ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉంది. రాష్ట్ర రైతాంగానికి అప్పీలు చేశాము. అన్నీ మెట్ట పైరులు పెట్టమని, మార్చ్ లోపల మనం పంటలు పండించుకోవాలని, ఏప్రెల్ అయితే మరలా సమస్యలు వస్తాయని రైతులకు అప్పీలు చేశాము. ఆవిధంగానే అనేక కార్యక్రమాలు తీసుకుని ముందుకుపోతున్నాము. ఈనాడు మనందరం ప్రథమంలోనే ఉన్నాము. రాష్ట్రంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. మనం నవంబర్‌లో ఉన్నాము. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చ్‌వరకు కాకుండా జూన్‌వరకు ఉండాలి. ఆవిధంగా మరొక 6, 7 నెలలపాటు మనం దీన్ని కాపాడుకోవాలి.

ఈనాడు మీరు గమనిస్తే రెండు, మూడు విషయాలు మనం కేంద్రాన్ని కోరాము. కరువు క్రింద డబ్బులు ఇవ్వమని కోరాము. పనికి ఆహార పథకంలో భాగంగా బియ్యం ఇవ్వమని కోరాము. అదేమాదిరిగా రాష్ట్ర రైతాంగం ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి వారు తీసుకున్న ఋణాలను రీషెడ్యూల్‌చేయటమేకాకుండా క్రొత్త ఋణాలను ఇవ్వమని కోరాము. చాలామంది రైతులు పంటలు పోగొట్టుకున్నారు, కొందరు పంటలు వేయలేదు. అటువంటివారికి ఇన్‌పుట్ సబ్సిడిక్రింద సహాయం చేయమన్నాము. ఈ సంవత్సరం ఇన్సూరెన్స్ ఎమౌంట్ కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరాయించాలి. 50:50 భరాయించాలి. 50% మనం పే చేయాలి. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నది. అది మనం ఇప్పుడే చెప్పలేము. ఇప్పటి పరిస్థితి చూస్తుంటే రూ.200 నుండి రూ.300 కోట్లువరకు భారంపడే అవకాశం ఉన్నది. ఒకప్రక్క ఆదాయం తగ్గిపోయింది. కరెంట్ ఉత్పత్తి పడిపోయింది, హైడల్ ఉత్పత్తి బాగా పడిపోయింది. అగ్రికల్చర్‌కు ఎక్కువ వాడకం జరిగింది. ఈ సమయంలో ప్రజానీకాన్ని ఆదుకోవటం కోసం అనేక విధాలుగా ఆలోచించాలి. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఇప్పుడు కూడా కొంత డబ్బు ఉంది. దీనికి అదనంగా రూ.500 కోట్లు శాంక్షన్ చేసి ఎక్కడా కూడా నీటి ఎద్దడి లేకుండా చేయాలనే కార్యక్రమాన్ని చేపడుతున్నాము. జిల్లా యంత్రాంగాన్ని చాలా స్పష్టంగా కోరాము. ఏ జిల్లాలో వాటర్ స్కీమ్, బోరు ఎండిపోయినా అవసరమైతే నీటిని వేరే ప్రాంతాలనుండి తీసుకురావటానికి వీలుగా ట్రాన్స్‌పోర్టేషన్‌పెట్టే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని అన్ని విధాలుగా కాపాడాలని కోరాము.

ఈనాడు రాష్ట్రంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. చాలామంది పెన్షన్లు లేక ఇబ్బందులుపడుతున్నారు. కరువు పెన్షన్ల క్రింద రాష్ట్రంలో 4 లక్షలమందికి నెలకు రూ.75 చొప్పున వచ్చే జూన్‌వరకు ఇవ్వాలని నిర్ణయించాము. దీనికి రూ.25 కోట్లు ఖర్చవుతుంది. దీనిని ఇమ్మీడియెట్‌గా ప్రారంభిస్తామని తెలియచేస్తున్నాను. కొన్నిచోట్ల మెట్టపైరులకు సీడ్ మార్చుకోవలసిన అవసరం ఉంది. దీనికి రూ.30 కోట్లు కేటాయిస్తున్నాము. సీడ్ సబ్సిడీ ఇమ్మీడియెట్‌గా శాంక్షన్ చేస్తున్నాము. అదేవిధంగా పంచాయితీ రోడ్లకు రూ.50 కోట్లు, టేకెన్ ఓవర్ రోడ్లకు రూ.50 కోట్లు , రెండింటికీ కలిపి రూ.100 కోట్లు రిలీజ్ చేసి పనులు

కూడా ప్రారంభిస్తామని తెలియచేస్తున్నాను. డెయిరి డెవలప్‌మెంట్ కొరకు, వెటర్నరీ డిపార్ట్‌మెంట్ కొరకు రూ.10 కోట్లు ఇచ్చాము. ఇంకొక రూ.10 కోట్లు ఇవ్వాలని నిర్ణయించాము. ఈ రూ.10 కోట్లు కూడా ఇచ్చి లాస్ట్ టైమ్ ఏ రేట్లు అయితే ఇచ్చామో ఆ రేట్లే ఇచ్చేవిధంగా ముందుకుపోతున్నాము. తగ్గించకుండా అవే రేట్లు ఇస్తూ ముందుకుపోవాలని ఆదేశాలు ఇచ్చి అవసరమైతే రూ.10 కోట్లు దీనికి రిలీజ్ చేయబోతున్నాము.

మనవద్ద కొంత డబ్బు కూడా ఉన్నది. ఆ డబ్బంతా మ్యాచింగ్ చేసుకుంటున్నాము. రూ.25 కోట్లు పనికి ఆహార పథకానికి అదనంగా ఇచ్చి ఎక్కడైతే మెటీరియల్ కాంపోనెంట్ కావాలో అక్కడ కంపల్సరీగా డబ్బులే పెట్టేట్లుగా చూస్తున్నాము. ఈ పనులన్నీ చేయటం కోసం ఇంతకుముసుపు ఇచ్చిన రూ.205 కోట్లు కాకుండా అదనంగా రూ.236 కోట్లు శాంక్షన్ ఇస్తున్నాము. ఈ రూ.236 కోట్లతో ఒక ప్రక్క పనులు కల్పించటంతోపాటు నీరు ఇవ్వటం, పశుగ్రాసం అందించటంవంటి అనేక ఇబ్బందులను అధిగమిస్తూ మనం ముందుకుపోతున్నాము. మనవద్ద ఇంకా కొంత డబ్బు ఉంది. ఆర్.డబ్ల్యు.ఎస్.లో సుమారు రూ.300 కోట్లు ఖర్చుపెట్టబోతున్నాము. పంచాయితీరాజ్ రోడ్లకు రూ.187 కోట్లు ఖర్చుచేయబోతున్నాము. నీరు-మీరు క్రింద రూ.155 కోట్లు ఖర్చుచేయబోతున్నాము. ఎస్.జి.ఎస్.ఆర్.వై. క్రింద రూ.160 కోట్లు విలువతో 2.37 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉంది. 11వ ఫైనాన్స్ కార్పొరేషన్‌నుండి వచ్చే డబ్బు 161 కోట్లు. మొత్తం అదనంగా రూ.968 కోట్లు ఖర్చుచేయబోతున్నాము. ఇదికాకుండా ఈనాడు వరల్డ్‌బ్యాంక్‌ద్వారా ఫారెస్ట్ కోసం రూ.40 కోట్లు , వనసంరక్షణ సమితులద్వారా పనులు ప్రారంభించి రూ.100 కోట్లు ఈ కరువు సమయంలో ఖర్చుపెట్టే అవకాశం ఉన్నది. ఆ డబ్బులు కూడా రిలీజ్‌చేస్తున్నాము.

సా 6.20

అంతేగాకుండా ఆర్ఐడిఎఫ్-8 లో ఇంకా రూ. 200కోట్లు ఒకటి, రెండు నెలల్లో వస్తాయి, వాటిని కూడా కరువు పనుల క్రింద ఖర్చు పెడతాం . ఈరోజు రాష్ట్రంలో రూ. 236 కోట్లు కరువు క్రింద ఇవ్వడం జరుగుతోంది. దాంట్లో రూ. 10 కోట్లు డెయిరీ డెవలప్‌మెంటు కొరకు వెటర్నరీ డిపార్టుమెంటుకు ఇస్తున్నాం . పంచాయితీ మరియు టేకోవర్ రోడ్లకు రూ. 50 కోట్ల చొప్పున మొత్తం రూ. 100కోట్లు ఇస్తున్నాం . రూ. 75 ల చొప్పున నాలుగు లక్షల డ్రౌట్ పెన్షన్స్ కోసం రూ. 21 కోట్లు ఇస్తున్నాం . గ్రామీణ ప్రాంతాలలో , పట్టణ ప్రాంతాలలో త్రాగునీరుకు అదనంగా మరో రూ. 50కోట్లు, అదే విధంగా విత్తనాల సబ్సిడీ కోసం రూ. 30కోట్లు ఇస్తున్నాం . ఇవన్నీ కలుపుకుంటే మొత్తం రూ. 236 కోట్లు అవుతుంది. ఇవేగాకుండా రూరల్ డెవలప్‌మెంటుకు సంబంధించి రూ. 968కోట్లు పంచాయితీరాజ్ డబ్బులు వస్తున్నాయి. అదే మాదిరిగా వరల్డ్ బ్యాంకు లోను రూ. 100కోట్లు కూడా ఖర్చు పెడుతున్నాం . ఆర్ఐడిఎఫ్-8 లో ఇంకా రూ. 200కోట్లు వస్తాయి. ఇవన్నీ కలిపితే మొత్తం రూ. 1265 కోట్లు ప్రస్తుతానికి రిలీజ్ చేస్తూ అన్ని పనులను చేపడతాం . ఒకవైపు ఈ పనులను చేస్తూనే మరొక వైపు కేంద్రం మీద ఒత్తిడి తీసుకరావలసిన అవసరం వుంది. రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలంటే ఎట్టి పరిస్థితుల్లో ఇంట్రెస్ట్ వైవర్ చేయవలసిన అవసరం వుంది. లోన్లను రీషెడ్యూల్ చేయాలి, అదే విధంగా ఇమ్మీడియేట్‌గా ఫ్రెష్ లోన్లను ఇవ్వవలసిన అవసరం వుంది. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా కేంద్రం ఇస్తే తప్ప మనవల్ల వీలయ్యే పరిస్థితి లేదు. మనం అడిగిన సహాయాన్ని కేంద్రం ఇస్తే అడ్జస్ట్ చేసుకుని ఇంకా ముందుకు వెళ్లడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా అవసరమైతే బడ్జెటు రీఅప్రోప్రియేషన్ చేయబోతున్నాం . ఈ ఎనౌన్స్‌మెంట్స్ చేసుకున్న తర్వాత వచ్చే మార్చి వరకు ఏవిధంగా ముందుకెళ్లాలో ఆలోచిస్తున్నాం . బడ్జెటును రీఅప్రోప్రియేట్ చేసుకోవడమే గాకుండా రాబోయే సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్ లను కూడా వర్క్అవుట్ చేసుకోవాలి కాబట్టి దాని గురించి కూడా ఆలోచిస్తున్నాం . నేను ఒక్కటే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర ప్రజలు

కష్టాలలో వున్నారు, అటువంటపుడు మనం అనవసరంగా కాంట్రోవర్సీ చేసుకుంటూ పోతే లేనిపోని సమస్యలు వస్తాయి. దయచేసి ఈ కష్ట కాలంలో అందరమూ ఒకటిగా వుందాం, ఐకమత్యంగా వుందాం, ప్రజలకు అండగా వుండి వారిని ఆదుకొందాం అని మరొకసారి మీకందరికీ పిలుపునిస్తున్నాను. దయచేసి సహకరించండి, అందరమూ కలసి ముందుకుపోయి కష్టాల్లో వున్న ప్రజలను ఆదుకుందాం . అందుకే నేను ఒక తీర్మానాన్ని పెడుతున్నాను. మీరు దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

## రాష్ట్రంలోని కరవు పీడిత ప్రాంతాలకు సకాలంలో ఉదారంగా సహాయాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ

Sri N.CHANDRABABU NAIDU:- Madam I bdg to move "This House unanimously resolvs to request the Government of India to extend liberally timely relief to the drought affected areas in the State".

"This House further resolvs to request the Government of India to release at the earliest the cash relief of Rs. 860 crores and 22 lakh m.tonnes of rice as already requested by the Government of Andhra Pradesh. The Government of India is also requested to extend the following relief measures for the benefit of the farmers:

i) waiver of interest on agricultural loans
ii) reschedule of collections and
iii) issue of fresh loans."

"This House further request the Government of India to expedite the sanction of drought assistance and other relief measures to alleviate the distress of the farmers"

ఈ తీర్మానాన్ని అందరూ యునానిమస్‌గా ఆమోదించాలని కోరుకుంటూ, ఇక్కడ ఏవిధంగా ఆమోదించారో అదే స్పూర్తితో కలిసి వచ్చి మన రాష్ట్రానికి న్యాయం జరిగేలా, ఈ రాష్ట్రంలో వున్న పేద రైతులను, పేద ప్రజానీకాన్ని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంటులో ఒప్పించడానికి ముందుకు రావలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: Resolution moved. Now the question is:

"That this House unanimously resolvs to request the Government of India to extend liberally timely relief to the drought affected areas in the State".

"This House further resolvs to request the Government of India to release at the earliest the cash relief of Rs. 860 crores and 22 lakh m.tonnes of rice as already requested by the Government of Andhra Pradesh. The Government of India is also requested to extend the following relief measures for the benefit of the farmers:

iv) waiver of interest on agricultural loans
v) reschedule of collections and
vi) issue of fresh loans."

"This House further requests the Government of India to expedite the sanction of droughtassistance and other relief measures to alleviate the distress of the farmers"

( PAUSE)

The resolution was adopted.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః స్పీకర్‌గారూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన రెజల్యూషన్‌లో 22 లక్షల టన్నులు బియ్యం ఇవ్వమని కేంద్రాన్ని అడిగారు. పోయిన సంవత్సరం కేంద్రప్రభుత్వం వాళ్లు 31.5 లక్షల టన్నుల బియ్యాన్ని ఇచ్చారు. ఈసారి పోయిన సారి కంటె ఎక్కువ కరువు వుంది కాబట్టి మరో పది లక్షల టన్నులను పెంచి మొత్తం 41.5 లక్షల టన్నుల బియ్యాన్ని ఇవ్వమని కేంద్రాన్ని అభ్యర్థించడానికి ఈ తీర్మానంలో ఒక అమెండ్‌మెంటును తీసుకరావాలని కోరుతున్నాను. ఇది మీకిష్టమైతే తీసుకరండి, లేకపోతే లేదు. ఆ అమెండ్‌మెంటును కూడా మీ నిర్ణయానికే వదలివేస్తున్నాం . అమెండుమెంటును మీరే తీసుకరాగలిగితే తీసుకరండి. మేమల్లా అడిగేదేమంటే, ఇంతకుముందులా మిస్‌ప్రోప్రియేట్ కాకుండా చూడండి. ఏదైతే పేద ప్రజల అన్నార్తి కోసం ఇస్తున్నారో అది నూటికి నూరుపాళ్లు సద్వినియోగం అయ్యేలా చూడండి. పోయిన సారిలా 20 శాతం పోయినా ఫర్వాలేదనే పద్ధతిలో గాకుండా నూటికి నూరుపాళ్లు తప్పనిసరిగా పేద ప్రజలకు చేరేలా చూడాలని కోరుతున్నాం .

అధ్యక్షా, పులివెందుల నియోజకవర్గంలో పనికి ఆహారపథకం క్రింద జరిగిన పనుల గురించి మళ్లీ మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు నేను అడుగుతున్న దానికి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. పులివెందుల నియోజకవర్గంలో జరిగిన పనులకు సంబంధించి మీరు ఎంక్వైరీ జరిపించి, రిపోర్టు కూడా తెప్పించారు కదా, ఆ రిపోర్టును ఈ హౌస్ ముందు వుంచుతారా? ఇది మొట్టమొదటి ప్రశ్న. గడచిన ఆరు సంవత్సరాల కాలంలో దాదాపు రు. 8వేల కోట్లు ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టాం, అంతకు ముందు కూడా బాగా ఎక్కువగా చేశామన్నారు. గడిచిన 20 సంవత్సరాల కాలంలో ఒక్క ఐదు సంవత్సరాలు తప్ప మిగతా 15 సంవత్సరాలు అధికారం మీదే. 1983 వ సంవత్సరంలో కెనాల్ అండ్ ట్యాంక్ ఇరిగేషన్‌లో ఆరోజు వున్న దానికంటె ఈరోజు 13.75 లక్షల ఎకరాల ఇరిగేషన్ తక్కువ వుందా? లేదా? మీరు ఇచ్చిన లెక్కల ప్రకారమే చెబుతున్నాను. I am quoting from page 155, Annexure 59 of Economic Survey-2001-02 of Government of Andhra Pradesh . 1983-84 లో ఎంత వుంది, 2000-2001 లో ఎంత వుందో చూసుకోండి. మీ లెక్కల ప్రకారమే కెనాల్ అండ్ ట్యాంక్ ఇరిగేషన్‌లో 13.75 లక్షల ఎకరాలు తగ్గింది. ఇదే సమయంలో బోర్‌వెల్స్, బావుల క్రింద 25.4 లక్షల ఎకరాల ఇరిగేషన్ పెరిగిన విషయం వాస్తవం అవునా? కాదా? ఇదంతా మీరు ఇచ్చిన బుక్స్‌లో వుందా? లేదా? ఈ బోర్స్, ట్యూబ్‌వెల్స్ వేసుకోవడంలో కాని కనెక్షన్స్ ఇవ్వడంలో గాని మీరు ఏమాత్రం రైతులకు సహాయం చేయలేదు. ఇది కేవలం రైతాంగం తమ స్వయంకృషి తో చేసుకున్న కార్యక్రమం అవునా? కాదా? నేను ఇంతకుముందు మాట్లాడినపుడు స్పెసిఫిక్‌గా ఒక విషయం అడిగాను. డ్రైల్యాండ్ ఫార్మింగ్ అంటే మెట్ట ప్రాంతాలలోని వ్యవసాయం లో చాలా ఇబ్బందులున్నాయి. గడిచిన పది సంవత్సరాలలో ఎనిమిది సంవత్సరాలు రాష్ట్రంలో ఏ ఒక్క చోట కూడా పంటలు సక్రమంగా రాలేదు.

సా. 6.30

డ్రై స్పెల్స్ 40 - 50 రోజులుగా వుంటాయి . కనీసం 30 లక్షల ఎకరాలు అండర్ గ్రౌండు వాటం ఎక్కడెక్కడ అయితే వుందో అక్కడ వెల్ ఇరిగేషన్, బోర్సు ద్వారా ఇరిగేషన్ పెంచడానికి ఆ ప్రాంతాలలో సంవత్సరానికి ఒ క లక్ష పంపుసెట్లను ఎనర్జైజ్ చేసే కార్యక్రమం చేస్తే తప్ప మెట్ట వ్యవసాయం పూర్తిగా ఏదో కొంత రెమ్యునరేటివ్ కావడానికి అవకాశం లేదు . మీరు సంవత్సరానికి కనీసం రెండు లక్షల పంపుసెట్లకు అధనంగా ఎనర్జైజ్ చేస్తారా లేదా? వ్యవసాయానికి సంబంధించి ఉచిత పవర్ గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు . నేను దానికి సంబంధించి స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను . 1999లో ఆంధ్రప్రదేశ్‌లో, కర్నాటకలో మహరాష్ట్రలో ఎన్నికలు జరుగుతే ఒక్క ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన కాంగ్రెసు పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో మెట్టకు సంబంధించి ఈ రాష్ట్ర రైతాంగానికి ఉచిత కరెంటు ఇస్తామనేటటువంటి విషయం వున్న విషయం మీకు తెలుసా

లేదా? తెలియకపోతే ఇప్పుడు అయినా తెలుసుకుంటారా? కాంగ్రెసు పార్టీలో ఏ రాష్ట్రానికి సంబంధించిన ప్రయారిటీస్ ఆ రాష్ట్రానికి వుంటాయనే విషయం తెలుసా? ఏ రాష్ట్రం యొక్క అవసరాలు తేర్చుకునేవిధంగా ఆ రాష్ట్రంలో పార్టీ ఆలోచన చేసుకునే విషయం నిర్ద్వంధంగా ఆలోచన చేస్తుంది ఆ విషయం మీకు తెలయకుంటె, కనీసం ఇప్పటికైనా తెలుసుకుంటారా లేదా? వ్యవసాయానికి సంబంధించి ప్రయారిటి వెస్టుబెంగాల్‌లో ఒక విధంగా వుంటుంది . ఆంధ్రప్రదేశ్‌లో ఒక విధంగా వుంటుంది . రాజస్తానలో ఒక విధంగా వుంటుంది . వెస్టు బెంగాల్‌లో ఏవిధమైన బోర్లుగాని, మోటారు పంపులు లేకుండానే లక్షలాది ఎకరాలు వరి సాగు అవుతున్నది . కేవలం వర్షాధారం మీద వరి సాగు అవుతున్న విషయం మీకు తెలియదా – తెలియకపోతే ఇప్పటికైనా తెలుసుకుంటారా లేదా? రాజస్తాన్‌లో వ్యవసాయం ఆదారిత రాష్ట్రం కాదనే విషయం తెలుసా లేదా? కనీసం ఇప్పుడు అయినా తెలుసుకుంటారా? కరెంటుకు సంబంధించిన బకాయిలు ఈ కరువును దృష్టిలో పెట్టుకుని కనీసం మళ్లీ వచ్చే జూలై పంట వచ్చేవరకు అయినా వసూలు చేయకుండా నిలుపుదల చేస్తారా లేదా? పెండింగు ప్రాజెక్ట్స్ కు సబంధించి టైమ్ బౌండు ప్రొగ్రామ్ ఇవ్వగలుగుతారా? లేదా? కనీసం వచ్చే నాలుగు సంవత్సరాలలో ఇవి పూర్తిచేస్తారా? కనీసం 5 సంవత్సంలలో పూర్తి చేస్తామని టైమం బౌండు ప్రొగ్రాము మీరు ఇవ్వగలుగుతారా? లేదా? ఇవ్వడమే కాకుండా ఆ మేరకు బడ్జెట్‌లో కేటాయింపు చేస్తారా? కేటాయించడమే కాకుండా ఖర్చు కూడాపెడతారా? ఆ కార్యక్రమం ఈ సంవత్సరం నుంచె మొదలు పెడతారా లేదా? మీరు మాట్లాడుతూ, ప్రతిపక్షాలు అవాస్తవాలు, తప్పులు చెపాపరన్నారు . అత్మహత్యల గురించి చెప్పారు . రైతులకు కరెంటు లేకుండా పైర్లు ఎండిపోయిన విషయం చెపితే అవాస్తవాలను వాస్తవాలుగా వక్రీకరించి చెప్పారన్నారు . తహరియా షెడ్యూల్డు కాస్టుకు సంబంధించిన రైతు భార్య సెప్టెంబరు 20వ తారీఖున నా దగ్గరికి వచ్చి , పొలాలు ఎండిపోయినయి కాబట్టి, తన భర్త క్రిమిసంహారక మందు త్రాగి చనిపోయాడని నాకు ప్రత్యేకంగా చెప్పింది – దానికి సంబంధించి రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది . దీని మీద కూడా ఎంక్వయిరి వేయడానికి సిద్ధమా?

(శ్రీమతి పుష్పలీల నుండి అంతరాయం )

ఆ బాధ మీకు ఏమి తెలుసు . ముఖ్యమంత్రిగారు చాలా గొప్పగా మాట్లాడారు . He has lost his cool. ఆవేశం – కోపం అంతా ప్రదర్శించారు . Really he has lost his cool. పంది కొక్కులు అనే మాటలను చాలా తప్పుగా అర్థం చేసుకున్నారు ఆయన . అసలు ఈ రాష్ట్రంలో పందికొక్కులు, కుక్కమూతి పిందెలు అనే పదాలను బాగా వాడుకలోకి తెచ్చింది తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్ .టి . రామారావుగారనే విషయం మీకు తెలుసా లేదా? ఆరోజు మీరు ఏ పార్టీలో వున్నారు? తెలుగుదేశం పార్టీ అవతరించి, పుట్టినప్పుడు మీరు ఏ పార్టీలో వున్నారు . తెలుగుదేశం పార్టీ అవతరించినప్పుడు మీరు కాంగ్రెసులో వుండి, కాంగ్రెసు అధిష్టానం ఆదేశిస్తే రామారావుగారిపై పోటీ చేయడానికి వెనుకాడను అనే మాట అవాస్తవమా? సోనియాగాంధిగారు మౌంటు ఎబూలో మాట్లాడిన మాటలు ప్రస్తావనకు తెచ్చారు కాబట్టి, జవాబు చెప్పాల్సి వస్తుంది – అదే మౌంటు అబూలో జరిగింది కేవలం కాంగ్రెసు పార్టీకి చెందిన ముఖ్యమంత్రుల సమావేశం మాత్రమే .కాంగ్రెసు పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రుల సమావేశం తరువాత కాంగ్రెసు పార్టీ పాలిస్తున్న రాష్ట్రాలపై కేంద్రప్రభుత్వం వివక్ష చూపించకూడదని చెప్పారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే బియ్యం గురించి కొంచెం కూడా బాధపడలేదు . అందులో ఏమైనా తప్పు వుందా? రాజీవ్‌గాంధిగారు, అంజయ్యను విమర్శించారు, అవమానించారు అక్కడ ఆత్మాభిమానం పోయింది అన్నప్పుడు ఆ రోజు మీరు మంత్రిగా వుండి, కనీసం రాజీనామా అయినా చేశారా? ఆరోదు కనీసం అయినా రాజీనామా చేయకపోగా, ప్రొటెస్టు అయినా చేశారా? ఆరోజు ఆత్మాభిమానం కొంచెం కూడా లేదా? 1983లో ఇందిరమ్మ గారి చలువతో , రాజీవ్ గాంధిగారి దయతో, మళ్లీ మీరు పోటీ చేసిన విషయం అవాస్తవమా? ఇది అప్రస్తుతం అంటె, సమస్య తప్పునదారి పడుతుంది అంటె, కరువు సమస్య అంటె, ముఖ్య మంత్రిగా మీరు మాట్లాడారు కదా, జవాబు చెప్పాల్సి వస్తుంది తప్ప ఇంకొకటి కాదు . ఆంధ్రుల ఆత్మాభిమానం అన్నప్పుడు రోజుకు ఒక పార్టీ మారడం ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని గౌరవించడమా,

ఆగౌరవించడమా? అవకాశవాదులుగా పొత్తులు పెట్టుకోవడం ఆంధ్రుల ఆత్మాభిమానం అగౌరవపర్చడం కాదా? 1994లో మళ్లీ అధికారం లోకి వచ్చిన రామారావుగారు – 1995 సంవత్సరంలో వైస్‌రాయ్ హొటల్‌లో చెప్పులు వేసి అవమానించిన విషయం అవాస్తవమా? మళ్లీ మీరు అమెరికాకు వెళ్లి, బిల్‌గేట్స్ అనే ధనవంతుని దగ్గర – అతని ఆఫీసులో ఆయన ఇంటర్వ్యూ కోసం పడిగాపులు కాయడం , ఆయనను రిసీవ్ చేసుకోవడం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏయిర్‌పోర్టుకు వెళ్లడం ఆంధ్రుల అభిమానం పెంచేదా తగ్గించేదా?

సా 6.40

అధ్యక్షా, అనంతపురం జిల్లాలో కొన్ని మండలాలను తప్పని సరిగా కరువు మండలాలుగా ప్రకటించవలసిన అవసరం వుందని చాలా గట్టిగా చెప్పాం . ఈ జిల్లాలో గల పెద్దవడుగూరు మండలంలో చాలా భయానకమైన పరిస్థితులున్నా దాన్ని కరువు మండలంగా డిక్లేర్ చేయలేదు. అదే విధమైన పరిస్థితులు రాష్ట్రంలో మిగతా జిల్లాల్లో వున్నాయి, చాలా ఇబ్బందులున్నాయి. ఇంకా కొన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకపోవడం జరిగింది, సరిచేస్తామన్నారు. కనీసం ఇప్పటికైనా సరిచేస్తారా? అనంతపురం జిల్లాలో ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని మొదలు పెడితే, అదే కార్యక్రమాన్ని వెస్టర్న్ తాలూక్స్ ఆఫ్ కడప, చిత్తూరు లతో బాటుగా మహబూబ్‌నగర్, సదరన్ పార్ట్స్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ లలో కూడా పెట్టమని ఇంతకుముందు ముఖ్యమంత్రిగారిని అడిగాము. ఆ కార్యక్రమాన్ని కనీసం ఈ సమయంలోనైనా పెడతారా?

శ్రీ టి. వెంకటరమణారెడ్డిః అధ్యక్షా, కరీంనగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించలేదు. ప్రత్యేకించి నా నియోజకవర్గంలో కత్లాపూర్ మండలం డార్క్ ఏరియాగా గుర్తించబడింది. మేడిపల్లి మండలం నాన్–ఆయకట్టు ఏరియా. మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాలలో కూడా కొంత భాగం నాన్–ఆయకట్టు ఏరియా వుంది. కాబట్టి వీటిని కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మాప్రాంతంలో దోమపోటు వల్ల వరి పంట చాలా వరకు నష్టపోయింది. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా చెరకు రైతులకు సుమారుగా రూ. 73 లక్షల బకాయిలను ప్రభుత్వం చెల్లించవలసి వుంది. గతంలో టన్నుకు రూ. 819 లు ఇచ్చేవారు, అయితే ఇపుడు రూ. 73లు తక్కువ చేసి ఇవ్వడం జరుగుతోంది. దాంతో రైతులకు ప్రభుత్వం రూ. 73 లక్షలు బాకీ పడింది. దాన్ని ఎపుడు చెల్లిస్తారో చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాలలో మమ్ములను సూచనలు అడిగితే మేము ఇవ్వడం జరిగింది. మాప్రాంతంలోని చెరువులు, కుంటలన్నీ కూడా నిజాం, కాకతీయుల కాలం నాటివే. వాటిలో కొన్ని ఐ.బి. క్రింద, మరి కొన్ని పంచాయితీరాజ్ క్రింద వుంటే అధికార్లు కొన్ని సందర్భాలలో మరమ్మత్తులు చేసినా, తర్వాత వాటి పట్ల శ్రద్ధ తీసుకోలేదు. వాటి స్థితిగతులు పూర్తిగా మారిపోయాయి ఇపుడు. ఐ.బి. క్రింద వున్న వాటిని మైనర్ ఇరిగేషన్‌కు మార్చాలని సూచించాం . అదే విధంగా చెరువులు, కుంటల సమాచారాన్ని అంతా కూడా వెబ్‌సైట్‌లో పెట్టే అవకాశం వుందా? అని అడుగుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the resolution which has been moved by the Hon'ble Chief Minister, is moved in a very hurried manner. If possible, I request the Government to add two words in it. "If the Government of India does not respond to the wishes of the Government of Andhra Pradesh and help it, are you willing to withdraw your support"?

(LAUGHTER)

I am saying it with full sincerity. The second one is that the Hon'ble Chief Minister has mentioned about various things in his long speech. What I would like to bring to your kind notice is that this Government is talking about "Neeru Meeru" programme every time. I don't want to go into the whole state. But, why did the Osmansagar and Himayatsagar are dry up despite crores of rupees spent on this programme by the Government. You may say that rains are not there. But, you have

spent crores of rupees on this "Neeru-Meeru" programme. Where has all that money gone? "Neeru-Meeru" is being called as "Tera - Mera".

(INTERRUPTIONS)

Yes, it is being said like this. Further, in his speech, the Hon'ble Chief Minister has talked about GSDP. I would like to know from the Government, the Hon'ble Minister for Finance is sitting over there, whether they have read the Tenth Five Year Plan which has been approved by the Planning Commission? The Hon'ble Prime Minister who attended the meeting of the Planning Commission stated that the State of Andhra Pradesh is ranking at 19th. Is it not correct? What is your growth rate? Andhra Pradesh is bracketed with Uttaranchal state which was formed just two years back. Our economic growth rate is 6.8% while the national average is of 8%. You kindly look into it. It is mentioned in the mid term review of macro economic development by the Reserve Bank of India. If I am wrong, please correct me. Yours is only 5.37% while the national average is 5.8% in the first half of the year. The agricultural production has been slumped to 17.67% compared to national average of 2.8%. 3..6% decline in there is electricity, gas and water supply sectors. Your banking insurance sector is 8% whereas the national average is of 11.3%. All in all, 24 growth engines which normally contribute 72% to APGSDP are reported below national average. Another point is that the Hon'ble Chief Minister has mentioned various other things. I would like to know from this Government, If I am wrong, please correct me, whether a large number of sexually transmitted cases are reported in Andhra Pradesh? Will you take credit of it?

MADAM SPEAKER: How much time you take?

SRI ASADUDDIN OWAISI: Just only five minutes Madam. More than two months have lapsed since the Central Team has visited the drought affected areas in Andhra Pradesh. But, so far not even single paise has been received from the Government of India. The Hon'ble Chief Minister has stated that his Government has spent Rs. 162 crores from the Calamity Relief Fund.

(INTERRUPTIONS)

Let us sit for some more time. We will have working dinner. What is wrong in it. Why cannot we have a meaningful debate on various important issues?

Further, If we look into the Annexure V which has been circulated by the Government.

(INTERRUPTIONS)

I want to go on record, Madam Speaker.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, we are discussing on the issue of drought. If you want to raise any specific issue, you can raise. Why do you go on rating irrelevant issues? If you want to discuss about the performance of the state comparing with other states as well as Government of India, we can have a separate discussion. But, this is not the time to discuss all those issues.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, again there is a crisis in crisis. In the recently held Collectors' conference, the Government has stated that in the rabi season i.e. during the months of February and March, they cannot buy additional power because the Central Electricity Authorities have very clearly stated that for each additional unit of power that will be required by Andhra Pradesh, they have to pay Rs. 4.65 per unit. Is the State Government ready to buy the power at that cost and supply to the farming community to save the crops?

సా.6.50

Sri V.S.Sampath, Former Secretary, Department of Energy has gone on record and stated that in the months of November and December, there will be shortage of 2 to 3 million units. Come February, March....

MADAM SPEAKER: Please conclude.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this is a very important point. Let the State Government respond to it. For 24 hours power supply, the Government has spent an amount of Rs.206 crores and the additional revenue they are going to get is only Rs.83 crores. They are going to put the burden of Rs.123 crores on the people. Let the Hon'ble Chief Minister respond to this. Last clarification Madam Speaker, I would like to invite the attention of the Hon'ble Chief Minister to Annexure-5 wherein Hyderabad has been given an amount of Rs.30 lakhs. Hyderabad Metro Water Works and Sewerage Board has been given an amount of Rs.5 Crores. When all the districts have utilised their amount, I would like to know the reasons as to why Hyderabad has not utilised that amount. Not even a single paise has been spent. I would also like to know the reasons as to why the Hon'ble Chief Minister is not monitoring. An amount of Rs.30 lakhs has been given to the Collector. Not even a single paise has been spent. Is this the monitoring that is being done? Let the Hon'ble Chief Minister clarify on all these points.

శ్రీ నోముల నర్సింహయ్య:-అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానానికి సంబంధించి గత సంవత్సరం మైనస్ 8 శాతం రెయిన్‌ఫాల్ ఉంటే మనకు 31 లక్షల టన్నుల బియ్యం వచ్చాయి ఈసారి అంతకంటే రెట్టింపు ఉంది కాబట్టి మీరు అడిగిన దానిని ఇంకా ఎక్కువ చేస్తే మంచిది అని మా అభిప్రాయం.

ఇంకో విషయం. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. ఆల్ పార్టీ డెలిగేషన్‌తో పోవడానికి ఏమిటి అభ్యంతరం? కనీసం కేంద్ర ప్రభుత్వం ఇంత ఇబ్బందులు పెడుతున్నా ఎందుకు పల్లెత్తు మాట వారిని అనడం లేదు? ఆ విషయం కూడా మీరు ఆలోచించండి. ఏమి ప్రేమ మీకు ప్రైమ్ మినిస్టర్ గారి పైన, కేంద్ర ప్రభుత్వం పైన? ఇది ఆలోచించండి.

రెండవ విషయం. సన్నకారు రైతుకు గతంలో ప్రీమియం 50 శాతం నుంచి 40 శాతం అయింది. ఇప్పుడు 40 శాతం నుంచి 30 శాతానికి వచ్చింది. పంటల బీమా పథకానికి సంబంధించి వీటిని పునరుద్ధిస్తారా, లేదా? సాగునీరు అందించిన భూములకు సంబంధించి మీరు చెప్పిన లెక్క ఇంతకు ముందు ఎంతో కొంత చెప్పారు. కాని 1994-95 సంవత్సరంలో 21.84 లక్షల హెక్టార్ల భూమి సాగులో ఉంటే, నీరు అందించబడితే 2000-2001 సంవత్సరంలో 22.02 లక్షల హెక్టార్లకు మాత్రమే నీరు అందుతోంది. ఇది వాస్తవమా, కాదా? మన లెక్కలలో ఉంది. దానిని తెలియజేయాలి. ఇంకో విషయం. మీరు కరవు మీద ఇచ్చిన రిపోర్టు ప్రకారం మంచినీళ్లకు సంబంధించి రు.71.85 కోట్లు ఇచ్చారు. కాని ఖర్చు పెట్టింది రు.45.00 కోట్లు. ఇంకా రు.26.00 కోట్లు మిగిలి ఉంది. ఎప్పటి వరకు పెట్టదలచుకున్నారు? పాత బ్యాలెన్స్ క్రింద పెట్టారు. ప్రతి జిల్లాకు కోటి రూపాయలు వస్తే పాత ఖర్చులకు పోయాయి. మేము జడ్‌పిలలో చూసినవి ఉన్నాయి. మీరు ఎప్పటి వరకు ఖర్చు పెడతారో చెప్పండి.

ఇంకో విషయం. దేవాదుల ప్రాజక్టు గురించి కాని, గోదావరి ఫ్లడ్ ఫ్లో ప్రాజెక్టు గురించి కాని మాట్లాడలేదు. దాని గురించి ఏమీ మాట్లాడకుండా ఉంటారా? కనీసం గోదావరి ప్రాజెక్టుకు సంబంధించి చేస్తారా? అదే విధంగా ఆల్ పార్టీతో మాట్లాడి ఒక కాంకరెంట్ ప్రోగ్రామ్ తీసుకుని ఈ రకంగా కరవును ఎదుర్కోవడానికి కట్టుదిట్టమైన ఆలోచన ఉన్నదా, లేదా? ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుకు సంబంధించి సుమారు 120, 110 చెరువులు నింపడానికి వీలుంది. ఆ రకంగా నింపి నల్గొండ జిల్లాను ఆదుకుంటారా, లేదా? మీరు ఇస్తాము అన్నారు. రు.965 కోట్ల పై చిలుక పోయింది. మళ్లీ రు.236 కోట్లు చెప్పారు. మాటలు కోటలు దాటుతున్నాయి. పైసలు కాగితాలనుంచి పైకి పోవడానికి ప్రయత్నం చేస్తారా, లేదా?

మౌలిక సదుపాయాల విషయంలో ప్రణాళికా సంఘం చెప్పిన మాట 10 నుంచి 9 వ స్థానంలోకి వచ్చారంటున్నారు. ఔనా, కాదా? మౌలిక సదుపాయాలు ఆంధ్రప్రదేశ్‌కు సమకూర్చే విషయంలో మనం ముందుకు పోతున్నామా, లేదా?

మేడమ్ స్పీకర్:- క్లారిఫికేషన్స్ అడగాలి కాని, స్పీచ్ ఇస్తే ఎలా? What is this? It is not correct. కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- దయచేసి గమనించమని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి వారి మీద అనేక రకాల అభియోగాలు చేశారు. టైమంతా పోయింది. అప్పుడు కంట్రోల్ చేయవలసిన పని లేదా?

MADAM SPEAKER :- What is this? క్లారిఫికేషన్స్‌కు ఎంతసేపు తీసుకుంటారు?

శ్రీ నోముల నర్సింహయ్య:- మేము క్లారిఫికేషన్స్ ప్రజలకు అవసరమైనవే అడుగుతున్నాము. ముఖ్యమంత్రి గారి ప్రసంగంలో రేషన్ కార్డుల గురించి చెప్పలేదు. రేషన్ కార్డుల కోసం అల్లాడుతున్న వ్యవసాయ కార్మికులు డోర్ లాక్ చేస్తే కూపన్స్ కూడా ఇవ్వకుండా వెళ్లిపోయారు. వారికి ఇస్తారా, లేదా? అన్నపూర్ణ పేరుతో తక్కువ రేటుకు ఇస్తున్న బియ్యం ఈ మధ్య కాలంలో అక్కడక్కడా ఆగిపోయాయి. వీటిని పునరుద్ధరిస్తారా, లేదా? ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో రైతులకు సంబంధించి పూర్తిగా రుణాలు మాఫీ చేయడానికి మీరు ఒప్పుకుంటున్నారా, లేదా? వీటిని అన్నిటిని ఆలోచించి చెప్పండి. మీరు ఎకనామిక్ సర్వే తప్పు అని చెబుతున్నారు. మేము ముందుకు, ముందుకు పోతున్నాము అంటే ఎలక్ట్రిసిటీ ప్రొడక్షన్ 3.6 శాతానికి తగ్గింది. ఈ లెక్కలు తప్పు అనుకుంటే మేము చూపిస్తాము. తప్పు కాదు. ఈ పరిస్థితులలో ఏ రకంగా రైతాంగాన్ని ఆదుకుంటారు? మీ తప్పుడు నిర్ణయాల వల్ల 150 టిఎమ్‌సిల నీరు సముద్రం లో కలవడం వల్ల ఈ రోజు తుంగభద్ర కెసి కెనాల్ రైతాంగం, డెల్టా రైతాంగం కాని ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతాంగం కాని నష్టపోయారు. మీరు చేసిన తప్పిదం వల్ల వారు నష్టపోయారు కాబట్టి వారికి నష్టపరిహారం ఇస్తారా, లేదా?

శ్రీమతి పి. సాయి కల్పన(గిద్దలూరు):-అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో 56 మండలాలకు గాను 55 మండలాలు కరవు మండలాలుగా ప్రకటించారు. ఆ ప్రకటించని ఒక్క మండలం గిద్దలూరు మండలం. దానిలో కొంచెం వర్షపాతం ఉన్నప్పుడు పెసర, నువ్వు వేసుకున్న మాట వాస్తవం. కాని పంట చేతికి అందలేదు. మొన్న ప్రకాశం జిల్లాలో తుఫాను ఉన్నప్పుడు కూడా వర్షపాతం చాలా తక్కువ పడింది. అంతే కాకుండా పశు గ్రాసానికి రైళ్లలో వెళ్లి తెచ్చుకోవడం జరిగింది. దిగువమెట్ట దగ్గర ఫాడర్ బ్యాంక్ అప్పుడు పిడతల రంగారెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడు పెట్టడం జరిగింది. అది ఇప్పుడు ఉపయోగించకుండా ఉంది. దానిని కనుక రివైజ్ చేయగలిగితే ఫ్యాడర్ బ్యాంక్‌కు గడ్డి తీసుకు వచ్చే దానికే కాకుండా వేరే మండలాలకు ఇచ్చే దానికి కూడా అవకాశం ఉంటుంది అనుకుంటున్నాను. కాబట్టి దయతో గిద్దలూరు మండలాన్ని కరవు మండలంగా ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై.జి. శివరామి రెడ్డి(ఉరవకొండ):- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఇన్‌పుట్ సిబ్సిడీ బ్యాంక్ లోన్స్ తీసుకున్నా క్రాప్ ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ కాలేదు. వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే అవకాశం ఉందా? ముఖ్యమంత్రి గారు చెప్పవలసిన అవసరం ఉంది. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్‌కు సబ్సిడీ ఇచ్చే ఆలోచన ఉందా? అలాగే లేబర్‌కు జులై వరకు పని పెట్టడానికి మండలానికి నెలకు రు.2.00 కోట్ల ప్రకారం రిలీజ్ చేసే అభిప్రాయం ఉందా? అలాగే అనంతపురం జిల్లాలో ఒకే ఒక్క నీటి ఆధారమైన హెచ్ఎల్‌సి కెనాల్ కు డిసెంబర్ 20 వరకు నీరు ఇచ్చి అక్కడ పంటలను కాపాడాలి. తాగు నీటి సమస్య తీర్చే అవకాశం ఉందా? పశు గ్రాసానికి చాలా

ఇబ్బంది ఉంది. మేతలేక ఇబ్బందులు పడుతూ జిల్లాలో చాలామంది పశువులను అమ్ముకుంటున్నారు. ప్రతి గ్రామానికి పశు గ్రాసం సప్లయ్ చేసే అవకాశం ఉందా? పాల ధర పెంచడానికి అవకాశం ఉందా? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాద రావు(గూడూరు):- అధ్యక్షా, గత అక్టోబర్‌లో తుఫాను వల్ల నెల్లూరు జిల్లాలో స్వర్ణముఖీ నదికి, పెన్నా నదికి చాలా గండ్లు పడ్డాయి. అవన్ని పూర్తి చేయడం జరుగుతుందా, లేదా అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. నెల్లూరు జిల్లాలో మెట్ట ప్రాంతమైన రాపూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజక వర్గాలలో ప్రధాన సేద్యపు నీటికి ఆధారమైన తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్ కొన్ని పూర్తి అయ్యాయి. ఇంకా కొన్ని పనులు పూర్తి చేయలేదు. అవి ఎప్పుడు చేపడతారో చెప్పాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

రా. 7.00

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(కోయిలకుంట్ల):- అధ్యక్షా, 1,06,460 కరెంట్ మోటార్ల కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేశామని చెప్పారు. ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన లైన్స్‌నే రెగ్యులరైజ్ చేశారు. దాని వలన లోడ్ ఎక్కువై అక్కడున్న మోటార్లు కాలిపోతున్నాయి. వీటి స్థానంలో అదనంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చి ఆ లోడ్‌ను తగ్గించి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఫుడ్ ఫర్ వర్క్‌కు సంబరధించి జిల్లా స్థాయిలో రివ్యూ జరుగుతూ వున్నది. మండల్ స్థాయిలో అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేసి ఫుడ్ ఫర్ వర్క్‌లో జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కరవు మండలాలుగా కొన్ని మండలాలను ప్రకటించారు. దీని విషయంలో పునరాలోచించి ఇంకా మిగతా మండలాలను కూడా కరవు మండలాలుగా ప్రకటించాలని కోరుతున్నాను. ఎ.పి. త్రీ క్రింద వచ్చిన రూ. 213 కోట్లలో మిగిలాయని అంటున్నారు. కమాండ్ ఏరియాస్ క్రింద వృధాగా పోతున్న నీటిని సప్లమెంటరీ స్కీమ్స్ ద్వారా చివరి భూములకు నీరు అందించడం కోసం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. వరద కాలువల గురించి ముఖ్యమంత్రిగారు ఎక్కడా మాట్లాడలేదు. వాటి నిర్మాణం గురించి తగినన్ని నిధులు కేటాయించాలని కోరుతున్నాను. శాశ్వత కరవు నివారణక్రింద నాలుగు జిల్లాలలో నీటి పారుదల రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద వేసిన రోడ్ల మీద కల్వర్ట్ నిర్మాణం జరగలేదు. కల్వర్ట్ నిర్మాణం కొరకు ప్రభుత్వం ఏదైనా ప్రత్యేకమైన గ్రాంట్ తీసుకుని చేయాలని, ఫుడ్ ఫర్ వర్క్ క్రింద వేసిన రోడ్ల మీద గ్రావెల్ వేయడానికి మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తారా, లేదా?

శ్రీ వి. వరదరామారావు(తెర్లాం):- అధ్యక్షా, విజయనగరం జిల్లా సాలూరు దగ్గర పెద్ద గడ్డ రిజర్వాయర్ శాంక్షన్ అయింది. ఆ రిజర్వాయర్ నుండి నీరు రామభద్రపురం మండలం నాయడు వలస వరకు వస్తుంది. మిగిలిన నీటిని ఏడుప్పల గడ్డలో పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రక్కన వున్న నా నియోజక వర్గంలో బాదంగి మండలం వున్నది. అక్కడ ప్రతి ఏడాది కరవుకు గురై పంటలు నష్టపోయి రైతులు చాలా దీనావస్థలో వున్నారు. ప్రక్కన 10 వేల ఎకరాలు వున్న మండలానికి ఇవ్వాలని నేను డి.డి.ఆర్.సి. మీటింగ్‌లోను, ఐ.డి.బి.ఐ. మీటింగ్‌లోను అడగడం జరిగింది కానీ ఇంతవరకు ఎలాంటి చర్య లేదు. దయచేసి ముఖ్యమంత్రిగారు దానిపైన ఇన్వెస్టిగేట్ చేయించి ఆ ఆయకట్టును కాపాడాలని కోరుతున్నాను. అదే విధంగా తెర్లాం మండలం దగ్గర మంగళగడ్డ రిజర్వాయర్ శాంక్షనై 10 సంవత్సరాలైంది. 5 సంవత్సరాల నుంచీ పనులు ఆగిపోయాయి. ఆ పనులు పూర్తి చేసి శాశ్వత కరవు నివారణ చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

SMT.R.SHOBA(Madanapalli): Hon'ble Madam Speaker, I heartily thank our able Chief Minister for giving generous sanctions in various sectors for rescuing the people of our State in the drought affected areas. In Madanapalle Constituency, there are four mandals out of which three mandals have been declared as drought affected and one mandal has not been declared so and it is Madanapalle Rural Mandal. Madanapalle Rural Mandal is a large mandal consisting of 16 Gram Panchayats having

a population of 65,000 voters. Hence I request the Government to declare Madanapalle Rural Mandal as drought affected.

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం):- అధ్యక్షా, 57 కరవు మండలాలుగా ప్రకటించాలని ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లా వచ్చినప్పుడు చెప్పాము. 57 కరవు మండలాలుగా ప్రకటిస్తామని అప్పుడే పబ్లిక్ మీటింగ్‌లో చెప్పారు. దయచేసి మరొకసారి పరిశీలన చేయమని కోరుతున్నాను. రెండవది మా దగ్గర శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు మఖ కార్తిలో నీరు వచ్చి పొలాలు చెడిపోయాయి. తదుపరి రోగాలు వచ్చాయి. దయచేసి ఆలోచించాలని కోరుతున్నా. మా ప్రాజెక్టునుంచి వృధాగా నీరు గోదావరికి పోతున్నందున సప్లమెంటరీ స్కీమ్స్ గురించి ఆలోచన చేయమని కోరుతున్నాను. వరద కాలువల గురించి ఏమీ మాట్లాడలేదు. వరద కాలువల గురించి ఏమైనా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సమాధానంలో శాశ్వత కరవు నివారణ చర్యలు ఏమి చేపట్టబోతున్నారో ప్రకటించ లేదు. కరవు ప్రాంతంలో వున్న రైతులందరు పంటలు పోయి నష్టాలకు గురై అప్పులు చేసుకునే పరిస్థితులలో వున్నారు. వారి పిల్లల చదువులకు సంబంధించి ఫీజులు మరియు కరెంట్ ఛార్జీలు రద్దు చేస్తారా? అలాగే వారు తీసుకున్న ఇతర అప్పులను రద్దు చేసే చర్యలు ఏమైనా చేపడతారా?

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడుగుల):- అధ్యక్షా, విశాఖ జిల్లా మాడుగుల నియోజక వర్గంలో ఎక్కువగా రిజర్వాయర్లు వున్న మాట వాస్తవం. రిజర్వాయర్లు వున్నాయనే ఆశతోటి రైతులు వరి నాట్లు, చిరుచొప్ప వేసుకున్నారు. డ్రై స్పెల్ ఎక్కువ వుండడం వలన పూర్తిగా నష్టపోయారు. దయచేసి మా నియోజక వర్గానికి ఎక్కువగా నీరు ఇచ్చి రైతు కూలీలను ఆదుకోవాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. నారాయణరెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాకు డిపెప్‌లో ఇచ్చిన నిధులు ఇంతవరకు ఖర్చు కాలేదు. ఆ నిధుల విషయంలో సరైన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. బొప్పాయి విషయంలో మార్కెట్ ఫెసిలిటీస్ క్రియేట్ చేయాలని కోరుతున్నాను. ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాంలో బియ్యం రేటును రూ. 5ల నుంచి ఈ రోజు రూ. 8లకు ఇంక్రీజ్ చేసినప్పుడు ఆ వర్క్స్ అన్నీ యాజిటీజ్‌గా ఆగిపోయాయి. రిలీజ్ చెయ్యని వర్క్స్ ఇప్పటికి అలాగే నిలబడిపోయాయి. కాబట్టి ఆల్‌రడీ శాంక్షన్ అయిన వర్క్స్ అన్నీ రూ. 5ల లెక్క ప్రకారం పూర్తి చెయ్యాలని కోరుతున్నాను. ఎంక్వయిరీ చేసిన వర్క్స్ విషయంలో విచారణ చేసి ఏ పార్టీ వాళ్లు అయినప్పటికి కూడా రికవరీ చేయవలసిన అవసరం వున్నది. బాధ్యులైన ఆఫీసర్ల విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిన వెంటనే తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల):- అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్‌కు కోట్లాది రూపాయలు కేటాయించినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. సిరిసిల్ల నియోజక వర్గంలో మూలవాగు ప్రాజెక్టు క్రింద వున్న ఇరిగేషన్ కాల్వల పూడిక పనులు మూడు సంవత్సరాలైనా కాలేదు. ఇంజనీర్లను అడిగితే డబ్బులు లేవని చెబుతున్నారు. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన ఏ చెరువుకు కూడా డబ్బులు కేటాయించలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు దీనిని దృష్టిలో పెట్టుకుని డబ్బులు మంజూరు చేయాలని కోరుతున్నాను. అలాగే కరెంట్ లేక పొలాలు ఎండి నష్టపోయిన వారికి కరెంట్ బిల్లులు మాఫీ చేయాలని కోరుతున్నాను. గౌరవ మంత్రి వర్యులు విజయరామారావు స్వయంగా కరవు యాత్రలకు వచ్చినప్పుడు అక్కడి పరిస్థితులు వారు చూడడం జరిగింది. అలాంటి పొలాలకు కరెంటు బిల్లులు మాఫీ చేయాలి. సర్వీస్ కనెక్షన్స్ సరెండర్ చేయాలనే నిబంధన పెడుతున్నారు. కనీసం పశువుల నీటి కొరకు మోటార్లు పెట్టుకోవడానికి 15 నిమిషాలో, అరగంటో కరెంట్ ఇవ్వకుండా సర్వీస్ కనెక్షన్స్‌ను సరెండర్ చేయమని అనడం భావ్యం కాదు. ఆ బావుల క్రింద ఒక మడి సేద్యం చేసినా దానికి కరెంట్ మాఫీ చేయకుండా సర్వీసు కనెక్షన్స్ సరెండర్ చేయమనడం భావ్యం కాదు. ఇంతకు ముందు మీరు సెంట్రల్ బ్యాంక్‌లో తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ చేయాలని చెప్పారని

వున్నది. అదే విధంగా కమర్షియల్ బ్యాంక్స్‌లో తీసుకున్న రుణాల మీద వడ్డీ మాఫీ చేయాలని కోరుతున్నాను. అలాగే ఇన్సూరెన్స్ విషయంలో గ్రీవెన్స్ గురించి మాట్లాడారు కానీ వాస్తవంగా ఏ రైతుకు కూడా ఇన్సూరెన్స్ అందలేదు. ఆ విషయంలో కూడా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వర్లు(భూర్గంపహాడ్ ):- అధ్యక్షా, భూర్గంపహాడ్ నియోజక వర్గంలో ఏడు మండలాలు వున్నాయి. ఆ ఏడు మండలాలు పూర్తిగా గిరిజన ప్రాంతాలు. మా నియోజక వర్గం స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు కూడా గోదావరీ పరీవాహక ప్రాంతం. ఏడు మండలాలను కరవు ప్రాంతంగా ప్రకటించారు. గోదావరి ఆనుకుని వున్నాయి కాబట్టి ఎక్కువ శాతం లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయగలిగితే ఆ ప్రాంతంలో అన్ని మండలాల ప్రజలకు న్యాయం చేకూర్చిన వాళ్లవుతారని ఈ సభా ముఖంగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

రా.7.10

శ్రీ జె .సి . దివాకరరెడ్డి – ఈ సంవత్సరం పంట 25 శాతం కూడా రాలేదు . అలాంటి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి తమరు ఏమైనా ఇచ్చే ప్రతిపాదన వుందా? ఇస్తే ఎప్పుడు ఇస్తారు? అనంతపూర్ జిల్లా గురించి మొన్న అడిగాము . అక్కడ ఒకే ఒక మండలాన్ని డిక్లేర్ చేయలేదు . దానిని డిక్లేర్ చెస్తారా అంటె సమాధానరలో చెప్పుతారన్నారు – కాని చెప్పలేదు . అనంతపూర్ జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ కు మన అధికారులు ఒక్కొక్క అప్లికేషన్‌కు రు . 100 వసూలు చేశారు . మొత్తం 2,400 అప్లికేషన్స్ వస్తే అందులో కేవలం 204 కి మాత్రమే శాంక్షన్ చేశారు . మిగతా వాటికి అనంతపూంలో కరువును దృష్టిలో వుంచుకుని అప్లికేషన్స్ అన్నిటికి కూడా – డ్రిప్ ఇరిగేషన్ ఇరిగేషన్ ఇచ్చే పరిస్థితి వుందా లేదా? స్పష్టంగా చెప్పాలి .

శ్రీ డి. నరేంద్రకుమార్– డెల్టా ప్రాంతంలో వర్షాభావ పరిస్థితి వల్ల రైతాంగం తీవ్రమైన ఇబ్బంధులను ఎదుర్కొంటున్నారు . గోదావరి జిల్లా, కృష్ణా, గుంటూరు జిల్లాలో పులి చింతల ప్రాజెక్టు ఏది అయితే వుందో దానిని నిర్మించడానికి రైతులు వారి యొక్క వంతును భరించడానికి సిద్ధంగా వున్నారు . కాబట్టి, వాస్తవంగా అన్ని పార్టీల వారు కలిసి వారి యొక్క భాగస్వామ్యాన్ని ఇస్తే, సముద్రంలో వృధాగా కలిసే నీటిని ఉపయోగించుకుని సేద్యం చేయడానికి వీలుంటుంది . అప్పుడు అనాడు బ్రిటిష్‌వారి కాలంలో అనుకున్న ఈ పులిచింతల ప్రాజెక్టును సాధించడానికి అవకాశం వుంది . కాబట్టి ఆ విషయంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి పులిచింతల ప్రాజెక్టును అమలులోకి తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

ఒక గౌరవసభ్యుడు – అధ్యక్షా, మా ప్రాంతంలో చెరుకు ఎక్కువగా సాగుచేస్తారు . కరెంటు సమస్య వుంది . అది ఎలా వుందంటె, 9 గంటలకు ఆరు గంటలు రాతిరి, పగలు మూడు గంటలు ఇస్తున్నారు . రాత్రి పూట కరెంటు చెరుకు రైతులు వాడుకోలేని పరిస్థితి వుంది . రాత్రిలో చెరుకు పంటను పెట్టడానికి సాధ్యం కాదు కాబట్టి, గవర్నమెంటు పగటి పూట 6 గంటలు, రాత్రిపూట మూడు గంటలు ఇవ్వాలని కోరుతున్నాను . 9 గంటలు కరెంటు సరిగా ఇవ్వడం లేదు . అది కూడా రాత్రి ఇస్తున్నారు . ఇది ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను .

శ్రీ పి . బ్రహ్మయ్య (రాజంపేట్)– మంచినీటి సమస్య కడప జిల్లాలో ఎక్కువగా వుంది . అన్నమయ్య ప్రాజెక్టు కింద నాలుగు మండలాలలో 120 గ్రామాలు సేద్యం అవుతున్నాయి . జిల్లా కలక్టరుగారు నాలుగు నెలల ముందు ఏమి రిపోర్టు ఇచ్చారు? అన్నమయ్య ప్రాజెక్టు నుంచి కనీసం 0.250 టిఎంసిలు నీటిని విడుదల చేయాలి . దాని కింద వుండె గ్రామాలలో త్రాగునీటి సమస్య తీరుతుంది . వరదల వల్ల అన్నమయ్య ప్రాజెక్టులో 25 వేల క్యూసెక్కుల నీరు రావడం వల్ల

ప్రవాహానికి కాలువలు కొట్టుకొని, తెగిపోయాయి . మీడియం ఇరిగేషన్ మంత్రిగారు మాకు సంబంధం లేదని, మైనర్ ఇరిగేషన్ వారు మాకు సబంధం లేదని చెప్పుతున్నారు . గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిని దృష్టిలో పెట్టుకోవాలి . జిల్లా కలక్టరుగారు మూడు రిపోర్టులు ఇ చ్చారు . దీనిని ఎవరు చేయాలని అడుగుతున్నారు . ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని తెగిపోయిన సప్లయి ఛానెల్సును పునరుద్ధరించాలని కోరుతున్నాను .

శ్రీ పి . వీరయ్య (ములుగు)– దేవాదుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి దాదాపుగా సంవత్సరం నర కావస్తున్నది . దానిని ఎప్పుడు ప్రారంభిస్తారు? ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు . నా ప్రాంతంలో ఉట్నూరు నుంచి దేవదుల వరకు 40 కిలో మీటర్లు వుంటుంది . ఆ రోడ్డును వేస్తామని చెప్పారు . ఆనాడు సభలోనే ప్రకటించడం జరిగింది . ఆ ప్రాంతంలో దాదాపు 18 గ్రామాలున్నాయి . అక్కడ రెసిడెన్షియల్ స్కూలును కూడా ఇస్తామన్నారు. వీటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

ఒక గౌరవసభ్యుడు –– ముందుగా గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పుతున్నాను . ఈ ఫుడ్ ఫర్ వర్కు కార్యక్రమం లేకుంటె, నా నియోజకవర్గంలో ఎక్కువగా దొంగతనాలు, అరాచకాలు జరిగే పరిస్థితి వుండేది . ఇవాళ కొన్ని మండలాలను డార్కు మండలాలుగా ప్రకటించారు . ఈ డార్కు మండలాలలో ఇరిగేషన్ చాలా అవసరం . లిఫ్టు ఇరిగేషన్ లాంటిది చేయగలిగితే సాగు నీరు అందించే ఏర్పాటు కలుగుతుందని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను . మా జిల్లాలో కాటన్ దొరగారి దయవల్ల ఇవాళ సురక్షితంగా ధాన్యాన్ని పండించుకుంటున్నారు . అదేమాదిరిగా, రెండవ కాటన్ దొరలాగా చంద్రబాబునాయుడుగారిని మేము భావిస్తున్నాము . కావున లిఫ్ట్ ఇరిగేషన్ చాలా అవసరం .

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్)– అధ్యక్షా, అదిలాబాదు జిల్లాలో ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు వర్షాభావం గురించి మాట్లాడారు . అడవులు వున్న జిల్లాగా ఈ సంవత్సరం 1100 కురిసినా కూడా కరువు వుంది . సరస్వతి కెనాల్, ఈ మండలాలలో కెనాల్‌ను దృష్టిలో పెట్టుకుని రెండు,మూడు మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయలేదు . 52 మండలాలలో 33 మండలాలను డిక్లేర్ చేశారు . 19 మండలాలలను డిక్లేర్ చేయలేదు . దీని గురించి తగినటువంటి సమాచారాన్ని తెప్పించుకుని మళ్లీ కరువు మండలాలుగా డిక్లేర్ చెయాలని సభాముఖంగా కోరుతున్నాను . ముఖ్యమంత్రిగారు అదిలాబాదును ఆదర్శ జిల్లాగా ప్రకటించడం జరిగింది . ఆదర్శ జిల్లాగా ప్రకటించిన తరువాత డ్రింకింగు వాటర్ గురించి నాబార్డు నుంచి రు . 30 కోట్లు తీసుకోవడానికి ప్రపోజల్ పంపించారు . కాని పంచాయతిరాజ్ శాఖ నుంచి పంపించలేదు . ఆదర్శ జిల్లాగా మా మీద వున్న ప్రేమను చూపాలి . డ్రింకింగు వాటర్ స్కీము తప్పకుండా మంజూరు చేయాలి . ఎలక్ట్రిసిటి విషయంలో రైతులకు ఇబ్బంధిగా వుంది . దానిని కనీసం పగలు 6 గంటలు, రాత్రి 3 గంటలు ఇస్తే బాగుంటుంది . రైతులు కరెంటుపై ఆధారపడి వున్నారు . పంటలు వేసుసకుంటె ఎండిపోతున్నాయి . ఎన్ని గంటలు ఇస్తారో మొదలు చెప్పితే కనీసం పంటలు వేయకుండా వుంటారు . సరస్వతి కెనాల్‌ను రిమడర్నయిజేషన్ కొరకు ఎస్టిమెషన్ తయారు చేశారు . ఇరిగేషన్ శాఖామాత్యులు శ్రీ కడియం శ్రీహరిగారు వరల్డు బ్యాంకు నుంచి నిధులు పొందడానికి, ఎప్రూవల్ చేయించడానికి ప్రయత్నం చేయాలి అని సభాముఖంగా కోరుతున్నాను .

శ్రీ సి.సి . వెంకటరాముడు (హిందూపురం)– హిందుపురం పట్టణంలో నీటి ఎద్దడి చాలా వుంది . హిందుపూర్ పట్టణానికి ప్రత్యేకంగా నీటి సౌకర్యం కల్పించడానికి ప్రత్యేకంగా ప్యాకేజీని ప్రకటించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .
రా.7.20

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, ఈ సంవత్సరం రాష్ట్రంలోని ప్రత్యేకమైన ప్రతికూల వాతావరణ పరిస్థితులను, జూన్ జూలై నెలల్లో నమోదైన డెఫిసెట్ రేయిన్‌ఫాల్‌ను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా జూన్ మాసంలోనే కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది. కాని కరీంనగర్ జిల్లాకు వచ్చేసరికి వాస్తవంగా జూన్ మాసంలో మైనస్ 31.7 శాతం ఉంటే జూలై వచ్చేసరికి అది మైనస్ 78.9గా నమోదయింది. మొత్తం కరీంనగర్ జిల్లా కరవు ప్రభావితానికి గురికాగా, జిల్లాలోని 55 మండలాలకు గాను కేవలం 22 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించారు. మిగిలిన 33 మండలాలను కూడ కరవు మండలాలుగా ప్రకటించాలని చెపుతూ జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలోనూ, డి.డి.ఆర్.సి. లోనూ తీర్మానం చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కాడ సెప్టెంబరు 6వ తారీఖున కరీంనగర్ జిల్లాకు వచ్చినపుడు వారి దృష్టికి తీసుకొని వచ్చినపుడు, వారే స్వయంగా కరీంనగర్ జిల్లా యావత్తు కరవు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అయితే ఇప్పుడు ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలోని గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాలనే కరవు గ్రామాలుగా గుర్తించడం జరుగుతుందని ఇప్పుడు చెపుతున్నారు. వాస్తవానికి ఎస్.ఆర్.ఎస్.పి.లోకి ఆగష్టులోనే నీళ్ల వచ్చాయి. దానితో వేసిన నాట్లు ముదిరిపోయి, పంట పొడై, దోమకాటు ఆవహించి మొత్తం పంట పొడైపోయింది. రెండవది రబీలో ఇప్పుడు నీరు వదిలే అవకాశం లేక ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో ఆయకట్టు ప్రాంతానికి, నాన్-ఆయకట్టు ప్రాంతానికి ఏ మాత్రం భిన్నమైన పరిస్థితి లేదు. కాబట్టి యావత్తు కరీంనగర్ జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించి, సహాయక చర్యలు చేపట్టవలసిందిగా మీరు ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాను. కరవు జిల్లాగా ప్రకటించడంతో సరిపోదు. మీకు తెలియంది కాదు. ఈవేళ పనికి ఆహార పథకం కింద దుర్వినియోగం అవుతున్న బియ్యం గురించి మనం ఇక్కడ ఈ రోజున చర్చిస్తున్నాం . ఇందులో అవకతవకలు జరగకుండా ఉండాలంటే మ్యాచింగ్ గ్రాంటుగా 50 శాతం క్యాష్ కాంపోనెంట్, 50 శాతం బియ్యం రూపంలో ఇచ్చినట్లయితే దుర్వినియోగం కాదు.

విద్యుత్ సరఫరా విషయానికి వస్తే, ఎ.పి. ట్రాన్స్‌కో ఈ రాష్ట్రరైతాంగంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పగలు ఆరు గంటలు, రాత్రి వేళల్లో మూడుగంటలు కరెంట్ ఇవ్వాలి. కాని దానికి భిన్నంగా పగలు నాలుగు గంటలు, రాత్రి వేళల్లో అయిదు గంటలు ఇస్తున్నారు. మరో ప్రక్క వరి పంట వేయవద్దంటున్నారు. ఆరుతడి పంటలు వేయాలంటే, రాత్రి వేళల్లో ఇచ్చే కరెంట్ ఏ మాత్రం ఉపయోగకరంగా ఉండదు. కాబట్టి పగలు ఆరు గంటలు విద్యుత్ ఇస్తే, ఉపయోగం ఉంటుంది. ఆ విధంగా విద్యుత్‌ను సరఫరా చేసి, విద్యుత్ బిల్లులను మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకొని, ఈ రాష్ట్రరైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోళ్ల అప్పల నాయుడు (ఉత్తరాపల్లి): అధ్యక్షా, చాల సంతోషం . గత మూడు దినాలుగా ఎంతో వాడిగా, వేడిగా ప్రసంగాలు చేసి, ఈ రోజున మన రాష్ట్ర కరవును గుర్తించి అన్ని పక్షాల వారు కూడ గౌ.ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినందుకు వారందరికీ నా ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను. ముఖ్యంగా ఇప్పుడు సభ్యులు అనేక సప్లిమెంటరీ ప్రశ్నలు వేస్తున్నారు. సప్లిమెంటరీ ప్రశ్నలు అడగడానికి సభ్యులందరూ ఆసక్తిగా ఉన్నారు. కరవు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడ ఉంది. కరవు మండలాలుగా డిక్లేర్ చేసే విషయంలో అనేక లోపాలున్నాయి. కాబట్టి ఈవేళ వేసిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి టైమ్ లేదు. ఇప్పటికే కాలాతీతం అయింది. కాబట్టి ఈవేళ అడుగుతున్న ప్రశ్నలన్నింటికి మరొక రోజు అరగంటో, గంటో కేటాయించి చెప్పితే బాగుంటుందని సూచిస్తూ, ఈ సభను ఇంతటితో వాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను.

(సభలో నవ్వులు )

శ్రీ ఎన్. రాజలింగం (చెర్యాల్): మేడమ్ స్పీకర్ గారూ, 1984 లో నేను సమితి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీగారు, అప్పటి ముఖ్యమంత్రిగారు రామారావుగారు అక్టోబరు 14వ తేదీన జనగాం వచ్చిన

సందర్భంగా ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి ప్రామిస్ చేయడం జరిగింది. అయితే అది స్లోగన్‌గానే ఉండటంతో, ఇప్పుడు అపర భగీరథుడుగా పిలవబడుతున్న వ్యక్తి, మా జిల్లా నుండి నీటిపారుదల శాఖ మంత్రిగా కడియం శ్రీహరిగారు గతంలో ఈ స్లోగన్‌ను ఆధారంగా చేసుకొనే రాజకీయంగా ఎదిగి, ఇప్పుడు నీటిపారుదల శాఖ మంత్రిగా ఎదిగాడు. ముఖ్యమంత్రిగారు 2000-01 సంవత్సరంలో ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను కంప్లీట్ చెస్తామని హామి ఇచ్చారు. దురదృష్టవశాత్తు అది మరుగున పడిపోయింది. ఈ ప్రాజెక్టు శంఖుస్థాపన చేసే సమయంలో 960 కోట్ల రూ.ల అంచనా వేయగా, ఇప్పుడు అది 2 వేల కోట్ల పై చిలుకు అయింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎటువంటి పనులు చేపట్టడం లేదు. పోరాటం పోరాటంగానే మిగిలిపోతున్నది, ఈ ప్రాజెక్టుకు ఎప్పుడు మోక్షం కల్గుతుంది?

1999 సంవత్సరలో సిపిడబ్ల్యూఎస్ కొరకు 44 కోట్ల రూ.ల అంచనాలతో మంచి నీటి కార్యక్రమం ఒక దానిని మంజూరు చేస్తూ, 8 కోట్ల రూపాయాలు మంజూరు చేసినప్పటికీ, నాలుగు కోట్ల రూ.లను మాత్రమే విడుదల చేశారు. దానిని ప్రక్కన పెట్టడం జరిగింది. దానికి తిరిగి ఎస్టిమేట్ వేస్తే , 70 కోట్ల రూ.లు అయింది. ముఖ్యముంత్రిగారిని, అప్పటి పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారికి పదే పదే జ్ఞప్తి చేస్తే, మొన్న నాబార్డు క్రింద రెండు కోట్ల రూ.లకు ప్రపోజల్ పెట్టారు. అయితే దురదృష్టవశాత్తు ఆ రెండు కోట్ల రూపాయాలను దేని కింద ఖర్చు పెట్టాలో తెలియని పరిస్థితి ఉంది. దాని గురించి ముఖ్యమంత్రిగారు వివరణ ఇవ్వాలి.

శ్రీమతి కె. విజయమ్మ(బద్వేల్) : మా నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతం . ఎటువంటి నీటివనరులు లేవు. గత సంవత్సరం వచ్చిన వరదల వల్ల అప్పుడు చాల చెరువులు తెగిపోయాయి. మైనర్ ఇరిగేషన్ క్రింద చెక్‌డ్యామ్‌లు అయితేనేమి, చెరువులు అయితే నేమి తెగిపోయాయి. తాత్కాలిక చర్యల క్రింద ఏమి చేయలేదు. కాబట్టి ఆ పనులను శాశ్వత పనులుగా చేయడానికి చర్యలు తీసుకొంటారా? అట్లాగే మేజర్ ఇరిగేషన్ క్రింద చాల చెరువులు తెగిపోయాయి. తాత్కాలిక చర్యల క్రింద కొంత అమౌంట్ ఇచ్చారు కాని, ఇంకా 15 లక్షల 30 వేల రూ.ల బ్యాలన్స్ ఉంది. దానిని కూడ విడుదల చేయవలసిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరెడ్డి : మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది నల్గొండ జిల్లాలోని ఎ.ఎం .ఆర్. ప్రాజెక్టు ఉంది నాలుగు మాసాల క్రింద రెండు మోటార్లు పెట్టడం జరిగింది. దానితో 40,50 చెరువులను నింపడం జరిగింది. దాని వల్ల 15 వేల ఎకరాల వరకు పంటలు వేసుకున్నారు. అయితే ఇంకా 10 రోజులుపాటు మోటార్లను నడిపిస్తే ఇంకొక 10 నుండి 15 వేల ఎకరాలను కాపాడుకోగల్గుతాం . అదే విధంగా ముఖ్యమంత్రిగారు మంచి నీటి సరఫరా కొరకు 46 కోట్ల రూపాయలను రిలీజ్ చేశారని చెప్పడం జరిగింది. కాని మా జిల్లా గురించి చెపుతున్నాను. మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి విద్యాధరరావుగారికి కూడ తెలుసు. లాస్ట్ ఇయర్ దీని కింద ఇచ్చిన అమౌంట్‌ను పే చేయలేదు. ట్రైబల్ తండాలకు చెందిన రెండు గ్రామాలకు త్రాగు నీటి కల్పించేందుకు గాను బోర్‌వెల్స్ కొరకు ఈ సంవత్సరం అయినా ఆ రెండు కోట్ల రూపాయాలను ఇవ్వమంటే ఇంతవరకు ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారేమో కరవు నిధుల క్రింద ఇచ్చామని చెపుతున్నారు. లాస్ట్ ఇయర్ పేమెంట్సే ఇచ్చారు కాని ఈ సంవత్సరం డ్రికింగ్ వాటర్ కొరకు ఇచ్చిన నిధుల్లో నుండి ఒక్క రూపాయి కూడ రాలేదు.

డా.ఎస్. అరుణ (గుంటూరు-2): అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు. ఉదయం నుండి కరవు మీద మాట్లాడాలని వేయిట్ చేస్తున్నాను. ఈ రోజున వర్షాభావ పరిస్థితి ఉంది. దీనికి ముఖ్య కారణం సకాలంలో వర్షాలు కురవకపోవడం ఒకటైతే, ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహించే కృష్ణా, గోదావరి నదుల ఎగువ భాగంలో కొత్తగా ఆనకట్టలు కట్టడం వల్ల, దిగువున మన ప్రాజెక్టుల్లోకి నీరు చేరకపోవడం మరో కారణం . కృష్ణా నదికి ఎగువ భాగంలో ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడం, అదే విధంగా గోదావరి నుండి 800 టి.ఎం .సి.ల నీటిని వాడుకోవలసి ఉండగా, ఎగువ భాగంలో కడుతున్న అనేక కట్టాడాల వల్ల రావలసిన పరిమాణంలో

మనకు నీళ్లు రావడం లేదు. అందుకే గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టుడం జరిగింది. అందుకు సి. ఎం .గారికి ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను. నీరు మీరు కార్యక్రమం క్రింద జలయజ్ఞం చేపట్టడం వల్ల అనేక మంచి నీటి చెరువులను త్రవ్వుకోవడం ద్వారా కూడ రాబోయే కాలంలో ఏర్పడే నీటి ఎద్దడిని తట్టుకోవడానికి అవకాశం ఉంటుంది.

రా . 7 . 30

ఇరిగేషన్ ట్యాంకులకు పెద్దఎత్తున నిధులు ఇచ్చి నీరు మీరు కార్యక్రమాన్ని ఒక యజ్ఞంగా తీసుకుని వెళ్లవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తూ, బిక్షాటన చేసి పేద రెతాంగానికి ఇచ్చామని గొప్పగా చెబితే, దానిపై సోనియాగాంధీ ఒక్కమాట కూడా చెప్పలేదు . ఇక్కడ అదనపు నిధులు అడగాలి అని చెబుతున్నారు . అదనంగా అడిగితే ఓవర్ యాక్షన్ అంటారేమో గమనించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ డి శ్రీధర్‌బాబు (మంథెని): ఎస్ ఆర్ ఎస్ పి కి మాత్రం మంతెన నియోజకవర్గంలో డి, 83, 86 క్రింద ఆ ప్రాంతాలకు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు లైనింగ్ వర్క్ జరిగితే చాలావరకు ఆయకట్టు ప్రాంతాలకు నీరు దొరికే అవకాశం ఉందని అన్నారు . మేము కూడా అదేవిధంగా అనుకున్నాము . ఈ రోజు ఉదయం నా నియోజకవర్గాలలోని రెండు మూడు ప్రాంతాలకు సరిగా నీరు రావడంలేదని తెలిసింది . అక్కడ ఉన్న ప్రజల అభిప్రాయం మేరకు గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను . న్యాయపరంగా మాకు రావలసిన నీరు ఎల్ఎండి రిజర్వాయరు ద్వారా వేరే ప్రాంతాలకు డైవర్ట్ చేయడం జరుగుతున్నది . ఇది వాస్తవమా కాదా అని మంత్రిగారిని అడుగుతున్నాను . టైల్ ఎండ్ ప్రాంతాలు కమాజ్‌పూర్, మంధని, ముత్తారం ప్రాంతానికి హుస్సేన్ మియా సప్లిమెంటరీ స్కీము గవర్నమెంట్ పరంగా శాంక్షన్ అయ్యే దానికి అవకాశం ఉంది . దానికి ఎస్టిమేట్స్ తయారుచేసి నిర్మాణం చేస్తే టెయిల్ ఎండ్ ప్రాంతలకు నీరు వస్తుంది కాబట్టి దీనిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ డి వి బాలవర్ధన రావు (గన్నవరం): అధ్యక్షా, గన్నవరం నియోజకవర్గంలో మెట్ట భూములన్నీ అనావృష్టికి గురయ్యాయి . అక్కడ వున్న రైతులు వర్షాధారంగా, పంటలు వేసుకుని వేల రూపాయలు పెట్టుబడి పెట్టుకున్నది ఈ నాడు పంట చేతికి రాని పరిస్థితి ఉన్నది . రైతాంగం, పశువులు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది . అక్కడ తారకరామ ఎత్తిపోతల పథకం, బ్రహ్మలింగం చెరువును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

డా జి కుతూహలమ్మ (వేపంజేరి): చిత్తూరు జిల్లాలో వున్న 65 మండలాల్లో 57 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు . జిల్లా మొత్తం కరువు ప్రాంతంగా ప్రకటించమని మేమంతా కోరాము . జిల్లా ఇన్‌చార్జి మంత్రిగారు కూడా మాట ఇచ్చివున్నారు . ఇప్పుడు 8 మండలాలు నిలిచిపోయాయి . అందులో నా నియోజకవర్గంలోని ఒక మండలం ఉంది . మొత్తం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతున్నాను . చిత్తూరు జిల్లాలో ప్రధాన పంట చెరకు . అక్కడి చెరుకు ఫ్యాక్టరీ మూసివేసి ప్రైవేటు వ్యక్తులకు వేలం వేసిఇవ్వడం జరిగింది . ఇటువంటి పరిస్థితిలో అక్కడి ప్రజలు నల్లబెల్లం తయారు చేస్తారు . దానిని మార్కెట్‌కు తీసుకుపోతుంటే ఎక్సయిజ్ శాఖ లారీ నిలిపివేస్తుననందున నల్లబెల్లం అమ్ముడుపోని పరిస్థితి ఉంది . రైతుల దీనిపై ధర్నాలు చేసి జిల్లా కలక్టరుకు మెమొరాండం ఇచ్చారు . ఈ మధ్య మార్క్‌ఫెడ్ ద్వారా నల్లబెల్లం కొనుగోలు చేస్తామని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిసింది . మనకు క్వింటాలుకు రు 780 ధర పలుకుతుంటే, పక్క రాష్ట్రాలలో రు 11 వందల వరకు పలుతున్నది . దీని ధర హెచ్చించి గానీ, లేకపోతే ఫ్రీగా బెల్లం అమ్ముకునే విధంగా నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వాలి . చిత్తూరు జిల్లా పాల ఫ్యాక్టరీ మూసివేసే పరిస్థితిలో పాల ధర పడిపోయింది . నీళ్ల ధర ఎక్కువగా ఉంది . పాలవ్యాపారం కంటే నీళ్ల వ్యాపారం మంచిదని వ్యాపారులు ప్రజలను దోచుకుంటున్నారు . అందువలన పాలధరను హెచ్చించే ఏర్పాటు చేయాలి . రుణాలను రీ షెడ్యూల్ చేశారని చెబుతున్నారు . అక్కడ ఇండ్లమీద దాడిచేసి మొగవారు లేకుండా, ఆడవారిని పట్టుకుని వెళ్లి

పోలీసుస్టేషన్లలో పెడుతున్నారు . వాటిని వెంటనే స్వల్ప కాలిక రుణాలుగా మార్చి , తిరిగి రుణాలు ఇచ్చేందుకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ ఇ. దయాకర రావు (వరదన్నపేట్)ః మేడమ్ స్పీకర్, ఎన్నడూ లేని కరువు ఈ సారి రావడం జరిగింది . 30 సంవతసరాల క్రితం ఇటువంటి కరువు వచ్చిందని పెద్దలు చెబుతున్నారు . ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, మంచినీటి కోసం బోర్లు బావులు వేయవద్దని జిల్లా కలక్టరుగారు ఆదేశించారు . బావులు త్రవ్వుకునేదానికి అనుమతి ఇవ్వాలనీ, ప్రొక్ లైనర్లను పూర్తిగా బ్యాన్ చేసి మాన్యుయల్ వర్క్స్ చేయించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచాలని కోరుతున్నాను . మా వరంగల్ జిల్లాలో కరువు వలన చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది . మేము పైర్లు వేసుకున్న తరువాత పంటలు పూర్తిగా ఎండిపోయిన సందర్భంలో ము ఖ్యమంత్రిగారు దీనిపై సహాయం ప్రకటించాలని కోరుతున్నాను . వృద్ధాప్య పింఛనులు చాలా ఎక్కువ మంజూరు చేశారు . అందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను . ఎస్ ఆర్ ఎస్ పి మా జిల్లాకు రావలసిన వాటా పూర్తిగా వదిలిపెట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను . మాకు రెండవ పంటకు ఎస్ ఆర్ ఎస్ పి ఇచ్చే ఆనవాయితీ ఉంది . ఇప్పుడు రెండవ పంట ఇచ్చే పరిస్థితి లేదని అంటున్నారు . మధ్యలో ఎస్ ఆర్ ఎస్పి వాటర్ మరొకసారి వదిలితే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అన్ని సమస్యలు చెప్పలేము గానీ అప్పలనాయుడుగారు చెప్పినట్లు రాసుకుని తప్పకుండా చర్యలు తీసుకుంటాను . ఎంతవరకు చేయగలుగుతానో అంతవరకు చేస్తానని తెలియజేస్తూ, 2, 3 క్లారిఫికేషన్లు మీ ముందు పెట్టాలని అనుకున్నాము . కొన్ని లాంగ్ టెరం ఇష్యూలు చెప్పారు . షార్ట్ టెరం ఇష్యూలు చెప్పారు . వేరియస్ అకేషన్స్‌లో మాట్లాడినప్పుడు ఇవన్నీ వస్తాయి . నేను నోట్ చేసుకున్నాను . వెల్ ఇరిగేషన్ ఓవరాల్‌గా తగ్గిందని చెప్పారు . అది వాస్తవం కాదు . ఓవరాల్‌గా తగ్గలేదు . డ్రౌట్ వచ్చినపుడు మైనర్, మేజర్ ఇరిగేషన్లకు సంబంధించి హెచ్చుతగ్గులు , ఫ్లక్చుయేషన్స్ ఉంటాయి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అయితే ఈ బుక్ తప్పా ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అర్థం చేసుకోకపోతే ఏమి చెప్పేది ? కరువు వచ్చినపుడు తగ్గుతుంది . పెరుగుతుంది అని చెప్పాను . ఈ రోజు పవర్ గురించి మళ్లీ చెప్పారు . రాష్ట్ర, రాష్ట్రానికి పరిస్థితులు మారుతాయి . పంజాబ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ వారు ఉచితంగా పవర్ ఇస్తామని, అధికారంలోని వస్తూనే ఆర్థికపరిస్థితి తెలిసింది కాబట్టి ఇవ్వలేమని మాట మార్చారు . Sonia Gandhi tells her party Chief Ministers to stop free power supply అని మీరే రిజల్యూషన్ తీసుకున్నారు . మీ ముఖ్యమంత్రులే మాట్లాడుతున్నారు .

సా. 7.40

దీని మీద మీరు క్లారిఫికేషన్ కాదు, ఎంత సమయం తీసుకుని ఆర్గ్యూ చేసినా మీవి ఒట్టొట్టి వాగ్దానాలే అవుతాయి తప్ప మీకు పై నుంచి క్లియరెన్స్ లేదు, చేయగలిగింది ఏమీ లేదు. కాని మీరు అనవసరంగా దానిని పట్టుకుని ప్రతి రోజూ మాట్లాడుతుంటారు. ఇకనైనా దానిని గురించి మీరు మానుకుంటే బాగుంటుంది, మీ హై కమాండ్‌కూ సుఖంగా వుంటుంది.

అధ్యక్షా, ఇప్పుడు ఒక మాటన్నారు, రాజస్థాన్‌లో కరువు లేదని, కర్ణాటకలో ఫార్మర్స్ లేరని, అక్కడ అప్‌ల్యాండ్స్ లేవని. రాజస్థాన్‌లో వారు విపరీతమైన కరువుతో చాలా బాధ పడుతుంటే, అక్కడ రైతాంగం లేరని అంటే నాకు అర్థమే కావడం లేదు. ఏ లాజిక్ అప్లై చేస్తున్నారో, అది వారికే ఒదిలిపెడుతున్నానని తెలియజేసుకుంటున్నాను. ఇప్పుడు కూడా ప్రతిపక్షనాయకుడు చాలా

స్ట్రాంగ్‌గా చెప్పారు ఇంకా ఎక్కువగా కావాలని, మళ్లీ సమర్ధించుకున్నారు. 3 రోజులైంది, ఢిల్లీ నుంచి ఒక చిన్న క్లారిఫికేషన్ – ఆంధ్ర రాష్ట్రమంటే మాకు అభిమానం వుంది అని చెప్పమనండి.

మీ ఆల్ ఇండియా పార్టీలో క్లారిఫై చేయమని మీరు మళ్లీ ఒకసారి ఢిల్లీ వెళ్లి అడగండి. మళ్లీ ఒకసారి కన్‌విన్స్ చేయండి, పార్లమెంట్‌లో చెప్పమనండి, అక్కడైనా న్యాయం చేయమనండి. ఇక్కడ మా వారు చెబుతున్నారు, వీరికి ఇంటర్‌వ్యూస్ కూడా దొరకవని. ఈవాళ ఇక్కడ గట్టిగా మాట్లాడాము కాబట్టి ఇంటర్‌వ్యూ వచ్చే విధంగా ప్రయత్నం చేయండి. ఆ విధంగా ఇంటర్‌వ్యూస్ దొరికి, తప్పకుండా న్యాయం జరిగే పరిస్థితి వస్తే, చాలా ఆనందమని తెలియజేసుకుంటున్నాను.

ఇంకొక విషయం చెప్పారు, వ్యక్తిగతంగా మాట్లాడారు, నేను ఆ విధంగా మాట్లాడడం లేదు. బిల్ గేట్స్ రిఫరెన్స్ కూడా ఇచ్చారు. ఆయన కోటీశ్వరుడు కాబట్టి వెళుతున్నానని అన్నారు. నాకు ఆయన 6, 7 సంవత్సరాల నుంచి పరిచయం. ఎక్కడకు పోయినా .....

(కాంగ్రెస్ బెంచెస్ వైపు నుంచి నవ్వులు)

దానికి కూడా వెక్కిరింపులు. నేను చెప్పాను కదా, మీరు ఏ మంచి కార్యక్రమం జరిగినా, దానిని అవహేళన చేసే కార్యక్రమం తప్ప కాంగ్రెస్ పార్టీకి ఇంకొకటి చేతనయ్యే పరిస్థితి లేదు. నేను ఆయనను వ్యక్తిగతంగా రిసీవ్ చేసుకుంటున్నాను, అది పెద్ద ఇష్యూ కాదు. ఈ రోజు ఈ రాష్ట్రంలో ...

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

అవునండీ, ఇ–గవర్నెన్స్ మీటింగ్ పెట్టాము, ప్రమోట్ చేస్తున్నాము, మిమ్మల్ని కూడా రమ్మంటున్నాము, మిమ్మల్ని కూడా నేర్చుకోమంటున్నాము. మీరు నేర్చుకోకపోతే ఎవ్వరూ ఏమీ చేయలేరు. ఈ ప్రపంచానికి అతను టెక్నాలజీ ఇచ్చాడు. ఇప్పుడమే కాదు, అతను సంపాదించిన డబ్బునంతా పోవర్టీ ఎరాడికేషన్ కోసం, హెల్త్ కోసం, ఎయిడ్స్ కంట్రోల్ కోసం ఖర్చు పెట్టే పరిస్థితి వస్తుంటే, మీరు ఏమేమో అనుకుంటున్నారు, ఏమో మాట్లాడుతున్నారు, నాకేమీ అర్థం కావడం లేదు. మంచిని మంచిగా చూసే ఉద్దేశ్యం మీ పార్టీకి లేకపోతే, మీ విజ్ఞతతో .......

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మీరు హౌజ్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. మీరు అక్కడకి సి.ఎం.గా వెళ్లారా అనేది చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఐ యాం నాట్ మిస్‌లీడింగ్. ఎస్, ఇ– గవర్నెన్స్ మీద మీటింగ్‌కు పిలిచాము, మీకు ఇష్టం వుంటే రమ్మంటున్నాము, అందులో తప్పులేదు. ఈ ప్రపంచంలో ఎవరు మంచి మాటలు మాట్లాడినా, ఈ రాష్ట్రానికి వచ్చి మాట్లాడినా తప్పు లేదు. ఆయన ఫౌండేషన్ కోసం, యూనివర్సల్ ఇమ్యునైజేషన్ కోసం డబ్బులు ఇచ్చారు. We are working on that project. భారత దేశంలోనే పెద్దఎత్తున తీసుకున్నారు, అది సక్సెస్ అయితే ఆల్ ఇండియా లెవెల్‌లో ఇవ్వాలని, అవసరమైతే డెవలపింగ్ కంట్రీస్ అన్నిటిలోనూ ఇవ్వాలని అనుకుంటున్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని కూడా రఘువీరారెడ్డి గారు అర్థం చేసుకోవాలి. ఒక మంచి కార్యక్రమాన్ని కూడా కాంట్రోవర్సీ చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇటీవలి కాలంలో ఢిల్లీలో ఒక మీటింగ్ పెడితే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు వచ్చారు. అంతకు ముందు రాకపోయినా, ఇటీవల మీ వారందరూ వచ్చారు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మీరు సి.ఎం.గా అక్కడకు వెళ్లానని చెప్పండి సార్.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : కర్ణాటక సి.ఎం. గారు వెయిట్ చేస్తున్నారు అక్కడ. ఒక మంచి కార్యక్రమాన్ని లేనిపోని కాంట్రావర్సీ చేయవద్దండి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మీరు సి.ఎం.గా అక్కడకు వెళ్లానని చెప్పండి

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఐ యాం వెరీ క్లియర్ వ్యక్తిగతంగా ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి రిసీవ్ చేసుకుంటాము. అఫీషియల్‌గా మీటింగ్స్ పెట్టాము. E-governance is the government programme and it is running very successfully. మిమ్మల్ని కూడా రమ్మని ఇన్విటేషన్ పంపించాము. ఈ హౌజ్‌లో అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. రేపు సాయంత్రం మాదాపూర్‌లోని శిల్ప కళావేదికలో మీటింగ్ పెట్టాము. మా మిత్రులు కమ్యూనిస్ట్‌లు కూడా రావాలి. మీ వెస్ట్ బెంగాల్‌లో కూడా కన్‌సల్టెంట్స్‌ను పెట్టుకుని ఐ.టి.లో ముందుకు పోతున్నారు.

ఇక్కడ కూడా వద్దని అనలేదు. అదే మాదిరిగా ఒవైసీ గారు మాట్లాడుతూ, ఒక విషయం చెప్పారు. గత 5 సంవత్సరాలలో మీరు చూస్తే, 5.63 % యావరేజ్ గ్రోత్ రేట్‌తో టాప్ 5లో వున్నాము. ఆల్ ఇండియా యావరేజ్ 5.6 శాతం వుంది. మీరేదో 10వ ఫైవ్ ఇయర్ ప్లాన్‌లో ఏదో అయిపోతుందని ఊహించుకోవడం మంచిది కాదు. కరువులు ఎన్ని వచ్చినా, దానిని ఏ విధంగా అధిగమించాలో ఆ విధంగా అధిగమిస్తాము తప్ప మరొకటి కాదని కూడా తెలియజేసుకుంటున్నాను. ఒవైసీగారైతే పాపం, ఇమ్మీడియట్‌గా మీరు సపోర్ట్ విత్‌డ్రా చేస్తారా అని మాట్లాడుతున్నారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఆంధ్ర రాష్ట్రానికి వ్యతిరేకం చేస్తుంటే ఒక్క మాట కూడా మాట్లాడకుండా, ఇవ్వకపోతే ఇవ్వలేదనే పరిస్థితి వస్తే నాకేమీ అర్థం కాలేదు.

SRI ASADUDDIN OWAISI: Both of us will go and meet Smt. Sonia Gandhi.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నేను రావడం కాదు, ఆ పరిస్థితి వస్తే, ముందు మీరు వెళ్లి కన్‌విన్స్ చేయండి.

SRI ASADUDDIN OWAISI: We want 50 TMC of water from Karnataka.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : I will be very happy. If you are willing to come along with us, I don't have any objection. కర్ణాటక నుంచి నీళ్లు ఇస్తామంటే, ఆల్‌మట్టీని ఆపుతామంటే, అనంతపూర్‌కు పారలెల్ కెనాల్ ఇస్తామంటే అందరమూ కలసి వెళదాము. కాంగ్రెస్ పార్టీ వారు సిద్ధంగా వుంటే నేను లీడ్ చేయడానికి సిద్ధంగా వున్నానని తెలియజేసుకుంటున్నాను. నేను ప్రజల కోసం ఎప్పుడూ వెనుకకు పోయే పరిస్థితి లేదు. వారు కాంగ్రెస్ పార్టీ నుంచి ముందుకు రావాలి, వారు వస్తామంటే, ఈ అసెంబ్లీ సెషన్ అవుతూనే ఢిల్లీకి పోదాము.

అలాగే నోముల నర్సింహయ్య గారు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టారా అని అన్నారు. అవన్నీ ఈ సారి చాలా పకడ్బందీగా పెట్టాము. ఏ గ్రామంలోనైనా ఎం.ఎల్.ఎ. కాని, ఎం.పి.పి. కాని, స్థానిక నాయకులు కాని చెబితే వారికి వర్క్స్ ఇవ్వడం లేదు. ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమమంతా సర్పంచ్ గారి ఆధ్వర్యంలో పెట్టాము. ఒక వర్క్స్ కమిటీని కాన్స్టిట్యూట్ చేసాము. పంచాయతీ సెక్రటరీని మస్టర్ రోల్స్ మెయిన్‌టెయిన్ చేయమని అన్నాము. ఆ గ్రామంలో వున్న వారికే పనులను ఇవ్వమని అన్నాము. వేరే గ్రామాల నుంచి ఎవరూ రాకూడదు, ఎక్కడా మెషిన్లతో పనులను చేయకూడదు. ఎవరైనా మెషిన్‌ను వాడినా, పనులు దుర్వినియోగం అయినా, ఆ పని సర్పంచ్ గారే చేసుకున్నా, ఇమ్మీడియట్‌గా సర్పంచ్ పదవి పోతుంది, పంచాయతీ సెక్రటరీ ఉద్యోగం పోతుంది. చాలా వరకు ఫర్మ్‌గా చేస్తున్నాము. అటువంటి వారిని ప్రాసిక్యూట్ చేయడానికి సిద్ధంగా వున్నాము.

రికమండేషన్లు వున్నా, ఎటువంటి ఫిర్యాదులు వున్నా, ఎక్కడ ఎటువంటి అవకతవకలు జరిగినా, తప్పకుండా మీరు మా దృష్టికి తీసుకురండి, ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. కాబట్టి ఎక్కడా ఎటువంటి అవకతవకలూ జరగడానికి అవకాశం లేదు.

ఎప్పటికప్పుడు ఎన్ని వర్క్స్ వుంటే అన్ని వర్క్స్‌నూ చేసుకుంటూ, మెటీరియల్ కంపోనెంట్‌కు డబ్బులు పే చేస్తాము, లేబర్ కాంపోనంట్‌కు బియ్యం ఇస్తాము. ఎవరికి అవసరమైతే వారు పనికి వస్తారు, ఎవరికీ బలవంతం లేదు. రాష్ట్రమంతటా పని కల్పించాలని అనుకుంటున్నాము. ఒక పద్ధతి ప్రకారం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. ఇక్కడకు వచ్చేసరికి కొంత మంది చెప్పారు, కొన్ని మండలాలను కరువు మండలాలుగా అనౌన్స్ చేయలేదని. నేను ఒకటే చెబుతున్నాను. ఏ ఏ మండలాలు వున్నాయో, వాటన్నిటికీ ప్రపోజల్స్ తెప్పిస్తున్నాము, ఆ మండలాలను కూడా ఎగ్జామిన్ చేసి, తప్పకుండా డ్రౌట్‌గా డిక్లేర్ చేస్తాము. ఎక్కడ ఏ మండలానికీ అన్యాయం జరగదు.

డ్రౌట్ వున్న అన్ని మండలాలనూ తప్పకుండా కన్సిడర్ చేస్తాము. డ్రౌట్ వున్న చోట్ల ఇంకా 10 మండలాలు ఎక్కువైనా పరవాలేదు, వాటికి తప్పకుండా న్యాయం చేస్తాము. అదే మాదిరిగా కొంత మంది అడుగుతున్నారు, డ్రింకింగ్ వాటర్‌కు డబ్బులు ఏ విధంగా ఖర్చు పెడతారని. ఎక్కడ అవసరముందో అక్కడ, అవసరాన్నిబట్టి సిస్టమేటిక్‌గా ఖర్చు పెట్టడం జరుగుతుంది. మొత్తం ఖర్చు పెడితే మనం జూలై వరకూ పోవాలి కనుక ఇబ్బందులు వస్తాయి. ఎక్కడ నీళ్లు లేకపోయినా, ఇమ్మీడియట్‌గా ప్రొవైడ్ చేయమని చాలా స్పష్టమైన ఆదేశాలను ఇచ్చాము.

అదే మాదిరిగా ఇన్‌పుట్ సబ్సిడీని గురించి నేను ముందరే చెప్పాను. ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రికమండ్ చేసాము, వారు కూడా కన్సిడర్ చేస్తున్నారు. ఈ రోజు 3 విషయాలను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను అడిగాము. ఒకటి, ఇంటరెస్ట్ వేవర్, రీషెడ్యూల్‌మెంట్ ఆఫ్ లోన్స్, అండ్ ఫ్రెష్ లోన్స్. రాష్ట్రంలో ఇన్‌పుట్ సబ్సిడీని కూడా కన్సిడర్ చేయమని కూడా చెప్పాము. రు.1800 కోట్ల ఆర్థిక సహాయం చేయమని కూడా అడిగాము.

(డా. ఎం.వి.మైసూరా రెడ్డి చే అంతరాయం)

అదే మాదిరిగా గైడ్‌లైన్స్ అన్నీ ఎవ్విరి ఇయర్ పెట్టుకుంటున్నాము. మీరు నన్ను చెప్పనివ్వండి, మధ్యలో క్రాస్ ఎగ్జామినేషన్ వద్దు, నేను చాలా స్పష్టంగా చెప్పాను.

(అంతరాయం)

ఇప్పుడు మనకు చాలా కమిట్‌మెంట్స్ వచ్చాయి. ఈ రోజు రాష్ట్రమంతటా కరువు వచ్చింది, అందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి, అదే మాదిరిగా మనకు ఇన్సూరెన్స్ వుంది, డ్రింకింగ్ వాటర్ కాని, ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కాని క్రియేట్ చేయాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు 3 సమస్యలు చెప్పాము.

**రా.7.50**

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి మూడు సమస్యలు చెప్పాము. (1) ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. రెండు....

. (అంతరాయం )

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :- ఇన్‌పుట్ సబ్సిడీ గురించి కేంద్ర ప్రభుత్వం క్లియర్‌కట్ గైడ్‌లైన్స్ ఇచ్చింది.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- వినయ్యా. రెండవది.... వారు ఇచ్చిన డబ్బు అయిపోయింది. We are requesting Government of India. మైసూరారెడ్డి గారు వినండి.

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, నేను చెపుతుంటే ఆయన బెదిరిస్తారా? ఇది ఆయన సొత్తు అనుకొంటున్నారా? This is not your property.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- నేను బెదిరించలేదు. వినమంటున్నాను. ఇది నా ప్రాపర్టీకాదు, మీ ప్రాపర్టీ కూడా కాదు. మనం డెమాక్రసీలో ఉన్నాము. నేను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వమని రెక్వెస్ట్ చేశాము.

(అంతరాయం)

ఏమి మాట్లాడుతారు సాయంత్రమైతే. నాకు అర్థం కాలేదు. Govt. stand దాని గురించి చెపుతున్నాను. మీరు వినాలి. మీ పార్టీ పరంగా మీరు పని ఏమైనా చేయండి. నీవు చెప్పింది కాదు.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా, నాకు మైక్ ఇవ్వండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- నేను స్పష్టంగా చెపుతున్నాను. వారు 30 మంది మాట్లాడితే నేను విన్నాను. కనీసం మర్యాద ఉండాలి. నేను మాట్లాడుతుంటే మధ్యలో అడగడం ఏమిటి అధ్యక్షా. ఇది పద్ధతి కాదు. పద్ధతి ప్రకారంగా హౌస్ రన్ చేయాలి. మీరు మధ్యాహ్నం గం. 1.30లకు నాకు అవకాశం ఇస్తానని అన్నారు. సాయంత్రం గం. 4.30లకు ఇచ్చారు. ఇప్పుడు రాత్రి గం.8లు అయ్యింది. వింటున్నాను. ప్రతి ఒక్కరు బెదిరిస్తే హౌస్ నడవదుకదా.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :- అధ్యక్షా,నేను కాదు వారే బెదిరించింది.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:-తమాషాగా ఉందా, వారు అడిగిన వాటిపై వివరం చెపుతున్నాను.

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి :- కూర్చో అని ఆయన అనలేదా?

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:- నేను వినయ్యా అన్నాను. 'వినయ్యా ' అంటే తప్పేమి ఉంది. 'అయ్యా' అంటే తప్పేమిటి? నేను మైసూరారెడ్డి గార్కి అప్పీల్ చేస్తున్నాను.

(అంతరాయం)

ఆయన ఏమైనా బాధ పడే పరిస్థితి ఉంటే నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను. నేను ఉద్దేశ్యపూర్వకంగా అనలేదు. అలా అనే పరిస్థితి లేదు. ఓ.కే. అది కూడా నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను. నేనెప్పుడూ కూడా అన్‌పార్లమెంటరీ పదాలు మాట్లాడను. 'వినయ్యా' అంటే తప్పు కాదు. మీరు 'పందికొక్కులు' అంటే నేను ఏమి అనుకోలేదు. విత్‌డ్రా చేసుకోమని మీరంటే కూడా ఏమీ అనుకోలేదు.

(అంతరాయం)

మనం హౌజ్‌లో మాట్లాడుకుంటున్నాము. మీరు అందరికి సమయం ఇచ్చారు. ఈఎెన్ అప్పలనాయుడు గారు చెప్పినది కూడా ఓపిగ్గా విన్నాను. నేను సమాధానం చెపుతుంటే ప్రతిసారి అడ్డు పడుతుంటే 'వినవయ్యా' అన్నాను. అదికూడా తప్పంటే సరే అన్నాను. నేను విత్‌డ్రా చేసుకొంటున్నానని అన్నాను. హుందాతనానికి నేను మొదట ప్రాధాన్యతనిచ్చి ఫాలో కావాలి. వారు మాట్లాడినప్పుడు ఏమేమి మాట్లాడుతున్నారో మీరే చూస్తున్నారు. వారు మాట్లాడిన మాటలను విత్‌డ్రా కూడా చేసుకొనే పరిస్థితి లేదు. అయినా నేను బాధ పడడం లేదు. లీడర్ ఆఫ్ ది హౌజ్‌గా, హౌజ్ యొక్క హుందాతనాన్ని కాపాడడానికి అందరి కంటే ముందుంటానని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఇన్‌పుట్ సబ్సిడి గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. ఇంట్రస్ట్ మాఫీ గురించి అడిగాము. లోన్ రీ షెడ్యూల్‌మెంట్ గురించి అడిగాము. ఈ మూడే కాకుండా కొంత ఆర్థిక సహాయాన్ని చేయాలని కూడా కోరాము. అవిన్ని వచ్చాక మళ్లీ ఒకసారి ఆలోచించి నిర్ణయం తీసుకొంటాము. ఎక్కడైతే పవర్ ఉపయోగించకుండా ఉంటున్నారో, ఆ సమస్య గురించి చెప్పారు. ఆ సర్వీస్‌లను సరెండర్ చేసుకోవాలని అన్నారు. కొంత మంది డ్రింకింగ్ వాటర్‌కి పశువులకు నీరు గురించి ఉండాలని అడుగుతున్నారు. ఏ విధంగా డిస్క్రిమినేట్ చేయాలో మనం చేయలేము. సర్వీసెస్ డిస్‌కనెక్ట్ చేస్తే ప్రాబ్లమ్స్ వస్తాయి. వీలైతే మండలాల్లో అంతా నీరు లేకపోతే ఒకే పద్ధతిఉంటే ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

అన్నమయ్య ప్రాజక్టుకి నీరు గురించి అడిగారు. అది కూడా ఇస్తారు. లిఫ్ట్ ఇరిగేషన్ గురించి చెప్పారు. అవన్నీ అలోచిస్తారు. కరీంనగర్ విషయం గురించి చెప్పారు. ఎగ్జామిన్ చేస్తాము. ఇరిగేషన్‌లో వాటర్ తీసుకొనే దగ్గరఒక పంట గానీ, రెండవ పంటగానీ తీసుకొంటే అక్కడ ఆలోచిస్తాము. ఆ ఏరియా కరువుగా డిక్లేర్ చేయలేదు. మిగతా అన్ని ప్రాంతాలను డిక్లేర్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. మిగతా అన్ని ప్రాంతాలో పంట పండించకపోతే ఇస్తున్నాము. ఇరిగేషన్ లేకపోతే అక్కడ పంటలు పండకపోతే అది ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను. ఒకవేళ పంటలు పండించారో అక్కడ ఇస్తే అది కరెక్టు కాదు. ఆలోచిస్తామని, ఎగ్జామిన్ చేస్తామని తెలియజేస్తున్నాను. పనికి ఆహార పథకంలో ఏవైతే డబ్బులు ఉన్నాయో అవే ఇసామని చాలా స్పష్టంగా చెప్పాను. అదే విధంగా క్రొత్తగా బోర్స్‌ని ఇవ్వాలని అన్నారు. ఎక్కడ నీరు పడితే అక్కడ వేస్తాము, నీరు పడే అవకాశం లేని చోట్ల బోర్స్ వేయడం వేస్ట్ అవుతుంది. ఊళ్లలోని బావులను బోర్సుని రిజర్వు చేసుకొని అక్కడ నుండి వాటర్‌ని తీసుకోడానికి ప్రయత్నము చేస్తామని తెలియజేస్తున్నాను. మిషన్లను పెట్టవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. రాబోయే ఆరేడు నెలలు కూడా డ్రౌట్‌ని ఫేస్ చేయాల్సి ఉంది. ఎట్ట పరిస్థితుల్లోనైనా రాష్ట్రాన్ని కాపాడుకోడానికి, ఆలోచించి బడ్జెటుని రి అప్రాప్రియేన్ చేసుకోడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను. ఆ విధంగా రీ అప్రాప్రియేషన్ చేసుకొనేంతవరకు, కరువు పరిస్థితులను ఫేస్ చేయడానికి, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోడానికి, దయచేసి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ ఇచ్చింది. ఎవరైతే వర్షాన్ని ఆధారంగా చేసుకొని పంటలు వేసుకొంటారో, వారి పంటలు వర్షాలు పడక ఎండిపోయి నష్టపోతే వారి నష్టం 50 శాతం లోపు ఉంటే హెక్టారుకి వెయ్యి రూపాయలు ఇవ్వాలని ఉంది. కేంద్ర ప్రభుత్వాన్ని అడగాల్సిన అవసరం లేదు. ఈ రాష్ట్రానికి 2002-03వ సంవత్సరాల్లో రూ. 240కోట్లు వచ్చాయని ముఖ్యమంత్రి గారు చెప్పారు. సి.ఆర్.ఎఫ్. నుంచి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఈ విషయాన్నే ముఖ్య మంత్రి గారి దృష్టికి తేవడానికి ప్రయత్నం చేశాను. ముఖ్యమంత్రిగారు నేను సౌమ్యుణ్ణి అని, అన్‌పార్లమెంటరీ పదాలు మాట్లాడనని అన్నారు. 'సాయంకాలమైతే ఏమి మాట్లాడతారో' అని, 'కూర్చోవయ్యా' అని నన్ను ఉద్దేశించి అన్నారు. ఆ పదాలు రికార్డులో ఉంటే వాటిని విత్‌డ్రా చేసుకొంటారా? లేదా? చెప్పమనండి. రైతుల కోసం మాట్లాడాను. నా సొంతం గురించి నేను మాట్లాడలేదు. రైతులకు సంవత్సర కాలంలో వేరు శెనగకు గాను మూడు వేల రూపాయలు, వరి పంట వేసి నష్టపోయినట్లయితే ఐదు వేల రూపాయలు ఇవ్వాలని చెప్పాను. రైతుల పరిస్థితి దయనీయంగా తయారౌతుంటే వారిని ఆదుకోమని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

మేడమ్ స్పీకర్ :- మైసూరారెడ్డి గారు, ముఖ్యమంత్రి గారు' కూర్చోవయ్యా' అనలేదు. 'వినవయ్యా' అన్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:-అధ్యక్షా, నేను వారిని ఉద్దేశించి 'వినవయ్యా' అన్నాను. మీరు రికార్డులను చూసుకోవచ్చు. ఆయన చెప్పిన స్పిరిట్‌లోనే నేను చెప్పాలని అనుకొన్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద జి.ఓ.ఇచ్చారు. వారు ఇచ్చే డబ్బు రిస్ట్రిక్టెడ్. అన్ లిమిటెడ్‌గా ఇవ్వలేదు. వారిచ్చేడబ్బు, మన మిచ్చే మ్యాచింగ్ అన్నీ కలిపి రూ.205కోట్లు. వటిని ఇప్పటికే ఖర్చు చేశాము. సి.ఆర్.ఎఫ్. రూ.1.60 లక్షలు మైనస్ ఉంది. ఇప్పుడు నేను డ్రింకింగ్ వాటర్ ఇన్‌పుట్ సబ్సిడీకి, గడ్డికి, తదితర విషయాలకు అనౌన్స్ చేశాను. ఇవన్నీ కూడా ఎక్స్‌ట్రాగా ఔతాయి. ఈ డబ్బు కూడా రీ అప్రాప్రియేట చేసుకొంటున్నాము. ఇదే కాకుండా మళ్లీ ఇన్స్యూరెన్స్ అది ఎక్కువయ్యే పరిస్థితి ఉంది. రూ. 250 కోట్ల నుండి 300కోట్లు ఔతుందని అనుకొంటాను. వీటివల్ల ఎక్కువ భారం అవుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రాన్ని రెక్వెస్ట్ చేశాము. ఇంట్రస్ట్ వెయివర్, రీ షెడ్యూల్‌మెంట్ ఆఫ్ లోన్స్‌ని , ఇన్‌పుట్ సబ్సిడిని ఇవ్వాలని కోరుతున్నాము. దాని గురించి నెగోషియేట్ చేశాము. అది వచ్చిన తరువాత డిసైడ్ చేస్తామన్న ఉద్దేశ్యముతో వినమని చెప్పానే కానీ మరొకటి కాదు. ఈ రోజు మన దగ్గర ఉన్న డబ్బుని పూర్తిగా ఖర్చు చేశాము. వాటి గురించి చెపుతుంటే, కదని వారు మధ్యలో జి.ఓ. చూపించారు. అది నాకు తెసు. నేను ఆ మాట చెప్పాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కన్సిడర్ చేసిన తరువాత రిజల్ట్స్ వచ్చిన తరువాత మనం ఏమి చేయాలలో నిర్ణయిస్తాము. ఆ విధంగా ముందుకు పోతున్నాము.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, గడచిన మూడు రోజులుగా రాష్ట్ర ప్రజలు ఎంతో ఆశించారు. ఈ ప్రభుత్వం వారి ఆశలను వమ్ము చేసింది అందుకు నిరసనగా, పెండింగ్ ప్రాజక్టులను పూర్తి చేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికని ప్రభుత్వం ప్రకటించకపోవడానికి నిరసనగా, పంట నష్టానికి పరిహారం ఇచ్చే విషయంలోఒప్పుకోకపోవడానికి నిరసనగా,ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే బాధ్యతని ఏ మాత్రం తనిదికాదని మట్లాడిన పద్ధతికి నిరసనగా, ఇప్పటికి కూడా కావలిసినమేరకు పశువులకు గడ్డి ఇవ్వకపోవడానికి నిరసనగా

రా.8.00

పాల, మల్బరీ ధరలు ఇంత పెద్ద ఎత్తున కరువులో ఉన్న సమయంలో కూడా ధరలు తగ్గించడానికి నిరశనగా , కరెంటు బిల్లులనుగానీ, వ్యవసాయ రుణాలు గానీ మాఫీ చేయమని అడిగినా కూడా , ఈ ప్రభుత్వం దానికి ఒప్పుకోకపోవడానికి నిరశనగా , కాలేజీ విద్యార్థులకు ఫీజులు మాఫీ చేయక పోవడానికి నిరశనగా , అలాగే కనీసం మంచి నీళ్ల సమస్య ఉంటే దానిని ఏ మేరకు ఇచ్చాము, ఇవ్వాలి అనే దానిని గురించి ఆలోచన చేయక పోవడానికి నిరశనగా , తెల్ల కార్డులు అవసరమైన వారికి ఉండటం లేదు, పేద వారి వద్ద కాకుండా పెద్ద వారి వద్ద ఉ న్నాయి, కాబట్టి వాటిని పేదలకు ఇచ్చే ఏర్పాటు చేయమని చెబితే కనీసం ఇచ్చేందుకు ప్రయత్నించకపోవడానికి నిరస నగా, పనికి ఆహారం పథకానికి సంబంధించిన ఇర్రెగ్యులారిటీస్‌కు సంబంధించి జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయకపోవడానికి నిరశనగా, మొత్తం మీద అన్ని విధాలుగా, అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం ఫేల్యూర్ అయింది. ఇటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులలో ప్రజలను ఇబ్బందుల నుంచి తొలగించే ప్రయత్నాలు చేయకపోవడానికి నిరశనగా, రైతు కూలీలు పంటలు లేక, కూలీ దొరకక, ఇబ్బందులు పడుతూ వందలు, వేల మంది వలసలు పోతూ ఉంటే ఏ మాత్రం కూడా పట్టించుకోకుండా ఉన్నందుకు నిరశనగా , ఓ వైపు ఆకలి చావులు, ఆత్మ హత్యలు జరుగుతూ ఉంటే వాటిని పట్టించుకోకుండా, ఏ మాత్రం స్పందించని ఈ ప్రభుత్వ విధానానికి కాంగ్రెస్ శాసన సభా పక్షం తరఫున మేమంతా నిరశన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

( కాంగ్రెసు పార్టీ సభ్యులందరూ సభనుంచి వాకౌట్ చేశారు. )

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, the Hon'ble Chief Minister, could not give concrete answers in his reply, so as to mitigate the sufferings of the people of Andhra Pradesh. It is also a fact that he is going to lead the State blindly to nowhere. Therefore, in protest of the same, our Party is staging a Walk-Out from the House.

**(The MIM Members then staged a walk out )**

శ్రీ నోముల నరసింహయ్య :-అధ్యక్షా, మూడు రోజులుగా చర్చ జరిగిన తర్వాత కూడా కనీసం లాక్ చేసిన ఇళ్లకు రేషన్ కార్డులు ఇవ్వమని అంటే కూడా ఈ చిన్న పనికి కూడా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనా లేదు. రేషన్ కార్డులను ఇస్తామని చెప్పలేదు. ప్రజా విషయంలో ఏదో ఒక ప్రణాళిక తయారు చేయడానికి కూడా సిద్ధపడలేదు. రుణాలను రైతులకు మాఫీ చేయడానికి గానీ, కరెంటు బిల్లులను గానీ మాఫీ చేస్తామన లేదు. ఈ మూడు రోజుల చర్చ కూడా కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది తప్ప మరొకటి కాదు. గాలికి పోయే పేల పిండిని కృష్ణార్పణం అనిపిస్తున్నారు. బయట వారి మీద నింద వేస్తున్నారు. సోనియా గాంధీ వంటి వారిపై నింద వేస్తున్నారు. దానికి మా సిపిఐ (ఎమ్) పార్టీ తరఫున నిరశన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సి.పి.ఐ.(ఎమ్) పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు )

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు :- అధ్యక్షా, మూడు రోజులు వాళ్లందరూ మాట్లాడారు. అన్నీ విన్నాము. వీలైనంతవరకు అన్ని విషయాలలోనూ కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేశాము. సమైక్యంగా అందరం కలసి ఈ కరువును ఎదుర్కొందామనుకున్నాము. అలాగే దీనిని మనం ఈ రోజు ఎలాట్ చేసుకున్నాము. మళ్లీ అవసరం అయితే ప్రభుత్వం ఖర్చు పెట్టడానికి వెనుకకు పోదు. ఈ విధంగా ప్రజలు కష్టాలలో ఉన్నపుడు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడానికి అందరం కలసికట్టుగా పని చేద్దామని అనుకుంటే ఈ రోజు మళ్లీ దీనిని రాజకీయం చేస్తూ వాళ్లు వెళ్లడం జరిగింది. ఇది చాలా బాధాకరమైన విషయం . కేంద్రాన్ని మనం రిక్వెస్ట్ చేస్తున్నాము. అక్కడ ఎవరు ఏ నిర్ణయం తీసుకుంటారో చూసి ఆ తర్వాత మళ్లీ మనం ఆలోచన చేద్దామని చెబితే కనీసం సహకరించేది పోయి, ఇంత డిస్కషను జరిగిన తర్వాత కూడా రాజకీయం చేస్తూ , రాజకీయ దురుద్దేశ్యంతో వారు వాకౌట్ చేశారు తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తూ, ఈ రోజురాష్ట్ర ప్రజానీకానికి నేను చెప్పేది ఒకటే , రాష్ట్రంలోని రైతులు , రైతు కూలీలు ఇబ్బందులలో ఉన్నారు. గ్రామీణుల ప్రజానీకం ఇబ్బందులలో ఉన్నారు. కాబట్టి వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తుంది. అవసరం అయితే బడ్జెటును రీ అప్రాప్రియేట్ చేస్తాము. కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి వారిని సహాయం చేయమని గట్టిగా కోరుతాము. ఈ రాష్ట్రంలో పేదలందరినీ ఆదుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని, అదే విధంగా కాంగ్రెసు పార్టీ వారు బాధ్యతలను విస్మరించలేరు. కనీసం పార్లమెంటరీ పార్టీ , అపోజిషన్ పార్టీలో ఎవరైతే ఉన్నారో వారిని కన్విన్స్ చేయగలిగితే , వాళ్ల పార్టీని కన్విన్ చేయగలిగితే ఈ రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కాబట్టి ఆ విధరగా ప్రతి ఒక్కరూ కూడా విబేధాలను విస్మరించి అందరం సమైక్యంగా ఉంటే ఈ రాష్ట్ర ప్రజానీకం కోసం మరొక సారి కాంగ్రెసు పార్టీ కూడా మనతో వస్తారని , ఆ విధంగా అపోజిషన్ పార్టీలు అన్ని కలసి వస్తాయని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**( The House then adjourned at 8-04 PM to meet again at 8-30 AM on Thursday, the 14th of November, 2002)**